Volume V
Book No. 1

8 th August, 1988
Monday
( 17 Sravan, 1910 S,E,)

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| | ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు | .... | 1 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు | .... | 36 |
| 3. | ప్రకటన, | | |
| | రూలు - 304 క్రింద విషయములు, అత్యవసర ప్రజా ప్రాముఖ్యత గల విషయముల వాయిదా గురించి. | .... | 60 |
| 4. | సమాచారం నిమిత్తం కోరిన అంశం, ఏలేరు సొరంగం కూలిపోవుట గూర్చి. | .... | 61 |
| 5. | 1988 - 89 సం.నకు వార్షిక ఆదాయ, వ్యయపట్టిక ( బడ్జెటు ) | | |
| | 1988 - 89వ సం.నకు గ్రాంట్లకొరకు అభ్యర్థనపై నాల్గవ రోజు ఓటింగ్. | | |
| | XLV శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, పరికరాలు | | |
| | XXXVII నీటి పారుదల. | | |
| | XXXVIII చిన్న తరహా నీటి పారుదల | | |
| | XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి. | | |
| | (కొనసాగుతున్నది) | .... | 67 |
| 6. | సభాకార్యక్రమము. | .... | 100 |

[ Continued on 3rd cover ]

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad, at Kamalambika Press, Nellore on behalf of M/s. Nellore Printers Association, Nellore.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఏ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | | శ్రీ ఏ. మహిపాల్ రెడ్డి |
| | | శ్రీ కె. వివేకానంద |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ శివరావు షేట్కార్ |
| | | శ్రీ డి. చిన్న మల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఇ. సదాశివరెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఏ. బి. జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ వి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. సత్యనారాయణశాస్త్రి |
| | | శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధరరావు |
| | | శ్రీ వి. వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| | | శ్రీ వి. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఏ. ఈశ్వరశాస్త్రి |
| | | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం. వి. యస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

7. ప్రభుత్వ బిల్లు:

—1988, ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణ (నిషేధం) (రెండవ సవరణ బిల్లు) (1988వ సం.పు 16 నెం. ఎల్. ఎ. బిల్లు)

(ఆమోదింపబడినది) .... 100

8. చట్టబద్ధ తీర్మానము:

1988, జూన్ 30వ తేదిన గవర్నరు జారీ చేసిన 1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) ఆర్డినెన్సు (1988వ సం.పు 11 నెం. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరిస్తున్నది.

(నిరాకరింపబడినది) .... 127

9. ప్రభుత్వ బిల్లు.

—1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు (1988వ సం.పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

(ఆమోదింపబడినది) ....

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

---

సోమవారము, 8 ఆగస్టు, 1988: వాల్యూం V నంబరు-1
(శక సం. 1910 శ్రావణం-17)

Monday. 8 th August, 1988: Volume V No.-1
(17 Sravan, 1910 S. E.)

---

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదకొండవ సమావేశము: పదకొండవ రోజు

సోమవారము, 8 ఆగస్టు, 1988,

సభ ఉదయం 8-30 గంటలక్కు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్న నెం. 101 (*8474)........

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్):- అధ్యక్షా, అసెంబ్లీలో క్వశ్చన్స్‌ని ఎడ్మిట్ చేసే విధానంపట్ల నేను నిరసన వ్యక్తపరుస్తున్నాను. ఎన్నో సీరియస్ ఇష్యూలు చర్చించేందుకు ఉన్నాయి. ప్రభుత్వంమీద, అధికారులమీద పెద్ద సంఖ్యలో ఆరోపణలు వచ్చిన విషయాలున్నాయి. అటువంటి సందర్భంలో "అందాల పోటీలు" అనే రకపు ప్రశ్నలు చర్చకు రావడం అంటే మనని మనం నవ్వులపాలు చేసుకున్నట్లే. ఇది మంచిది కాదు. మన గౌరవాన్ని మనమే కించపరచుకున్నట్లు అవుతుంది. ముఖ్యమైన ప్రశ్నలు చర్చకు వచ్చేలా చర్య తీసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడదాము.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):— "మహిళల అందాల పోటీలు" అనే దానిపై ప్రశ్న రావడం సబబుకాదు. ఎన్నో ముఖ్యమైన ప్రశ్నలిచ్చాము. కరప్షన్ మీద ఇచ్చినవి.....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు చెప్పే విషయాలు ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ సిహెచ్, రాజేశ్వరరావు, (సిరిసిల్ల):— అసలు క్వశ్చన్ అవర్ ఎందుకు అని పిస్తుంది. ఈరోజు క్వశ్చన్సు సభకు సరిపడేవిగా వేస్తే, అందులో మూడవవంతు రిజెక్ట్ చేసి, మిగతావాటికి రిటెన్ ఆన్సర్స్ పడేసి, అయిపోయాయి ప్రశ్నలు అంటు న్నారు. వచ్చిన ప్రశ్నలైనాకూడా అంత ప్రధానమైనవి కాకపోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):— తీవ్రమైన ప్రజాసమస్యలు ఉండగా, అందాల పోటీలు, చర్చించటం ఎంతవరకూ సమంజసం? ప్రజాసమస్యలను చర్చించడానికే అసెంబ్లీ ఉందనే విషయం ప్రభుత్వం గుర్తుంచుకొనవలసిన అవసరం ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: ప్రజల సమస్యలపట్ల మేము ఇచ్చిన ప్రశ్నలు ఏమయినాయి? ప్రజల డబ్బు దుర్వినియోగం చేస్తూ "అందాల పోటీలు" గురించి సిగు లేకుండా ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రశ్న ఇప్పుడు అడగరాదు. కరప్షన్, ఎబ్యూజ్ అవ్ పవర్ బైదిస్టేట్ గవర్నమెంటు వంటి ప్రశ్నలు ఇచ్చాము. అటువంటివి రానివ్వకుండా మెజారిటీ బెంచెస్‌వారు చేస్తున్నారు. ఈ ప్రశ్న చర్చిస్తే మేము సభలో ఉండము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒకసారి ఎడ్మిట్ అయిన తరువాత, ఇట్లా మాట్లా డడం పద్ధతికాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: బయట నవ్వుతారు కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: క్వశ్చన్ నెం. 101 ( 8474)....

(ఇంటరప్షన్)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి. ఆ ప్రశ్న అడగడానికి వీలులేదు. మేము వాక వుట్ చేసి ప్రశ్నఅయిన తరువాత వస్తాము.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు సభ నుండి వాకవుట్ చేశారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఇకమీదట ఇటువంటివి ఉత్పన్నంకాకుండా చేస్తాను.

శ్రీ ధర్మారావు (దుగ్గిరాల):— కనీసం లాస్ట్ క్వశ్చన్ అయినా వాయిదా వేయండి.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎడ్మిట్ అయిన తరువాత ప్రతిప్రశ్నకూడా చర్చకు రావాలి కదా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- రాష్ట్రంలో ఇంతకంటే మంచి సమస్య లేదాండీ ? ఇదే ప్రథమ ప్రశ్నా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్. ఎర్రన్నాయుడుగారు ప్రశ్నవేశారు. దానికి జవాబు చెప్పించవలసిన బాధ్యత ఉంది కదా?

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- ఈ ప్రశ్న ఎందుకు వేశానో, వింటే తెలుస్తుంది. గౌరవ సభ్యులకు ఎందుకు ప్రశ్న వేయవలసి వచ్చిందో తెలియాలి. ఒక సారి విజయవాడ పట్టణంలో....

శ్రీ కె. వి. నారాయణరావు (సిరిపూర్):- అధ్యక్షా, వారిని కూర్చోమనండి.

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్. చెంగారెడ్డి: మమ్మలిని కూర్చోమని వారు చెప్పాలా?

(ఇంటరప్షన్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు ఒకసారి విజయవాడ పట్టణంలో ఇటువంటి 'అందాల పోటీలు' పెడితే మహిళలు ప్రొటెస్ట్‌చేసి జిల్లాకలెక్టరుకు, గవర్నరుకు మెమోరాండలు ఇచ్చారు. పత్రికలలో కూడా వచ్చింది. సమాజంలో స్త్రీలకు విచక్షణా రహితంగా 'అందాలపోటీలు' నిర్వహించడం తప్పనే ఉద్దేశంతో ప్రశ్న వేశాను. ఈరోజు సమాజంలో ....

## మహిళల అందాల పోటీలు

101-

88474-సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు:- జి. యన్. యస్. శివాజీ (సోంపేట) :- అంతరంగికశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రాష్ట్రంలోని కొన్ని సంస్థలు మహిళల అందాల పోటీలను విచక్షణా రహితంగా నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు పోటీలను క్రమబద్ధం చేయటానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

హోంశాఖమంత్రి (డా. కె. శివప్రసాదరావు)

(అ) ఒక ప్రత్యేక సంస్థ ద్వారా విచక్షణ రహితంగా స్త్రీలకు అందాల పోటీలు నిర్వహించడం గురించిన నివేదిక ఏదీ అందలేదు.

(ఆ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:— ఇంత ఆందోళన చెందుతున్నారు. సమాధానం చెబుతాను. ఈ విధంగా కొన్ని సంస్థలలో విచక్షణా రహితంగా, హిందూ సాంప్రదాయానికి విరుద్ధంగా ఇటువంటి "అందాల పోటీలు" పెట్టి స్త్రీల సాంప్రదాయాన్నే అణగద్రొక్కడం వాస్తవమా? అది క్రమబద్ధం చేయడానికి తీసుకొనే చర్యలేమిటి?

డా. కె. శివప్రసాదరావు: అధ్యక్షా, 'ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ టాలెంట్స్ ఎకాడమీ' అని ఉంది. 1974 లో దానిని ప్రారంభించారు. అప్పటినుంచి ఆర్టిస్టుల కార్యకలాపాలు జరుగుతున్నాయి. అందుకు ప్రోత్సాహం కల్పించాలని 1974 నుంచి అందాల పోటీలు నిర్వహించడం జరుగుతోంది. అయితే అవి కొన్ని పరిధులకు లోబడి నిర్వహిస్తే, ప్రభుత్వంనుంచి లైసెన్సు తీసుకొనే పనిలేదు కనుక ప్రభుత్వ దృష్టికి రాలేదు. విజయవాడలో మహిళలు ఆందోళన చేసిన తరువాత 1987 లో ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత నియమ నిబంధనలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ఈ అందాలపోటీలు భారతదేశానికి ఏ మాత్రం అందం కలిగించేవికావు, మన దేశ సంస్కృతిక సాంప్రదాయాలలో అందరు స్త్రీలు అందమైనవారే- స్త్రీత్వంలో. అమెరికన్ — ఫారిన్ కల్చర్ అవశేషాలను ఈ దేశంలో క్రమబద్ధీకరించడాన్ని ప్రభుత్వం విరమిస్తుందా? ఈ ప్రశ్నరాడమే అన్యాయం. వచ్చిన తరువాత ఎందుకు ఈ క్రమబద్ధం?

డా. కె. శివప్రసాదరావు:— ఇతర రాష్ట్రాలలో కానీ, రాజధాని నగరం ఢిల్లీలో కానీ విస్తారంగా ఈ పోటీలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో చాలా తక్కువగా జరుగుతున్నాయి. అయితే ఎక్కడయినా ఫాషన్ పెరేడ్ జరిగేటప్పుడు అసభ్యకరంగా, అభ్యంతర కరంగా ఉంటే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. కానీ అటువంటి దాఖలాలు లేవు. కనుక ప్రభుత్వం చర్య తీసుకోలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— ఈ ప్రశ్నకు ఇక అనుబంధ ప్రశ్నలు రాకుండా వేరే ప్రశ్న తీసుకుంటే బాగుంటుంది.

## ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులు

102—

*8910—సర్వశ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం):—ఎ. బాబూరావు (వుయ్యూరు) బి. సి. గోవిందప్ప (కళ్యాణదుర్గ) ఎన్. గాధి లింగప్ప (గుత్తి):— విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శిక్షణ పొందిన సిబ్బంది లేనందున ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులను విరమించిన విషయం వాస్తవమేనా!

(ఆ) శిక్షణ పొందిన సిబ్బంది ఉన్న పాఠశాలలలో సదరు కోర్సులను నిలిపి వేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకుగల కారణము లేవి?

విద్యాశాఖ మంత్రి: శ్రీ పి. ఇంద్రారెడ్డి:-

అధ్యక్షా,

(అ) శిక్షణ పొందిన సిబ్బంది లేనందువల్ల ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులను నియమించలేదు. తాత్కాలికంగా నిలిపివేయడమైనది.

(ఆ) కొన్ని ఉన్నత పాఠశాలల్లో వీటన్నిటిని సమీక్షించి, తిరిగి క్వాలిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించి శిక్షణా కేంద్రాలను నియమించడానికి విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈమధ్యకాలంలో వొకేషనల్ ఎడ్యుకేషన్ మండల కేంద్రాలలో 10 లక్షల వ్యయంతో చిన్న శిక్షణా కేంద్రాలను నియమించి వొకేషనల్ ఎడ్యుకేషన్‌ను మరింత పటిష్టం చేసేందుకు శిక్షణా కేంద్రాలలో 11 కోర్సులను ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం చురుకుగా ఈ కార్యక్రమాన్ని తీసుకొంటుంది.

శ్రీ ఎమ్. బాలకృష్ణారావు:- ఈ వొకేషనల్ కోర్సెస్ షుమారుగా 300 పైచిలుకు హైస్కూల్స్‌లో 8 వ తరగతి నుంచి ప్రవేశపెట్టడం జరిగింది. దానికి ఎక్స్‌క్లూజివ్‌గా ప్రింటింగ్, బుక్ బైండింగ్, ఫస్ట్ ఎయిడ్, స్టిచింగ్, టైప్‌రైటింగ్ అనేటటువంటివి ఉన్నాయి. వీటి కోసం వేలాది రూపాయల పరికరాలను స్కూల్స్‌కి సరఫరా చేయడం జరిగింది. అక్కడ ఎక్స్‌క్లూజివ్‌గా శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు లేరని అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఉపాధ్యాయులకు ఏ ఏంగిల్‌లో వారికి అభిరుచి కలిగిందో దానిలో ట్రెయినింగ్ ఇచ్చి వొకేషనల్ కోర్సెస్ నడుపుతూ ఉన్న సందర్భాలలో దానికోసం ఎక్స్‌క్లూజివ్‌గా ట్రెయినింగ్ పొందినవారు లేరని చెప్పి వేలాది రూపాయల ఎక్విప్‌మెంట్ ఉన్న చాలా స్కూల్స్‌లో ఆ పరికరాలను అనవసరంగా మరుగున పడవేసిన పరిస్థితి దాపురించింది. కాబట్టి అక్కడ స్కూల్స్‌లో టీచర్స్ ఎవరయితే ఉన్నారో వారు కోర్సులు నడిపేదానికి అనుమతిస్తూ వీటిని ఏమాత్రంకూడా ఆగకుండా ఉండేదానికి ప్రయత్నంచేస్తారా అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను. ఉపయం. గం. 8-40

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- క్వాలిఫైడ్ టీచర్స్, శిక్షణపొందినవారుఉన్న పాఠశాలల్లో వారిని తప్పనిసరిగా ప్రోత్సహించి ఆ కేంద్రాలలో అదనపు ఉపాధ్యాయులను

అప్పాయింట్ చేసి కోర్సులు నడపడానికి ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని తెలియజేస్తున్నాను. కాకపోతే 1984 వ సంవత్సరములో వొకేషనల్ ఏడుకేషన్‌కి ఇనస్ట్రక్టర్స్‌ని నియమంచడంకోసం కొన్ని నిబంధనలు పెట్టడం జరిగింది. ఉదాహరణకు నర్సింగ్ ఒక కార్యక్రమంతో కోర్సులుతీసుకోవడంజరిగింది. దానికి ఇనస్ట్రిక్టర్స్‌ని నియమించేముందు ఎమ్. బి. బి. ఎస్. క్వాలిఫైడ్ అయిన వారిని నియమిస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. మారుమూల గ్రామాలకు క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్ ఎవరూ రావడం లేదు. దానికి రూల్స్‌సడలింపు చేసి, కొన్ని క్వాలిఫికేషన్స్ తగ్గించి ఇనస్ట్రిక్టర్స్‌ని నియమించి తాత్కాలికంగా 50 సంస్థలలో కోర్సులను కొనసాగించడం జరుగుతుంది. బాలకృష్ణారావుగారు చేసిన సూచన మంచిదే. క్వాలిఫైడ్, ట్రెయినింగ్ పొందిన టీచర్స్ ఉంటే ఆ అవకాశం ఉందని మనవి చేస్తున్నాం,

శ్రీ ఎమ్. బాలకృష్ణారావు :- క్వాలిఫైడ్ టీచర్స్ లేకపోయినప్పటికి అక్కడ స్థానికంగా ఉన్నటువంటి టీచర్స్ కొంతమంది చెపుతున్నారు. వారు క్వాలిఫైడ్‌కావని, ట్రెయిన్డ్‌కావని దీనిని ఆపివేయడం జరుగుతోంది. అలా కాకుండా కొనసాగించేలా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మంత్రిగారు క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటే వారికి ఇస్తాము అంటున్నారు. అసలు క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండా వొకేషనల్ విద్యను ప్రారంభించమని ఎవరు చెబితే దీనిని ప్రారంభించారు? ఇనస్ట్రక్టర్స్ మారుమూల గ్రామాలకు పోవడం లేదని అక్కడా మానేసారు. అలాగే ఇనస్ట్రిక్టర్స్ ఉన్న చోట్లలోకూడా మానేశారు. లేనిచోట్ల లేరని మానిస్తే ఉన్నచోట్ల ఏకారణంచేత మానేసారు అనేది మంత్రిగారు చెప్పాలి. ఉన్నవారిని ట్రాన్స్‌ఫర్‌చేసి లేరని చెప్పి మానేసారు. ఇవి ఇలా అసలు ఎందుకు జరిగాయి? అసలు అధ్యాపకులు లేకుండా ఎందుకు ప్రారంభించారో దయచేసి తెలవిస్తారా?

శ్రీ వి. ఇంద్రారెడ్డి: దీనిని 1984 వ సంతవ్సరములో రాష్ట్ర ప్రభుత్వం 8, 9, 10 తరగతులలో వృత్తి విద్యా విధానంను ప్రారంభించడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అప్పుడు వేరే ప్రభుత్వం ఉండెనా?

శ్రీ వి. ఇంద్రారెడ్డి :- కరిమేనా ప్రభుత్వ పరంగా సమీక్షించడం జరిగింది ఆరోజు ఇచ్చినటువంటి అదేశాలకు అనుగుణంగా కనీసం ఐ. టి. ఐ.. ఎల్. వి. ఐ. ఎల్. ఇ. ఇ. డిప్లమో హోల్డర్స్ ఉంటే ఇనస్ట్రక్టర్స్‌గా నియమించాలని జిల్లా సెలక్షన్ కమిటీలకు సూచించడం జరిగింది. అక్కడ ఈ ఇనస్ట్రిక్టర్స్ లభ్యం కానందువల్ల, మారుమూల గ్రామాలకు క్వాలిఫైడ్ టీచర్స్ పోవడానికి ముందుకు రానందువల్ల పార్ట్ టైమ్‌గా నియమించండని కొత్తగా రూల్స్ రిలేక్స్‌చేసి లోకల్‌గా ఎవైలబుల్‌గా ఉన్న

స్కిల్స్‌ని, అనుభవం ఉన్నవారిని నియమించడం, ఆశించిన మేరకు ఫలితాలు రానందు వల్ల 145 కేంద్రాలలో సమీక్షిస్తే అక్కడ క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్ లభ్యంకానందు వల్ల తాత్కాలికంగా వీటిని....

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— పోనీ ఇప్పుడయినా తయారు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— క్వాలిఫైడ్ టీచర్స్‌ని నియమించడం, అప్పాయింట్ చేయడం జరుగుతోంది. ఇప్పటికే 50 స్కూల్స్‌లో రెవ్యూచేసి పునఃప్రారంభించడం జరిగింది. జిల్లాకలెక్టర్, డి. యి. వో. లను జిల్లా కమిటీలలో వేశాము. వారు నియమకాలు చేశారు. ఈ కార్యక్రమం ఏమాత్రం స్థగింప చేయకుండా ముందుకు పోతోందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పిహెచ్, విఠల్‌రెడ్డి (నర్సపూర్) :— వృత్తి విద్యా కోర్సుల గురించి ఎన్ని కోట్ల రూపాయల పరికరాలు కొన్నారు? ఆ వివరాలు చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా ఇప్పుడు శిక్షణపొందిన సిబ్బంది దొరకడం లేదుకదా? ఐ. టి. ఐ. పాస్ అయిన వారు గ్రామీణ ప్రాంతాలలో వేల సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారిని అప్పాయింట్ చేసేటందుకు, ఈ డబ్బు వృధాకాకుండా ఉండేందుకు దీని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— పరికరాలకోసం షుమారుగా 2.40 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. వారు ఐ. టి ఐ. పాసయినవారు పందలాది మంది ఉన్నారు. వారిని నియమించమని అడిగారు. ఇందులో 11 కోర్సులను ఎంపిక చేయడం జరిగింది. ఆకోర్సుల క్రింద క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్ ఉంటే తప్పనిసరిగా వారిని నియమించడం జరుగుతుంది. కాకపోతే మారుమూల గ్రామాలకు సంబంధించిన విషయం ఉంది. నేను పరసనల్‌గా డైరక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషనుతో రెవ్యూ వేయడం జరిగింది. మారుమూల ప్రాంతాలకు క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్ రావడంలేదని మనవి చేస్తున్నాను. జిల్లాకు 15 కేంద్రాలు మంజూరు చేశాము. జిల్లాల్లో క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్‌ని నియమించడం కోసం మరొకసారి రెవ్యూ చేయమని డిస్ట్రిక్టు కమిటీలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్‌ని నియమించే కార్యక్రమం ఏమాత్రం కుంటుపడకుండా ముందుకు తీసుకుపోయే దానికి చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమయత్‌నగర్):— ఈ శిక్షణ పొందిన సిబ్బంది లేరంటే వీరికి ఏమి క్వాలిఫికేషన్స్ కావాలి? ఆ కావలసిన క్వాలిఫికేషన్స్, శిక్షణ పొందినవారు అసలు ఆంధ్రరాష్ట్రములోనే లేరా ? ఉన్నావారిని పిలవకుండా ఉన్నారా ? ఐ. టి. ఐ.

డిప్లమా చాలదా? మీరు ఇంటర్వ్యూకి పిలిస్తే వారువచ్చి శిక్షణ ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నారు. మీరు వారిని ఏందుకు తీసుకోవడంలేదు. ఇప్పటికే రు. 2.40 కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు. పరికరాల కొనుగోలు కోసం, ఆ పరికరాలు అట్లాగే పడిఉన్నాయి. మరి ఇనస్ట్రక్టర్స్ ఉన్న చోట్లలోకూడా వొకేషనల్ విద్యను మానేసిన సందర్భాలు మీ దృష్టికి వచ్చాయా? వాటిని పరిష్కరించడానికి ఏమి చేస్తున్నారు. గత సంవత్సరమే ముద్దు కృష్ణమనాయుడుగారు విద్యా విధానములో చాలా విప్లవాత్మకమైన మార్పు తీసుకుని వస్తున్నామని చెప్పారు. దీని గురించి అనేక విధాలుగా పబ్లిసిటీ ఇవ్వడంకూడా జరిగింది. రెండు సంవత్సరాల క్రితం చెప్పినటువంటి ఆన్సర్నే మళ్లీ ఇప్పుడు చెపుతున్నారు. ప్రయత్నం చేస్తున్నామంటే అసలు ఏమి ప్రయత్నం చేశారు? ఇది మీరు ప్రకటించిన విద్యా విధానమే. దీనిని సీరియస్గా ఆలోచించి కొంత టైమ్ లిమిట్ పెట్టి దీనిని ఇంప్లిమెంట్ చేస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— గౌరవసభ్యులు నరేంద్రగారు తెలియజేసినట్లుగా దీని విషయములో ముందే చెప్పాను. త్వరితగతిలో జిల్లా కమిటీలను నియమించాము. ఒక వేళ క్వాలిఫైడ్ ఇనస్ట్రక్టర్స్ లేకున్నా, డిప్లమా హోల్డర్స్ లేకున్నా అనుభవం. శిక్షణ ఇచ్చేవారు లభ్యమయినా వారిని జిల్లాలలో నియమించమని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. జాప్యాన్ని నివారించి వెంటనే కార్యక్రమం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఉదయం. శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):— అధ్యక్షా, ఎక్కడయితే వృత్తి విద్య అని
గం. 8—50 పెట్టారో క్వాలిఫికేషన్స్ చూసి తీసుకున్నట్లు లేదు. ఐ. టి. ఐ, పాస్ కావాలని అంటే కొన్ని స్కూల్సు సంగతి చూడండి. ఉదాహరణకు కరీంనగర్లో కొన్ని ప్రయివేటు స్కూల్స్లో ఎగ్జామినేషన్స్ పెట్టారు కానీ రిజల్ట్స్ పబ్లిష్ చేయలేదు. ట్రెయిన్డ్ వారిని నియమించిన స్కూల్స్ ఎన్ని? లేనిచోట మూసివేసినవి ఎన్ని? వివరాలు చెబుతారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— అధ్యక్షా, ప్రయివేటు ఇన్స్టిట్యూషన్లో వృత్తి విద్యలో ఫలితాలు రాలేదన్నారు. వాస్తవం కాదు. అన్ని కేంద్రాలలో నిర్వహించబడిన పరీక్షలన్నిటికీ ఫలితాలు వచ్చాయి. మిగాతా వివరాలు టేబుల్మీద పెట్టడానికి సిద్దంగా ఉన్నాను.

శ్రీ డి. శ్రీప్రసాదరావు:— మంత్రిగారి దృష్టికి, విద్యాశాఖ దృష్టికి ఈ విషయం తేబడింది. 1986 - 87 లో ఐ. టి. ఐ. ఎగ్జామినేషన్ అయింది. ఇప్పటికి రిజల్ట్స్ రాలేదు. సరే. ఎన్నిచోట్ల ట్రెయిన్డ్ పర్సన్స్ వున్నారు? ఎన్నిచోట్ల బంద్ చేశారు మొదలైన వివరాలు ఇస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— ఐ. టి. ఐ. పరీక్షలను విద్యాశాఖ నిర్వహించదు. టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహిస్తుంది. 345 వృత్తి శిక్షణా కేంద్రాలు రెవ్యూచేయదల చిన సందర్భంలో 145 పాఠశాలలను తాత్కాలికంగా విలుపుచేయడమైనది. క్వాలిఫైడ్ టీచర్స్ లేనందున ఆ విధంగా చేయాల్సివచ్చింది. వెంటనే 55 ఉన్నత పాఠశాలలను తిరిగి ప్రారంభించడం జరిగింది. మిగిలినవికూడా త్వరలో ప్రారంభించి ఈ కార్య క్రమాన్ని ముందుకు తీసుకుపోదలచాము.

శ్రీ పి. వెంకటపతి:— ఏ ఏ రకాల వృత్తి విద్య కావాలని వారు స్కూల్స్‌లో ప్రవేశపెట్టారు? ఆ అర్హతలు పాలిటెక్నిక్ పాస్ అయిన వారికి ఎవరికీ ఈ రాష్ట్రంలో లేవా? లేనివి చూసే కోర్సులు ప్రారంభించారా? ప్రభుత్వం రద్దుచేసిన స్కూల్సులో అర్హతగలవారు ఉన్నారా లేరా? ఉన్నారని మా సమాచారం. ఉన్నప్పుడు ఎందుకు తొలగించారు? టిచర్లు లేనప్పుడు అంటే వేరే విషయం. ఉన్నాకూడా తొలగించడానికి కారణం ఏమిటి? అసలు విషయాన్ని సూటిగా చెబితే మంచిది. డబ్బులు లేక ఈ కోర్సు లని ఎత్తేశారా? అట్లాఅయితే అవకాశం ఉన్న వరకయినా అర్హతగలవారికి ఎందుకు ఏర్పాటు చేయలేదు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— క్వాలిఫైడ్ వారిని ఎక్కడా తొలగించలేదు,

శ్రీ పి. వెంకటపతి:— తొలగించారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— ఆవేశపడకండి. చెప్పనివ్వండి. స్పెసిఫిక్‌గా చెబితే....

శ్రీ పి. వెంకటపతి:— స్పెసిఫిక్‌గా జవాబు అంటూ, మంత్రిగారు స్పెసిఫిక్‌గా సత్యధూరంగా చెబితే....

శ్రీ పి. ఇంద్రారెడ్డి;— నాకు అందించిన సమాచారం తప్పయితే. విద్యాశాఖలో ఏ స్థాయిలో అధికారులయినా దానికి కఠిన శిక్ష వేయడం జరుగుతుందని సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి:— స్పష్టమైన ఉదాహరణలతో ఇస్తాను. ఏచర్యతీసుకుంటారో చూస్తాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— చర్య తీసుకుంటానని సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎస్. గాధి లింగప్ప:- రాష్ట్రంలో జిల్లాకు 15 చొప్పున వృత్తి విద్యా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఏ ఏ జిల్లాలలో ఎన్ని పని చేస్తున్నాయి. గన్నవరంలో జడ్. పి. గర్ల్స్ హైస్కూలులో సక్రమంగా వొకేషనల్ కోర్సులు జరుగుతుండే, ఎందుకు తీసేసారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పెసిఫిక్‌గా చెప్పారు కనుక ఈ విషయంలో వివరాలు సేకరించి వారికి తెలియచేస్తాను. జిల్లాకు 15 ఉన్నత పాఠశాలలలో ఈ స్కీములు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ స్కీములు ఎక్కడెక్కడ ఏ స్థాయిలలో అనే సమాచారం సభాముఖంగా ఇస్తాను.

## భారత గ్రామీణ విద్యుచ్ఛక్తి సంస్థ ఇచ్చిన సహాయాన్ని వినియోగించుకొనుట

103-

*9052 - శ్రీ ఎ. ధర్మారావు :- విద్యుచ్ఛక్తిశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1986-87, 1987-88 సం. లందు ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ సర్వీసులను శక్తివంతం చేయడానికి భారత గ్రామీణ విద్యుచ్ఛక్తి సంస్థ ఇచ్చిన సహాయాన్ని పూర్తిగా వినియోగించుకొనుటలో ఆం, ప్ర. విద్యుచ్ఛక్తి మండలి విఫలమైన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలెవ్వి?

విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి (శ్రీ ఎన్, రాజారెడ్డి) :-

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా. 1986 - 87 లో, 1987 - 88 సంవత్సరాలలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్, ఢిల్లీవారు ఇచ్చిన సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోలేదా ? అంటే 'లేదు' అన్నారు. 1986 - 87 లో ఆర్. ఇ. సి. అప్రూ

వల్ కోసం ప్రభుత్వం పంపిన సబ్ స్టేషన్స్. ట్రాన్స్‌ఫార్మర్లు, సర్వీస్ కనెక్షన్లు ఎన్ని? ఎన్ని అప్రూవ్ చేశారు? ఎన్ని ఏగ్జిక్యూట్ చేశారు? ఎన్ని ఉపయోగించారు ? అట్లాగే 1987-88 కి సంబంధించిన వివరాలు చెబుతారా? పంపినవన్నీ శాంక్షన్ అయినాయని, ఉపయోగించలేదని, రైతులని నష్టపరిచారని ఉంది,

శ్రీ ఎన్. రాజారెడ్డి :- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారు వ్యవసాయానికి సంబంధించి 1986 - 87 వ సంవత్సరంలో రు. 17.22 కోట్లు ఎలొకేట్ చేశారు. రు. 18.22 కోట్లు రిసీవ్ చేసుకున్నాము. 1987 - 88 లో రు. 32.48 కోట్లు ఎలొకేట్ చేస్తే, రిసీవ్ చేసుకున్నది రు. 34.80 కోట్లు ఎక్సీడ్ అయినాము.

శ్రీ ఎ. ధర్మారావు:- టార్గెట్ ప్రకారం సర్వీస్ వైర్స్ అడుగుతున్నాను. వ్యవసాయ సర్వీసులకు ఎన్ని అప్రూవల్‌కు పంపారు? సబ్ స్టేషన్స్ ఎన్ని? అప్రూవ్ చేసినవి వినియోగించారా, లేదా? ఎగ్జిక్యూట్ చేయకుండా మిగిలిపోయాయా?

శ్రీ ఎన్. రాజారెడ్డి:- 1986 - 87 లో ఎగ్రికల్చర్ కనెక్షన్స్ మోటార్లకుగాను మన టార్గెట్ 70 వేలు ఉంటే ఎచీవ్‌మెంట్ 89 వేల 174.

శ్రీ ఎ. ధర్మారావు:- రాష్ట్ర కోటా కాదు అడిగేది. ఆర్. ఇ. సి. అప్రూవల్ అయినవి ఎన్ని వినియోగించుకోలేదు?

శ్రీ ఎన్. రాజారెడ్డి : ఆర్. ఇ. సి. కి సబ్‌స్టేషన్స్‌కి గాను పంపిన వివరాలు నావద్ద లేవు. సేకరించి ఇస్తాను.

శ్రీ ఎ. ధర్మారావు: తెలియకుండా ఎట్లా వచ్చారు ? అసంపూర్తిగా....

శ్రీ ఎన్. రాజారెడ్డి: ఆర్. ఇ. సి. వారు మనకు మూడు పద్దులలో డబ్బు కేటాయిస్తారు. విలేజెస్ క్రింద, ఎస్. పి. ఎ. సిస్టం ఇంప్రూవ్‌మెంట్ క్రింద ఇస్తారు. సబ్ స్టేషన్స్ వివరాలు తరువాత ఇస్తాను. వాయిదా వేసినా సరే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రశ్న మంగళ వారానికి వాయిదా వేస్తున్నాను.

# రవాణా ఆపరేటర్లు పాలసంచులను కల్తీచేయుట

104—

*9831 — సర్వశ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- కె. వెంకటరావు (మల్లేశ్వరం):- శ్రీమతి వై. సీతాదేవి, (ముదినేపల్లి):- సర్వశ్రీ జి. నాగిరెడ్డి, (ధర్మవరం):- పి. వెంకటరత్నం, (తిరువూరు):- కె. సత్యనారాయణ, (ఇబ్రహీంపట్నం) :- పశుసంవర్థక. మత్స్య పరిశ్రమశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ప్రైవేటు రవాణా అపరేటర్లు దారిలో పాలసంచులను కల్తీచేసి బూత్ ఏజెంట్లకు నష్టాన్ని, వినియోగదారులకు వ్యధను కలగజేస్తున్నారని వినియోగదారుల నుండి పాల బూత్ ఏజంట్ల నుండి ప్రభుత్వానికి ఏవైనా ఫిర్యాదులు అందినవా;

(ఆ) కల్తీచేసిన పాలసంచులను విక్రయానికై అందజేసినప్పుడల్లా సదరు ప్రైవేటు లారీ ఆపరేటర్లపై సర్-చార్జీ విధించి వినియోగదార్లు, బూత్ ఏజంట్లు పొందిన నష్టాన్ని భర్తీచేయుటానికై ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నవా?

పశుసంవర్ధకశాఖమంత్రి (శ్రీ రెడ్డి సత్యనారాయణ):-

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కరవాన్):- అధ్యక్షా, ఏ. పి. డైయిరీవారు వినియోగదారులకు సరఫరా చేస్తున్న ప్లాస్టిక్ పాల ప్యాకెట్స్‌లో కల్తీ జరుగుతున్నదని ఎన్నో ఫిర్యాదులను ఇవ్వడం జరిగింది. లేదనే సమాధానం కావడం శోచనీయం. నా నియోజకవర్గంలోని దాదాపు 20, 30 సెంటర్లలో ఈ పాలు కల్తీగా వస్తున్నాయి. ఇంజక్షన్స్ ద్వారా పాకెట్స్‌లో నీరు కలుపుతున్నారనే కంప్లయింట్స్ ఇచ్చారు. కాదని అంటున్నారు. మరొకసారి ఆలోచించాలి. ఎ. పి. డైరీవారు ప్రయివేటు లారీలద్వారా ట్రాన్స్‌పోర్టుచేస్తున్నారు. ఈ రకంగా అవకతవకలుచేసే ట్రాన్స్‌పోర్టు వారిని సస్పెండ్ చేశారా? బాధ్యులయిన వారి నుండి డబ్బు కట్టించుకున్నారా? డెయిరీవారు, ట్రాన్స్‌పోర్టువారు లాభపడుతున్నారు. వినియోగదారులు. బూత్ సెంటర్స్‌వారు నష్టపోతున్నారు. చర్యలు తీసుకునేందుకు ఏమి ప్రయత్నం చేస్తున్నారు ? అటువంటివారిని సస్పెండ్ చేస్తారా?

ఉదయం. గం. 9-00

శ్రీ రెడ్డి సత్యనారాయణ:— ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లనుంచి కల్తీజరుగుతున్నట్లు ఫిర్యాదులు రాలేదు. కాకపోతే ఇంజెక్షన్లద్వారా కల్తీచేయడం వంటివి జరుగుతున్నాయని వస్తే ఏడుగురిపై చర్య తీసుకునే ప్రయత్నం జరుగుతున్నది. ఇద్దరిపై పోలీసుద్వారా కేసులుపెట్టాము. కంప్లయింట్స్ వస్తే స్పేర్‌చేసేదిలేదు.

## భూ దురాక్రమణదారులకు స్వచ్ఛంధ వెల్లడి పథకం

105—

*9720 – శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూ దురాక్రమణదారుల కొరకు స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం యోచిస్తుందా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి;

(ఇ) ఆ పథకం ప్రయివేటు భూములకు కూడా వర్తిస్తుందా?

ఆర్థికశాఖామంత్రి: శ్రీ పి. (మహేంద్రనాధ్):—

(అ) సమాధానం లేదండీ.

(ఆ) వివరాలు రూపొందించడంలేదు.

(ఇ) లేదండీ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధ్యక్షా, హైదరాబాదు పట్టణంలో ఎంతో విలువగల భూములను భూ ఆక్రమణదారులు కబ్జాచేస్తున్నారు. బాగా ధనవంతులు ఇట్లా ఆక్రమించుకోవడం, ఇళ్లుకట్టుకొనడం, ప్లాట్లుచేసి అమ్మడం చేస్తున్నారు. హైదరాబాదులోను, ఇతర ముఖ్య పట్టణాలలోను ప్రభుత్వ భూములు ఎన్ని ఎకరాలవి ఉన్నాయి? ఎంత భూమిని కబ్జా చేశారు? వారిని తొలగించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

శ్రీ పి. మహేంద్రనాధ్:— సమాచారం సేకరించబడుతోంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ప్రభుత్వ భూమి ఎంత అంటే చెప్పలేకపోతే ఎట్లా? దీనికి సమాచారం సేకరించనవసరం లేదుకదా ? సమాచారం లేదంటే ఎట్లా?

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఈ దురాక్రమణలు ప్రభుత్వ భూములలోనేకాదు, మునిసిపల్ భూములు, వక్ఫ్ భూములకుకూడా వర్తిస్తుంది. సమాచారాన్ని సేకరించ మని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ఇంకా పూర్తికాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— వాయిదా వేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు: (మెట్‌పల్లి):— వాయిదా వేసే ముందు ఒక విషయం. వారు వేసినది చాలాముఖ్యప్రశ్న. అర్బన్‌లో ధరలు బాగా పెరిగిపోయాయి. ప్రయివేటు భూమి అయితే అర్బన్ సీలింగ్ డిక్లరేషన్ ఉంటుంది. ఎవరి భూమి ఎంత అనేది తెలుస్తుంది. డిక్లరేషన్ ఇవ్వకుండా కబ్జా చేసుకుంటూఉంటే, గుర్తించే అవ కాశం ఉండదు. దానికి ఎటువంటి చర్యలు తీసుకోలేము. హైదరాబాదులో ప్రయివేటు భూములుకాని గవర్నమెంటు భూములు కానీ ఎన్ని ఉన్నాయి? అట్లాగే అర్బన్ ఏరియా లలో ఎంత అనే లెక్క ఉందా? రిజిస్టర్ అయినవి ఉన్నాయా? రిజిస్టర్ కాకపోతే ఏద యినా లెజిస్లేషన్‌చేసి మెజర్‌చేసే ప్రయత్నం చేస్తారా? ఆ రకమైన లెజిస్లేషన్ ప్రభుత్వా నికి లేదు. వివరాలు కావాలి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— వారు చెప్పినట్లుగా ఇప్పుడిప్పుడే నియమాలు రూపొందించుకున్నాము. వాటిని అనుసరించి అవసరమైన చర్యలను తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఏమి నియమాలు? అయితే ప్రశ్న వాయిదా వేయండి. ఇది ప్రభుత్వానికికూడా చాలా అవసరమైనది.

ఇంటరప్షన్

వాయిదా వేసి, సరైన సమాచారం వచ్చేలా చర్య తీసుకోండి. నిబంధనలు రూపొందించామన్నారు. ఏమిటవి? చట్టరూపంగా నిబంధనలు తీసుకుంటున్నారా? వివరంగా చెప్పమనండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— రూల్స్ సభా సమక్షంలో ఉంచబడినాయి.

శ్రీ ఎం. ఓంకార్: (నరసంపేట):— నల్లధనం ఉందని సెంట్రల్ గవర్నమెంట్ సెల్ఫ్‌డిక్లరేషన్ అని పెట్టింది. ఎందుకు? కేవలం నల్లధనం సంపాదించుకున్న పెద్ద వ్యాపారస్థులకు లాభంచేసే ఉద్దేశంతో. నల్లధనాన్ని కనిపెట్టడం చాతకాక చేశారు. అది విఫలమైంది. బ్లాక్‌మార్కెటర్లకు లాభం కలిగింది. ఇది భూమి సమస్య. నల్లధనంలాగా సంచులలోనో, అల్మారాలలోనో దాచుకునేది కాదు. కంటికి కనపడేది, దీనికి వాలంటరీ

డిస్క్లోజర్ అనే పేరుతో దురాక్రమణ చేసిన వారికే దాఖలు చేయటానికి చట్టరీత్యా అనుమతినివ్వడం తప్ప ఇంకొకటి అవుతుందా? కనుక ఈ విధానాన్ని రద్దుచేసి సరైన సిబ్బందిని పెట్టి ఎక్కడెక్కడ ఏ రకంగా భూ దురాక్రమణలు జరిగాయన్నది తెలుసుకుంటారా? ప్రత్యేక యంత్రాంగం పెడతారా? అటువంటివి రద్దుచేస్తారా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- డిమాండుమీద చర్చ ఉంది కదా? దానిలో మాట్లాడవచ్చు. ప్రశ్నవాయిదా వేయడం....

శ్రీ ఎం. ఓంకార్:- నేను వేసే ప్రశ్న వేరు. ఈ రకమైన స్కీము మంచిది కాదంటున్నాను. రద్దు చేస్తారా అన్నాను. దీనికి వాయిదా అవసరం లేదు. చెప్పమనండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:- వారి సూచన ప్రభుత్వానికి అందింది. అదికూడా ఆలోచనలో ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ: (గుంటూరు-1):- స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ప్రభుత్వం యోచిస్తుందా'? అంటే 'అవును' అని చెప్పారు. పట్టణప్రాంతాలలోకానీ, గ్రామీణ ప్రాంతాలలో కానీ ఎక్కడెక్కడ స్వాధీనం చేసుకున్నారో చెపుతారా? అంటే, వివరాలు ఇస్తారా? అంతకంటే అవివేకం మరొకటి ఉండదు. ఈ స్కీమును రద్దుచేసి భూ దురాక్రమణ చట్టాన్నే పటిష్టంచేసి, స్పెషల్ మెషినరీని క్రియేట్ చేసి, ప్రభుత్వం భూములను ఆక్రమించుకున్నవారిపై చర్యతీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్:- ఇప్పుడే మనవి చేశాను. ప్రభుత్వ ఆలోచనలో మాత్రం ఉంది. ఈ సూచనకూడా వచ్చింది. పరిశీలనలో ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ:- చట్టాన్ని పటిష్టంచేసి, వారి నుంచి భూమిని స్వాధీనం చేసుకొంటారా అని నా ప్రశ్న.

శ్రీ పి. మహేంద్రనాథ్:- ఉద్దేశమే అది,

శ్రీ మహమ్మద్ జాని:- కావచ్చు. అమలు చేస్తారా?

శ్రీ ఎ. నరేంద్ర:- మంత్రిగారు కాంట్రడిక్టరీగా చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్నవేసిన గౌరవ సభ్యులు వాయిదా అడిగారు.

శ్రీ ఎ. నరేంద్ర: కావచ్చు. కానీ సభకు వచ్చిన తరువాత హవుస్ ప్రాపర్టీ అవుతుంది. వారు కోరినంత మాత్రాన వాయిదా వేసే పనిలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్:_ చాలా సమాచారం ఇచ్చాను. వాయిదా వేసే అవసరం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:_ కన్సిడరేషన్‌లో ఏవి ఉంది? ఏదిలేదు? వాలంటరీ డిస్‌క్లోజర్ రద్దు చేస్తారా? అని ఓంకార్‌గారు ప్రశ్నిస్తే పరిశీలనలో ఉందన్నారు. స్వచ్ఛందంగా వివరాలు తెలుపడానికి పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారా అంటే అవునన్నారు. ఏది నిజం? ఏది అవునంటారు? ఏది కన్సిడరేషన్‌లో ఉంది?

ఉదయం. శ్రీ పి. మహేంద్రనాథ్:_ భూ దురాక్రమణదారుల కొరకు స్వచ్ఛంద వెల్లడి
గం. 9_00 పథకాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా ? అన్నారు యోచిస్తున్నదని చెప్పాను.

శ్రీ ఎ. నరేంద్ర:_ అవునండీ, యోచిస్తున్నదని చెప్పారు. ఇందాక ఓంకార్ గారు చెప్పినట్లు వాలంటరీ డిస్‌క్లోజర్స్ క్రింద లీగలైజ్ ప్రభుత్వం చేసిన వారు అవుతారు. ఎందుకంటే వాళ్ల డిస్‌క్లోజ్ అనుకొంటే డిస్‌క్లోజ్‌చేసిన తరువాత లీగలైజ్ చేయాలి. ఏవరయితే ఆక్రమించుకొన్నారో వాడికే ఇది చేయమని ప్రభుత్వం వుత్తర్వులు జారీచేయబోతువన్నదా అనేదికూడా పరిశీలిస్తున్నారు. అదికూడా పరిశీలిస్తున్నారు. ఇదికూడ పరిశీలిస్తున్నారు ఏ పరిశీలనతో ముందుకు వస్తారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:_ ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన సూచనకూడ వచ్చింది. అదికూడా కన్సిడరేషన్‌లో వుంది. ఫైనల్‌గా నిర్ణయం తీసుకోలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నరేంద్ర:_ అయితే ఇంకా ఏదికూడా నిర్ణయం జరగలేదు.

## పెట్రోలులో కిరసనాయిలు కలుపుట

106—

*9093—సర్వశ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):— సి.హెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర, అర్. ఎస్. వాసిరెడ్డి:— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా,—

(అ) పెట్రోలులో కిరసనాయిలును కలుపుతున్న విషయం వాస్తవమేనా:—

(ఆ) అయినచో. దానిని అరికట్టడానికి తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున పౌరసరఫరాలశాఖామంత్రి (శ్రీ ఎం. గోపాలకృష్ణ):—

(అ) కొంతమంది డీలర్లు కిరోసినును పెట్రోలుతో కల్తీ చేస్తున్న సంఘటనలు గురించి ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

(ఆ) పెట్రోలులో కల్తీ జరిగినట్లు అనుమానించిన సందర్భాలలో ఆ పెట్రోలు మచ్చులను సేకరించి, నిల్వలను స్వాధీనపరచుకోవడం జరిగింది. ఆ కేసులను నిత్యావసర వస్తువుల చట్టంలోని 6—ఎ విభాగం క్రింద కలెక్టరు లేదా జాయింటు కలెక్టరుకు దాకలు చేయడం జరిగింది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— జిల్లాల్లో గాస్‌నూనెను పెట్రోల్‌లో కలపడం సర్వసాధారణమైపోయింది. పెట్రోల్‌లో గాస్ నూనెను కలవడానికికూడా గాస్‌నూనె డీలర్స్ ఏదో కొంత కేటాయింపులు చేసుకొని అమ్ముతున్నారు. ఏదో 6 — ఏ విభాగం ప్రకారంగా జాయింట్‌కలెక్టర్ దగ్గర దాకలు చేయడం, మరల ఆ పెట్రోల్ బంకులు యధేచ్ఛగా ఈ అడల్ట్రేషన్‌లో పాల్గొనడం పెట్రోల్‌లో కిరోసన్ కలుపుతున్నారని మంత్రిగారే ఒప్పుకొన్నారు. దీనివలన వాహనాలు చెడిపోతున్నాయి. కాబట్టి ఈ ఒక్క సంవత్సరంలో రాష్ట్రంలో ఎన్ని కేసులు పట్టుకోగలిగినారు? ఎన్ని బంకులను సీజ్ చేయగలిగినారు?

శ్రీ ఏం. గోపాలకృష్ణ:— 1987 వ సంవత్సరంలో 170 బంకులలో శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. అందులో 67 బంకులలో 17 చోట్ల అడల్ట్రేషన్ జరిగినట్లుగా నిర్ధారణ అయింది. వాటిపై చర్యలు తీసుకోవడం జరిగింది 17 శాంపిల్స్‌మాత్రం అడల్ట్రేషన్‌గా నిర్ధారించడం జరిగింది. వారిపై చర్యలు తీసుకొని బంకులు సీజ్ వేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 6-ఎ విభాగం అని వారు మెన్షన్ చేశారు. కాబట్టి ఈ నిత్యావసర వస్తువుల చట్టంలోని 6-ఎ విభాగం లోపల అది అతి సాధారణ వ్యక్తులమీద ప్రయోగిస్తున్నారు. వ్యవసాయదారుడు తన ధాన్యాన్ని ప్రక్క జిల్లాకు తీసుకుపోతే ఆ ధాన్యాన్ని సీజ్‌చేసి, బండిని సీజ్‌చేసి. ఆ వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. కానీ పెట్రోల్ బంకులు అడల్ట్రేషన్ చేసినట్లు స్పష్టమైన సమాచారం అందినప్పుడు ఎన్ని బంకులను సీజ్ చేసినారు? వాళ్ళ డిపాజిట్స్ ఫోర్‌ఫీట్‌చేసి ఒక పెట్రోల్ బంకునయినా రాష్ట్రంలో సీజ్ చేయగలిగినారా? పెద్ద, పెద్ద వాళ్లు, పెట్టుబడిపెట్టేవాళ్లు. లక్షలలో వ్యాపారంచేసే వాళ్లను ఏమి చేయడం లేదు. ప్రొసీడింగ్స్ పెండింగులో వున్నాయనేది వేరే విషయం.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- గౌరవ సభ్యులతో నేను ఏకీభవిస్తున్నాను. అడల్ట్రేషన్ జరిగిన మాట వాస్తవమే. కానీ ఏ రాష్ట్రంలో జరగినంత పెద్ద ఎత్తున దాడులుచేసి వాటిపైన చర్యతీసుకోవడం జరిగింది.

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒకసారి అడల్ట్రేషన్ చేసిన బంకును మరల పనిచేయకుండా చేయాలి. ఆ విధంగా ఏ ఒక్క బంకునయినా పనిచేయకుండా సీజ్‌చేసి, లైసెన్స్ రద్దుచేసి, డిపాజిట్స్ ఫోర్‌ఫీట్‌చేసిన సంఘటన ఏదయినా రాష్ట్రంలో వుంటే ఒకటి చెప్పండి.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- 1986 వ సంవత్సరంలో 273 కేసులు బుక్‌చేసి 257 మందిని అరెస్ట్‌చేసి, 1 కోటి 59 లక్షల 37 వేల 707 రూపాయలు వర్త్ అయిన అయిల్‌ను సీజ్‌చేయడం జరిగింది. 1987 వ సంవత్సరంలో 192 కేసులు బుక్‌చేసి 181 మందిని అరెస్ట్‌చేసి 1 కోటి 49 లక్షల 22 వేల 18 రూపాయల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 1988 వ సంవత్సరంలో 140 కేసులు బుక్‌చేసి. 83 మందిని అరెస్ట్‌చేసి 64 లక్షల 88 వేల 961 రూపాయల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరిని ఇందులో రక్షించే విధానం లేదు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- నిత్యావసర వస్తువుల చట్టంక్రింద కేసులు పెడుతున్నారు. అవి నడుస్తున్నాయి. అరెస్టులు చేసినారు. ఫోర్‌ఫీట్ చేసినారు. పెట్రోల్

బంకుల వారిని అరెస్ట్‌చేసినా లక్షలరూపాయలు ఫోర్‌ఫీట్‌చేసినా వాళ్ళుమరలా అడల్ట్రేషన్ చేసి పే చేయగలుగుతారు. కోర్టులో సమర్ధవంతంగా గెలువగలుగుతారు. అదే చిన్న వ్యాపారస్థుడిని వాడు మరల కోలుకోకుండా నిత్యావసర వస్తువుల చట్టంలోని నిబంధనలు వాడిమీద పెడుతున్నారు. సీజ్‌చేస్తున్నారు. ఫోర్‌ఫీట్ అవుతున్నారు. అరెస్ట్ అవుతున్నారు, రాష్ట్రంలో ఒక్క పెట్రోల్ బంకును, గాస్ నూనెను పెట్రోల్‌లో కలిపి అడల్ట్రేషన్ చేసినారని వస్తే దానిని సీజ్ చేయవచ్చు. దానిని డీ ఫండ్ చేయవచ్చు. అలాంటిది రాష్ట్రంలో ఏ ఒక్కబంకును అయినా చేయగలిగిరా?

They can effectively fight the cases in the Court of law, because they have got money.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- కేసు నిర్ధారణ అయింది అంటే అక్కడ ఆ బంకును సీజ్ చేసినట్లు, అరెస్ట్‌చేసినట్లే లెక్క.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— ఒకటయినా నిర్ధారణ కాలేదన్నమాట.

Prima facie itself is sufficient to seal the bunk.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- మేము తీసుకొన్న చర్యలు అడల్ట్రేషన్ మీదనే. ఇ. సి. యాక్ట్ క్రింద వారిమీద చర్య తీసుకొని వారిని అరెస్టుచేసి సీజ్‌చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అంటే అడల్ట్రేషన్ చేసిన పెట్రోల్ బంకును సీజ్‌వేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదంటారా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- సీజ్ చేసామంటున్నాము గదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు;— ఎ బంకులను సీజ్ చేసినారు?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- 1988వ సంవత్సరంలో 140, 1987 వ సంవత్సరంలో 192, 1986 వ సంవత్సరంలో 273 బంకులను సీజ్‌చేశాము. అంతమందినికూడా అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- ఇప్పుడు పెట్రోల్‌బంకులు చాలాస్థలాల్లో నాకు తెలిసినంతవరకు మహబూబ్‌నగర్ జిల్లాల్లో అలంపూర్ చౌరస్తాలో ఒకబంకును. షాద్ నగర్‌లోఒకటి కొడంగల్‌లో ఒకటి, ఇలా సీజ్‌చేశారు. ఇవన్నీ మూతపడి 3, 4 సంవత్స

రములయినది. అందువలన ఆ వూళ్ళల్లో పెట్రోల్ దొరకడంలేదు. సీజ్‌చేయడంలో మాకు ఏలాంటి అభ్యంతరం లేదు. దీనివలన పెట్రోల్ లీటరు 10 రూపాయలు వున్నది. 20 రూపాయలు ఎక్కువచేసి అమ్ముతున్నారు. కాబట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అక్కడ పెట్రోల్ దొరికే విధంగా చేసే వుపాయం ఆలోచిస్తారా?

శ్రీ ఏం. గోపాలకృష్ణ:— పెట్రోల్‌కానీ. డీజల్‌కానీ, కిరోసిన్‌కానీ. పంపిణీ విధానం పూర్తిగా కేంద్రప్రభుత్వం వారి సూచన ప్రకారం ఆయిల్ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదు. వాటిపై పర్యవేక్షణ చేయడం, తప్పుచేసిన పరిస్థితులలో ఆ వ్యక్తిని శిక్షించడం తప్పించి రాష్ట్రప్రభుత్వానికి దీనిని క్రమబద్ధం చేసే పరిస్థితిలేదు, అయినాకూడా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. ఈ కల్తీకి అవసరమైన కిరోసిన్ దొరకకుండా చేయాలనే వుద్దేశ్యంతో కిరోసిన్ పంపిణీ విధానాన్నికి పూర్తిగా రాష్ట్రప్రభుత్వానికి యివ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే సంచార ప్రయోగశాలలనుండా ఈ శాంపిల్స్ తీసి తక్షణం ఎక్కడికక్కడ పరిశీలించి వారిపై చర్య తీసుకొనే విధానాన్నికూడా ఈ మధ్యనే మద్రాసు రాష్ట్రంలో ఏర్పాటుచేయడం జరిగింది. దానిని ఈరాష్ట్రంలోకూడా ఏర్పాటు చేయాలని ఆయిల్‌కంపెనీలు కోరడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఏవరినికూడ రక్షించడానికి ప్రభుత్వం అంగీకరించదు. కఠినంగా శిక్షించడానికి సిద్ధంగా వున్నది. గౌరవసభ్యులు సూచనపై వాటిని దృష్టిలో పెట్టుకొని కఠినంగా వ్యవహరిస్తుంది.

శ్రీ పి. నర్సిరెడ్డి:— వారిపై చర్యతీసుకోవడంలో మాకు ఏలాంటి అభ్యంతరం లేదు, కల్తీ వున్నప్పుడు తప్పకుండా వారికి శిక్ష విధించవలసిందే. కానీ ఈ పెట్రోల్ బంకులు కొన్ని వూళ్లల్లో ఒక్కొక్కటే వున్నవి. అలంపూర్ చౌరస్తాలో షాద్‌నగర్‌లో ఒకటి వున్నవి. ఒకరోజు మంత్రిగారు అటు వెళ్లుతున్నప్పుడు మంత్రిగారి కారులో పెట్రోల్‌అయిపోతే దాని ఖరీదుకంటే డబుల్ డబ్బు ఇచ్చి వారే పెట్రోల్‌ను బ్లాక్‌లో కొనుక్కోవలసి వచ్చిందని పత్రికలో వచ్చింది. అలా జరగకుండా సామాన్య మానవునికి ఎల్లప్పుడు లభ్యం అయ్యేపద్ధతి ఏమయినా చూస్తారా? దానికి ఏమయినా మార్గాలు వున్నాయా? ఆ విషయాన్ని ఏమయినా ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— పంపిణీ విధానంలో రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి అధి
ఉదయం. కారం లేదు. కేంద్రప్రభుత్వ ఆధీనంలోనే అయిల్ కంపెనీల పంపిణీ విధానం వుంది.
గం. 9—20 ఎక్కడైనా బంక్ క్లోజ్ చేసే ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ చేయవలసిందని ఆయిల్ కంపెనీలను కోరడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర:- చాలా కేసులలో డీలర్స్‌ను శిక్షించామని మంత్రిగారు తెలిపారు. ఎవరిమీద కేసులు పెట్టారు? ఎన్ని బంక్స్ బంద్ అయివున్నాయి? ఎన్ని రోజుల నుండి బంద్ అయివున్నాయి?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- రాష్ట్రంలో నాలుగు ఆయిల్ కంపెనీలు 1064 బంక్స్ నిర్వహిస్తున్నాయి. '88 లో 140 బంక్స్ క్లోజ్ అయ్యాయి. 88 మందిని అరెస్టు చేయడం జరిగింది. 64,83,960 రూపాయల విలువగల ఆయిల్‌ను సీజ్‌చేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర:- బంద్ అయిన వాటిలో కోర్టుకు వెళ్లి తిరిగి తెరచుకున్న బంక్స్ ఎన్ని వున్నాయి?

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) కత్తీవల్ల వాడకందారులు చాలా నష్టపడు తున్నారు. మోటారుకార్లు, ట్రాక్టర్లు ఇంజన్స్ దెబ్బతింటున్నాయి. కనుక వాడకందారుల నష్టాన్ని పూడ్చటానికి రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- వినియోగదారులకు కలిగే నష్టాన్ని పూడ్చే బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై లేదు. కేంద్రప్రభుత్వంకు చెప్పాము. డిస్ట్రిక్ ఫోరమ్స్‌క్రింద న్యాయ స్థానాలు కొత్తగా ఏర్పాటుచేస్తూ వాటిద్వారా నష్టాన్ని భర్తీ చేసుకునే విధానం వుంది.

శ్రీ కె. వివేకానంద:- (గోపాలపురం):- బంక్స్‌లోనే కాకుండా రవాణాఅయ్యే టప్పుడు మార్గమధ్యంలో డ్రైవర్లు, లారీలను ఆపి కిరసనాయిల్‌తో నింపుతున్నారు. విశాఖపట్టణం నుండి వచ్చే లారీలను అనేకసార్లు పట్టుకోవడం జరిగింది. దానిని అరికట్ట టానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- మార్గమధ్యంలో పట్టుకొంటున్నప్పుడు లారీలను సీజ్ చేయడం, డ్రైవర్స్‌ను పట్టుకోవడం జరుగుతున్నది.

## పామోలిన్ నూనె కేటాయింపు

107—

*9674 — సర్వశ్రీ ఏన్. రాఘవరెడ్డి, జె. వెంకయ్య (అల్లూరు) బి. వెంకటే శ్వరరావు, (మధిర) పి. వెంకటపతి:— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయ ములు తెలిపెదరా;—

(అ) భారత ప్రభుత్వం రాష్ట్రానికి పామోలిన్ నూనె కేటాయింపును 20 వేల నుండి దాదాపు 5,500 టన్నులకు తగ్గించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో. కేటాయింపును తొలి స్థాయికి పునరుద్ధరించుటకై తీసుకున్న చర్య ఏమి?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:—

(అ) మరియు (ఆ)

కేంద్రప్రభుత్వం దిగుమతి చేసుకున్న వంట నూనెల కేటాయింవును 1988 ఫిబ్ర వరి నుండి గణనీయంగా తగ్గించింది. 1987 అక్టోబరు నుండి డిశంబరు వరకు 21,000 మెట్రిక్ టన్నుల మేర వున్న నూనె కేటాయింపును, 1988 ఏప్రిల్‌లో 7,200 మెట్రిక్ టన్నులకు తగ్గించింది. కార్డు ఒక్కింటికి కనీసం ఒక కిలో చొప్పున పంపిణీ చేయ డానికి వీలుగా కనీసం 12,700 మెట్రిక్ టన్నుల నూనెను కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కేంద్రం 1988 జూన్, జూలై నెలల్లో నెలకు 8,000 మెట్రిక్ టన్నుల చొప్పున ఈ కేటాయింపును పెంచింది.

శ్రీ పి. వెంకటపతి:— కేటాయింపును తగ్గించటానికి కారణం ఉత్పత్తిలో తరుగు దల కారణమా, లేక దిగుమతిలో తరుగుదల కారణమా; లేక రాజకీయంగా పక్షపాతం చూపటము కారణమా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— 27 వేల టన్నుల నుండి 7 వేల టన్నులకు తగ్గించ టాన్ని రాష్ట్రప్రభుత్వం నిరసన తెలియచేసింది. కార్డుకు కిలో ఇచ్చే అవకాశం కల్పించా లని అందుకు 72,700 టన్నులకు తగ్గకుండా ఎలాట్ చేయాలని ముఖ్యమంత్రిగారు కేంద్రమంత్రి సుఖరాం గారికి ఉత్తరాలు వ్రాయటం జరిగింది. మరి కేంద్రం ఎందుకు తగ్గించిందో సభ్యులు తమంతట తామే నిర్ణయించుకుంటే బాగుంటుంది.

శ్రీ పి. వెంకటపతి:— మా అంతట మే మే తెలుసుకుంటే మీరెందుకు?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— మేము అడిగిన సందర్భంలో రైతులకు మంచి ధర రావాలని, సపోర్ట్‌ప్రైస్ పెరగాలనే ఉద్దేశ్యంతో కోటా తగ్గించడం. మార్కెటులో ఆయిల్ రేటు పెరగాలనే ఉద్దేశ్యంతో తీసుకున్న చర్య అని కేంద్రం మాకు తెలియ చేయటం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మార్కెటులో ఆయిల్ రేటు 23, 24 రూపాయల వరకూ వెళ్లింది. కాని అది రైతులకు గిట్టటంలేదు. వేరుసెనగ వచ్చిన వెంటనే పెంచలేదు. రైతుల నుండి మధ్యదళారుల చేతుల్లోకి వెళ్లిన తరువాత పెంచారు. అందువల్ల అది రైతులకు, ఇటు వాడకందార్లకు కాకుండా మధ్యలో దళారులకు లాభం వచ్చింది, దానిని అరికట్టటానికి కేంద్రానికి ఏ సూచనలు చేశారు? ఇతర రాష్ట్రాలలో ఏపద్ధతి అవ లంబిస్తున్నారు?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— ముఖ్యమంత్రిగారికి సుఖరాంగారు 13.5.1988 నాడు లెటర్ వ్రాయడం జరిగింది. అందులో ఆయిల్ రేటు పెరగడంవల్ల రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఆయిల్ రిలీజ్‌ను తగ్గించాము. ఫారిన్ ఎక్చేంజ్‌కూడా సేవ్ అవుతుంది. ఈ రెండు కారణాలవల్ల తగ్గించడం జరిగింది, దానిని పెంచే పరిస్థితి లేదు. ఆయిల్ రేట్ మార్కెటులో పెంచడానికి కోటా తగ్గించాము అని వారు వ్రాయడం జరిగింది. అవి సభ ముందు పెట్టడం జరిగింది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— అధ్యక్షా కోటా క్రింద 21 వేల నుంచి 7 వేలకు తగ్గింది అన్నారు. భారత ప్రభుత్వం పెద్ద పట్టణాలకు మాత్రమే పట్టణ జనభా ప్రాతిపదికమీద కేటాయిస్తున్న మాట నిజమా? ఏ ఏ పట్టణాలకు ఎంతెంత కేటాయించారు? ఇతర రాష్ట్రాలలోని పట్టణాలకు ఎంత యిస్తున్నారు? అక్కడి కంటే మనకు తగ్గినదెంత? మరొక ప్రశ్న. నూనె బదులు నెయ్యి విషయం ఆలోచించండి. నెయ్యి విలువలు ఎక్కువగా ఉన్నాయి. ఉదయం. గం. 9—3

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రొట్టె బదులు కేకు తిన్నట్లు....

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— అదికాదు పాలకేంద్రాలలో నెయ్యి నిలువలు ఎక్కువగా ఉన్నాయి. నూనె వస్తువులు తగ్గితే, నెయ్యి ఎందుకు వాడరాదు. భారత ప్రభుత్వం వారు ఇతర పట్టణాలలో ఏ మేరకు ఏ ప్రాతిపదికలు ఇస్తున్నారు?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- ఇతర పట్టణాల పరిస్థితి తెలియదు. మావద్ద ఆ సమాచారం లేదు. నెయ్యి వాడవచ్చు కదా నూనె బదులు అన్నారు. డబ్బున్నవారు ఇప్పటికే వాడుతున్నారు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- ప్రభుత్వ పాలసీ ఏమిటి? పామాలిన్ ఎట్లా కేటాయిస్తున్నారు? పట్టణాలలో ఎట్లా ఇస్తున్నారు? పల్లెలలో ఎట్లా ఇస్తున్నారు? ఆ విధానం ఏమిటి? ఇతార పట్టణాలలో ఇచ్చేది చెప్పలేదు. మీరే ఆలోచించుకోండి, చేసుకోండి అనే దురుద్దేశంతో పూర్తి సమాచారం లేకుండా, రాజకీయాలకు రచ్చబండగా చేయడం మంచిదికాదు. ఈరాష్ట్రానికి ఎందుకు తక్కువగా ఇస్తున్నారు అనే విషయాని చెప్పాలి.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- ఎందుకు తక్కువగా ఇచ్చారనేది చెప్పలేను. రాష్ట్రంలో ప్రతి రూరల్, అర్బన్ ఏరియాలలో ఇవ్వాలని, లూజ్ ఆయిల్ పల్లెలలో, పాకెట్స్ పట్టణాలలో పంపిణీ చేయాలని కేంద్రం ఇచ్చిన అదేశాల మేరకుచేయడం జరుగుతుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- మిత్రులు నెయ్యి సంగతి చెప్పారు. ఆ విషయం మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుంది. డెయిరీ డెవలప్‌మెంట్ ఇన్‌స్టలేషన్స్, ఫెడరేషన్స్ స్వయంగా చూశాము. నెయ్యి స్టాక్ చేయలేని పరిస్థితి ఉంది. ఏమిచేయాలో అర్థంకాదు. మార్కెట్‌లో అమ్ముకోలేని పరిస్థితి ఉంది. కనుక నూనె తక్కువగా ఉన్నందున దాని బదులు నెయ్యిని అదే ధరకు తగ్గించి అమ్మితే, ప్రజలకు ఉపయోగపడినట్లు ఉంటుంది. నెయ్యి పాడుకాకుండా ఉంటుంది. రాఘవరెడ్డిగారు సరిగ్గా అర్థంచేసుకున్నట్లు లేదు. కొన్ని లక్షల టన్నుల నెయ్యి వృథాగా ఉంది. అనవసరంగా పడేసే బదులు ప్రజలన్నా ఉపయోగించుకుంటారుకదా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- ఈ ప్రశ్న నూనెకు సంబంధించినది. వేరే ప్రశ్న వేస్తే ముఖ్యమంత్రిగారు పరిశీలించి, ఏమిచేయాలో చేస్తారు.

శ్రీ ఎం. బాగారెడ్డి:- కొన్ని లక్షల టన్నుల నెయ్యి వృథా అవుతున్నదని సభ్యులు ఆరోపణ చేస్తున్నారు. ప్రశ్న వేసినా వేయకపోయినా, లక్షల టన్నుల నెయ్యి కనుక ఆలోచించాలి. నిజాంగారు మధ్యప్రదేశ్‌లో ఒక రాజుగారికి మంచి నెయ్యి ఉంటుంది కనుక పంపించండి అంటే వందల టన్నుల నెయ్యి పంపారు. నిజాంగారు మరచిపోయి వాడలేదు. చెప్పే ధైర్యం ఎవరికీ లేకపోయింది. కొన్ని సంవత్సరాల తరువాత చూశారు. అప్పుడు సాలార్జంగ్‌గారున్నారు. ఆ నెయ్యి వానన వచ్చి పాడయి

పోయింది. రాజాబహద్దూర్ వెంకటరాంగారు కమీషనర్ ఆఫ్ పోలీసుగా సిటీకి ఉండే వారు. వారితో దానిని పారేయమని పి. ఎం. గారు సలహా ఇస్తే. నిజాంగారు వారితో మందిరాలలో దీపాలు వెలిగించుకుంటారు కదా, అమ్మి డబ్బు తెండి అంటే. ఆ నెయ్యి గోతిలో పడేసి వెయ్యి, రెండువేల రూపాయలు తెచ్చి ఇస్తే నిజాం అన్నాడట.... "కిత్‌నా అకల్‌మంద్ హై దేతో వెంకట్రాంరెడ్డి. తూ కితనా బేవకూఫ్ హై" అని పి. ఎం. ని. అన్న విధంగా, ఆపరిస్థితి రాకుండా చేయాలి. ప్రశ్న అడిగితేనే ఆలో చిస్తామని లేకపోతే లేదని కాదు. అటువంటి వాతావరణాన్ని క్రియేట్ చేయకండి.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— సివిల్ సప్లయిస్ శాఖ వారు కనీస మానవులకోసం ఎసెన్షియల్ కమాడిటీస్‌ను పంపిణీ చేస్తారు. అంతే కానీ నెయ్యి, కోళ్ళు మొదలైనవి పంపిణీ చేసే పద్ధతి లేదు. కనుక వేరే ప్రశ్న వేస్తే సంబంధిత మంత్రిగారు చర్య తీసుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— నిత్యావసర వస్తువులలోదే నెయ్యి కూడా. లక్షల టన్నుల నెయ్యి వృధాగా ఉంది. కొన్ని రోజులలో చెడిపోవచ్చు కూడా. దాని బదులు ప్రజలకు తక్కువ ధరకు ఇస్తే కొంతైనా నష్టాన్ని తగ్గించుకోవచ్చుకదా?

శ్రీ సి. నర్సిరెడ్డి:— మేముకూడా చూశాము అధ్యక్షా. డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌లో చాలా మోతాదులో వెన్న. నెయ్యి ఉంది. వాడకపోతే పాడవుతుంది. ప్రస్తుతం బాగా ఉంది. ప్రభుత్వం గమనించి, ఆ నెయ్యి పాడుకాకుండా, తక్కువ ధరకైనా ప్రజలకు అమ్మితే, తక్కువ నష్టంతో పోతుంది. ప్రజలకు ఉపయోగపడు తుంది. మంత్రిగారి సబ్జెక్ట్ కాకున్నా, ప్రభుత్వ బాధ్యత కనుక పరిశీలించి, తగిన చర్య తీసుకొని, దానిని ఉపయోగించే విధానాన్ని చూస్తారా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— తప్పకుండా ఈ సూచనను ప్రభుత్వ దృష్టికి తెస్తాను.

డా. ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి):— అధ్యక్షా, గ్రీన్, ఎల్లో కార్డులపై ఒక కిలో నూనె ఇస్తున్నారు. గ్రీన్ కార్డు హోల్డర్స్‌కి పామాలివ్ ఇచ్చి, ఎల్లోకార్డుల వారికి వేరుశెనగ నూనెను ప్రొక్యూర్‌చేసి 1. 2 రూపాయల మార్జిన్‌లో సప్లయిచేసే విధానంపై ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— మనరాష్ట్రంలో లభ్యం అవుతున్న వేరుశెనగనూనెను ప్రొక్యూర్‌చేసి ప్రజలకు పంపిణీ చేయాలనే ఆలోచన ఉంది. అదే మేరకు ఒక విధా

నాన్ని అమలుచేస్తే, రాష్ట్రప్రభుత్వానికి మన రాష్ట్రంలో లభ్యమయ్యే నూనెను సేకరించడానికి అధికారంలేదని కోర్టులో ఛాలెంజ్ చేయడం వల్ల వివాదంలో పడింది. సుప్రీంకోర్టులో కేసు ఫైనల్ కాగానే వేరుశెనగనూనె ప్రొక్యూర్ చేసి ఈ విధంగా పంపిణీ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

## కొండెపి, అనకుర్తిపూడిల మధ్య కాజ్ వే

108—

*9140— శ్రీ జి. అచ్యుతకుమార్ (కొండపి):— పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:—

(అ) ప్రకాశంజిల్లా. కొండెపి మండలంలోని, కొండెపి అనకుర్తిపూడిలమధ్య ఒక యేడాది క్రితం నిర్మించబడిన కాజ్ వే శిథిలావస్థలో నున్నాదా;

(ఆ) అయినచో, అందుకుగల కారణము లేవి; దానిని మరమ్మత్తు చేయుటకు తీసుకొన్న చర్య ఏమి?

పంచాయతీరాజ్‌శాఖామంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):—

(అ) 1981 వ సంవత్సరంలో, రూ. 96,000/-ల అంచనా వ్యయంతో కొండెపి నుండి అనకర్లపూడి (అంకుర్తిపూడికాదు) వరకు గల మండల ప్రజా పరిషత్తు రోడ్డుపైవున్న కాజ్‌వేను పూర్తిచేయడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద పైన పేర్కొన్న కాజ్‌వేకు కంకరవేసి, దానిపై కాంక్రీటు వేరింగ్ కోట్‌ను వేయడానికి రూ. 85.000/- ల అంచనా వ్యయాన్ని 1982 - 83 లో మంజూరుచేయడం జరిగింది. ఇది 1982 ఆగస్టులో పూర్తి అయింది. 1987 అక్టోబరు నెలలో తుఫాను సంభవించినప్పుడు రెండుచోట్ల కాజ్‌వేకి ఉన్న వేరింగ్‌కోట్ దెబ్బ తిన్నది.

(ఆ) 1987 అక్టోబరులో తుఫాను సంభవించినప్పుడు విపరీతమైన నదీ ప్రవాహం వలన, రెండుచోట్ల వేరింగ్‌కోట్ కొట్టుకుపోయింది. ఆ స్థానంలో ఇటుకను నింపి దెబ్బతిన్న భాగాన్ని మరమ్మత్తుచేసి తాత్కాలికంగా రాకపోకలను పునరుద్ధరించడం జరిగింది. కాజ్‌వేలో 2 అడుగుల వ్యాసంగల సిమెంటు పైపులతో 2 తూములను

అమర్చడానికి జాతీయ గ్రామీణ ఉపాధికల్పన కార్యక్రమం క్రింద రూ. 90,000/-లను మంజూరు చేయడం జరిగింది. ఈపని త్వరలో పూర్తికాగలదని ఆశించడమవుతున్నది.

శ్రీ డి. చిన్నమల్లయ్య:— అధ్యక్షా, మనరాష్ట్రంలో ఈమధ్య ఎన్ని కాజ్‌వేలు పూర్తి శిధిలావస్థలో ఉన్నాయి? వాటిని బాగు చేసేందుకు ఎంత డబ్బు కావాలి?

శ్రీ కరణం రామచంద్రరావు:— ఫలానా కాజ్ వే అంటే చెబుతాను. రాష్ట్రవ్యాప్తంగా అంటే ఎట్లా? వేరే ప్రశ్న వేయమనండి.

## వ్యవసాయ ఉత్పత్తికి భారత ప్రభుత్వంచే అదనపు నిధులు

109—

*9154 — సర్వశ్రీ కె. వివేకానంద, బి. పండరి (జుక్కల్) :— వ్యవసాయ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:—

కేంద్ర కార్యాచరణ పథకం ప్రకారం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి ఏడో ప్రణాళికా కాలంలోని రానున్న రెండు సంవత్సరాలలో భారత ప్రభుత్వం మన రాష్ట్రానికి సమకూర్చనున్న అదనపు నిధులు ఎంత?

వ్యవసాయశాఖామంత్రి,

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, ఏడవ పంచవర్ష ప్రణాళికలో మొదటి 3 సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలవల్ల కాని ఇతర కారణాలవల్లకాని దేశంలో ఆహారధాన్యాల దిగుబడి తగ్గిన తరువాత దానిని అంచనా వేసి చివరి రెండు సంవత్సరాలు అయినా అధిక వ్యవసాయోత్పత్తులు చేయాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు కొన్నిప్రోగ్రామ్సు ఏర్పాటుచేసింది. దానిలో భాగంగా 7 వ పంచవర్ష ప్రణాళికలో రానున్న రెండు సంవత్సరాలలో- మిగిలిన రెండు సంవత్సరాలలో మనరాష్ట్రంలో వరి అధికంగా ఉత్పత్తి చేయడం కోసం 26 కోట్ల రూపాయలు రైస్ ట్రస్టు ప్రోగ్రాం క్రింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఉదయం. గం. 9—40

శ్రీ కె. వివేకానంద:— అధ్యక్షా, 7 వ పంచవర్ష ప్రణాళికలో చివరి రెండు సంవత్సరాలు మేము అడిగాము. మన ప్రణాళికకు ఎంత కావాలని పంపించారు? గత 3 సంవత్సరాలలో వారు విడుదల చేయకపోవడానికి కారణం ఏమిటి? మనకు కేంద్ర ప్రభుత్వంనుంచి రావలసినది మన రాష్ట్రప్రభుత్వం రాబట్టడం జరిగిందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :- మనం పంపించడం, పంపించకపోవడమనేది ఉండదు. ప్రతి సంవత్సరం పంటలు ఎంత పండింది. దిగుబడి ఎంత వచ్చిందనేది అంచనా వేస్తారు. మన రాష్ట్రంలో 1985 - 86 లో 89 లక్షల టన్నులఫుడ్‌గ్రెయిన్సు పండితే 1987 - 88 కి వచ్చేప్పటికి 3 లక్షల టన్నులు తక్కువఅయింది, ఈ రకంగా దేశంలో, రాష్ట్రంలో ప్లానింగు కమిషను, కేంద్రప్రభుత్వం చూసిన తరువాత దిగు బడులు తగ్గుతున్నాయి కనుక వీటికి బూస్టన్ కార్యక్రమం చేపట్టారు. వారు మనకు ఇవ్వవలసింది తగ్గించారని కాదు. 3 సంవత్సరాలు తగ్గింది కనుక పెంచడానికి చర్యలు తీసుకోవాలని అనుకున్నారు. వరి ధాన్యాల దిగుబడి తక్కువ అయినాయి కనుక రైస్ ట్రస్ట్ ప్రోగ్రాంకు రు. 26 కోట్లు ఇచ్చారు. అదేరకంగా చాలాకార్యక్రమాలు ఉన్నాయి. మనకు సంబంధించి రైస్ ట్రస్టు ప్రోగ్రాం క్రింద 26 కోట్ల రూపాయలు, సెంట్రల్ సెక్టారులో 6 కోట్ల రు. లు. సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్సుకు 7 కోట్ల రు.లు- మొత్తం 39 కోట్ల రు.లు మనం వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకొన గలుగుతున్నాము. అది సద్వినియోగ పరచుకొంటున్నాము.

శ్రీ కె. వివేకానంద:- కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత మొత్తం వేసి అధికోత్పత్తి కి ఏ విధమైన కార్యక్రమాలు చేబడు తున్నారో మంత్రిగారు చెబుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:- సెంట్రల్లీ స్పాన్సర్డు అంటే వారు సగం పెడితే మనం సగం పెడతాము. సెంట్రల్లీ స్పాన్సర్డు క్రింద వారు రు. 7 కోట్లు పెడు తున్నారు. మనం రు. 7 కోట్లు పెడుతున్నాము. సెంట్రల్ సెక్టారు క్రింద వారు రు. 6 కోట్లు పెడుతున్నారు. ఈ రైస్ ట్రస్టు ప్రోగ్రాంలో అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు రు. 3 కోట్లు అలాగే కోఆపరేషను మిగిలిన అన్ని డిపార్టుమెంట్సుకు కలిపి. రు 26 కోట్లు ఇచ్చారు. మనంకూడా కొంత ఖర్చు చేస్తున్నాము. మన స్టేట్ ప్లాన్‌లో రు. 16 కోట్లు పెట్టుకున్నాము. నాన్ ప్లాన్‌లో రు. 30 కోట్లు పెట్టుకున్నాము. మొత్తం రు. 46 కోట్లు మనం ఖర్చుచేస్తున్నాము. ఈ రాష్ట్రంలో ఆయిల్ సీడు పండించవలసిన చోట ఆయిల్ సీడు, పల్సెస్ పండించవలసిన చోట పల్సెస్. రైస్ పండించవలసిన చోట రైస్ పండిస్తున్నాము. ప్లాన్ ప్రకారం చేస్తున్నాము. కేంద్ర. రాష్ట్ర ప్రభు త్వాలు రెండూ అంగీకారానికి వచ్చిన తరువాత చేస్తున్న ప్రోగ్రామ్సు ఇవి.

శ్రీ కె. వివేకానంద:- అధికోత్పత్తికి సంబంధించి ఏవిధమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేబడుతున్నది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :- సబ్సిడీ ఎరువులు, ఫెర్టిలైజర్సు, స్పెషల్ గ్రైడెన్సు - ఇవన్నీ ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతున్నది.

## నెల్లూరు, బియ్యం పరిశోధనా కేంద్రాన్ని అభివృద్ధిచేయుట

110—

*9260- శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- వ్యవసాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు సమీపానగల బియ్యము పరిశోధనా కేంద్రాన్ని అభివృద్ధిపరచి. స్థాయిపెంచుటకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా; అయినచో దాని వివరాలెవ్వి;

(ఆ) అందుకోసం కేటాయించిన నిధులు మురిగిపోయిన విషయం వాస్తవ మేనా; అయినచో, అందుకు కారణాలెవ్వి, .

(ఇ) సదరు పరిశోధనా కేంద్రాన్ని ఎప్పటికి మెరుగుదలలు చేసి దాని స్థాయి పెంచెదరు?

శ్రీ వసంత నాగేశ్వరరావు:- అధ్యక్షా, నెల్లూరులో రైస్ రీసెర్చి స్టేషను ఒక దానిని అభివృద్ధిచేయడం జరుగుతున్నది. దీనికి సంబంధించినటువంటిదానిలో మనకు మొత్తం ఇచ్చేటటువంటి డబ్బు మనం 1990 కి వాడుకోవాలి. దానికి మొత్తం 45 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుంది. మొదటి సంవత్సరం ఇచ్చింది మనం కార్యక్రమం చేపట్టడానికి ఆలస్యం అయితే ఆది రెండవసంవత్సరానికి తీసుకున్నాము. గత సంవత్సరం ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం దీనిని ఖర్చు చేయాలి. శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు అడిగినట్లు ఇది లాప్స్ అయ్యే పరిస్థితిలేదు. గత సంవత్సరం ఖర్చుచేయవలసింది ఈ సంవత్సరం చేయవచ్చు, మొత్తం 3 సంవత్సరాలలో రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు, ఐ. సి. ఆర్. కలిపి 45 లక్షల రు. లు ఖర్చు చేస్తాము. గత సంవత్సరం లాప్స్ అయిందని వారు అనుకొంటున్నారు. అటువంటిది ఏమీలేదు. టెండర్లు పిలిచాము. దానిని ఫుల్‌ప్లేడ్జిడు రైస్ రీసెర్చి స్టేషనుగా మార్చడానికి చర్యలు తీసుకొంటున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు నాకు ఇచ్చిన రిటన్ ఆన్సరు ఒకటి, మంత్రిగారు చెప్పింది ఒకటి. నాకు ఇచ్చిన రిటెన్ అన్సరులో (ఎ.) అవునండి

ఇందుకోసం అంచనా ఖర్చు 38.63 లక్షల రు. లు, అయిదు సంవత్సరాల కాలానికి అయ్యే ప్రోజెక్టు వ్యయం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| | | |
|---|---|---|
| 1. | సిబ్బంది | రు. 13.06 లక్షలు |
| 2. | సివిలు పనులు | రు. 20.97 లక్షలు |
| 3. | పరికరాలు | రు. 3.52 లక్షలు |
| 4. | పరిశోధనా నిర్వహణ వ్యయం | రు. 1.08 లక్షలు |

(బి) లేదండి.

(సి) ఈ పని 1990 ఆగస్టు నాటికి అవుతుంది అని రిటెన్ అన్సరు నా చేతికి ఇచ్చారు. అది మినిష్టరుగారి ఆమోదం పొందిన ఆన్సరు. ఇప్పుడు మంత్రిగారు తన ఇష్టం వచ్చిన ఒరల్ ఆన్సరు. అసలు వారి ఇష్టం వచ్చినట్లు సమాధానం చెప్పడం ఏమిటి? వారు హౌసును మిస్‌లీడ్ చేస్తున్నారు. నేను ఇచ్చిన ఆన్సరు పొరపాటు. దానిని సవరించి చెబుతున్నాను. అని ప్రారంభించి అయినా చెప్పి ఉండాలి. ఇందు కోసం అంచనా ఖర్చు 38.63 లక్షలు రూపాయలు అయిదు సంవత్సరాల కాలంలో ఖర్చుచేస్తామని రిటెన్ ఆన్సరులో చెప్పారు. వారు ఓరల్‌గా సమాధానం చెబుతూ 45 లక్షల రు.లు 3 సంవత్సరాలలో ఖర్చుపెడతామని అన్నారు. పోయిన సంవత్సరం ఇచ్చిన డబ్బు ఖర్చుపెట్టలేదు. కాని మురిగిపోలేదని అన్నారు. అది ఎవరికి సంతోషం? లాస్ట్ ఇయర్ ఇచ్చింది ఖర్చుచేయకుండా దానిని క్యారీ ఓవర్‌చేసి ఈ సంవత్సరం మేము ఖర్చుపెడతామని అంటే నాకు సంతోషమా? అందులో నెల్లూరులో ఉన్నటువంటి రైస్ రీసెర్చి స్టేషను భారతంలో పేరొందింది. అనేక కొత్త రకాలు తయారుచేసి పేరొందింది. శ్రీ వసంత నాగేశ్వరరావుగారు చెప్పని విషయం చెబుతున్నాను. నాకు తెలిసిన విషయం చెబుతున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియా లాండు ఎక్విజిషనుకు 40 లక్షల రు.లు ఇస్తే ఒక్క రూపాయికూడా ఖర్చుచేయలేదు. ఒక తెలుగు దేశం ఎమ్. ఎల్. ఎ. లాండు ఎక్విజిషను చేయవద్దు అని అడిగినందువల్ల తొక్కిపెట్టారు. ఆయన హౌసును మిస్‌లీడ్ చేస్తున్నారు. మీరు తెలుసుకోకుండా చెబుతున్నారు. కావాలని అంటే తెలుసుకోండి. రు. 38.63 లక్షలలో సిబ్బందికి రు. 13.06 లక్షలు పోతే రైస్ రీసెర్చి చేయడానికి ఇంకేమి మిగులుతుంది? సివిలు పనులకు రు. 20.97 లక్షలు పోతే, రైస్ రిసెర్చి వర్కుకు ఏమి మిగులుతుంది? పరికరాలు రు. 3.52 లక్షలు పెట్టి కొంటారా? రీసెర్చి వర్కుకోసం అంతపెట్టినా పరికరాలు కొనడం ? పరిశోధనా

నిర్వహణ వ్యయం రు. 1.08 లక్షలు మాత్రమేనా. బిల్డింగ్సుకు రు. 20.97 లక్షలు ఖర్చు చేసి అక్కడ ఏమీ లేకుండా సిబ్బందినిపెట్టి పోషిస్తారా? రిసెర్చి వర్కుకు ఏమి ఖర్చు పెడుతున్నారు? లాండు ఎక్విజిషనుకు ఇచ్చింది లాప్స్ అయిందా, లేదా? నన్ను రుజువు చేయమని అంటారా? మీకు అగ్రికల్చర్ యూనివర్శిటీ ఇచ్చింది కాని గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చింది కాని ఎట్లాగ పోయింది? లాస్ట్ ఇయర్ ఇచ్చింది లాస్ట్ ఇయర్ ఖర్చుపెట్టకుండా ఈ సంవత్సరం క్యారీఓవర్ చేసి ఖర్చుపెడతాము లాప్స్ కాదు అని అంటే నాకు సంబరమా? 4 సంవత్సరాల నుంచి ఖర్చుచేయకుండా లాప్స్ కావని చెబితే నాకు సంబరమా?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, నేను రిటెన్ ఆన్సరులో రు. 38.63 లక్షలు అని చెప్పాను. భూసేకరణ కోసం అయ్యేటటువంటి 7½ లక్షల రూపాయలు కలిపి నేను 45 లక్షల రూపాయలు అని చెప్పాను. 4.2 హెక్టార్సు లాండు ఎక్విజిషనుకు అయ్యే ఖర్చుకూడా కలుపుకొని చెప్పాను. మరల సప్లిమెంటరీ వేయడానికికూడా అవకాశం లేదని మాకు అంటారని నేను అదికూడా కలిపి చెప్పాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నాకు రిటన్ ఆన్సరు ఇచ్చారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— 1990 ఆగస్టుకు పూర్తిచేయాలని ఐ. సి. ఎ. ఆర్. వారు చెప్పారు. స్టాఫు, క్వార్టర్సు అయితేనేమి, బిల్డింగ్స్ అయితేనేమి పూర్తిచేయాలని, ఈ ఏడు టెండర్లనుకూడా పిలిచాము. కన్ఫరమ్‌కూడా అయింది. పరికరాలు లేదా పరిశోధనా నిర్వహణ వాటన్నిటికోసము, అక్కడ ఎంత అవసరమో అంతా ఖర్చు పెడుతున్నాము. అక్కడ కేవలం స్టాఫు నలుగురుంటే, ఇపుడు 13 మంది వేస్తున్నాము. ఐ. సి. ఎ. ఆర్. వారి ఫండ్సు అయిపోయిన తరువాతకూడా అగ్రికల్చర్ యూనివర్శిటి వ్యయంతో ఖర్చు అంతా పెడతాము. ఐ. సి. ఎ. ఆర్. వారు— కేంద్రము వారిచ్చిన స్పెసిఫిక్ ప్లాన్ ప్రకారం చేస్తున్నాము కానీ ఎక్కువ తక్కువా పెట్టడం లేదు. వాస్తవంగా 9 కోట్ల రూపాయలు పెట్టాలని అన్నాము. వారు అక్కడ రు. 8 కోట్లు మాత్రమేనని అన్నారు. వారు అప్రూవ్ చేసిన ప్రకారమే ఖర్చు చేయాలని అన్నారు. దీన్ని పూర్తిచేసి....

ఉదయం. గం. 9—50

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఒక తెలుగుదేశం ఎం. ఎల్. ఎ. ఒక వ్యక్తికి సంబంధించిన ల్యాండును స్వాధీనము చేసుకోకూడదని అన్నారా, లేదా? దానివల్ల ఆక్వయిర్ చేయడం నిలిపివేశారా? లేదా? మీకు తెలియదు. నేను ప్రూవ్‌చేస్తాను. నేను

మంత్రిగా వున్నప్పుడు పాయింటవుట్ చేశాను. తెలుగుదేశం ఎం.ఎల్.ఎ. అనవసరంగా అడ్డం కొడుతున్నారా, లేదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మీరు మంత్రిగా వున్నప్పుడు ఒకవేళ ఆగి వుందేమో? ఇపుడు 4.2 హెక్టార్లు ల్యాండును స్వాధీనం చేసుకోడానికి అయ్యే ఖర్చు రు. 7 లక్షల మేము కేటాయించాము. అందులో పొందుపరచాము కూడా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆ ల్యాండును ఎందుకు స్వాధీనం చేసుకోలేదు?

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ప్రాసెస్ స్టార్ట్ అయింది. స్వాధీనం చేసుకొంటాము. దానికి ఎవరి ఆటంకము లేదు. ఎవరూ ఆపలేరు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నేను ప్రూవ్ చేస్తాను. అటంకాలున్నాయి.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అక్కరలేదు.

23—7—88 వ తేదిన వాయిదా వేయబడినది.

## నరసన్నపేటలో శాలివాహన నూలు మిల్లులు

9—

*7964— వి. సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు, జి. ఎస్. ఎస్. శివాజి, ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్) :— చిన్నతరహా పరిశ్రమలు, జౌళి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:—

(అ) శ్రీకాకుళంజిల్లా, నరసన్నపేట వద్ద శాలివాహన నూలు మిల్లుల నిర్మాణానికి 1982 లో పునాదిరాయి వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, యింతవరకు పని ప్రారంభించకపోవుటకు కారణమేమి ?

చిన్నతరహా పరిశ్రమలు, జవుళిశాఖామంత్రి ( శ్రీ ఎ. రామచంద్రరాజు):—

(అ) అవునండి.

(ఆ) మిల్లుల స్థాపనకోసం చేసిన కృషి ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వ విధానంలో వచ్చిన మార్పువల్ల జాతీయ సహకార అభివృద్ధి కార్పోరేషను, అఖిలభారత

ఆర్థిక సంస్థలవారు కొత్త సహకార స్పిన్నింగు మిల్లుల స్థాపన కొరకు పంపిన ప్రతి పాదనలను పరిశీలించడంలేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— శ్రీకాకుళం జిల్లా శాతవాహన స్పిన్నింగ్ మిల్లుకు 1982 లో శంకు స్థాపన జరిగింది. మంత్రిగారుకూడా ఒప్పుకున్నారు. ఈ స్పిన్నింగ్ మిల్లు లిమిటెడ్‌కు రిజిస్ట్రేషన్ ఎప్పుడయింది? అది ఏ సెక్టారులో ప్రారంభించాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశము? కాటన్ గ్రోయర్స్‌కా, లేక వీవర్సు వెల్‌ఫేర్ కోసమా? రాష్ట్రములోపండే ప్రత్తినంతా వినియోగించడానికి ఇంకా అదనంగా స్పిన్నింగ్ మిల్సు అవసరమా? రేపు మంజూరు కాబోయే స్పిన్నింగ్ మిల్లులలో మా నర్సన్నపేట శాత వాహన స్పిన్నింగ్ మిల్లును మంజూరు చేయడానికి ఆలోచన ఏమైనా వుందా?

శ్రీ ఎ. రామచంద్రరాజు:— వారు స్పిన్నింగ్‌మిల్లు రిజిస్ట్రేషన్ గురించి అడిగారు. 12—3—88 న రిజిస్ట్రేషన్ జరిగింది. మన రాష్ట్రములో ఎంత ప్రత్తి ఉత్పత్తి అవు తున్నది? ఎంత ఖర్చు చేస్తున్నారని అడిగారు? రాష్ట్రముతో ప్రత్తి ఉత్పత్తి 12 లక్షల నుండి 15 లక్షల బేల్స్ వరకు వుంది. నూలు ప్రయివేటు కోపరేటివ్ సెక్టారులో కలుపు కొని 3 లక్షల నుండి 4 లక్షల బేల్స్ వరకు ఉపయోగిస్తున్నారు. రాష్ట్రములో సుమారు 17 లక్షల బేల్స్ ప్రత్తి ఉత్పత్తి అవుతున్నదనే ఉద్దేశముతో ఇక్కడ నూలు మిల్సు కొరత వుందని రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని - నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా. సత్తివీడు, చిత్తూరు జిల్లా. వరంగల్, గద్వాల్, మహబూబ్‌నగర్ జిల్లా, సిద్దిపేట మెదక్ జిల్లా. ఉరవకొండ అనంతపురం జిల్లా - ఇక్కడ నూలు మిల్లులు కావలెనని కేంద్రాన్ని కోరడం జరిగింది. ప్రస్తుతం దేశంలో నూలు ఉత్పత్తి సరిపడేటంత వుంది. నూలు మిల్లులకు అవకాశంలేదని కేంద్రం నుండి సమాధానం వచ్చింది. తరు వాత ముఖ్యమంత్రిగారు మాకు ప్రత్యేకంగా కనీసం 7 నూలు మిల్లులు అవసరమని కేంద్రాన్ని కోరడం జరిగింధి. దాన్ని అల్ ఇండియా ఫయినాన్షియల్ ఇనిస్టిట్యూషన్ వారు ఒప్పుకోక వయబిలిటీ లేదని తెలిపారు. తరువాత మరల కేంద్రమంత్రిగారిని అడిగాము. పరిశీలన చేస్తామని అన్నారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:— పరిశీలనకాదు. అక్కడ రిజిస్ట్రేషన్ జరిగేటప్పుడు శ్రీకాకుళం జిల్లాలో కాటన్ పండడంలేదు. వీవర్స్ వెల్‌ఫేర్ కొరకని వాళ్ల తరపున ఆరోజు అక్కడ రిజిస్ట్రేషన్‌చేసి, భవనం వెంకట్రాంగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శంకుస్థాపనచేశారు. తరువాత గౌరవ మంత్రిపర్యులు 2 మాసాల క్రితం, శ్రీకాకుళం జిల్లాకు ఫ్యాక్టరీ వస్తుందని ఫేవరబుల్‌గా ప్రకటనచేశారు. మా జిల్లా ప్రజానీకం అది

వస్తుందని ఎదురుచూస్తున్నారు. రేపు వచ్చే ఫ్యాక్టరీలలో మొట్టమొదటగా నరసన్నపేట తీసుకుంటామని అన్నారు. ఖచ్చితంగా ఎప్పుడు వస్తుందో చెప్పలేదు. కానీ ఒక సంవత్సర కాలములో అక్కడ స్థాపనకు ప్రభుత్వము కృషిచేస్తున్నదని పత్రికా ప్రకటన వచ్చింది. కాబట్టి, పరిశీలన అనేది కాకుండా మీరు రాష్ట్రములో పెట్టబోయే నూలు మిల్లులలో, ప్రప్రథమంగా నరసన్నపేటకు — షేర్‌కాపిటల్ వసూలు అయింది. శంకుస్థాపనకూడా చేశారు కాబట్టి స్పష్టంగా ఇస్తామని స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామచంద్రరాజు:— గౌరవ సభ్యులు అడిగింది ఏమిటంటే— శ్రీకాకుళం జిల్లాకు ఫస్టు ప్రయారిటీ యివ్వాలని అడిగారు. మేముకూడా వీవర్స్ నుండి షేర్ కాపిటల్ వసూలుచేశాము కాబట్టి, వీవర్సు సంక్షేమం కోసం ఫస్టు ప్రయారిటీ నరసన్నపేటకు యివ్వడం జరుగుతుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— మంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లా గురించి చెప్పారు కాబట్టి ఒక విషయం చెబుతున్నాను. మా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో చేనేత కార్మికులున్నారు. మరియు అక్కడ ఎక్కువగా ప్రత్తిపంట పండించే విషయం వాస్తవం కదా? మహబూబ్‌నగర్‌జిల్లాలో రెండు నూలుమిల్లుల స్థాపనకు 1. జెడ్చర్లలో, 2. గద్వాల్‌లో పెట్టడానికి ప్రభుత్వము నుండి శాంక్షన్ యిచ్చిన మాట వాస్తవమా? ఇది వెనుకబడిన జిల్లాగా వీవర్సు ఎక్కువగా వుండడంవల్ల అదియునుగాక ఎక్కువ ప్రత్తి పండించే ప్రాంతమయినందున టాప్ ప్రయారిటీ యిచ్చి, ప్రభుత్వము సరియైన సహకారం అందించి, ఇది వరకే భూమి ఇయర్‌మార్క్ అయింది కాబట్టి ఎంత కాలంలో పూర్తిచేస్తారు?

శ్రీ ఎ. రామచంద్రరాజు:— మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల్, జెడ్చర్లలో అక్కడ షేర్‌కాపిటల్ కట్టారు. హయ్యెస్టు ప్రయారిటీగా, ఆ ప్రాంతంలో కాటన్ ఉత్పత్తి ఎక్కువగా వుందన్న ఉద్దేశముతో, ఏడు మిల్లులు కావలెనని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మేము 2-3 కన్సిడర్ చేశాము, తప్పనిసరిగ పరిశీలన చేస్తాము. నూలు ధరలు పెరిగాయి. మేముకూడా ఆలోచన చేస్తున్నాము. ఇదివరకు మాత్రం రిటర్న్ చేశాము. ఇపుడు తప్పనిసరిగా ఆలోచిస్తాము అని కేంద్రమంత్రిగారు అన్నారు. రాష్ట్రప్రభుత్వముకూడా ఈ విషయంలో కృషి చేస్తున్నది.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):— ఆల్ ఇండియా లెవెల్‌లో చూస్తే ఈ నూలు మిల్లుల సంఖ్య మించి వుండవచ్చు. కానీ మనరాష్ట్రములో చూస్తే, మనం ప్రత్తి

పండించేదాన్ని బట్టి అవసరంకన్నా తక్కువ నూలు మిల్లులున్నాయి. 7 నూలు మిల్లు లకు కేంద్రప్రభుత్వము లైసెన్సులు యిచ్చారు. కాన్సెల్ చేయలేదు. పెట్టవద్దని అనటం లేదు. కాకపోతే ఫయినాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ అసిస్ట్ చేయడానికి వ్యతిరేకిస్తు న్నాయి. అటువంటప్పుడు, మన రాష్ట్రానికి అవసరం కాబట్టి, సెంట్రల్ ఫయినాన్స్ ఇన్‌స్టిట్యూషన్ హెజిటేట్ చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వము తన ఫయినాన్స్‌స్ స్టార్సు ద్వారా పెట్టుబడి పెట్టి, వాటి నిర్మాణం ప్రారంభిస్తారా? కనీసం ఎడ్వాన్సుడు స్టేజిలో వున్న ప్రత్తిమిల్సు- కొన్నిటి కన్‌స్ట్రక్షన్‌కూడా ఎడ్వాన్సుడు స్టేజిలో వుంది. నేను పి. ఎ. సి. కమిటీ మీటింగు సందర్భంలో చూచాను. ఆమిల్లులకు ఫయినాన్స్ అవసరం ఎక్కువగా వుంది కాబట్టి, రాష్ట్రప్రభుత్వము ఫయినాన్స్‌చేసి, నిర్మాణాన్ని పూర్తి చేస్తారా?

శ్రీ ఎ. రామచంద్రరాజు:- గౌరవ సభ్యులు 'కన్‌స్ట్రక్షన్‌లో వుందని' అంటే, ఏవి కన్‌స్ట్రక్షన్‌లో ఆగిపోయాయో చెప్పమనండి.

ఉదయం గం. 10-

శ్రీ ఎ. ధర్మారావు:- చిత్తూరు జిల్లాలోని సత్యవేడు మిల్లు గురించి సైట్ ఎక్వైర్ చేశారు. అది ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ ఎ. రామచంద్రరాజు:- 7 మిల్లుల గురించి ప్రజెంట్ ఎస్టిమేషను ప్రకారం సుమారు ప్రభుత్వము 35, 40 కోట్ల రూపాయలు దాకా ఖర్చు పెట్టవలసి ఉంది. ఆర్థిక సహాయము విషయములో కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం చేయాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. 1987-88 సంవత్సరములో నూలు ధర విపరీతంగా పెరిగినందువలన తప్పని సరిగా పరిశీలిస్తామని వారు చెప్పడం జరిగింది. వారు చెప్పిన మిల్లుకు కూడాపెట్టుబడి కావాలంటే ప్రజెంట్ ఎస్టిమేషను ప్రకారం అయిదు కోట్ల రూపాయలు కావాలి. దీని విషయంకూడా తప్పనిసరిగా కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చి, వారిచేత శాంక్షను చేయించే ఉద్దేశ్యముతో కోరడం జరుగుతుంది.

గౌరవ సభ్యుడు:- నర్సంపేట స్పిన్నింగు మిల్లు గురించి స్థల సేకరణ జరిగింది. ప్రొమోటింగు కమిటీ ఉన్నదా?

శ్రీ ఎ. రామచంద్రరాజు:- పెద్దపేటపాలెం వారు 26.29 ఎకరాలు దానం చేయడం జరిగింది. ప్రమోటింగు కమిటీకి కలెక్టరు చైర్మను.

(అధ్యక్ష స్థానములో శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి వున్నారు.)

స్వల్ప వ్యవధి ప్రశ్న - వ్రాతపూర్వక సమాధానములు

## ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల కార్పొరేషన్‌పై ఆదాయపు పన్ను విధించుట

110-ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10069 శ్రీ యన్. రాఘవరెడ్డి

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి యీ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) కేంద్రప్రభుత్వం గత కాలానికి వర్తించే విధంగా ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ నుంచి ఆదాయ పన్నును డిమాండు చేసిన మాట నిజమేనా?

(ఆ) అయితే రాష్ట్ర ప్రయోజనాన్ని కాపాడడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ యం. గోపాలకృష్ణ):-

(అ) అవునండి.

(ఆ) ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ ఒక ధార్మిక సంస్థగా పని చేస్తున్నది. ప్రజాసేవే దాని ప్రధాన లక్ష్యం. లాభార్జన దాని ఉద్దేశ్యం కాదు. ఆదాయం పన్నులోని 11 వ విభాగం క్రింద రాష్ట్ర పౌర సరఫరాల సంస్థను ఆదాయం పన్ను నుంచి మినహాయించవలసిందిగా కోరుతూ ఆదాయం పన్ను శాఖ కమీషనరుకు ఒక అపీలు దాఖలు చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో.

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ,

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ అనే రెండు సంస్థలు వున్నాయి; ఇవి బియ్యం సేకరణ పంపిణీ వంటి కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తున్నాయి.

పౌరసరఫరాల సంస్థ వివిధ నిత్యావసర వస్తువులను సేకరించడం, వాటిని నిల్వ చేయడం, మండలస్టాకు పాయింట్ల వరకు రవాణా చేయడం వంటి పనులను నిర్వహిస్తుంది. రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ, మండల స్టాకు పాయింట్లనుండి, సరకులను రాష్ట్రంలోని ప్రతి గ్రామములోఉన్న చౌకధరల దుకాణాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తుంది. ఇంతేకాకుండా ఈ సంస్థ, భారత ఆహార సంస్థ గోదాముల నుండి బియ్యాన్ని కొంత మేరకు నేరుగా తీసుకొని మండల స్టాకు పాయింట్లకు రవాణా చేసి, అటు పిమ్మట గ్రామాలలోని చౌకధరల దుకాణాలకు పంపిణీ చేస్తుంది. ప్రశ్నలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ గురించి మాత్రమే ప్రస్తావించినప్పటికి, పై రెండు సంస్థలకు ఆదాయం పన్ను చట్టం క్రింద పన్ను నిర్ధారించినందువల్ల ఆ సంస్థల పన్ను వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము.

నిత్యావసర వస్తువుల అమ్మకాలద్వారా ఈ రెండు సంస్థలకు రాబడి వస్తుంది. ఈరాబడినుండి ఖర్చును తీసివేయడం జరుగుతుంది. మిగిలింది నికర రాబడి 1983–84 నుండి ఈ రెండు సంస్థలకు ప్రతి సంవత్సరం నష్టాలు వాటిల్లాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారం నిత్యావసర వస్తువులను అమ్మాలని రాష్ట్రప్రభుత్వం, ఈ సంస్థలను అప్పుడప్పుడు ఆదేశిస్తున్న దృష్ట్యా అంగీకరించిన ప్రాతిపదికమీద సబ్సిడీని విడుదల చేయటం జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీని విడుదల చేస్తుంది కాబట్టి సంస్థలకు నిశ్చయమైన రాబడి లభిస్తుంది. సంస్థల రాబడి అంతంత మాత్రంగా ఉంటుంది గనక సబ్సిడీని విడుదల చేయడం జరుగుతున్నది. రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన సబ్సిడీని లెక్కలోకి తీసుకున్న తరువాత, ఆదాయం పన్ను శాఖ ఈ సంస్థకు చెందిన పన్ను చెల్లించదగు రాబడిమీద పన్నును నిర్ధారించిందన్న విషయాన్ని ఇక్కడ గమనించనగును. ఈ సబ్సిడీని లెక్కలోకి తీసుకోనట్లయితే సంస్థలకు నష్టం వాటిల్లుతుంది. కాబట్టి రాబడి పన్ను ప్రసక్తే వుండదు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ భారతీయ కంపెనీల చట్టం క్రింద 31–12–1974 తేదిన ఏర్పాటు చేయడమయింది. ఆహార ధాన్యాలను ఇతర నిత్యావసర వస్తువులను కొనుగోలుచేయడం, నిల్వవుంచడం, రవాణా చేయడం. పంపిణీచేయడం, అమ్మకాలు చేయడం వంటివి ఈ సంస్థ ముఖ్య కార్యకలాపాలు. చక్కెర, సిమెంటు, పామోలిన్ ఆయిల్, ఎల్. పి. జి. సబ్సిడీ బియ్యం వంటి వాటిని సేకరించడం, పంపిణీ

చేయడం వంటి సేవలకుగాను సంస్థకు అవసరమైన మార్జినులు / సర్వీసు చార్జీలు / కమీషను / పరిపాలన చార్జీలు వంటి వాటిని అనుమతించడం. ఈ సంస్థకు వచ్చిన రాబడులలో ధరలను స్థిరీకరణ / సమానీకరణ నిధి ఏర్పాటుకు, నిర్వహణకుగాను ప్రభుత్వానికి కొంత మొత్తాలను చెల్లించాల్సి వుంటుంది. వినియోగదారునకు సమానీకరించిన ధరలను, రిటైలులో మార్జినులను సమానీకరించడానికి వీలుగా ఈ నిధి ఏర్పాటుచేయడం జరిగింది. ఈనిధి ధరల హెచ్చుతగ్గుల విషయాలలో జాగ్రత్తవహించడానికికూడా సహకరిస్తుంది. భారత ఆహార సంస్థ రాష్ట్ర వాణిజ్య సంస్థవంటి సంస్థల లావాదేవీల విషయంలో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసినట్టి నిధిసూత్రాల మేరకే ధరల స్థిరీకరణ / సమానీకరణ నిధిని ఎర్పాటు చేయడమయింది. సంస్థ పూర్తి టర్నోవరుపైన 2 శాతం చొప్పున లెక్కకట్టి ఈ నిధికి విరాళంగా సేకరించడమవుతుంది. రాబడి పన్ను చట్టం నిబంధనల క్రింద సంస్థ రాబడి పన్ను విధించదగినదని, రాబడిపన్ను అధికారులు వాదిస్తున్నారు. అట్టి పన్నును లెక్కకట్టడానికి ధరల స్థిరీకరణ / సమానికరణ నిధి నిర్వహణకుగాను ప్రభుత్వానికి చెల్లించిన మొత్తాలను తొలగించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసంస్థపూర్తి వాటాదారు అయినందున, అసోసియేషను నియమ నిబంధనలను అనుసరించి సంస్థ ఎటువంటి డివిడెండ్లను ప్రకటించడంలేదు. రాజ్యాంగంలోని 289 అధికరణం క్రింద రాష్ట్రప్రభుత్వ రాబడిని ఆదాయం పన్ను చట్టం వర్తింపునుండి మినహాయించడమయింది. అందువల్ల ఈసంస్థ రాబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆదాయంగా పరిగణించి, దానిని రాజ్యాంగం నిబంధనల వర్తింపునుండి మినహాయించాలని సంస్థ 27-11-81 తేదిన హైకోర్టులో ఒక రిట్టు పిటీషనును దాఖలు చేసింది. హైకోర్టు ఈ అప్పీలును 16-3-83 తేదిన కొట్టివేసిరి. అటుపిమ్మట 1983 జూలైలో సుప్రీం కోర్టులో ఒక స్పెషల్ లీవు పిటీషనును దాఖలు చేయడమయింది.

సుప్రీం కోర్టు ఆ స్పెషల్ లీవు పిటీషనును 216-13/1973 నెంబరు సివిలు అప్పీలులో [ ఎ పి ఎస్ అర్ టి పి కేసు ] తీర్పు వెలువడేదాకా వాయిదా వేస్తూ స్టేను మంజూరుచేసింది. అసెస్‌మెంటు ప్రొసీడింగులు, అసెస్‌మెంటు ఉత్తర్వులు. తయారు చేసినప్పటికీ పన్ను వసూలు చేయరాదనికూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. 12-11-86 తేదిన సుప్రీంకోర్టు స్పెషల్ లీవు పిటీషనును అనుమతిస్తూ స్టేను ఎత్తివేసింది. సుప్రీం కోర్టులో ఈకేసు ఇంకా విచారణకు రాలేదు.

సుప్రీం కోర్టు స్టేను ఎత్తివేయగానే ఆదాయం పన్ను అధికారులు, రెండు డిమాండు నోటీసులు జారీచేశారు. దీనిలో మొదటిది రూ. 18.46 కోట్ల పన్ను దానిపై వడ్డిని చెల్లించాలని. 26-3-1987 తేదిన జారీచేసిన డిమాండు నోటీసు.

ఆదాయం పన్ను కమీషనరు ముందు ఒక అప్పీలును దాఖలు చేయడం జరిగింది. అందులో రాజ్యాంగంలోని 289 [1] అధికరణం క్రిందను, ఆదాయం పన్ను చట్టంలోని 2 [15], 2 [31] తో పాటు 11 [1] విభాగం క్రిందను, సంస్థను మినహాయించాలని పై అప్పీలులో వాదించడం జరిగింది. ఈ నిబంధనలు, ధార్మిక సంస్థల వంటి సంస్థల రాబడులకు వర్తిస్తాయి. ఎ పి ఎస్ ఆర్ టి. సి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ, ఎం. పి. అనాజ్ తిల్హార్ వ్యాపారి మహాసంఘ్ వంటి సంస్థలను ఆదాయం పన్నునుండి మినహాయించారనే విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం సబబుగా వుంటుంది.

ఆదాయం పన్ను కమీషనరు, వాదనలను విన్న తరువాత, 1978-79, 1979-80, 1980-81 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఆదాయం పన్ను అధికారులు జారీచేసిన ఉత్తర్వులను త్రోసిపుచ్చుతూ, సుప్రీంకోర్టు స్పెషల్ లీవు పిటీషనుపై తీర్పుయిచ్చిన పిదప క్రొత్తగా, ఆదాయం పన్నును నిర్ధారించాలని ఆదాయం పన్ను అధికారులను ఆదేశించారు. 1985 — 86 ఆర్థిక సంవత్సరానికి విధించిన అడ్వాన్సు పన్ను విషయంలో ఎటువంటి ఉత్తర్వులను జారీచేయలేదు.

1983 - 84 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 18-3-88 తేది నాటి అసెస్మెంటు ఉత్తర్వును అనుసరించి 215, 139 [8] విభాగం క్రింద సర్‌ఛార్జి, వడ్డీలతో సహా సంస్థ రూ. 6.11 కోట్ల మొత్తాన్ని చెల్లించాలని ఆ ఉత్తరువులో సంస్థను కోరడమయింది. ఈ విషయంపై ఈ సంస్థ అదేమాదిరి మినహాయింపులను కోరుతూ ఆదాయం పన్ను కమీషనరు [అపీలు] సమక్షంలో ఒక అపీలును దాఖలు చేసింది. ఈ పిటీషనును 27—7—1988 తేదిన విచారించి, తదుపరి విచారణకోసం వాయిదా చేయడమయింది.

1981 - 82, 1982 - 83, 1984 — 85, 1985 - 86 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఆదాయం పన్ను చట్టంలోని 2 [15]. 2 [31] విభాగాలతోపాటు 11 [1] విభాగం క్రింద పూర్తి మినహాయింపును కోరుతూ ఈ సంస్థ 'నిల్' రిటర్నులను దాఖలు చేసింది.

ఈ నాలుగు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించినంతవరకు ఆదాయం పన్ను అధికార్లు ఇంతవరకు డిమాండు నోటీసులను అందచేయలేదు. అయితే, ఈ సంస్థ కోరిన విధంగా మినహాయింపును మంజూరు చేయనట్లయితే. ఆదాయం పన్ను అధికార్ల

ఉత్తరువు ప్రకారం 1986 — 87 వరకు సంస్థ చెల్లించవలసిన మొత్తం పన్ను దాదాపు రూ. 41.82 కోట్లు ఉంటుంది.

## ఆంధ్రప్రదేశ్ నిత్యావసర వస్తువుల సంస్థః

ఆంధ్రప్రదేశ్ నిత్యావసర వస్తువుల సంస్థ కంపెనీల చట్టంక్రింద 21-4-1981 తేదిన ఏర్పాటయింది. నిత్యావసర వస్తువులను, జనతా చీరెలు, పంచెలను కొనుగోలు చేయడం నిల్వ చేయడం. రవాణాచేయడం, పంపిణీచేయడం వంటి పనులతో పాటు వాటిని భారత ఆహార సంస్థ గోదాములు, మండల స్టాకిస్టు పాయింట్లనుండి గ్రామాలలోని చౌకధరల దుకాణాలకు సరఫరా చేయుట నిర్వహించే కార్యక్రమాలలో ప్రధానమయినట్టిది, ఈ కార్యకలాపాలను నిర్వహించేందుకు. అంటే బియ్యం, చక్కెర, వంట నూనెలను అందచేసినందుకు మార్జిను పైకాలను సర్వీసు చార్జీలు, కమీషను పరిపాలక ఛార్జీలను. ఈ సంస్థకు అనుమతించడం జరిగింధి. ఈసంస్థ ఆదాయంలోనుంచి ఈ క్రింది పద్దుల్రక్రింద ప్రభుత్వానికి జమచేయుడంకోసం కొంత మొత్తాలను ప్రత్యేకించడమయింది.

## రాష్ట్ర పరిపాలక సర్‌చార్జి:-

రాష్ట్ర ప్రభుత్వం. సెంట్రలు పూల్‌కోసం రాష్ట్రంలోపలే బియ్యాన్ని సేకరించడం ద్వారా 1979, మే నుంచి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ క్రింద సెంట్రలు పూల్ నుంచి బియ్యాన్ని తీసుకొనేందుకు తన సుముఖతను వ్యక్తం చేసింది. ఈ సేకరణ విధానంలో అయ్యే రాష్ట్ర ప్రభుత్వ పరిపాలక పరమైన ఖర్చులో కొంత భాగాన్ని భరించడానికి వీలుగా క్వింటాలుకు రూ. 5/-ల చొప్పున రాష్ట్రప్రభుత్వ పరిపాలక సర్‌చార్జిని భారత ఆహార సంస్థ ఎ పై విధించడం జరిగింది. నిత్యావసర వస్తువుల సంస్థ లావాదేవీలను బట్టి బియ్యం మీద క్వింటాలు ఒక్కింటికి రూ. 5/-లు, గోధుమమీద క్వింటాలు ఒక్కింటికి రూ. 1.35/-ల వంతున రాష్ట్ర పరిపాలక సర్‌చార్జి విధించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వ పరిపాలక వ్యయంలో కొంత భాగాన్ని భరించడానికే దీనిని విధించారు,

## మౌలిక సదుపాయాల సర్‌చార్జి:-

పామోలిన్ నూనె పంపిణీ విధానాల ఏర్పాటుకు, గోదాముల నిర్మాణం, నిల్వ సౌకర్యాలు వంటి వాటిని సమకూర్చాల్సి వుంటుంది, ఈ మౌలిక సదుపాయాల ఏర్పా

టుకు నిధులకోసం పామోలిన్ నూనె ధరలలో మౌలిక సదుపాయాల సర్‌చార్జిని చేర్చడం జరిగింది. 31–12–1987 వరకు టన్నుకు 605/– రూపాయల రేటు చొప్పున, అటు పిమ్మట అంటే 1–1–1988 తేది నుండి టన్నుకు 905 రూపాయల చొప్పున దీనిని లెక్కకట్టడం జరిగింది. ఈ విధంగా వసూలు చేసిన మొత్తాలను ప్రధాన అంశాలకు గాను మౌలిక సదుపాయాలను కల్పించడంలో అయ్యే వ్యయాన్ని భరించడానికి వీలుగా "మౌలికసదుపాయాల సర్‌చార్జి" అనే పద్దుక్రింద ప్రభుత్వానికి జమచేయాలి.

## ధరల స్థిరీకరణ/సమానీకరణ నిధి:-

అమ్మకాల టర్నోవరుపై 2 శాతాన్ని ధరల స్థిరీకరణ సమానీకరణ నిధి నిమిత్తం కేటాయించడం జరిగింది. రాష్ట్రమంతటా ధరలలో హెచ్చు తగ్గులు లేకుండా చూడడానికి, వినియోగదారుల ధరలో సమానత్వం ఉండేట్లు చూడడానికి ఈ నిధిని ఏర్పాటు చేశారు. భారత ఆహార సంస్థ, రాష్ట్ర వాణిజ్య సంస్థ వంటి సంస్థల లావాదేవీల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిధి మాదిరిగానే ధరల స్థిరీకరణ / సమానీకరణ నిధిని ఏర్పాటుచేయడమయింది.

నిత్యావసర వస్తువుల సంస్థకు సంబంధించి పన్ను విధించవగిన ఆదాయాన్ని లెక్కకట్టేటపుడు ఆదాయం పన్ను అధికార వర్గాలు పైమూడు పద్దుల క్రింద చేసిన జమలను అనుమతించలేదన్న విషయాన్ని గమనించాలి. ఈ సంస్థ, ఆదాయం పన్ను చట్టంలోని 10 [20], 10 [29] విభాగాల క్రింద మినహాయింపును క్లెయిము చేస్తూ తాత్కాలిక అకౌంట్ల ఆధారంగా 1981 – 82 నుంచి 1984 – 85 వరకుగల ఆర్థిక సంవత్సరాలకు 'నిల్' రిటర్నులను దాఖలు చేసింది. దాఖలు చేసిన ఈ రిటర్నులలో, రాష్ట్ర పరిపాలక సర్‌చార్జి, మౌలిక సదుపాయాల సర్‌చార్జి, 2 శాతం ధరల సమానీకరణ నిధి కోసం ప్రత్యేకించిన మొత్తాలను వ్యయంగా పరిగణించి తగ్గించడం జరిగింది.

ఆదాయం పన్ను అధికారి 1983 – 84 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1985 – 86 సంవత్సరానికి పన్ను నిర్ధారణను 29–3–1988 తేదిన పూర్తిచేసి, ప్రభుత్వానికి చేసిన జమలన్నింటిని సంస్థ వ్యాపారానికి అనుషంగికంగా లేవనే కారణంపై వీటిని నిరాకరించారు. దాని ఆధారంగా ఆదాయం పన్ను అధికారి ఈ సంస్థ చెల్లించదగిన మొత్తం పన్నును రూ. 15.40 కోట్లుగా నిర్ధారించారు.

పన్ను నిర్ధారణ ఉత్తరువుపై ఆదాయంపన్ను చట్టంలోని 10 [20], 10 [29], 11 విభాగాల క్రింద ఆదాయం పన్ను చెల్లింపు నుంచి మినహాయింపును క్లెయిము,

చేస్తూ ఆదాయంపన్ను కమీషనరుకు ఒక అప్పీలును దాఖలు చేయడమయింది. ఈ అప్పీలులో, రాజ్యాంగంలోని 289 [1] పరిచ్ఛేదం క్రింద పన్ను మినహాయింపునుకూడా కోరడమయింది. ఈ అప్పీలు 10-5-1988 తేదిన, 24-6-1988 తేదిన విచారణకు వచ్చింది. ఆదాయం పన్ను కమీషనరు 1983, సెప్టెంబరు చివరి వరకు పన్ను వసూలు చేయడంపై స్టేను మంజూరు చేశారు. ఈ కేసు 20-7-1988 తేదిన తిరిగి విచారణకు వచ్చి, 4-8-1988 తేదికి వాయిదా పడింది.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్రమౌలిక సదుపాయాల కల్పన సంస్థ, గిడ్డంగి నిర్మాణ సంస్థలు మొదలైన వాటికి ఆదాయం పన్ను చెల్లింపు నుండి మినహాయింపు మంజూరు చేయడం జరిగిందని గమనించాలి. 1981 - 82, 1982 - 83, 1984-85. 1885 - 86 ఆర్థిక సంవత్సరాలకు పన్ను నిర్ధారణను ఇంకా చేపట్టలేదని గమనించాలి. ఆదాయం పన్ను కమీషనరు సమక్షంలో ఉన్న మన అప్పీలును త్రోసి పుచ్చినట్లయితేను, ఈ ఆర్థిక సంవత్సరాల కోసం పన్ను నిర్ధారణలను 1983 - 84, సంవత్సరానికి పాటించిన పద్ధతి ఆధారంగానే చేపట్టినట్లయితేను, 1987 - 88 చివరి వరకు చెల్లించ వలసిన ఆదాయం పన్ను దాదాపు రూ. 61.82 కోట్లు అవుతుందని అంచనా వేయడమయింది.

ఈ రెండు సంస్థల పన్నును కలిపి లెక్కకట్టినట్లయితే, ఆదాయం పన్ను అధికార వర్గాల నిర్ధారణ ప్రకారం చెల్లించవలసిన మొత్తం పన్ను దాదాపు రూ. 103.64 కోట్లు అవుతుంది.

శ్రీ యం. బాగారెడ్డి:- గౌరవనీయులైన మంత్రిగారు ఒక డిటెయిల్డ్ నోట్ సప్లయి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కేసు కోర్టులో నడుస్తూందని చెబుతున్నారు. ఈ రెండు కార్పోరేషన్లు ఎసెన్షియల్ కమోడిటీస్ డిస్ట్రిబ్యూషను కొరకు ఏర్పాటుచేశారు. ముఖ్యము ప్రోఫిట్ ఎర్నింగు కోసంకాదు; ప్రోఫిట్స్ సంపాదించాలను కోవడం అనేది ఎట్లాగు ఉందంటే బికారిన్నే బికారికో మాంగే అన్నట్లు- బిచ్చగాని దగ్గర బిచ్చగాడు బిచ్చమెత్తినట్లుగా ఉంది. పామోలివ్ ఆయిల్ మీద ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి రాష్ట్రప్రభుత్వము టన్నుకు 905 రూపాయలు కలెక్టు చేస్తున్నది. ప్రజలకు చీప్‌గా అందించాలని కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వానికి పామోలివ్ ఆయిల్ సప్లయి చేస్తున్నది. వీరు టన్నుకు 905 రూపాయలు కలెక్టు చేస్తే ప్రజలకు చీప్ రేటుకు ఎట్లాగు దొరుకుతుంది? 2 పర్సెంటు టర్నోవరు సేల్సుటాక్సు పెట్టడం జరిగింది. వారు లాభాలు

ఎంత సంపాదించుకుంటే 103 కోట్ల 64 లక్షల రూపాయలు ఇన్కంటాక్సు కట్టవలసి వచ్చింది మంత్రిగారు చెప్పవలసి ఉంది. ప్రజలకు చీప్ రేటుకు అమ్మకుండా ఎందుకు లాభానికి అమ్ముకుంటున్నారు.? గవర్నమెంటు బిజనెస్మాన్ కాదు.

కన్స్యూమరు గూడ్స్పై ప్రోఫిట్ ఎర్న్ చేసేందుకు కాదు. దురదృష్టవశాత్తూ యిది అక్రమము అని అనవచ్చు, అన్యాయం అని అనవచ్చు, దారుణం అని కూడా అనవచ్చు. ప్రభుత్వం దీనిమీద లాభాలు సంపాదించుకోవాలంటే ఎట్లాగు? ఆదాయం ఎంత వస్తే 103 కోట్ల 64 లక్షల రూపాయలు కట్టవలసి వచ్చింది? ఎంత ఆదాయం వచ్చింది మంత్రిగారు చెప్పలేదు. యిది చాలా విచిత్రమైన విషయంగా ఉంది. కోర్టులో నడుస్తున్నదని మంత్రిగారు చెప్పారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— పాయంట్ ఆఫ్ ఆర్డరు, అధ్యక్షా,

శ్రీ యన్. రాఘవరెడ్డి:— క్వశ్చన్ అవర్లో పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమిటండి? మీరు రిటన్ ఆన్సరు సప్లయి చేశాక మమల్ని మాట్లాడనివ్వకుండా చేయాలని వారి ఉద్దేశ్యము. మమ్మల్ని చెప్పనివ్వండి. బాగారెడ్డిగారు మాట్లాడే ముందు వారికి ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరు ఎందుకు; జ్ఞాపకం రాలేదండి. మాకు ఉన్న రైట్ను దుర్వినియోగం చేస్తున్నారేమో అని మా అనుమానం. మమ్మల్ని మాట్లాడనివ్వండి.

Sri D. K. Samarasimha Reddy : Sir. I have got a point of order.

Chairman : In Question Hour, there is no point of order.

Sri D. K. Samarasimha Reddy : Under Rule 43, of Rules of Business in Andhra Pradesh Legislative Assembly, I am seeking clarification. It says :

"No question shall be allowed unless........

Chairman : Mr. Samarasimha Reddy - I am not permitting you, either on a 'point of order' or on a 'point of clarification', You may please resume your seat.

Sri D. K. Samarasimha Reddy : Sir, am I not entitled to bring to your notice what is according to Rules. and what is not?

Chairman : I have not allowed and I am not allowing anybody to raise 'point of order'. The Minister may reply.

(ఇంటరప్షను.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, గౌరవనీయులు బాగారెడ్డిగారు చెప్పింది ఏమి

ఉదయం. గం॥ 10-10

టంటే భిక్షగాడిని భిక్షం అడిగినట్టుగా ఉంది అని. ఇటువంటి సంస్థగా ఉన్న దీనిని కేంద్రప్రభుత్వం పన్ను అడగడం భిక్షగాడిని భిక్షం అడిగినట్లుగా ఉంది. ఈ ఆయిల్ మీద ఎంతో లాభం వస్తున్నది. రాష్ట్రప్రభుత్వం రు. 900 చార్జి చేసింది అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాదు, కేంద్ర ప్రభుత్వం ఆ దిగుమతి చేసినటువంటి ధరమీద కేంద్ర ప్రభుత్వం ఎంత చేసింది మంత్రిగారు చెప్పాలి. వారు ఎరువేసి తడిపి ముప్పందము చేసి జనం నెత్తిన వేసిన మాట వాస్తవమా కాదా? కొన్న ధర, కేంద్రప్రభుత్వం పెంచిన పైధర తెల్పమనండి. సెంట్రల్ గవర్నమెంటు వేసినది చెప్పాలి. సబ్సిడీ కలిపి నప్పుడు మాత్రమే లాభం వస్తుందని మీ జవాబులో ఉంది. సబ్సిడీ కలపకుండా నష్టము వస్తున్న సంస్థ పైన ఆదాయం పన్ను విధించడం ఉంటుందా? ఎట్లా మీరు ఆదాయం పన్ను విధించారో చెప్పాలి.

(ఇంటరప్షను.)

శ్రీ డి. కె. సమర సింహారెడ్డి:— ఇది కోర్టులో పెండింగులో ఉంది. హవుసులో డిస్కస్ చేయవచ్చా?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:— అధ్యక్షా, రాజ్యాంగంలో ఉన్న 289 [1] ప్రొవిజను క్రింద దీనికి ఇన్‌కంటాక్సు ఎగ్జంప్షను ఇవ్వాలి. దానికి రాష్ట్రప్రభుత్వం ఆదాయంగా గుర్తించాలి అని మాత్రమే సుప్రీం కోర్టులో వివాదము ఉందని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగతా విషయాలలో సుప్రీము కోర్టులో ఎటువంటి కేసు లేదు. అధ్యక్షా, ఈనాడు ఈ రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న విధానం అంతా కూడా స్టేటు ట్రేడింగు కార్పొరేషను ఆఫ్ ఇండియా వారు, ఫుడ్ కార్పొరేషన్, మొదలైనవారు అవలంబిస్తున్న విధానాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ ప్రభుత్వం అవలంబించింది అని చెప్పాను. దీనికి ముఖ్యమైన కారణం పంపిణీ విధానంలో జరుగుతున్న ఖర్చులలో వ్యత్యాసాన్ని మాత్రం దృష్టిలో పెట్టుకుని దీనిని సవరించుకోడానికి అలాగే సంవత్సరం పొడుగునా ధర స్థిరీకరణ చేసే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం సూచన మేరకే ఇది చేయడం జరుగుతుంది. ఇంకొకటి, బాగారెడ్డిగారు చెప్పినట్టుగా టర్నోవరు ప్రయిసు అన్నది వినియోగ దారులమీద కలెక్టు చేస్తున్నది. ఒక కార్పొరేషను తన స్వంత ఆదాయం మీద మాత్రమే పేచేస్తుంది అని చెప్పి, దీనిమీద వినియోగదారులకు ఎటు వంటి నష్టము లేదని మనవి చేస్తున్నాను ఒక చిన్న ఉదాహరణకూడా చెబుతాను. దీనిని లాభంగా పరిగణిస్తున్న విషయం దృష్టికి తేవడానికి ప్రయత్నంచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :– మంత్రిగారు దయచేసి దానిని ఆదాయం అనకుండా టర్నోవరు అంటే బాగుంటుంది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:– మేము అనేది దీనిని ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు ఏ విధంగా ఆదాయంగా పరిగణి స్తున్నదోగాని మేము దీనిని ఆదాయంగా పరిగణించడం లేదు. నిల్ రిటర్న్ ఇ స్తున్నాము అని మనవి చే స్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):– కేంద్రం దీనిని ఎంతకు ఇచ్చింది.? ఎంతకు అమ్ముతున్నది?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:– ఉదాహరణకి 1983–84 వ సంవత్సరం ప్రభుత్వం రెండు సంస్థలు కలిసి 574 కోట్ల రూపాయల ఖర్చుతో దానిని నిర్వహి స్తే మాకు వచ్చిన ఆదాయం రు. 498 కోట్లు మాత్రమే. అంటే 75 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. కాని రాష్ట్ర ప్రభుత్వం 96 కోట్ల రూపాయలు మాకు సబ్సిడి రిలీజ్ చేసింది. సబ్సిడీనిగూడా ఈ రాష్ట్ర వ్యవస్థ యొక్క ఆదాయంగా మాత్రం పరిగణించింది. దానికే 14.9 కోట్ల రూపాయలకి కూడా టాక్సు వేయడం జరిగింది. అలాగే 1984 – 85 వ సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వానికి ఖర్చు ..

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:– ఇవి అన్నీకాదు. మమ్మల్ని అడిగే ప్రశ్నను అడగనీయండి.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ.– రాష్ట్రప్రభుత్వం రిలీజు చేసిన సబ్సిడీనికూడా ఆదాయంగా పరిగణించి దానిమీద టాక్సు వేస్తున్నారు. ఆ విషయాన్ని మీకు తెలియ పరు స్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:– ఇపుడు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కూడా 2 పెర్సెంటు లెవీ చార్జెస్ కలెక్టు చే స్తున్నారని మంత్రిగారు అంటున్నారు. వారిమీదకూడా ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు వారు టాక్సు వే స్తున్నారా? సెంట్రల్ గవర్నమెంటు సర్వీసు చార్జీలు క్రింద ఎంత మొ త్తం కలెక్టు చేస్తున్నారు? ఉపయం. గం॥ 10–20

శ్రీ ఎం. గోపాలకృష్ణ:– స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్‌వారు సర్వీసు చార్జీల క్రింద 1 శాతం కలెక్టు చేసి తిరిగి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి రెమిట్ చేయడం

జరుగుతుంది. అట్లాగే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారుకూడా కొన్ని చార్జీలు కలెక్టు చేస్తున్నారు. వీటికి వేటికికూడా ఇన్‌కంటాక్సు లేదు.

శ్రీ పి. వెంకటపతి:- ఇప్పుడు రాష్ట్రప్రభుత్వంకాని కేంద్రప్రభుత్వంకాని సబ్సిడీ అంటూ విడుదల చేస్తే దాని ఉద్దేశ్యం ప్రజానీకానికి వీలైనంత తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందజేయడం కోసము కదా? అటువంటపుడు సబ్సిడీ ఆదాయము ఎట్లాగ అవుతుంది? తరువాత మంత్రిగారు చెప్పినపుడు సూటిగా సబ్సిడీ క్రింద యిచ్చినట్లు, ఆదాయం కాదని ఎందుకు సమాధానం చెప్పడంలేదు. రెండవది 50 మంది సభ్యులుండి మిగతా సభ్యులను మాట్లాడడానికి అవకాశం లేకుండా చేస్తామనడం మంచిది కాదు. అట్లాగే యిద్దరు ముగ్గురు ఉన్న సభ్యులు ఉన్న పార్టీవారిని కూడా మాట్లాడకుండా చేయడానికి వీలుకాదు. ఎవరినీ ఎవరూ యిక్కడ అదుపు చేయడానికి ప్రయత్నిస్తే దానికి భయపడేవారు లేరని మనవి చేస్తున్నారు.

(ఇంటరప్షన్)

ఇక్కడవారే: కాంగ్రేసు వారే: గుత్తపెట్టుబడిదారులకు, భూస్వాములకు ఆ విధమైన తొత్తులుగా మారారు.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అసలైన కమ్యూనిస్టుపార్టీవారు మాట్లాడుతున్నారండి.

(ఇంరప్షన్)

శ్రీ పి. వెంకటపతి:- మేము ఖచ్చితంగా కమ్యూనిస్టులమే. మీ సర్టిఫికేటు మాకు అవసరం లేదు. ఇక్కడ కనీస మర్యాదతో మాట్లాడాలి. సంస్కారంతో మాట్లాడాలి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్):- చైర్‌మెన్ సార్ యీ సభను కంట్రోలు చేయాలని కోరుతున్నాను.

చైర్‌మెన్:- రాఘవరెడ్డిగారూ మాట్లాడండి. ఇతరులకు ఎవ్వరికి అవకాశం యివ్వడంలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఈ దేశంలో గుత్తపెట్టుబడిదారీ విధానం అవలంబించిన యీ కాంగ్రెసు వారే అసలైన గుత్తదారులు.

(కాంగ్రెసు సభ్యులనుంచి:- అంతరాయం)

శ్రీ ఎమ్. ఓంకార్:- కాంగ్రెసువారు ఎవరిమీదపడితే వారిమీద లేవడమేనా?

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

Mr. Deputy Speaker:- It will not go on record.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- నేను పౌరసరఫరాల శాఖమీద వేసిన ప్రశ్న ఏమిటంటే ఏదైనా నిత్యావసర వస్తువులు సరాఫరా చేస్తున్నపుడు యితర రాష్ట్రప్రభుత్వముంమీదకూడా యీ విధంగా టాక్సులు వేస్తున్నారా?

శ్రీ ఎమ్. ఓంకార్:- మా సబ్‌మిషన్ ఏమిటంటే అధ్యక్ష స్థానంలో ఉన్నవారు రాఘవరెడ్డిగారికి మాట్లాడడానికి పర్మిషన్ యిచ్చారు. వారు మాట్లాడేటప్పుడు వారి నుద్దేశించి కాంగ్రెసువారు రాఘవరెడ్డిగారు యిటు వైపు కూర్చోడానికి వీలుకాదు అనడం ఛీ. తూ అని అనడం కాంగ్రెసువారిని ఎవరు విమర్శిస్తే వారిమీద లేవడమో, లేక ఒకసారి మీసాలు దువ్వడమో, చేతులు పైకి ఎత్తడమో, అసభ్యకరంగా మాట్లాడమో చేస్తున్నారు. అది మంచిది కాదు.

డాక్టర్. ఎమ్. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- 50 మంది ఉండి 190 మందిని కంట్రోలు చేస్తున్నారని వెంకటపతిగారు అన్నారు. సమరసింహారెడ్డిగారు క్లారిఫికేషన్ అడిగితే ఆయనకు పర్మిషన్ యివ్వలేదు. ఇపుడు వెంకటపతిగారు చెప్పేది చెప్పకుండా మేము ఏదో అంటున్నామని మమ్మలను తిడితే ఏమి చేయాలి? మేము ఎంగిలి మెతుకులు తింటున్నామా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను ఏమాటమీద మాట్లాడినాను? వెంకటపతిగారుకూడా దేనిగురించి మాట్లాడారు. ? ముందు కాంగ్రెసువారు మాట్లాడిన మీదట మేము మాట్లాడినాము.

(ఇంటరప్షన్)

డా॥ ఎమ్. వి. మైసూరారెడ్డి:- మీరే రౌడీలుగా ప్రవర్తిస్తున్నారు.

శ్రీ ఎమ్. ఓంకార్. మీరే ఖూనికోరులు, హంతకులు.

(ఇంటరప్షన్)

Mr. Deputy Speaker:- It will not go on record

(ఇంటరప్షన్)

ఉదయం. గం. 10-30 మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి, అసెంబ్లీ రూల్స్ ప్రకారం సిగ్నిటరీస్ అందరికి అవకాశం ఇస్తాను. బాగారెడ్డిగారూ, అడగండి.

(అధికార పక్షమునుండి అంతరాయము)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- మేము ప్రశ్న వేశాం. మాకు అవకాశం ఇవ్వాలి. మీరు ప్రొసీజర్‌కు భిన్నంగా వారికి అవకాశం ఇస్తున్నారు. అతను సిగ్నిటరీకాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరికి అవకాశం ఇస్తాను. అవకాశం ఇవ్వకపోయే ప్రసక్తి లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- ముందు ప్రశ్నవేసింది మేము. ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో అవకాశం ఇవ్వాలి.

శ్రీ యం. బాగారెడ్డి:- స్పీకర్ సర్, యూ కెనాట్ కంట్రోల్.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అందరికంటే ముందు బాగారెడ్డిగారికి అవకాశం ఇచ్చారు, ప్రొసీజర్‌కు భిన్నంగా. అయినా మేము ఒప్పుకొన్నాం.
we have a right to ask....

శ్రీ యం. బాగారెడ్డి:- మీరు నాకు అవకాశం ఇచ్చారో లేదో చెప్పండి.

Are you able to control the House? Iam speaking with your permission.
మీరు మాట్లాడమని చెప్పారు కాబట్టి మాట్లాడుతున్నాను. మీ పర్మిషన్‌లేకుంటే మాట్లాడేది లేదు. అధ్యక్షా, ఈ విషయంలో ఎక్కడ డైవర్షన్ జరిగింది అంటే నేను స్టార్ట్ చేసినప్పుడు నా ఉపన్యాసంలో ఒక మాట చెప్పాను. దీని విషయంలో సుప్రీం కోర్టులో గాని, హైకోర్టులోగానీ అక్కడక్కడా కేసెస్ నడుస్తున్నాయనే మాట చెప్పాను. సమరసింహారెడ్డిగారు ఒక పాయింట్ లేవదీశారు. తమకు అధికారం ఉంది. మీరు సస్పెండ్ చేయండి, లేక ఆయన చెప్పేది యాక్సెప్ట్ చేయకండి. ఈ సభలో చెప్పేందుకు అవకాశం ఇవ్వడంలేదని తమరు అంటే సమరసింహారెడ్డిగారు కూర్చుంటారు. అందరు కూర్చుంటాం. అందులో ఇబ్బంది వుండదు. కాకపోతే హౌజ్‌లో చెప్పుకొనేందుకు అవకాశం దొరకాలి. అవకాశం దొరికితే ఏ ఇబ్బంది వుండదు. మేము సి. పి. ఎమ్.

వాళ్ళపైగానీ, ఇంకొకళ్ళమీదగానీ నిందమోపడం లేదు. కాని వెంకటపతిగారు మాట్లాడి నప్పుడు 50 సంఖ్య అని, ఈ సంఖ్య. ఆ సంఖ్య అని అన్నారు.

శ్రీ పి. వెంకటపతి:- వెంకటపతిగారు కాదు. ముందు ఆ సంఖ్యను మీవాళ్ల ప్రస్తావిస్తే నేనూ ప్రస్థావించాను.

శ్రీ యమ్. బాగారెడ్డి:- సంగతి విషయం ముఖ్యంకాదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే నమరసింహారెడ్డిగారు లేవనెత్తిన విషయమై మీరు పర్మిషన్ ఇవ్వండి లేక దానిని సస్పెండ్ చేయండి. ఏదో ఒక నిర్ణయం తీసుకొని తమరు రూలింగ్ ఇస్తే హౌజ్ సాఫీగా నడుస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బుచ్చయ్యచౌదరిగారు సిగ్నిటరీ, మాట్లాడడానికి వారికి పర్మిషన్ ఇస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అసలు ప్రశ్న భిన్నంగా వెళ్లింది. షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ వచ్చినప్పుడు సిగ్నిటరీస్‌కు ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో అవకాశం ఇస్తున్నారు. కాని ఈవేళ దానికి భిన్నంగా జరిగింది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:- అక్కరలేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- ఇంద్రసేనారెడ్డిగారి పేరు లేనేలేదు. కాని వారు మాట్లాడారు. వారు దీనిని ఎందుకు తప్పుదారి పట్టిస్తున్నారో ప్రజలకు తెలుసు. ప్రజ లకు తెలియకుండా ఎవరూ ఆపలేరు. నేను తమద్వారా మంత్రిగారి దృష్టికి కొన్ని విష యాలు తెస్తున్నాను. ఈ వేళ నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నందున పచే భారాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపేణా ఇస్తున్నది. ప్రభుత్వం దాదాపుగా 200 కోట్ల రూపాయల పై చిలుకు సబ్సిడీ ఇస్తూవుంటే- అందులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఖర్చు, సర్ చార్జీలు. అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్‌గాని సబ్సిడీలో జమకడుతున్నాం. దానిమీద ఆదాయపు పన్ను వేయడంలో అర్థం ఏమిటి? ఈవేళ ప్రజాసేవ చేసే సంస్థలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కుగాని, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి, కి గానీ ఒక ప్రక్క పన్ను రాయితీలు వున్నప్పుడు ఈ కార్పొరేషన్‌వారు నిల్ రిటర్న్స్ ఇస్తున్నా వాళ్లకు ఆదాయం వుందని దాదాపు 60, 70 కోట్ల రూపాయల డిమాండ్ రెయిజ్‌చేసిపన్ను కట్టండి అంటే ఇది రాష్ట్రంలో అమలుజరుగుతున్న రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి గండి కొట్టడంకోసం చేసే పని కాదా? ఇది రాజకీయ ప్రయోజనాలకోసం కేంద్ర ప్రభుత్వం

చేస్తున్న నాటకంలో ఒక భాగమని మీరు అనుకొంటున్నారా ? లేని పక్షంలో ఇతర రాష్ట్రాలలో ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలుచేయడానికి తీసు కొనే చర్యలు ఏమిటని అడుగుతున్నాను. ఎందుకంటే మొదట్లో దీనిని బ్రేక్ చేయడం కోసం సమరసింహారెడ్డిగారు లేచారు. బాగారెడ్డిగారు మాట్లాడిన తరువాత ఈ సమ స్యను ప్రక్కకు మరల్చాలని ప్రయత్నం చేశారు. అంటే ఇక ఎవరూ మాట్లాడడానికి అవకాశం లేదా? మొదటి సిగ్నిటరి ఆయిన రాఘవరెడ్డిగారు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే సమరసింహారెడ్డిగారో, రాజశేఖరరెడ్డిగారో కేకలేసి, ఉమ్మివేసి, దూశివేస్తే అపహాస్యంపాలయ్యేది వారే. ఇక్కడ మేము రెండువందలమందిమి సభ్యతా సంస్కారా లతో ఉండాలను కొంటున్నాం. ప్రక్కన ప్రతిపక్షాలకుకూడా అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంది. వారు అదే విధంగా వెకిలిచేస్తే అపహాస్యం పాలవుతారు. రాష్ట్రంలో ఇదివరకే అయిపోయింది. ఇక దేశంలోకూడా దగ్గరపడుతున్నది. కొత్త Expunged-as ordered by the Chair అసెంబ్లీలో ప్రవర్తిస్తే బాగుంటుందని చెపుతూ ఇక ఈ విషయంలో పూర్తి క్లారిఫికేషన్ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో కాంగ్రేస్-ఐ సభ్యులు శ్రీ జి. బుచ్చయ్యచౌదరిగారు వాడిన పదజాలంపట్ల తమ వ్యతిరేకతను తెలియచేశారు.)

శ్రీ మిస్టర్ డిప్యూటీ స్పీకర్ కాంగ్రెస్ - ఐ సభ్యులను ఉద్దేశించి:- బుచ్చయ్య చవుదరిగారు ఎవరిని అన్నారని మీరు అనుకొంటున్నారు?

శ్రీ యమ్. బాగారెడ్డి:- ఈ ప్రశ్న కాంగ్రేస్, తెలుగుదేశం పార్టీలకు సంబం ధించింది కాదు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్పై ఇన్కంటాక్స్ వేయడానికి సంబం ధించింది. దాని గురించి మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ ఎ. ధర్మారావు:- Expunged as ordered by the Chair మాట్లాడండి అన్నారు.

శ్రీ యం. బాగారెడ్డి:- అది అన్ పార్లమెంటరీ, త్రెటెనింగ్ ఉంది కాబట్టి ఎక్స్ పంజ్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎక్స్‌పంజ్ చేయడానికి ఇండివిడ్యువల్‌గా ఏ ఆనర బుల్ మెంబర్‌నూ అనలేదు.

శ్రీ యం. బాగారెడ్డి:- బయటకు వెళ్ళిపొమ్మంటారా మమ్మల్ని?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— నేను ఎగ్జామిన్‌చేసి ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— ఇది ఎక్స్‌పంజ్‌చేసే ముందు రాజశేఖర్‌రెడ్డిగారు; వెంకటపతిగారు, రాఘవరెడ్డిగారు అన్నవికూడా ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎక్స్‌పంజ్ చేసిందీ లేనిదీ ఈరోజు చెపుతాను లేక రేపు చెప్పమంటే రేపు చెపుతాను.

(అంతరాయము)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి:— రేపు చెపుతారా? చెప్పే ఉద్దేశం మీకు లేదు. మాకు ఇప్పుడే చెప్పాలి.

శ్రీ యం. బాగారెడ్డి:— రేపు పత్రికలలో వస్తే అసెంబ్లీకి గౌరవం అంటారా ?

(అంతరాయము)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— కనీసం సభ్యతలేకుండా మాట్లాడుతున్నారు ఈరోజుకుకూడా.

Sri A. Dharma Rao:— We Cannot to brate this.

శ్రీ డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి ఈ సందర్భంలో తమ స్థానాన్ని వదలి పెట్టి ముందుకు వచ్చారు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి:— ఎక్స్‌పంజ్ చేస్తారో లేదో చెప్పండి..

శ్రీ యం. బాగారెడ్డి:— దీని అర్థం ఏమిటంటే మేము అందరం బయటకు పోవాలని మీ ఉద్దేశం. Expunged as ordered by the Chair. మాట్లాడండి అనడం లేక మీగతి చక్కగా లేదని అనడం అంటే త్రెటెన్ చేసినట్టు ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఏ ఆనరబుల్ మెంబర్‌ను అనలేదు.

శ్రీ యం. బాగారెడ్డి:— ఎక్స్‌పంజ్ చేశామని మీరు ఎనౌన్స్ చేయండి.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి:— Expunged as ordered by the Chair. మాట్లాడండి అని ఒక సభ్యుడు అంటే దానిని ఎక్స్‌పంజ్ చేయమని అడిగితే ఎగ్జామిన్ చేస్తామనడం ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎగ్జామిన్‌చేసి రూలింగ్ ఇస్తానని చెపితే మీరు నమ్మక పోతే ఎట్లా? చైర్‌ను విశ్వసించకపోతే ఎట్లా?

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి, అధ్యక్షా, ఆ పదాన్ని మీరు ఏక్స్‌పంజ్ చేస్తారా? లేదా?

ఉదయం. గం. 10-40 మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను యిప్పటికి 5, 6 సార్లు చెప్పాను. నేను ఎగ్జామిన్‌చేసి రూలింగ్ యిస్తాను.

శ్రీ యం. బాగారెడ్డి:- అధ్యక్షా, మీరు ఎక్స్‌పంజ్ చేయకపోతే ప్రెస్‌కు పోతుంది, మేము ఏమనుకోవాలి?

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, మాకు మీరు చెప్పేది ఏమి విన పడడం లేదు. వినపడే విధంగా మాట్లాడండి.

శ్రీ యం. బాగారెడ్డి:- అధ్యక్షా, ఇది, ఇలా మాట్లాడడం గౌరవమర్యాదలకు సరియైన విధానమా?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నార్మలిని రావాలి కదా. మీ దృష్టికి అందరమూ రావాలి. సభను కంట్రోల్ చేయవలసిన అవసరం అధ్యక్షునికే కాకుండా, మేము కూడా కొంత కంట్రోల్ చేసుకోవలసి వుంటుంది. బాగారెడ్డిగారు అభ్యంతరం చెబుతున్నారు. Expunged as ordered by the Chair· అనే వర్డ్‌ను ఎక్స్‌పంజ్ చేయవలసిందిగా వారు కోరుతున్నారు. మీరు సబ్జెక్టు నుండి డైవర్ట్ కావద్దు.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస):- అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారి మాటలను కూడా మీరు ఎక్స్‌పంజ్ చేయండి. ఒకవైపు వారివే ఎక్స్‌పంజ్ చేస్తే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాజశేఖరరెడ్డి. వెంకటపతిగారి వ్యాఖ్యలతోపాటు Expunged as ordered by the Chair. అనే మాటను కూడా ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:- మాకు ఒక్క దగ్గరనే వుంది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- అధ్యక్షా, బుచ్చయ్యచౌదరిగారి ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను.

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మాకు చెవుడు. వినపడడంలేదు, వినపడే విధంగా చెప్పండి మహాప్రభో.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— అ , ఇదీ కూడా ఎక్స్పంజ్ చేయవలసిందిగా చెప్పాను. వినపడలేదంటే ఎలా?

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఇప్పుడు బుచ్చయ్య చౌదరిగారు అన్నది అన్ పార్లమెంటరీ. ఇటు నుండి మైసూరారెడ్డిగారు, వెంకటపతి గారుకూడా అన్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— అది అయిపోయింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి:— అధ్యక్షా, అది ఎక్కడ అయిపోయింది? అన్ పార్లమెంటరీ ఎవరు మాట్లాడినా రికార్డుల నుండి తొలగించాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— ఈ చైర్‌లోకి వచ్చాక నేను చెప్పాను. ఇంతకు ముందు జరిగిందంతా, అన్ పార్లమెంటరీ వర్డ్స్ అంతా ఎక్స్పంజ్ చేయవలసిందిగా చెప్పాను. మీరు వినకపోతే ఎట్లా?

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి:— అధ్యక్షా. నరసింహారెడ్డిగారు చెప్పిందికూడా ఎక్స్పంజ్ చేయండి. మైసూరారెడ్డిగారి పేరు ఒకటేనా వచ్చేది? వీళ్లు అన్నదికూడా చెప్పాలి. ఓంకార్ గారంటే పేరు రాదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరివి ఎక్స్పంజ్‌చేస్తామని చెప్పినప్పుడు, మైసూరారెడ్డికూడా అంటూ పేర్లన్నీ చెబితే ఎలా?

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఓంకార్‌గారు అన్నదికూడా ఎక్స్పంజ్ చేయండి. ఒంకార్‌గారు అన్నవి మంచి మాటలా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరు అన్‌పార్లమెంటరీ అన్నా అన్నీ ఎక్స్పంజ్ చేస్తున్నాను. ఆ విషయం చెప్పాను కదా.

శ్రీ యం. గోపాలకృష్ణ:- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి అనేక సందర్భాలలో తెలియజేయడం జరిగింది. ఈ పథకం సుమారు కోటి కుటుంబాల వారికి నిత్యం రెండు పూటలా భోజనంచేయాలనే వుద్దేశంతో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకం,

కేంద్రప్రభుత్వం ఈసంక్షేమ కార్యక్రమాన్నిగుర్తించి ఈసంక్షేమ కార్యక్రమానికి కావల సిన పూర్తి వసతులను కల్పించవలసిందిగా కోరడం జరిగింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి 14 నుండి 15 శాతం వడ్డీకి లోన్ యిస్తూ వుండగా, ఈయొక్క రెండు రూపాయులకు కిలో బియ్యం పథకానికి 19 శాతం వడ్డీ వసూలు చేయడం అన్యాయం అంటూ కేంద్రప్రభుత్వానికి నిరసన తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి సంవత్సరం కేంద్రప్రభుత్వం యిచ్చే సబ్సిడీనికూడా లెక్కలోకి తీసుకొని, సబ్సి డీని ఆదాయంగా పరిగణించడం, తద్వారా వచ్చింది లాభంగా పరిగణించడం, 103 కోట్ల రూపాయల ఆదాయం పన్నుగా వేయడానికి సిద్ధపడడం అన్యాయమని కేంద్రప్రభుత్వా నికి, రాష్ట్రప్రభుత్వం తన నిరసనను తెలియచేయడం జరిగింది. 1985 లో రూ. 141 కోట్లు. 1987 లో రూ 163 కోట్లు సబ్సిడీగా యివ్వడం జరిగింది. 103 కోట్లు పన్ను వేయడమే కాకుండా, యిన్కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వారు దీనిపై పెనాల్టివేసే విధా నాన్ని ఏమనుకోవాలి? ఈ పరిస్థితిలో రూ. 200 కోట్ల ఈ రాష్ట్రప్రభుత్వంపై అధిక భారంపడే పరిస్థితి వుంది. ఇది అన్యాయం. ఈపథకం అమలు జరగకుండా చేసే విధా నంగా రాష్ట్రప్రభుత్వం భావిస్తుంది. కనుక ఈ పథకం సవ్యంగా నడవడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయంఅందించాలని అనేక సందర్భాలలో కోరడం జరిగిందని తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, కేంద్రప్రభుత్వం సరఫరాచేసే నిత్యావసర వస్తు వులమీద, కేంద్రప్రభుత్వం ధరలు పెంచి సరఫరా చేయడం జరుగుతున్నదనేది నిజ మేనా? కేంద్రప్రభుత్వం యితర రాష్ట్రాలనుండి, ముఖ్యంగా, ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకునె నిత్యావసర వస్తువుల మీద, కొనుగోలు ధరకంటే ఎక్కువ ధరను పెంచి రాష్ట్రప్రభుత్వాలకు సరఫరాచేస్తున్న విషయం వాస్తవమా? వాస్తవమైతే. ఎంత ధరను పెంచి రాష్ట్రప్రభుత్వాలకు సరఫరా చేస్తున్నారో తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. గోపాలకృష్ణ:- అధ్యక్షా, పామోలిన్‌ను యితర దేశాల నుండి 5 లేక 6 రూపాయలకు కేంద్రప్రభుత్వం కొని రాష్ట్ర ప్రభుత్వాలకు సుమారు 12 రూపాయలకు విక్రయించడం జరుగుతోంది. దీనికి వారు కారణం ఏమి చెబుతున్నారంటే, రూ. 6 కి దేశంలో పామోలిన్ సరఫరాచేసినట్లయితే దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి పోతాయని, కాని అవి పెరగాలనీ, అందువల్ల అవసరం మేరకు అలా చేయవలసి వచ్చిందని, అలా చేయడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత కనుక విధిగా చేయవలసి

వచ్చిందని చెప్పడం జరిగింది. అందువల్ల మనదేశంలోవున్న అత్యధిక ధరలను దృష్టిలో వుంచుకొని ధరలనిర్ణయంద్వారా కేంద్రప్రభుత్వం లాభం పొందుతున్నమాట వాస్తవమే

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధ్యక్షా, పామోలిన్ విషయం కాకుండా, మిగతా నిత్యావసరవస్తువులు, ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలుచేసే వాటి విషయంలో, కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి సరఫరా చేస్తున్న మాట వాస్తవమా?

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా, అదే కాకుండా. అప్పుడప్పుడు ఇటుకూడా చూడండి.

శ్రీ రాం భూపాల్‌చౌదరి (కర్నూలు):— అధ్యక్షా, ఒకరి సమయాన్ని యింకొకరు ఎన్‌క్రోచ్‌చేస్తే ఎట్లా?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:— ఒకరి సమయాన్ని యింకొకరు ఎన్‌క్రోచ్ చేయడంలో అందరూ సిద్ధహస్తులే.

శ్రీ ఎం. బాగారెడ్డి:— అధ్యక్షా, ఎవరికి పర్మిషన్ యిచ్చింది క్లియర్‌గా చెప్పండి. సమయం కోసం అందరూ తగవులుపడితే ఎలా?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మాకు పర్మిషన్ యిచ్చినప్పుడు మీరుకూడా అడ్డుపడవద్దు.

శ్రీ పి. రాంభూపాల్‌చవుదరి:— అధ్యక్షా, సివిల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్, కమర్షియల్ ఆర్గనైజేషన్ కాదని, సర్వీస్ మోటివ్ ఆర్గనైజేషన్ అని గౌరవ మంత్రిగారు అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని సీరు కాపాడానికి కేంద్రం యివంతా చేస్తున్నదంటూ కొందరు సభ్యులు ఆరోపించారు. మరి, ఇన్‌కమ్‌టాక్స్ ఉదయం. అనేది వేరే రాష్ట్రాలలో, ఈ కాంగ్రెస్-ఐ గవర్నమెంట్స్‌ఉన్న రాష్ట్రాలలో ఈ సివిల్ గం. 10-5 సప్లయిస్ కార్పొరేషన్స్ నుంచి వసూలు చేస్తున్నారాలేదా, అనేది కూడా ఖచ్చితముగా చెప్పవలసిన అవసరం ఉంది సర్వీస్ మోటివ్ అయినటువంటి పోస్టల్ డిపార్ట్‌మెంట్ పైనకూడా మనప్రభుత్వం సేల్స్‌టాక్స్ విధించాలనే నిర్ణయం వచ్చింది.

With what moral right we are asking ?

అనేది ఆలోచించవలసి ఉంది.

Even the Postal Department also is service motive. Where is the need to impose sales Tax on the Postal Department revenue from our State?

ముఖ్యంగా మీద్వారా అడిగేది ఈ రాష్ట్రప్రభుత్వంకూడా 2 శాతం టర్నోవర్ లేక సర్వీసు ఛార్జెస్ అదనంగా సివిల్ సప్లయిజ్ పైన ఏడ్ చేస్తూ ఉండడంవల్ల కన్స్యూమర్‌పైన ఆ భారం పడడం లేదా అనేది క్లియర్‌గా మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను,

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- ఇతర రాష్ట్రాలలో పేద ప్రజలకు ఇటువంటి సబ్సిడీ విధానంతో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసే విధానం లేదు. మన రాష్ట్రములో మాత్రమే ఇది ఉంది. మన తరువాత కర్నాటక రాష్ట్రములో ఉంధి.

Sri V. Rambhupal Chowdary : There are so many items. Several Civil Supplies Corporations are there in every State.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- ఇతరరాష్ట్రాలలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్స్ ఉన్నవి తప్పించి అక్కడ ఇటువంటి సబ్సిడీ పద్ధతిలో రేట్స్ తగ్గించి పేద ప్రజలకు అందించాచే విధానంలేదు. కేంద్రప్రభుత్వం అందించిన సరుకులను వారు అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ వేసుకొని వారు పంపిణీ చేయడం తప్పించి తగ్గించి ఇచ్చే విదానం లేదు. మన రాష్ట్రములో మాత్రమే ఇది పెద్ద ఎత్తున జరుగుతున్నదని మీ అందరికి తెలిసిందే. 1986-87 వ సంవత్సరములో రు. 168 కోట్లు సబ్సిడీగా రిలీజ్ చేస్తే అది కూడా ఈవ్యవస్థకు వచ్చిన ఆదాయంగా పరిగణిస్తూ దాని మీద టాక్స్‌వేసిన విధానాన్ని మేము ఖండిస్తున్నాము తప్పించి మేము లాభం చేసుకుంటామని కాదని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- నేను ఇంతకుముందు అడిగినట్లుగానే ఇప్పుడు సబ్సిడీ ఇచ్చే బదులు ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్‌చార్జ్ అని చెప్పి మనము చేస్తున్నాము. ఆరకంగా కాకుండా వారికి డైరెక్ట్‌గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గవర్నమెంట్ ప్రొవైడ్ చేసి ఈ రకమైన ఇబ్బందులులేకుండా ప్రభుత్వం చేస్తుందా? అదే రకంగా కేంద్రప్రభుత్వం వారికి వర్తించనటువంటి కండిషన్స్ ఇక్కడ వర్తించేటట్లు చేసే విధానం ఏదయితే ఉందో దానిని మేము ఖండిస్తున్నాము. ఎస్. సి. ఐకి, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కి ఏ కెపెసిటీ అయితే ఇస్తోందో ఆ కెపెసిటీ ఇక్కడకూడా ఇవ్వాలని చెప్పి ఆ రకంగా కోరుతూ దీనిని ప్రొటెస్ట్‌చేస్తూ ప్రభుత్వం లెటర్స్ వ్రాయడమే కాదు ఈ హవుస్‌కూడా ప్రొటెస్ట్ చేస్తున్నట్లుగా ఒక రిజల్యూషన్ తీసుకువచ్చి కేంద్రప్రభుత్వానికి పంపించండి. ఈ రాష్ట్రములో ఉండేటటువంటి పేద ప్రజలకు ఇచ్చే సివిల్ సప్లయిస్‌మీద వారికి ఒక రూల్, మనకు ఒక రూల్ ఉండడమన్నది సరియైన విధానం కాదు. ఎస్. సి. ఐ కి. స్టేట్

ట్రేడింగ్ కార్పొరేషన్‌కి ఉన్నటువంటి నిబంధనలు దీనికికూడా వర్తింపచేయాలని. అలా చేయడం లేదని ప్రొటెస్ట్ తెలుపుతూ ఒక రిజల్యూషన్ తీసుకు వస్తారా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- ఇంద్రసేనారెడ్డిగారి సూచనకు నా ధన్యవాదాలు తెలియ పరుస్తూ తప్పకుండా ఈ హవుస్ ఎటువంటి రాజకీయ విభేదాలకు ఇందులో తావులేకుండా ప్రతి ఒక్కరూ ఈ రిజల్యూషన్‌ను పాస్ చేయడానికి సహకరించవలసిందిగా నేను కోరుతున్నాను.

Sri D K. Samarasimha Reddy : Fundamentally, these are the Corporations incorporated under the Company Act.

అనే విషయాన్ని మంత్రిగారు ఒప్పుకుంటే మంచిది. ప్రభుత్వం తరఫున ఇచ్చి నటువంటి జవాబులో ఏమి వ్రాశారో చెప్తాను.

In Page (3) of the reply it is stated that the Corporation filed a Writ Petition in the High Court of Andhra Pradesh on 27-11-1987 urging that the income of the Corporation should be treated as the income of the State Government. That means they are accepting that there is income for the Corporation. By taking up all this if you accept that there is income for the Corporation and wanted it to be income of the State Government and get an exemption ; on that basis the matter is under the Company Act and under the purview of the Income Tax Act.

అనేది ప్రతి ఒక్కరికి తెలుసు. కంపెనీస్ ఏక్ట్‌తో సంబంధం ఉన్నవారికి.

Every Corporation has to file a Profit and Loss account and Balance Sheet and bring it before the Board of Directors at the General Body of the meeting.

మరి దాని ప్రకారంగా చేసి మీరు లాభాలు సూచించారు. ఇన్‌కమ్‌టాక్స్ కట్ట మంటే ఎట్లాగండి? ఒక ప్రక్క లాభాలు చూపించారు. లాభం అని ఒప్పుకుంటు న్నారు. ఒప్పుకొని దానిని రాష్ట్రప్రభుత్వం లాభంగా పరిగణించండని చెప్పారు. ఎలా ఎగ్జెంప్షన్ వస్తుంది?

Now, you have taken up the matter to the High Court and the High Court has rejected your contention. You have gone to the Division Bench of the High Court by way of an appeal. You lost that also before the Division Bench and then carried the matter to the Supreme Court, Even there the matter is now pending and the Stay has been vacated.

ఇవన్నీ పెట్టుకొని, ఇంత సబ్‌జుడిస్‌గా ఉన్న మేటర్‌ని

and thus play for the galleries. If you want to bring it before this House and politicalise the issue how can we accept your integrity on this issue Sir ? Already you have taken it to a forum. Sir, that is the very reason why, at the out set, I brought it. I am not going into anything contray. To avoid these disputes and to avoid so many controversies over it; I have raised under Rule 43. "No question shall be allowed unless it fulfils the following conditions". One of the conditions is "it shall not ask for information on a matter which is under adjudication by a Court of Law having jurisdiction in any part of India.'. Now the matter is pending before the Supreme Court. It is pending before the Income Tax Commissioner,

ఇన్ని పెండింగ్ ఉన్నాయి. మీ అడ్మిషనే ఉంది. కార్పొరేషన్‌కి ప్రాఫిట్ వచ్చిందని అది స్టేట్ గవర్నమెంట్ ప్రాఫిట్ అన్నప్పుడు

You are arguing your own case in a bad way. How can anybody help? Do not politicalise the issue. Take it up genuinely. We all co-operate together if you take it up genuinely.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— రాష్ట్ర ప్రభుత్వంయొక్క వాదన మూడు విధాలుగా ఉంది. 1985 సంవత్సరములో అప్పటి రాష్ట్రప్రభుత్వం 289 [1] కానిస్టిట్యూషన్‌క్రింద ఈ వ్యవస్థలకు ఇన్‌కమ్‌టాక్స్ ఎగ్జెంప్షన్ కావాలని చెప్పి ఆనాడు దాఖలు చేసిన దానిని ఇంకా కొనసాగిస్తూ ఉంది. ఈనాడు మూడు విధానాలుగా కార్పొరేషన్‌యొక్క ఆదాయానికి ఎగ్జెంప్షన్ ఇవ్వాలని చెప్పి రాష్ట్రప్రభుత్వం కోరింది. కానిస్టిట్యూషన్‌లో 289 [1] క్రింద, రెండవది ఇన్‌కమ్‌టాక్స్ ఆక్టులో సెక్షన్ 11 [1] క్రింద ఈ కార్పొరేషన్‌కు చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌గా చేసి ఇవ్వవలసిందని ఈరాష్ట్రప్రభుత్వం వాదిస్తున్నది. ఎ. వి. ఎస్. ఆర్. టి. వి కి కానిస్టిట్యూషన్ 289 (1) క్రింద కాకుండా ఇన్‌కమ్‌టాక్స్ ఏక్ట్‌లో ఉన్న సెక్షన్ 11 [1] క్రింద ఇచ్చినందువల్ల మనం సుప్రీం కోర్టులో మన కేసు పోగొట్టుకోవడం జరిగింది. వారు ఈ సెక్షన్ క్రింద కోర్టును కోరడం జరిగింది. అందువల్ల అక్కడ వాదన జరుగుతూ ఉంది. అంతేకాకుండా ఈనాడు మూడవ వాదన రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. ఈనాడు రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న సబ్సిడి ఇన్‌కమ్‌కాదు. సబ్సిడీ యిస్తున్న పరిస్థితులలో ప్రభుత్వం షుమారుగా వందల కోట్ల రూపాయలు నష్టాలు చూపిస్తున్న పరిస్థితులలో దీనిపైన ఇన్‌కమ్‌టాక్స్ వేయడం అన్యాయం అని చెప్పేవి మూడవ వాదన జరిగింది. మూడు సందర్భాలలో మూడు విధాలుగా

అనాడు ఉన్న ప్రభుత్వాలు. ఈనాడు ఉన్న ప్రభుత్వం ఈనాడుఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ వాదన కొనిసాగుతోందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:- మంత్రిగారు, ఇన్‌కమ్ అనే పదం వాడకండి. టర్నోవర్ అని చెప్పి అనండి.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:— మేము అనడం లేదు, వారు అంటున్న దానిని మేము మీకు తెలియపరుస్తున్నాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— వారు సభలో ఇచ్చిన జవాబులో చెప్పారు. కార్పొరేషన్‌కు లాభం వస్తోందని చెప్పారు. కార్పొరేషన్ లాభాన్ని ప్రభుత్వ లాభంగా భావించి ఆర్టికల్ 239 [1] క్రింద దీనిని ఎగ్జెంప్ట్ చేయండని కోరుతున్నారు.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ:- మూడు వాదనలు ఉన్నాయి. ఒక వాదన కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు ప్రభుత్వాన్ని, కార్పొరేషన్‌ను. వేరేగా చూసినట్లయితే కార్పొరేషన్ లాభాలలో ఉందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ సబ్సిడీ అంతా ఉంది. మంత్రిగారియొక్క వాదన టాక్స్ అధికారుల ముందు పెండింగులో ఉంది. ఇక్కడ చర్చలు ఏ విధంగా జరుగుతున్నాయో. మంత్రిగారు ఏ విధంగా చేస్తున్నారో ఆ విధంగానే ఫైట్ చేస్తున్నారా? మరి సభలో ఇచ్చిన సమాధానానికి. వారు అక్కడ కోర్టులో వాదించే విధానానికి డెఫినెట్‌గా డిఫరెన్సు ఉంటుంది. ఒక సూచన నేను చేయ దలచుకొన్నాను. ఈ శాసనసభ ఎంతసేపు చర్చించినా ఇది అధికారుల ముందు. కోర్టు లోను తేలవలసిందే.

మనం రిజల్యూషన్ పాస్ చేయవచ్చు. దీనిలో కేంద్రప్రభుత్వం వివక్షతను ఉదయం. చూపించవచ్చు. దాన్ని ఆసరాగా తీసుకోవచ్చు. సమస్యను ఎక్స్‌ప్లాయిట్ చేసే అవకాశం గం॥ 11- 00 వుంటుంది. అసలు సమస్య పరిష్కారం కావాలంటే, తప్పకుండా కోర్టు ముందుకు పోవలసిన అవసరం వున్నది. మీద్వారా మంత్రిగారిని ఒకటే కోరదలచుకున్నాను. ఎక్కడయితే కార్పొరేషన్‌లో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వరకు ఒకరు తీసుకుపోవడం, చౌక ధరల దుకాణాలకు మరొక కార్పొరేషన్ సప్లయ్ చేయడం జరుగుతూ వుందో. అటువంటి వారికి రాష్ట్రప్రభుత్వం యిన్సెంటివ్స్‌కూడా యిచ్చింది. స్టేట్ గవర్నమెంట్ ఎక్స్‌చెకర్ నుండి డబ్బు పోతున్నది. దీన్ని అధిగమించడానికి కావలసిన చర్యలను తీసుకునే విషయంలో రాష్ట్రప్రభుత్వం యిప్పటివరకు ఆలోచించలేదు. రూ. 337 కోట్లు

2 రూపాయలకు కిలో బియ్యం పథకానికి ఖర్చు చేస్తున్నాము. 8 నెలలకు ఒకసారి, రూ. 42 కోట్లు అహార ధాన్యాలను కొనుగోలు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి అప్పు తెచ్చుకున్న దానికి వడ్డీ క్రింద కడుతున్నాము. మొత్తం రూ. 379 కోట్లు రాష్ట్ర ఖజానా మీద భారం పడుతున్నది. వీటన్నింటిని అధిగమించడం కోసం వితరణ మండలులకు అప్పగించడం, అంతేకాకుండా ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ మొదలైన విషయాలను, గురించి కూడా ఆలోచిస్తే బాగుంటుంది. కేంద్రప్రభుత్వం. రాష్ట్రప్రభుత్వం – కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశం పార్టీ – మొదలైన సమస్యలతో ఇది పరిష్కారం కాదు. మంత్రిగారిని మా సలహా పాటించవలసిందిగాను, వీలయితే ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టవలసిందిగాను కోరుతున్నాను. సమయాన్ని వృథాచేయడం బాగుండదు.

శ్రీ యమ్. గోపాలకృష్ణ:— అధ్యక్షా. జరిగిపోయిన కాలంలో పూర్తు చేయలేము. జరుగబోయే కాలంలో విద్యాసాగరరావు గారి సూచనను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: స్వల్ప వ్యవధి ప్రశ్న:— వ్రాతపూర్వ సమాధానములు ముగిసినవి,

## ప్రకటన

## రూలు:- 304 క్రింది విషయములు, ప్రజా ప్రాముఖ్యతగల విషయముల వాయిదా గురించి.

Mr. Deputy Speaker: Matters under the Rule 304 and calling attentions are postponed for tomorrow. Now the House stands adjourned for 15 minutes for Tea.

(The House then adjourned at 11-03 a. m.)

సభ తిరిగి ఉదయం 11-20 గంటలకు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## సమాచారం నిమిత్తం కోరిన అంశం:
## ఏలేరు సొరంగం కూలిపోవుట గూర్చి.

సమాచారం నిమిత్తం కోరిన అంశం:
ఏలేరు సొరంగం కూలిపోవుట గూర్చి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి- అధ్యక్షా. స్టీల్ ప్లాంట్‌కు వాటర్ డిసెంబర్ నాటికి సప్లయి చేస్తామన్నారు. కాని ఆ సొరంగం కూలిపోయింది. దానిమీద అడ్జర్న్ మెంట్ మోషన్ ఇచ్చాను. కనీసం ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వాలి. మీరు అవకాశం ఇవ్వకపోతే నేను ఊరుకోను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇది జీరో హవర్‌కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: 500 మీటర్ల సొరంగం కూలిపోయింది. దాని మీద ఎందుకు మాట్లాడనివ్వరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పరిశీలిస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఆ సొరంగం నుంచి స్టీల్‌ప్లాంట్‌కు డిసెంబర్ లోపల నీళ్లు ఇవ్వాలి. ఇది భారతదేశాని కంతటికి సంబంధించింది. మీరు మాట్లాడడానికి నాకు అవకాశం ఇవ్వకపోతే నేను వచ్చి వెల్‌లో కూర్చుంటాను,

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- అధ్యక్షా, రేపు నేను స్టేట్‌మెంట్ ఇస్తాను, ఇప్పుడు మీరు సమయం ఇస్తే ఇవ్వండి- అది మీ ఇష్టం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను వెల్‌లోకి వచ్చి కూర్చుంటున్నాను.

)శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు వెల్‌లోకి వచ్చి కూర్చున్నారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్,- మీరు ఇచ్చింది రూ 804 లు క్రింద అడ్మిట్ చేస్తాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు రేపు జవాబు చెబుతాను అన్నారు. కాని ప్రైమరీ విషయాలేమయినా ఉంటే చెప్పమనండి.

(శ్రీ) కె. ఇ. కృష్ణమూర్తి:— ప్రైమరీ విషయాలు చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నోటీస్ అండర్ రూల్ – 304 అడ్మిట్ చేసాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నేను మాట్లాడుతానంటే మాట్లాడడానికి ఎందుకు ఒప్పుకోలేదు?

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, వారు చేయెత్తి మాట్లాడడానికి అవకాశం ఇవ్వమన్నప్పుడు ఇచ్చి ఉంటే బాగుండేది. ఇప్పుడు వారికి అవకాశం ఇవ్వండి. తరువాత ప్రిలిమినరీ రిపోర్టు ఇప్పించండి.

((శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు వెల్‌నుంచీ లేచి తమ స్థానంలోకి వెళ్లిరి.)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— గురువారాంనాడు 4 వ తేదిన మిట్టమధ్యాహ్నం సొరంగం కూలిపోయింది. ఆసొరంగం నిడివి 500 మీటర్లుంది. టోటల్ లెంగ్త్ 1500 మీటర్లు. దానిలో 500 మీటర్లు కూలిపోతే ఏంచేసారు? స్టేట్ రద్దుల పర్వం అయింది. ఇప్పుడు కూలిపోయే పర్వం ప్రారంభమయింది. స్టీల్‌ప్లాంట్‌కు డిసెంబర్‌లో నీళ్లు ఇవ్వాలి. భారతదేశానికంతటికీ సంబంధించిన ప్రాజెక్టు. స్టీల్ అథారిటీ డిసెంబర్ నాటికి నీళ్లు ఇస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కమిట్ అయింది. రు. 70 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పైనాన్షియల్ అసిస్టెన్సు ఇచ్చింది. దానినికూడా సద్వినియోగం చేసుకోకుండా డైవర్ట్ చేసారు. లూజ్ సాయిల్‌వల్ల కూలిపోయిందని కృష్ణమూర్తిగారు చెప్పవచ్చు. ముందుగానే సాయిల్ ఎందుకు టెస్ట్ చేయించలేదు? లేబరేటరీస్‌కు ఎందుకు పంపలేదు? కూలీలు భోజనానికి వెళ్లిన సమయంలో జరిగింది కాని లేకపోతే అనేకమంది ప్రాణాలు కోల్పోయేవారు. డిసెంబరు లోపల నీళ్లు ఇస్తామని కృష్ణమూర్తిగారుకూడా పదేపదే ఇక్కడ చెప్పారు. ఇప్పుడు ఏలేరు ప్రాజెక్టు గురించి తప్ప, పోలవరం కట్టాలని కాదు. పోలవరం కట్టాలంటే ఏలేరే గతి. ఇప్పుడేమి చేయాలన్నది అర్థం కాని పరిస్థితి. సాంకేతిక నిపుణుల లోపమా? కంట్రాక్టర్ల లోపమా? సాంకేతిక నిపుణులు ఎవరు? కంట్రాక్టర్లు ఎవరు? దేశ వ్యాప్తంగా రేపు ఈవార్త వస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎంతచెడ్డపేరు వస్తుందోకూడా ఆలోచించమని నేను కోరుతున్నాను. ఈ టనెల్ కన్‌స్ట్రక్షన్‌లో ఉంది. కడుతున్నప్పుడే కూలిపోతే ఎలా? 4 వ తేదినాడు కూలిపోయింది.

5 వ తేది నాడు స్టేట్‌మెంట్ ఇవ్వవలసి వుంది. ఎందుకు చేయలేదు. కనీసం ఇవ్వాళ స్టేట్‌మెంట్ తయారు చేసుకురాకుండా రేపు చెబుతాను అంటున్నారు. రేపు ఏమి చెబుతారు? పేరు ప్రఖ్యాతులున్న మదనగోపాల్. ఛీఫ్ ఇంజనీర్ నెత్తిన వత్తిడిచేసి తమకు కావలసిన కంట్రాక్టర్లకే ఇప్పించారు. ప్రభుత్వమే లాలూచి పడింది. ప్రభుత్వానిదే బాధ్యత. లూజ్ సాయిల్‌వల్ల పడింది అంటే ప్రజలు హర్షించరు. లూజ్‌సాయిల్ అంటారని నాకు ముందే తెలుసు. ఈ పరిస్థితులలో దేశం నాశనం అయిపోతోంది. ఈ రాష్ట్రం అంతా సర్వనాశనం అయిపోతుంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏలా చేసారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— 304 క్రింద రేపు వస్తుంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— శ్రీనివాసులురెడ్డిగారువచ్చి వెల్‌లో కూర్చున్నందుకు మీరు ఎలా చేసారు. నేను చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— దానిమీద మాట్లాడడానికి రేపు మాకు అవకాశం ఇస్తారా? ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— శ్రీనివాసులురెడ్డిగారు ఉత్పన్నం చేసినదానికి మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. 304 రూలు క్రింద అన్న సమస్య కాదు. ఇప్పుడు వారు చెబుతున్నారు కాబట్టి అది ఎప్పటికో పోస్ట్‌పోన్ అవుతుంది.

శ్రీ కె. బాపిరాజు:— రూలు - 304 క్రింద తీసుకొంటే విషయాన్ని సమగ్రంగా చర్చించడానికి వీలవుతుంది. అంతేకాని అది లేదు, ఎప్పటికో వస్తుంది అంటే ఎలా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— రేపు అవకాశం ఇస్తే రేపు మాట్లాడతాము. లేదూ అంటే మేము కూడా ఇప్పుడే మాట్లాడతాము. మేము అడిగిన దానికి చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మినిస్టరుగారు చెప్పిన తరువాత క్లారిఫికేషన్ ఉంటే అడగండి.

శ్రీ కె. బాపిరాజు:— 304 నోటీసు క్రింద ఉన్నదా? లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నోటీసు శ్రీనివాసులురెడ్డిగారు ఒక్కరే ఇచ్చారు. ఆయన స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఇస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఈరోజు ఆయనవద్ద వున్న ఇన్‌ఫర్మేషన్ చెప్ప మనండి. రేపు తమరు రూలు - 304 క్రింద అడ్మిట్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు సమాధానం చెబుతారు. కావాలంటే రేపు 304 క్రింద అడ్మిట్ చేస్తాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- దేశాన్ని కుదించే విషయం. ఇది చిన్న విషయం కాదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, 304 క్రింద కాకుండా, అడ్జర్న్ మెంట్ మోషన్ సంబంధం కాకుండా, ఒక మేజర్ సంఘటన జరిగింది. కాబట్టి ప్రభుత్వమే తమంతట తామే స్టేట్‌మెంట్ చేయవలసి ఉంది. శ్రీనివాసులురెడ్డిగారుకూడా చెప్పారు. ప్రభుత్వం తరపున స్టేట్‌మెంట్ మాత్రమే చెప్పబడుతుంది. ఆ తరువాత అడ్జర్న్‌మెంట్‌మోషన్‌గాని, 304 నోటీసు కానీ, మరేదిగానీ ఇచ్చే అధికారం మాకు ఉంది. అది మేము రేపు ఇస్తాము. చర్చకు అవకాశం ఇప్పించండి. ప్రభుత్వం తరపున వాళ్ళంతట వాళ్ళే నిన్న ఇవ్వవలసిన స్టేట్‌మెంట్ ఈరోజు ఇస్తున్నారు. దాని స్పిరిట్ అంతే. వేరే తీర్మానం పెట్టే అవకాశం మాకు ఇప్పుడు ఇవ్వండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- గౌరవనీయ సభ్యులు రాజేశ్వరరావుగారు లేటుగా వచ్చినట్లు వున్నారు. వీరికి పరిస్థితి తెలిసివుండదు. నేను ముందు ఏమీ చెప్పానంటే నేను విజిట్ చేశాను కాబట్టి నావద్దగరవున్న ఇన్‌ఫర్మేషన్ రేపు స్టేట్‌మెంట్‌ద్వారా ఇస్తానన్నాను. కానీ ఈరోజే తక్షణం యివ్వాలని శ్రీనివాసులురెడ్డిగారు అడిగితే సమాధానం చెప్పదలచుకొన్నాను. ఉదయం గం॥ 11-3

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- విజిట్‌చేసిన తరువాత మరల రేపటి వరకు ఎందుకు?

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారి దగ్గర పూర్తి సమాచారం లేదు కాబట్టి రేపు యిస్తామన్నారు. కాని మేము అడిగింది ప్రాథమిక సమాచారం ఏమయినా వుంటే ఇప్పించమని అంటే మంత్రిగారు సరే ప్రాథమిక సమాచారం నాదగ్గరవున్నంత వరకు చెబుతాను అన్నారు. అది ఇప్పుడు చెప్పనిస్తే రేపు మరల మాట్లాడుకోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు మరల రెండుసార్లు ఎందుకు? ఈ అంశాన్ని రూలు 304 క్రింద రేపటికి పోస్ట్ చేస్తాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- మంత్రిగారు తనకు తెలిపింది. చూసింది చెప్ప డానికి ఏమయినా నేరమా. అది నేరమని చెబితే మేము అడగడం మానుకొంటాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రేపు రూలు- 304 క్రింద ట్రీట్‌చేస్తే గౌరవసభ్యులు మాట్లాడవచ్చుగదా. మీరుకూడా నోటీస్ ఇవ్వండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- ఇప్పుడు నాదగ్గరవున్న సమాచారం అందజేస్తాను. రేపు పూర్తిస్టేట్‌మెంటు యివ్వడానికి నేను సిద్ధంగా వున్నాను. దానిమీదవారు క్లారిఫి కేషన్స్ అడగవచ్చు.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):- మంత్రిగారు అక్కడకు వెళ్లి కళ్లారా చూచారు. ఆ సంగతి చెప్పమనండి. అధికారులు ఇచ్చే వ్యవహారం రేపు చూడవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- రేపు రూలు- 304 క్రింద అడ్మిట్ చేస్తున్నారా లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పుడే గదా రాజేశ్వరరావుగారు అడిగారు. నేను సమాధానం చెప్పాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- అధ్యక్షా, 6 వ తేదిన సమాచారం మాకు అందింది. ఈ సొరంగం మొత్తం పొడవు రెండు వేల మీటర్లు కాగా ఇందులో 15 వందల మీటర్లు ఇప్పటికే పూర్తిచేయడం జరిగింది. పూర్తిఅయిన దానికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. 500 మీటర్లు చేయబోయేటప్పుడు ఒకపెద్ద కేసీ నుంచి దాదాపు 42 అడుగుల లోయలో పెద్ద సొరంగం అక్కడ కనపడింది. దానిని ఏడవ తేది వుదయం నేను చూడడం జరిగింది. ఈ 500 మీటర్ల పనిని చేయడానికి ముందు 1988 మే నెలలో భూగర్భ శాస్త్రవేత్తల రిపోర్ట్ ప్రకారం లూజ్ సాయిల్ వుందని, దానితో సాయిల్ కొలాప్స్ అవడంకూడా జరగవచ్చని చెప్పారు. 15 వందల మీటర్లు చేసిన తరువాత గవర్నమెంట్ కమిట్‌మెంట్ వుంది కాబట్టి డిసెంబర్ నాటికి విశాఖ ఉక్కు కర్మాగారానికి నీరు అందించాలనే వుద్దేశ్యంతో కొంత రిస్క్ తీసుకొని ఈ 500 మీటర్ల సొరంగం త్రవ్వకానికయితే 2 కోట్ల 60 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, ఇప్పుడు దానిని డీప్ కట్ ద్వారా ఓపెన్ కెనాల్ చేయాలంటే ఇంకొక 2 కోట్ల రూపా యలు ఎక్కువ అవుతుంది. దీనికి రెండు నెలల వ్యవధి కావలసి వస్తుంది. గత

మాసంలో ఉక్కు కర్మాగారానికి పోతే దార్‌గారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున వచ్చారు.

First stage of Visakhapatnam Steel plant will not be completed in December. It will be only completed by March next year.

వచ్చే సంవత్సరం మార్చి నాటికి మొదటి దశ పూర్తిఅయితే 40 మిలియన్ గ్యాలన్ల నీరు కావాలనుకొంటే దానిని యివ్వడానికి ఈ ప్రభుత్వం ఇప్పటికీ సిద్ధంగా వుంది. డిసెంబర్ నాటికి 10 మిలియన్ గ్యాలన్ల నీటిని రైవాడా నుంచి సప్లయి చేస్తామన్నాము. దానిని కూడా వారు అడగలేదు. కేవలం 9 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే ఈరోజు విశాఖ ఉక్కు కర్మాగారానికి వారు వాడుకొంటున్నారు. డిసెంబర్ నాటికి 6X16 మిలియన్ల గ్యాలన్ల నీరు కావాలంటే యివ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగానే వుంది. మార్చికి మొదటి దశ పూర్తి అవుతుంది. అరోజు 40 మిలియన్ల గ్యాలన్ల నీరు కావాలంటే టన్నెల్‌ను తీసివేసి గ్రావిటీ ద్వారా నిరు యివ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వున్నది. ఆ సొరంగం పడినప్పుడు అక్కడ కార్మికులు కానీ, ఆఫీసు సిబ్బంది కానీ ఎవరూ అక్కడ లేకపోవడం ఒక అదృష్టమే అని చెప్పాలి. ఎందుకంటే నేను స్వయంగా వెళ్ళి చూసినప్పుడు అక్కడ దాదాపు 12, 13 అడుగుల సాయిల్‌పడిపోవడం జరిగింది. కానీ 40 అడుగుల లోతు మట్టి కూలిపోవడం చాలా అరుదైన సంఘటన. ఆ పడడం. పడడం వెంటనే దాదాపు రెండు మీటర్ల మట్టి లోపలకు దూసుకొని పోయింది. నిజంగా ఇది ఒక మిస్టరీ మాధిరిగా జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఒక ప్రశ్నవేయమంటూరా, లేక రేపు అడగమంటూరా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రూలు:- 304 క్రింద రేపటికి పోస్ట్ చేశాము.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:- కాల్ అటెన్షన్స్ కానీ, ఇవన్నీ, మన డైలీ బిజినెస్‌లో ఇంతవరకు చాలా తక్కువగా సబ్జక్ట్స్ వస్తున్నాయి. అందుకొరకు దానిని రెగ్యులేట్ చేసి తక్కువ సమయంలో పూర్తి చేయండి. ఈ విధంగా పోస్ట్‌పోన్ చేస్తూ పోతే మాత్రం వారం రోజులయినాకూడా కార్యక్రమాలుగానే మిగిలిపోతాయి. అందుకొరకు దయచేసి పోస్ట్‌పోన్ చేయకుండా దానిని రెగ్యులేట్‌చేసి త్వరగా పూర్తిచేయండి. చాలా ముఖ్యమైన సబ్జెక్ట్స్. ఈరోజు తీసుకోండి. టేకప్ చేయడానికి మంత్రిగారు రెడీగా వున్నారు. మేముకూడా కో-ఆపరేట్ చేస్తాము. దయచేసి పూర్తిచేయండి.

శ్రీ కె. బాపిరాజు:— నిన్నటిది ఈరోజు. ఈ రోజుది రేపు అని కాకుండా దయ చేసి ఈరోజే తీసుకోమని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— రేపటి నుండి పోస్ట్‌పోన్ అవకుండా దయచేసి అన్నీ పూర్తిచేస్తూ పోవాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— రేపటి నుండీ అలాగే చేస్తాము.

(ఇంటరప్షన్)

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:— అధ్యక్షా, దానిని పెండింగ్ పెట్టవద్దు. చాలా ముఖ్యమైన విషయం. నేను 74 నిబంధన క్రింద నోటీస్ యిచ్చాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఇంపార్టెంట్ విషయం. మేజర్. మైనర్ ఇరిగేషన్ మీద చర్చ జరుగుతున్నది. సమయం వృధా చేయకూడదు. డిస్‌టర్బ్ చేయవద్దు. తమరు నా ఛేంబర్‌కు వస్తే 15 నిమిషములలో సమాధానం చెబుతాను.

## 1988 – 89 సంవత్సరమునకు వార్షిక అదాయ, వ్యయపట్టిక (బడ్జెటు) 1988 - 89 సం॥నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

XLV — శాస్త్రి, సాంకేతిక విజ్ఞాన పరిసరాలు

XXXVII — నీటి పారుదల

XXXVIII — చిన్నతరహా నీటిపారుదల

XXXIX — విద్యుచ్ఛక్తి అభివృద్ధి

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— అధ్యక్షా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు రైతు ఉదయం. 11-40 బాంధవుడినని చెప్పుకొంటున్నారు. ఆయన దృష్టి ఎలా ఉన్నదోగాని, తలపాగా చుట్టు కొన్నంతమాత్రాన, గడ్డపార పుచ్చుకొన్నంతమాత్రాన ఒంగోలు గిత్తలను తోపినంత మాత్రాన, లేకపోతే పెద్ద పెద్ద ఎడ్ల బండ్లను లాగించినంతమాత్రాన ఆయన రైతు బాంధవుడు కాలేరు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- ఇండివిడ్యుయల్‌గా ఎందుకు పోతారు? డిమాండ్సుకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి:- రంగు రంగు ఫోటోలు పేపర్లలో అడ్వర్‌టైజ్‌మెంట్ చేయించుకొన్నంత మాత్రన రైతు బాంధవుడు కాలేరు. అన్నార్తులను, రైతు సోదరులను, పొట్టచేత బట్టుకొని ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్న రైతులను ఆపి వారి భూములను నీరు ఇచ్చిన రోజున, బావులకు కరెంటు ఇచ్చిన రోజున రైతు బాంధవుడు అవుతాడు తప్ప, ప్రకటనలద్వారా రైతు బాంధవుడు కాలేరు. ముఖ్యమంత్రి గారు మంచి సినిమా యాక్టరు. సినిమాలలో మాత్రం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జెక్టుమీద మాట్లాడండి.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి:- నేను దానికీ, దీనికి. ఏమిటీ అనేది చెప్పితే కనక్షను వస్తుంది అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. మధ్యలో ఎందుకు అంతరాయం కల్గిస్తున్నారు? ముఖ్యమంత్రిగారు 40 సంవత్సరాల సినిమా జీవితంలో డైరెక్టరు చెప్పింది చేసి ప్రజలందరి చేత, ప్రేక్షకులందరి చేత ఆరాధ్యుడు అనిపించుకొన్నారు. కానీ ఇరిగెషన్ విషయంలో కానీ, ఎలక్ట్రిసిటీ విషయంలో కానీ అంధ్ర ప్రజలకు బడ్జెటు కేటాయింపులు తక్కువ. ప్రగల్భాలు ఎక్కువ ఉన్నాయి. ఈమాట స్పెసిఫిక్‌గా ఎందుకు అన్నానంటే ప్రవేశపెట్టింది టి. నాగేశ్వరరావుగారు, కె. ఇ. కృష్ణమూర్తిగారు అయినప్పటికీ, సూత్రధారి. సంధాన కర్త ముఖ్యమంత్రిగారే కాబట్టి వారినే చెప్పవలసి ఉంటుంది. పూర్వం అన్న కాంగ్రెసు ప్రభుత్వంలో 4 వ ప్రణాళికలో రు. 489 కోట్లు ప్లానవుట్‌లో ఉంటే, రు. 135 కోట్లు ఇరిగేషన్‌కు, రు. 103 కోట్లు ఎలక్ట్రిసిటీకి మొత్తం రు. 238 కోట్లు ఖర్చుపెట్టింది. ఈ రెండు రంగాలకు 50 శాతం ర్చు పెట్టింది. 5వ ప్లాన్‌లో రు. 1500 కోట్లు పైన ఉంటే దాదాపు రు. 993 కోట్లు ఈ రెండు రంగాలకు ఖర్చు పెట్టింది. అంటే 70 శాతం ఖర్చు పెట్టింది. 6 వ ప్లాన్‌లో రు. 3237 కోట్లు ఉండగా రు. 1612 కోట్లు ఖర్చుపెట్టింది రమా రమి 50 శాతం. 7 వ ప్లాన్‌లో ఈ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత - ఇంకా ఒక్క సంవత్సరమే పూర్తి కావలసి ఉంది. ఇక్కడ ఎంత ఖర్చుపెట్టారంటే 1885-86 లో రు. 378 కోట్లు, 1986-87 లో రు. 470 కోట్లు, 1987 - 88 లో రు. 478 కోట్లు, 1988 - 89 లో

రు. 476 కోట్లు చూపిస్తున్నారు. చూపించేందుకు అంకెలు మాత్రం బాగున్నాయి కానీ యాక్ట్యువల్‌గా ఖర్చుపెట్టింది ఈ సంవత్సరం 1988 సంవత్సరానికి చూపించింది రు. 478 కోట్లు కాగా, కేవలం ఖర్చు పెట్టింది రు. 223 కోట్లు.

1988–89 నాటికి రు. 476 కోట్లు చూపించారు కానీ దానిలో ఎంత ఖర్చుచేస్తారో వారికే తెలియాలి. 1989–90 నాటికి వేసుకొన్న పెర్‌ఫార్మెన్స్ చూపి రు, 500 కోట్లు అనుకొన్నా కూడా కేవలం 30, 40 శాతానికి ఏమాత్రం మించి ఖర్చు కాదు. ఈ రంగానికి ఖర్చుపెట్టేది, ఎలాట్‌చేసేది చూస్తుంటే 15 మేజర్ ప్రాజెక్ట్స్ ఎప్పుడు కంప్లీట్ చేస్తారు? వినియోగంలోకి ఎప్పుడు తెస్తారు? 15 ప్రాజెక్టులకు మంత్రిగారు ఇచ్చిన ఖర్చు రు. 5,188 కోట్లు అని చెప్పారు. దానిలో పోలవరంకు రు. 884 కోట్లు అన్నారు. వాస్తవానికి మంత్రిగారే చెప్పారు. ఇంతక్కు ముందు రు. 262 కోట్లు అవుతుందని వారే అన్నారు. వంశధారకు స్టేజ్–2 కు రు. 154 కోట్లు రెండింటికీ కలిపి రు, 252 కోట్లవుతున్నాయని మంత్రిగారే చెప్పారు. ఇవన్నీ చూసుకొన్నప్పుడు, రమారమి రు. 7500 కోట్లు ఖర్చయ్యే పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. దీని క్రింద వచ్చే ఇరిగేషన్ సుమారు 22 లక్షల ఎకరాలు. కానీ ఆయకట్ 11 లక్షల ఎకరాలకు ఉన్నది. ఈనాటి వరకూ ఈ ప్రభుత్వం ఖర్చుపెట్టింది రు. 1945 కోట్లు. బడ్జెటులో రు. 2053 కోట్లు మాత్రం కేటాయించారు. మిగిలిన రు. 5563 కోట్లు ఎప్పుడు కర్చు పెడతారు? స్పెసిఫిక్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. ఇది కర్చుపెడితేతప్ప ప్రాజెక్టు వినియోగంలోకి రావడానికి అవకాశం లేదు. ఈ ప్రభుత్వం ఉన్నంతకాలంలో. ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలంలో అయినా ఆచరణలోకి తీసుకు వస్తారా? పూర్తి చేస్తారా? లేదా అనేది ఒక డౌట్ ఉంది. ఇది చాలనన్నట్లు మళ్లీ క్రొత్త ప్రాజెక్ట్స్ అయిదింటి గురించి మంత్రిగారు చెప్పారు.

శ్రీ ఏ. మహిపాల్‌రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ మైనర్ డ్రైనేజ్ అన్ని కలుపుకొని చూస్తే రు. 1045 కోట్లు కాగా బడ్జెట్‌లో అలాట్ చేసింది రు. 281 కోట్లు మాత్రమే ఉంది.

ప్రాజెక్ట్‌వైజ్ చూసుకుంటూ వస్తే శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కేవలం రు. 35 కోట్లు అలాట్‌చేశారు. ఆల్‌మోస్ట్ ఆల్ కంప్లీట్ స్టేజ్‌లో ఉందని మంత్రిగారు చెబుతున్నారు.

కంప్లీట్ స్టేజ్ అంటే ఇంకా రు. 600, 700 కర్చు పెట్టవలసి ఉంటే మంత్రిగారు ఆ రకంగా ఎలా చెబుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు ప్రచారం కోసమో మరి దేనికో కాని రు, 234 నుంచి 286 కోట్లకు ఫౌండేషన్స్ స్టోన్స్ వేసారు, రాష్ట్రంలో సాధించే ప్రగతి ఏమీ లేదు. ఎకరానికికూడా నీళ్లు వచ్చిన పాపాన పోలేదు. ఒక్క మెగావాట్ విద్యుచ్ఛక్తి వచ్చిన పాపాన పోలేదు. లెక్కలేనన్ని ఫౌండేషన్స్ వేస్తున్నారు. కానీ ఒక్కటికూడా అమలులోకి రావడం లేదు. అన్ని అలాగే ఉండిపోతాయేమోనని భయంగా ఉంది, ప్రజలకు. ఏవిధంగా నివృత్తి చేస్తారో చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరల్డు బ్యాంక్ ఎయిడ్ ఉంది. టేకప్ చేస్తామన్నారు. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ఉన్నా, అది వచ్చినా ఈ ప్రభుత్వం అ పనుల చేయడానికి శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నదా అని కూడా అనుమానంగా మిగిలిపోతోంది.

ఉదయం. గం॥ 11–50 అట్లాగే సింగూరు ప్రాజెక్టు. దీనిని 1976 లో మొదలుపెట్టారు. వాస్తవానికి దానిని కంప్లీటుచేసివుంటే సిటీ వాటరులో దుర్గతి పట్టేదికాదు. జంట నగరాలకు నీళ్లలేవు అనే పరిస్థితి వుండేది కాదు. 76 లో అనాటి కాంగ్రెస్ ప్రభుత్వము ముఖ్యంగా సిటీ నీటి అవసరాలు తీర్చాలనే వుద్దేశముతో. నిజాం సాగరును స్టెబిలైజ్ చేయాలనే వుద్దేశముతో రూ. 104 కోట్ల ప్రణాళికను సిద్ధముచేసి మొదలుపెడితే గత అయిదు సంవత్సరాల నుండి దానిమీద ఒక్క రూపాయ కర్చుపెట్టలేదు. బడ్జెటులో అయితే చూపిస్తున్నారు. గాని ఖర్చుపెట్టడంలేదు. అభివృద్ధి అనేది లేదు. మీరు యిచ్చే బడ్జెటు అక్కడవున్న యింజనీర్లు. వుద్యోగుల జీతభత్యాలకు, కరెంటు, టెలిఫోను బిల్లులకు సరిపోతున్నది. యాక్చువల్ అభివృద్ధి ఏ మాత్రము కనబడడం లేదు. అది పూర్తిచేసి వుంటే సిటీ యీనాడు యీ దుర్గతి పట్టేదికాదు.

ఇక యీరాల ప్రాజెక్టు. దానిని ఆనాడు రు. 204 కోట్లతో ఎస్టిమేటు వేస్తే యీనాటికి కర్చుపెట్టింది రు 48 కోట్లు మాత్రమే ఆనాడున్న కాంగ్రేసు ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాన్ని యీనాటికి ఏమీ అభివృద్ధి చేయలేదు. పోయిన సంవత్సరము బడ్జెటులో రు. 20 కోట్లు యిచ్చారు. ముఖ్యమంత్రిగారు మహబూబునగర్ సందర్శించి నప్పుడు చాలా ఉదారంగా రు. 20 కోట్లు యిచ్చారు. అ పైన మంత్రి కృష్ణమూర్తి గారు ప్రజాసదస్సు కొరకు మహబూబ్‌నగర్ వెళ్లినప్పుడు వారొక రు. 20 కోట్లు ప్రామిస్

చేశారు. అంతా కలిపితే రు. 60 కోట్లు అయింది. కాని ఖర్చు చేసింది కేవలం రు. 13 కోట్లు మాత్రమే. ఈ ప్రభుత్వానికి అలవాటు అయిపోయింది - వాగ్దానాల పరంపరలు తప్ప ప్రాక్టికల్‌గా ఉన్నదానిని ఖర్చుపెట్టడం లేదు. ఎంతసేపు ఓట్లు ఏలా సంపాదించాలి, ఏమి ఖర్చుపెట్టాలి అనే ధ్యేయం తప్ప పది కాలాలు రాష్ట్రప్రజలు బాగుపడాలి. అభివృద్ధి చెందాలి అనే సదుద్దేశము ఏమాత్రము లేదని విధితమవుతుంది. అట్లాగే అన్నగారు చెబుతూ వుంటారు— నందమూరి తారక రామారావుగారు చెబుతూ వుంటారు - పేద ప్రజల కొరకే వున్నాను. వారి బాగోగులు చూడడమే నా లక్ష్యం, ధ్యేయం అని చెబుతూ వుంటారు. మరొక స్కీం పెట్టారు— భీమాకు లిఫ్ట్ ఇరిగేషను స్కీము— దానికి ఒక్కరాగి పైసనుకూడ బడ్జెటులో ఎలాట్ చేయలేదు, ఎందుకు ప్రజలను ఊరిస్తున్నారు? ఈ రకంగా తెలంగాణ ప్రజల గురించి మచ్చుకు ఒకటి రెండు ఉదాహరణలు చెప్పాను - యీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి తెలంగాణ ప్రజలపట్ల వున్న విశ్వాసం. ప్రేమ, అభిమానం గురించి — కోస్టల్ వారిపైనకూడ అది జీరోనే అనిపిస్తున్నది.

వంశధార స్టేజి:— 1. అల్మోస్ట్ పూర్తి అవుతుంది. ఇంతో అంతో ఒక లక్ష ఎకరాలు సాగులోకి వచ్చింది. ఇంకా కొంత ఖర్చు పెడితే మరొక 50 వేల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం వున్న ఆ ప్రాజెక్టును నిర్లక్ష్యంచేసి కేవలం ఆరు కోట్లు యిస్తున్నారు. 50 వేల ఎకరాలు సాగులోకి రావడానికి వీలున్నచోట రు. ఆరు కోట్లు యివ్వమంటే యీ ప్రభుత్వంయొక్క ప్లానింగ్ ఏమిటి అనేది అర్థంచేసుకోవాలి. అదే రకంగా వంశధార స్టేజి-11. దాని విషయము చూస్తే. ఎంతసేపు కేంద్రప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ఏ రకంగా సానుకూలం చేసుకునే దానికి సిద్ధంగా లేదు యీ ప్రభుత్వం. ఒరిస్సా వారి చిన్న అబ్జక్షను వుంది 106 ఎకరాలు ముంపు అవుతుంది. దానిని రక్షించడానికి మార్గం ఏమిటి అనేది క్వశ్చన్. దాని పరిష్కారానికి ఏమి అవసరమనేది యింజనీర్లు చెప్పవలసిన పనిలేదు, లేమ్యాన్ చెప్పగలడు. చిన్న గోడ కడితే ఆ 106 ఎకరాలు ముంపుకు గురిగాకుండా రక్షించడానికి వీలుంటుంది. ఆనాడు ప్రభుత్వం ఒప్పుకుంది— మాదే బాధ్యత అని ఆనాడు చెప్పడం జరిగింది. 20.30 లక్షలు ఖర్చు పెడితే గోడ తయారుఅయితే క్లియరెన్సు రావడానికి ఎలాంటి యిబ్బంది లేదు. ఆ చిన్న పనిని ప్రభుత్వం ఎందుకు చేయడంలేదని అడుగుతున్నాను.

ఇక గోదావరి విషయము. గోదావరిలో వరదలు రావడం, రాయలసీమలో కరువు రావడం, వరదలు వచ్చి అక్కడ పంటలు పోవడము, వర్షాలులేక యిక్కడ పంటలు పండకపోవడమనేది సర్వసాధారణమైన విషయము. ఈ వరదల నివారణ కొరకు మంత్రిగారు చెబుతున్నారు– టు ఆర్మ్స్ ర్యాలీ అండ్ ధవళేశ్వరం స్ట్రెంథెన్ చేశామని, విజ్జేశ్వరం. మద్దూరు, యీ రెండింటినికూడా స్ట్రెంథెన్ చేయవలసిన అవసరం వుంది. రాయలసీమవాసులు. తెలంగాణావాసులు అనుకోవడం ముఖ్యమంత్రిగారికి కృష్ణా గోదావరి ప్రాంతాలపైన ప్రేమ వుంది, అక్కడ మాత్రమే డబ్బు ఖర్చుపెడుతున్నారని, కాని అది ఎక్కడ? ఈ రెండు ప్రాంతాల ప్రజలను, సర్కారు ప్రాంత ప్రజలను మిస్‌లెడ్ చేస్తున్నారు. ప్రతి సంవత్సరము వరదలు వచ్చేప్పుడు వాటి నివారణ గురించి ఆలోచించి ఎందుకు స్ట్రెంథెన్ వేయలేదు? ఆవిషయం గురించి యింజనీర్లు చెప్పలేదా? లేక చెప్పినా మీ చెవికి ఎక్కలేదా అని అడుగుతున్నాను. వరదలు వచ్చినప్పుడు. డ్రైనేజ్ సిస్టం ప్రాపర్‌గా వుంటే ఆ వరదలు నివారణఅయి పంట నష్టం తగ్గించడానికి వీలుంటుంది. అది ఎందుకు చేయలేదు? కేంద్రప్రభుత్వం యీనాడు ఉదారంగా రు. 5 కోట్లు డ్రైనేజ్ సిస్టం స్టబిలైజ్ చేయడానికి యిస్తే దానికి మ్యాచింగ్ గ్రాంటు రు. 5 కోట్లు యీ ప్రభుత్వం యివ్వలేదు. ఇచ్చిన డబ్బు ఖర్చుపెట్టుకోలేనప్పుడు సెంట్రల్ గవర్నమెంటు నుండి మరింత డబ్బు తీసుకురావడానికి అవకాశం ఏట్లా వుంటుందని అడుగుతున్నాను. ఇందాక చెప్పడం జరిగింది. ఏలేరు రిజర్వాయరును 80 వ సంవత్సరములో రు. 233 కోట్లలో మొదలుపెట్టి 84 సంవత్సరానికి పూర్తి చేసి విశాఖపట్టణము స్టీలు ప్లాంటుకు నీరు యివ్వాలనే వుద్దేశము అని కాని యీనాటి వరకు పూర్తికాలేదు. ఇందాక శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు– రెండు వేల మీటర్లు వున్న సొరంగాన్ని రెండు సంవత్సరాలలో వేయి మీటర్లు త్రవ్వారని. మరో 500 మీటర్లు త్రవ్వారని మంత్రిగారు చెప్పారు. ఆ 500 మీటర్లు త్రవ్వినా అది కూలిపోయిందన్నారు. కేంద్రప్రభుత్వము రు. 70 కోట్ల అసిస్టెన్స్ యిస్తే నవంబరు నాటికి నీరు యిస్తామన్నారు. ఇప్పుడు దురదృష్టవశాత్తు అవి పడిపోయింది గాబట్టి ఆ కారణంపెట్టి తప్పించుకోవచ్చు. ఏది ఏమైనా దేశానికి అవసరమైన స్టీలు ప్లాంటుకు నీరు యివ్వవలసిన బాధ్యత మనమీద వుంది. నీరు ఇవ్వనందున వర్కు జరుగలేదనే చెడ్డపేరు రాష్ట్రానికి తీసుకురాకూడదని మనవి చేస్తున్నాను. ఇక శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ విషయము. అక్కడ సినిమాలో ఏదో డైరక్టరు చెబితే విలన్ నాలుగు పట్టీలు కొడుతాడు. అలాగే చేయి చూపగానే చీరెలు. వస్త్రాలు, అన్నమో రావడం జరుగుతుంది. అక్కడ డైరక్టరు

వుంటాడు, కాని ఇది రియల్ లైఫ్. గత 40 సంవత్సరాలలో వారు అక్కడ అవలంబించిన దానిని యిక్కడ అమలులో పెడుతామనుకోవడం తప్పు. 30 టి. యం. సి. లు లెఫ్ట్ కెనాలకు యిస్తామన్నారు. ఎక్కడినుండి తెస్తారు? ఉన్నటువంటి టి. యం సి. లు పూర్తిగా వాడుకున్నారు. కాదని చెప్పడానికి యీ ప్రభుత్వానికి కాదుగదా. ఎవరికికూడ అవకాశం లేదు.

ఏ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు ప్రారంభించినా, ఏ పని చేసినా మిగులు జలాలపైన ఆధారపడిచేస్తాము, మిగులు జలాలు ఉన్నాయని అంటున్నారు. మిగులు జలాలు అసలు ఉన్నాయా అనే ఒక ప్రశ్న కూడా మిగిలిపోయింది. ఈమధ్య డెహ్రాడూన్ నుంచి కొంతమంది ఎక్స్పర్ట్సు వచ్చారు. ఆ బేసిన్ సర్వే చేసారు. ఇక్కడ మిగులు జలాలు నామమాత్రంగా ఉన్నాయి తప్ప వాస్తవంగా మిగులు జలాలులేవని అంటున్నారు. ఉన్నాయా లేదా అనేది సమస్యకాదు. 1984 లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే– శ్రీ నందమూరి తారక రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాతనే వారు ఒక బుక్ పబ్లిష్ చేసారు. దానిలో చాలా క్లియర్‌గా ఉంది.

**According to Krishna watet Dispute Tribunal Award the State of Andhra Pradesh is permitted to utilise the waters of Krishna river flowing down into the territory without acquiring any right over and above the allocated quantity of 800 T.M.C. The quantum of such surplus flows and its occurence cannot be assessed. In view of this it is not available to plan any new scheme to utilise such surplus water as the Central Water Commission would clear schemes only when availability of water is assured at 75% dependability. It is however possible to utilise such water in good years under the existing canal system such as Krishna delta canals, Nagarjunasagar canals, K.C. Canal etc·**

ఇదీ ఈ ప్రభుత్వం ప్రకటించిన విషయం. 2001 వ సంవత్సరం వరకు కృష్ణా జలాలలో ఉన్నటువంటి అదనపు జలాలను వినియోగించుకోవచ్చు. కాదని ఎవరూ చెప్పడం లేదు. కాని మీరు ఎక్కడ ఉపయోగించుకుంటారు? ట్రిబ్యునల్ లెక్కల ప్రకారం కేవలం కె. సి. కెనాలుకో లేక నాగార్జునసాగర్ కెనాలుకో ఉపయోగించుకోవాలి తప్ప తెలుగు గంగకు ఉపయోగించుకుంటాము లేకపోతే శ్రీశైలం లెఫ్ట్ కెనాలుకు ఉపయోగించుకుంటాము అంటే ఎంతవరకు సమంజసంగా ఉంటుంది? దానికి సెంట్రల్

గవర్నమెంటు ఏరకంగా క్లియరెన్సు ఇస్తుందని మనవి చేస్తున్నాను. ఉన్నది ఇంతైతే అల్లరి చాలా జరుగుతున్నది. పూర్వం ఎస్. ఆర్. పి. సి.. శ్రీశైలం రైట్ బ్రాంచి కెనాలుకు నీరు ఇవ్వవలసి వచ్చినప్పుడు - ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా సెంట్రల్ గవర్నమెంటువారు నిర్దిష్టంగా అడిగారు. మీకు ఎక్కడనుంచి నీరు వస్తుంది, వాడుకొనడానికి అవకాశం లేదని అంటే ఆనాడు మనవారు చెప్పారు. మోడరనైజేషనువల్ల లేకపోతే కె. సి. కెనాల్ వలనో వాడుకొనడానికి అవకాశం ఉంటుదని చెప్పి నెమ్మదిగా చేసుకోవడంవల్ల అప్పుడు ఎస్. ఆర్. పి. సి. వచ్చిందితప్ప భీష్మించు కొని కూర్చుంటే వచ్చేది ఏమీలేదని మనవి చేస్తున్నాను. డిస్ప్యూట్ సెటిల్ చేసుకోవాలని అంటే దానికి సంబంధించిన ముఖ్యమంత్రులతో. మంత్రులతో, ఇంజనీర్లతో కూర్చుని చేసుకుంటే అవుతుంది కాని భీష్మించుకొని కూర్చుంటే ఎలాగ అవుతుందని మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారికి లోకజ్ఞానం కొరవడిందని నా అభిప్రాయం.

ఆనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలుకు-ముఖ్యమంత్రులకుకూడా శ్రీ ఎన్. టి. రామారావుగారికి ఎదురైన సమస్యలు ఎదురైతే కృష్ణా గోదావరి వాటరు డిస్ప్యూట్ వస్తే వారు ఆ ట్రిబ్యునల్‌కు ఒక విషయం చెప్పారు.

We are happy to record that the Party States (Andhra Pradesh, Maharashtra, Madya Pradesh, Orissa and Karnataka States) played remarkable spirit of accommodacation and sincerity of purpose win their efforts to reach a settlcment of this highly technical and complicated water dispute through negotiation. We congratulate party Statas in successfully resolving the differences between them through mutual efforts. The precedent so established by the Party States in setling Godavari Water Dispute is unique indeed.

We sincerely ttust this precedent will set an example for resolving water dispute that may arise in future.

ఆనాడు ఈ 5 రాష్ట్రాలకు గోదావరి వాటరుపైన డిస్ప్యూట్ వచ్చినప్పుడు అప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు ప్రత్యేకమైన చొరవ. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని మన ఇంజనీర్లను ఆ రాష్ట్రాలకు పంపించి ముఖ్యమంత్రులతో మాట్లాడి ఒక అండర్‌స్టాండింగుకు వచ్చి - కోర్టులలో కేసులు జరుగుతున్నా వారు బైట కూర్చొని ఒక అండర్ స్టాండింగుకు వచ్చి అది తీసుకొనివెళ్లి బచావత్ ట్రిబ్యునల్‌కు ఇస్తే వారు యదాతథంగా మొత్తం రికార్డుచేశారు. ఇది మంత్రిగారు కావా

లని అంటే చూసుకోవచ్చు అని మనవి చేస్తున్నాను. ఈవేళ నేను ముఖ్యమంత్రిగారికి మన ఇరిగేషను మంత్రులిద్దరికీ ఒక విషయం మనవి చేస్తున్నాను. దయచేసి ప్రతిష్ఠకు పోకండి. ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులతో కూర్చొని మాట్లాడి ఈ విషయం సెటిల్ చేసుకొని ఈ రాష్ట్రానికి మేలు చేయండి. వీరు పూర్వం చేసుకున్న సుకృతంవల్ల శ్రీ యన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా, మీరు మంత్రులుగా అయ్యారు. సోమశిల ప్రాజక్టు ఉంది. ఇది ఎప్పుడో పూర్తికావలసి ఉంది, కాని కాలేదు. ఈ నాటికీ గేట్లు అమర్చ లేక పోతున్నారు. 317 లెవల్ నుంచి 336 వరకు గేట్లు అమరిస్తే ఆ ప్రాంతం ముంపుకు గురి అవుతుంది. ఆ రైతులకు డబ్బు ఇవ్వడానికి వీలులేదని పరిస్థితి ఉంది కనుక అక్కడ గేట్లు అమర్చలేకపోతున్నారు. తద్వారా నెల్లూరు, చిత్తూరులకు 3 లక్షల ఎకరాలు పారవలసిన నీటిపారుదల పథకాన్ని ఈ ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నదని మనవి చేస్తున్నాను. కంపెన్‌సేషన్ విషయం ఒకటి మనవి చేస్తాను. శ్రీరామసాగర్ విషయంలో గౌరవనీయులైన శాసనసభ్యులు వేణుగోపాలాచారిగారి, చంద్రబాబునాయుడుగారి కుతంత్రం, కుట్ర ఈసభలో బహిర్గతం అయింది. శ్రీశైలం క్రింద కాని ఇంకొక చోట కాని ఇదే పరిస్థితి జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. 1985 – 86 లో సెటిల్ అయిన డిక్రీలు పెండింగులో ఉన్నాయి. ముందు అయిన వాటికి డబ్బు ఇవ్వకుండా వెనకాల అయినవాటికి డబ్బు ఇస్తున్నారు. ఆ విధంగా ఇవ్వడంలో ఉన్న ఉద్దేశ్యం ఏమిటి? పచ్చచొక్కాల కమిషనులకు లోనై ఇది ఇస్తున్నారా అని అడుగుతున్నాను. పచ్చచొక్కా వేసుకొని పోతేనే డబ్బు ఇవ్వాలని మీరు ఏమైనా రూల్సు పెట్టుకున్నారా? అది ఏమిటో మాకు అర్థంకావడంలేదని మనవి చేస్తున్నాను మీ టరమ్సు ఏమిటో, మీ రూల్సు ఏమిటో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందనే మనవిచేస్తున్నాను.

మధ్యాహ్న 12-10

అధ్యక్షా, యికపోతే మా రాయలసీమ వాసులను ఈ ప్రభుత్వము ఎంత అన్యాయంగా చూస్తున్నదంటే, ఎక్సుపల్‌గా రాయలసీమ వాసులు మూడవ గ్రేడా, నాల్గవ గ్రేడా లేక 5వ గ్రేడా అనే విషయం రాయలసీమ వాసులు తెలుసుకోవలసిన సమయం ఆసన్నమైనది. మా స్టేటస్ ఏమిటి? ఈ ప్రభుత్వము రాయలసీమ వాసులను ఏ విధంగా చూస్తున్నదనే విషయం వారి గుండెలమీద చేయి వేసుకొని చెప్పమనండి. వారిని హృదయము మీద చేయి వేసుకొని ఆలోచన చేయమనండి. శ్రీశైలం రైట్ బ్యాంకు కనాల్‌కు 336 కోట్ల రూపాయలు అని ప్రారంభిస్తే యీనాటికి

వారు ఖర్చుపెట్టినది 25 కోట్ల రూపాయలు మాత్రమే. ఈవాళ బడ్జెట్‌లో దీనికి కేటాయింపు 14 కోట్ల రూపాయలు ఉంది, దీనిలో ఒక కోటి రూపాయలైన, లేక నాలుగు కోట్ల రూపాయలైన ఖర్చు పెడుతుందా అనే విషయం అనుమానంగా ఉంది. శ్రీశైలం రైట్‌బ్యాంక్‌కెనాల్ వలన కర్నూలు జిల్లాకే పరిమితం కాకుండా శ్రీశైలం రైట్ బ్యాంకు కెనాల్ నుంచి మైలవరం దాకా తీసుకొని పోయి అక్కడినుంచి పాపాఘ్ని దాకా నీరును తీసుకొని పోవలసిన అవసరం ఉంది. ఏమాత్రము ఆలస్యమైనా రాయలసీమ వాసుల ఆగ్రహానికి గురి అవుతారు. మంత్రిగారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రపంచ బ్యాంకు అప్పు వచ్చిన తరువాత మొదలుపెడతామని మంత్రిగారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అప్పటిదాకా ఎందుకు ఊరుకుంటూ ఉండాలి. ఇప్పుడైనా వారు ప్రారంభము చేయవచ్చు ఉన్న డబ్బుతో. వరల్డ్ బ్యాంకు నుంచి లోను వచ్చిన తరువాత ఖర్చు పెట్టినటువంటి సొమ్మును మీరు రియంబర్స్ చేసుకోవచ్చును. ఇప్పుడు మీరు మొదలు పెట్టండి. వారు యిచ్చిన 14 కోట్ల రూపాయలలో ఒక కోటి రూపాయలో, నాలుగు కోట్ల రూపాయలో ఖర్చుపెట్టి జో కొట్టి ప్రయత్నం చేస్తారని అనుమానంగా ఉంది· ఆ పద్ధతి మంచిదికాదు, సరియైనది కాదని నేను మనవి చేస్తున్నాను.

తెలుగు గంగ విషయం గురించి మన అందరికి తెలుసు. ముఖ్యమంత్రిగారు ఒక తమాషా చేస్తూ ఉంటారు. ఏదో పథకము మొదలు పెట్టడం, దానికి ఏదో పేరు పెట్టడం అది ఏదో ఆయన మొదలు పెట్టినట్లుగా చెప్పుకోవడం ఏవేవో పేర్లు పెట్టడం, ఆ కార్యక్రమాలుఅన్నీ తనే మొదలు పెట్టినట్లుగా చెప్పుకోవడం జరుగుతూ ఉంటుంది. తెలుగు గంగ అని ప్రాజెక్టు పేరు పెట్టారు, అది క్రొత్తది ఏమి కాదు. ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వము శ్రీశైలం రైట్ బ్యాంకు కెనాల్ నుంచి ఎడమ చేయి మీదుగా మరొక పాయ తీసుకొని పోవడం జరిగింది. దానికి తెలుగుగంగ అని పేరుపెట్టడం జరిగింది. అది క్రొత్త ప్రాజెక్టు క్రొత్త కార్యక్రమము కాదని మనవి చేస్తున్నాను. దీనికి 857 కోట్ల రూపాయలు ఎస్టిమేట్ అయితే దీనికి 203 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినారు. మన వాళ్లలో ఒక డౌట్ ఉంది. తమిళ సోదరులు యిచ్చినటువంటి డబ్బుతో యిప్పటివరకు వారు పనులు చేయించారు అని అనుమానం ఉంది. దీనికి యీ సంవత్సరము 35 కోట్ల రూపాయలు చేసినారని ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారు. కాని వారు రాయలసీమ వాసులైనప్పటికి వీరు ముఖ్యమంత్రి గారి దగ్గరకు పోయి యింకా ఎక్కువగా ఎలాట్ చేయించుకొనే స్వతంత్ర్యము లేకపోవడము వలన కేవలం 35 కోట్ల రూపాయలు

ఎలాట్‌మెంటు చేసినారు. ఈ విధంగా ఎలాట్ చేసుకుంటూ పోతే ఈ ప్రాజెక్టు 30 సంవత్సరాలకో, 40 సంవత్సరాలకో కాని పూర్తికాదని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుకు 837 కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేశారు. కాని పెరుగుతున్న ధరలను బట్టి చూస్తే యిది పూర్తి అయ్యేనాటికి రు. 1000 కోట్లో, 1200 కోట్లో అవుతుందని నేను మనవి చేస్తున్నాను. అన్నగారు తమిళుల ఉప్పు, కారం తిన్నారు కాబట్టి ఉదారంగా వారికి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంలో వున్నారు. వారికి నీళ్లు యివ్వడానికి మాకేమి అభ్యంతరం లేదు. వారికి మంచినీళ్లు యిస్తామంటేఅడ్డుపెట్టే ఉద్దేశ్యం, పోట్లాడేఉద్దేశ్యం రాయలసీమ వాసులకు లేదు. అందుకు మాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను. మహారాష్ట్ర 5 టి యం సి, కర్నాటక 5 టి యం సి నీళ్లు తీసుకురావాలి అన్నప్పుడు ఏ ప్రాంతము నుంచి ఏ విధంగా నీళ్లు తీసుకుని రావాలనే ఒక నిర్దుష్టమైన అభిప్రాయం యీ ప్రభుత్వానికిలేదు. దాని విషయంలో ఒక అభిప్రాయానికి రాలేదు అని మనవి చేస్తున్నాను. వారి దగ్గర నుంచి కమిట్‌మెంటు రాలేదని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మించిపోయినదిలేదు. ఏ ప్రాంతాలలో వరదలు వస్తే ఆ వరద నీరు యివ్వడానికి సిద్ధపడు తున్నారు. అందువలన లాభము లేదు. గడ్డురోజులలో నీళ్లవత్తిడి వచ్చినప్పుడు ఫలానా ప్రాజెక్టు నీళ్లు యిస్తామని కమిట్‌మెంట్ ఆ ప్రభుత్వాల నుంచి తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను అట్లాగే మనదగ్గర వరదనీరు వస్తే దానిద్వారా మద్రాసు వారికి నీళ్లు యివ్వడానికి వారికి నీరు అందించాలని అభిప్రాయ పడడంలో అన్యాయం లేదు. సంతోషం. 10 టి యం సి వాటరు గురించి కమీట్‌మెంటు రావాలి. ఆగష్టు నెలలో 1985 సంక్షోభంలో ఈ ప్రభుత్వాన్ని ఆదుకున్న రాయలసీమ వాసులను ప్రభుత్వం మరచి పోకూడదు. ఆ సంక్షోభంలో 14 మంది ప్రాణ త్యాగము చేసినారనే విషయం మరచి పోకూడదు. రాయలసీమ వాసులకు అన్యాయం చేసినట్లయితే వారి ఆత్మ క్షోభిస్తుంది. పైన ఉన్నవారు ఊరుకోరు. పరమాత్ముడు కూడా క్షమించడని మనవి చేస్తున్నాను. ఒకసారి ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాకు వచ్చినప్పుడు నీళ్ల గురించి అడిగితే వారు అప్పుడు ఆగ్రహాన్ని ప్రదర్శించలేదు కాని అక్కడ నుంచి వెళ్లిన తరువాత వారు ప్రదర్శించిన ఆగ్రహం అయ్యబాబోయి యిప్పటికి భయపడకుండా ఉండలేకుండా పోతున్నాను. నేను మరొకసారి ఎదుర్కోవడానికి సిద్ధముగా ఉన్నాను వారి ఆగ్రహాన్ని. హైలెవల్ కెనాల్ తీసుకుని వస్తాను అని చెప్పారు. దీని విషయంలో కర్నాటక ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతాను అని కూడా చెప్పారు. కాని దాని

విషయంలో యిప్పటికరకు కర్నాటక ముఖ్యమంత్రితో మాట్లాడలేదు; అని అంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న రోజులలో ఒక ఉన్నతికోసము ఎక్కడకో వెళ్లి, అక్కడక్కడ ఉన్న ముఖ్యమంత్రులతో మాట్లాడవానికి సాధ్యమయింది కాని ఈ ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పుడు 14 మంది ప్రాణ త్యాగము చేసినటువంటి అనంతపురం జిల్లా గురించి నీళ్లు తీసుకొని రావడం గురించి బెంగుళూరు ముఖ్యమంత్రి గారితో మాట్లాడటానికి వారికి తీరిక ఉండడం లేదు. ఎన్నోసార్లు బెంగుళూరులో కర్ణాటక ముఖ్యమంత్రిగారిని కలిసారు; కాని వారితో యీ విషయం మాట్లాడలేదు. మరచిపోయారు.' మహారాష్ట్ర నుంచి 5 టి.యం.సి. వాటరు. కర్నాటక నుంచి 5 టి.యం.సి. వాటరు తీసుకొని తుంగభద్ర దాకా తీసుకొని వచ్చి అక్కడనుంచి అనంత పురం జిల్లాకు నీళ్లు యిచ్చే ప్రయత్నం చేయాలి. రాయలసీమ ఏరియాలో మాకు మూడు ప్రాజెక్టులే ఉన్నాయి. మొదటిది తెలుగుగంగ. రెండవది శ్రీశైలం రైట్ బ్యాంకు కెనాల్. మూడవది హెచ్.యల్.సి. హెచ్.యల్.సి. 40 సంవత్సరములైనా మొదలు పెట్టలేదు. హెచ్ యల్ సి యింతవరకు బడ్జెట్‌లో చోటు చేసుకోలేదు అంటే దీనిగురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మధ్యాహ్నం గం.12-20 ఇప్పటికైనా సరే ఈ ప్రభుత్వం వారు ఈ సంవత్సరం కానివ్వండి. 7వ ప్రణాళిక అంతానికి అయినా సరే హెచ్ యల్ సి ని మరొకసారి బడ్జెటులో రాకుండా చూడవలసిన బాధ్యత వున్నదని మీ ద్వారా మనవి చేస్తున్నాను పి ఎబి ఆర్ క్రింద బడ్జెటులో రూ. 5 కోట్లు చూపించారు. చేసిందేమో సున్న. దానికి తోడు ముఖ్యమంత్రి గారు రూ. 4 కోట్లు, న్యాయశాఖా మంత్రిగారేమో అనంతపురానికి వచ్చినప్పుడల్లా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తామంటున్నారు. వేసుకునే కోట్లో, మరే కోట్లో నాకు అర్థం కావడం లేదు. కానీ రూ. 5 కోట్లు కూడ ఖర్చు చేయలేదు. ఈ రూ. 5 కోట్లు ఎందుకు ఖర్చు చేయలేవంటే, ఇందులో ఒకటి ఉంది, కంట్రాక్టర్లు అనుభవజ్ఞులు లేక కాదు. ఇంజనీర్స్‌కు చేతగాక కాదు. కారణం ఏమంటే తెలుగుదేశం ఎంయల్ఏ లకు తెలుగుదేశం మంత్రులకు ఆమ్యామ్యాలు అందక నిలిచి పోయిందని మనవి చేస్తున్నాను. ఆమ్యామ్యాలకు పోకుండా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. మీడియం ప్రాజెక్టుల విషయానికి వచ్చినప్పుడు కూడా యిదే పరిస్థితి వుంది. చెయ్యేరు ప్రాజెక్టును 1975 లో స్టార్ట్ చేశారు దానిలో కూడా టెక్నికల్ ప్రాబ్లమ్ వచ్చినట్లు వుంది. ఆ టెక్నికల్ ప్రాబ్లమ్‌ను ఈనాటి వరకు కూడా ఈ ప్రభుత్వం ఎగ్జామిన్ చేసి, సాల్వ్ చేయలేక పోతున్నది. ఇలాంటి విషయాలలో తగు జాగ్రత్త తీసుకొని వెంటనే చేయాలని కోరు తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయానికి వచ్చినప్పుడు ఈ రాష్ట్రాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాటి రాష్ట్ర ముఖ్యమంత్రికి మిగులు రాష్ట్రంగా అప్పగించడం జరిగింది. ఈనాడు మొత్తం మీద కేంద్ర డెఫిసిట్ 10.9 శాతం కాగా ఎపి డెఫిసిట్ 17.7 శాతం వుందని మీద్వారామనవి చేస్తున్నాను. 1952లో ఈరాష్ట్రం ఏర్పడినప్పుడు 132 మెగావాట్ల విద్యుదుత్పాదన వుండగా అది 1983 నాటికి 3 వేల మెగావాట్లకు పెంపొందించడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1200 మెగావాట్లు మాత్రం పెంచడం జరిగినట్లు చెబుతున్నారు. నేను చెబుతున్నాను, ఈయొక్క 1200 మెగావాట్లలో కూడా ఈప్రభుత్వం స్వయంగా అభివృద్ధి సాధించింది లేదు. కానీ శ్రీశైలం పవర్ హౌస్‌కో నాగార్జునసాగర్ పవర్ హౌస్‌కో రిబ్బన్ కట్ చేయడం వల్ల వచ్చిందే తప్ప స్వతహాగా ఈ రాష్ట్రం కష్టపడి సాధించింది కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ రాష్ట్ర బడ్జెటును పరిశీలిస్తే 1983 - 84 లో 16.7 శాతం, 1985 - 86 లో 17.7 శాతం 1986 - 87 లో 14.89 శాతం, 1987 - 88 లో 14 శాతం, 1988 - 89 లో 16 శాతం కేటాయించడం జరిగింది.ఈ కేటాయింపు ఈ రాష్ట్రానికి ఏ విధంగాను సరిపోదని, దీన్ని ఎన్‌హాన్స్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఏ రాష్ట్రం అయినా సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే పవర్, ఇరిగేషన్ రంగాలకు ఏ మాత్రం రాజీ అన్నది లేకుండా కావలసిన నిధులను కేటాయించి అభివృద్ధి పరచవలసి వుంటుంది. అలా చేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. తప్పితే ఓట్లకోసం పనికిమాలిన వ్యవహారాలు చేస్తూ అనవసరంగా కోట్లాది రూపాయలను వేస్ట్ చేయడం మంచిది కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఈనాడు ప్రభుత్వం నిలబడడానికి ప్రాణప్రదమైన రెండు రూపాయలకు కిలో బియ్యం స్కీము నిలబడాలంటే కావలసిన నిధులు కేటాయించండి, నాకేమి అభ్యంతరం లేదు. కానీ యిరిగేషన్, పవర్ రంగాలకు యివ్వవలసిన నిధులను రాజీ లేకుండా ఈ ప్రభుత్వం కావలసినంతగా కేటాయించాలని కోరుకుంటున్నాను. ఆనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ సమతుల్యంగా వుండాలన్న వుద్దేశ్యంతో, ఇరిగేషన్ పవర్ రంగాలకు డబ్బు కావలసినంతగా కేటాయించి, హైడల్ పవర్‌ను ఉత్పత్తి చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన పరువాత ఒక్క థర్మల్ పవర్ స్టేషన్ కూడా మొదలు పెట్టలేదు. చేయకపోగా, 1982 లో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆనాడు ప్రారంభించినటువంటి విజయవాడ థర్మల్ పవర్ సేషన్‌ను ఈనాటి వరకు పూర్తిచేసే యోగ్యత ఈ

ప్రభుత్వానికి లేకుండా పోయింది. అదే సందర్భంగా మొదలుపెట్టిన రాయచూరు, పర్లి పవర్ స్టేషన్లు ఈనాడు విద్యుదుత్పాదన చేస్తున్నాయి. మనం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే వుంది అన్నట్లుగా వున్నాము. ఇది పూర్తి కావాలంటే రూ. 150 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం వున్నది. ఎక్కడనుండి తెచ్చి పెడుతుంది? ఎప్పుడు విజయవాడ థర్మల్ పవర్ స్టేషను పవర్ జెనరేట్ చేస్తుందని అడుగుతున్నాను. మేము ఈ మధ్య కొత్తగూడెం పోవడం జరిగింది. కోల్ కన్వేయర్ ప్లాంటులో - యంత్రం పేరు మరచిపోయాను - 25 లక్షల వ్యయంతో కొన్న మిషన్ చెడిపోతే ఈనాటికి బాగుచేసే వారు లేరు. ఇప్పటికి చెడిపోయి ఒక సంవత్సరం అయింది. దానివల్ల 20 మెగావాట్ల విద్యుత్తును నష్టపోతున్నాము. ఈ మాత్రం కూడా ఖర్చుచేసే యోగ్యత లేని ప్రభుత్వం, ఇంత పెద్ద రాష్ట్రాన్ని ఏ విధంగా సమర్థవంతంగా పరిపాలించి, ప్రజలను ముందుకు తీసుకుపోగలదని అడుగుతున్నాను.

అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటే ఈనాడు, ఈరాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ క్రింద చేసిన కేటాయింపు ఏమాత్రం సరిపోదు. బడ్జెట్‌లో 50 శాతం వరకైనా యిందుకు కేటాయించవలసిన అవసరం వుంది. ఈనాడు ఎక్కడయినా ఏదయినా కార్యక్రమం జరుగుతూ వుంటే కేంద్రం యిచ్చిన నిధులతో జరుగుతోందే తప్ప ఈ ప్రభుత్వం తన నిధుల నుండి ఈయొక్క ప్రాజెక్టుల కొరకు ఏమి ఖర్చుచేయడం లేదు, ఈ విధంగా ఉత్పాదక రంగాలకు ఖర్చుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను. ఆర్. ఇ. సి. వారు యిస్తున్న డబ్బును మాత్రం ఏదో యిస్తున్నాము, చేస్తున్నాము అనడం కాకుండా వాస్తవాన్ని వాస్తవంగా అంగీకరిస్తూ కేంద్ర యిస్తున్న నిధులను కేంద్రమే యిస్తున్నట్లుగా చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. అనవసరంగా లేనిపోని భేషజాలకుపోయి కేంద్రప్రభుత్వంతో తగవులు పెట్టుకొని రావలసిన నిధులు రాకుండా చేసుకుంటూ వుండడం సరిఅయిన పద్ధతికాదు. కేంద్రంతోను. యిరుగు పొరుగు రాష్ట్రాలతోను సన్నిహిత స్నేహ బంధాలను కలిగియుండి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరుతూ. శలవు తీసుకుంటున్నారు.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా. ఇరిగేషన్, పెద్ద, చిన్న నీటిపారుదల మంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండ్స్. మొత్తంమీద ఏదో కేటాయింపు మేమూ బాగానే చేశాము అని చెప్పడానికి బాగానే వుండవచ్చు, కాని రాష్ట్ర వనరులతోటి పోల్చి చూసి

నప్పుడు మాత్రం ఏ మూలకూ సరిపోనిదిగా వున్నదని చెప్పక తప్పదు. ఎందుకంటే, ఒకటేమో మనరాష్ట్రంలో ఒకవైపు వరదలు, రెండవవైపు విపరీతమైన కరువును ఎదుర్కొన్నాము. కృష్ణా బేసిన్ అంతా తీవ్రమైన కరువును ఎదుర్కొంది. గోదావరి బేసిన్‌లో వరదలు వచ్చాయి. గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరంకూడా గోదావరి బేసిన్‌లో వరదలు వచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో మన ప్రాజెక్టుల పరిస్థితిని చూస్తే నత్తనడకగా వుంది. కేటాయించిన డబ్బును ఖర్చు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం వుంది. గత సంవత్సరం ప్రాజెక్టులకోసం కేటాయించిన రూ. 500 కోట్లు ఎలా ఖర్చు చేశారనేది గమనిస్తే, మొత్తం ప్రాజెక్టులకు కోతపెట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనినే మీరుకూడా చేస్తున్నారు. వారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1955 లో మొదలుపెట్టి 1988 దాకా. యింకా కట్టుకుంటూ వచ్చినట్లే అదే పద్ధతిలో మీరుకూడా చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు వ్యయం 100 కోట్ల రూపాయలు అనిఅనుకున్నది. రూ, 800 కోట్ల వరకు పోయింది. అదేవిధంగా ప్రాజెక్టులయొక్క వ్యయంకూడా పెరుగుతూ పోతున్నది. కాబట్టి ఈయొక్క ప్రాజెక్టులను మీరు ఎంత కాలంలో పూర్తి చేస్తారు? ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దానిలో సారాంశం ఏమిటంటే. ప్రపంచ బ్యాంకు వారి సహాయం. జపాన్‌వారి సహాయం. జర్మనీవారి సహాయం, ఈ విధంగా వీరందరి సహాయం కలిసి రూ. 300 కోట్లు పెట్టగలంఅని అన్నట్లుగా వుంది. ఈసహాయం లేక పోతే పెట్టేది లేదన్నమాట. ఈ రూ. 300 కోట్లయినా ఏమూలకు? వారు చెప్పిన లెక్కలలోనే కనబడుతూవుంది. ఇంతవరకు ప్రారంభించిన ప్రాజెక్టులకు రూ. 5163 కోట్లు కావలసి వుంటుందని వారి లెక్కలలోనే కనబడుతూవుంది. అందులో రూ. 2,376 కోట్లు ఖర్చుచేశారు. ఇంకా రూ. 2,787 కోట్లు ఖర్చుచేయవలసి వున్నది.

దీనికి మళ్లీ పోలవరం ప్రాజెక్టు రు. 2660 కోట్లు అని. అసలు పోలవరం ప్రాజెక్టుతోబాటుగా ఇచ్చంపల్లి మొదలైనవి కలిపితే మళ్లీ రు. 6,647 కోట్లు అవుతుంది. ఇంకా ఇతరము అన్నికూడా మనం తలపెట్టిన పూర్తి చేయడానికి రు. 10 వేల కోట్లుకి పైగా పోతుంది అనేది మీరు చూపించిన దాంట్లోనే కనబడుతోంది. మరి పది వేల కోట్ల రూపాయల పైగా పోతే మీరు రు. 300 కోట్లు ప్రతి సంవత్సరం ఇస్తే ఇది ఎన్నాళ్ళకు పూర్తి అవుతుంది? 30 ఏళ్లు కావాలి. ఈ 30 ఏళ్లలో ఈ పదివేలకోట్లు. రూపాయలు 30 వేల కోట్లుకి పోతుంది. ఆ రు. 30 వేల కోట్లు కావాలంటే మనకు నూరు ఏళ్ళకు పోతుంది. ఆ పరిస్థితి ఉన్నది. అందుకని దీనిని పూర్తిచేయడానికి ప్రభుత్వం

ఆలోచిస్తున్న ప్లాన్లు ఏమిటి? ఒక వైపున మీరు చెప్పాలి. రెండవవైపున మీరు దీంట్లో ఒక విధమైన ప్రయారిటీని ఎంచుకోవడంలేదు. దీనికి ప్రయారిటీ ఎంచుకంటే మంచిది అని మేము సూచిస్తున్నాము.

ప్రయారిటీలో ప్రధానమైనవి ఏమిటంటే డాములు పూర్తిఅయి, కాలువలు మాత్రము కాకుండా ఉన్నాయి. వీటికి ప్రాధాన్యత ఇవ్వాలి. అదే విధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువఫలితం వచ్చేటటువంటిని మనంపూర్తిచేయడానికి ప్రయారిటీ నిర్ణయించండి. ఇప్పుడు ఉదాహరణకి మనకు చాల ప్రాజెక్టులు ఉన్నాయి. అటువంటి వాటికి మీరు ఎక్కువ కేటాయింపులు ఇచ్చి పూర్తి చేయడానికి ప్రయత్నం చేయండి కాని తిరుపతి క్షవరంలాగ అక్కడో ఇంత, ఇక్కడో ఇంత ఇచ్చి ఏదీ పూర్తి కాకుండా చేస్తే లాభం లేదు. వీటినే మీరు పది సంవత్సరాలలో అన్నిటిని పూర్తిచేసే విధంగా పథకం వేసుకోవాలి. వీటికి ప్రజా రుణం తీసుకునే పద్ధతికూడా మీరు అవలంబించండి. ప్రజా రుణాన్ని సేకరించడానికి ఈ ప్రాజెక్టుల కొరకు మనం తీసుకోవడంలో తప్పులేదు. అట్లాగే ఈ పోలవరం లాంటి పెద్ద ప్రాజెక్టులు ఇప్పుడు రు. 2,600 కోట్లు ఎందుకు అంటే మరి ఇటీవల ప్రధానమంత్రిగారు ఈ ఫ్లడ్ కంట్రోలుకి అవకాశంఉన్న ప్రాజెక్టులు అన్నిటిని మేమే, కేంద్రమే చేపడతాము అని ఉపన్యసించారు. దాని ఆధారముగా పోలవరము లాంటి ప్రాజెక్టులును, ఈ గోదావరి మమ్ములను ప్రతి సంవత్సరము కొల్లకొడుతూ ఉంది. ఇన్ని గ్రామాలు పోతున్నాయి. ఇన్ని కోట్లు నష్టము జరుగుతోంది అన్నది తీవ్రంగా తీసుకువచ్చి పోలవరం. ఇచ్చంపల్లి ఇటివంటి, గోదావరిమీద ఉన్నటువంటి ప్రాజెక్టులు కేంద్రప్రభుత్వముద్వారా కట్టించడానికి ప్రయత్నం చేయండి. మీరు మిగతా ప్రాజెక్టులను ఈ పబ్లిక్ రుణముద్వారా అట్లాగే కొన్ని అవసపు కేటాయింపులు కూడా బడ్జెట్‌లో చేయడంద్వారా మొత్తం ఒకవెయ్యికోట్ల రూపాయలు సంవత్సరానికి మనం కేటాయించే పద్ధతిని చేస్తే, పది సంవత్సరాలలో మనం మన పథకాలు అన్నిటిని పూర్తిచేసుకునేందుకు మీరు ప్లాను చేయకపోతే ఈ రాష్ట్రానికి మోక్షములేదు. ఎందుకంటే 75 పర్సెంటు వ్యవసాయంమీద ఆధారపడిన రాష్ట్రం ఇది. మరి వ్యవసాయం ప్రధానంగా సీటిపారుదలమీద ఆధారపడేది. ఇది లేకుండా బ్రతుకుతెరువు లేదు అనేది అందరికి తెలుసు. ప్రాజెక్టులకుడా రామెటీరియల్ రాదు. పరిశ్రమలకుకూడా రామెటీరియల్ ఉండదు. అందుకని నేను ప్రధానంగా ఇది మీదృష్టికి తెలుస్తున్నాను. కాబట్టి పోలవరం ప్రాజెక్టు కావాలి అని ప్రస్తుతు దానిపైన కేంద్రప్రభుత్వము పైన ప్రజలచేత ఆందోళన

చేయించాలి. ఇది ప్రజలదృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. మీరుఏమిచేస్తున్నారు? ప్రకటన ఇచ్చి మెదలకుండా ఊరుకున్నారు. ఇప్పటికి దాదాపు 11 మేజర్ ప్రాజెక్టులు పది మీడియం ప్రాజెక్టులు కేంద్రప్రభుత్వం దగ్గర ఎన్నోఏళ్లనుంచి అక్కడపడి ఉంటున్నాయి. దానికి వారు అడుగుతున్న క్వరీలు హాస్యాస్పదముగా ఉంటున్నాయి. ఎంత అడవి ఉన్నది. ఎంత పోతున్నది, ఇట్లా ఏదో ఒక ప్రశ్నవేసి ఏళ్లతరపడి ఉంచడం వల్లకూడా ఈ ప్రాజెక్టు కాస్టు విపరీతంగా పెరుగుతుంది. అనేది అందరికి తెలుసు.

కేంద్రప్రభుత్వం కావాలని కొన్ని విషయాలలో చేస్తున్నది అని అనడానికి నేను కొన్ని ఉదాహరణలు మీదృష్టికి తీసుకురావలచుకున్నాను. జమ్ము కాశ్మీరులో పెకీ డామ్ అనే దానిక్రింద ఒకటిన్నరలక్షల ఎకరాల అడవి పోతున్నదానికి అడ్డము పెట్టలేదు. అట్లాగే. యమున - సట్లెజి లింకు కెనాల్ పంజాబులో ఉంది. అక్కడకూడా ఎంతో అడవి పోతున్నా, కేంద్రప్రభుత్వము దీనిని తమ డబ్బు క్రిందనే తీసుకుని చేస్తున్నా.రు అట్లాగే బాక్రా నంగాల్, సట్లెజ్ బియాస్ ఇట్లాంటివి ఎన్నో కేంద్రం కట్టికూడా మన నాగార్జున సాగరుకి 30 ఏళ్ల దానిని ఈడ్చి మనకు ఇవ్వకుండా రాష్ట్రప్రభుత్వమే కట్టాలి అంటే మొయ్యలేని బారముగా తయారయ్యాయి. అట్లా కాకుండా నాగార్జునసాగరుని కూడ ప్రణాళికలో భాగముగా తీసుకుని ఉంటే తక్కువ ఖర్చుతో పూర్తిఅయి ఉండేది. ప్రాజెక్టు సులభంగా అయిపోయేది. ఈనాటికి ప్రాజెక్టులు అన్ని పూర్తిఅయి ఉండేవి. ఈ ఆంధ్రదేశ పరిస్థితే ఇంకో విధంగా ఉండేది. నేను చెప్పదలచుకున్నది ఈవివక్షతను ఇది తీవ్రమైన విషయంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లి చూపించవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా మధ్యప్రదేశ్‌లో నర్మదా ప్రోజెక్టుపై ఒకటిన్నర లక్షల హెక్టార్ల అడవి మునిగిపోయి రెండు లక్షల ట్రయిబుల్సు నిరాశ్రయులు అవుతున్న వాళ్ళకు పర్మిషన్ ఇచ్చారు, మన ప్రాజెక్టులకు ఎందుకు పర్మిషన్ ఇవ్వరు అని ఎందుకు మీరు ప్రజల దృష్టికి తీసుకువెళ్లి మనం ఎందుకు పోరాడకూడదు?

తరువాత చెవుటూరు మేజర్ అనేది బ్రాంచి కెనాల్ రు. మూడు కోట్లు ఖర్చు పెట్టి త్రవ్వినాము. చా వరకు ఏ చెట్లు లేకుండా ఒకటి ఒకటిన్నర కిలో మీటర్లు అది ఫారెస్టు అనే పేరుమీద అది క్లియరెన్సు ఇవ్వకుండా పట్టుకుని కూర్చుని ఇన్నేళ్లు అవుతూ ఉంటే రైతులగతి ఏమిగాను? ప్రాజెక్టు ఉండి కాలువ ఉండి నీళ్లు లేక అసలు ఆరైతుల ముఖాన కరువువుంటే అటువంటి పరిస్థితి ఉంటే అటువంటి పరిస్థితి

ఎందుకు రావాలి? ఇటువంటి చిన్న విషయాన్ని పట్టుకుని ఆపుతారు. లక్షల ఎకరాలు మునిగిపోయినా, అడవులు ఉన్నా, కొన్నిటికి అడ్డముపెట్టరు. ఇది వివక్షకాక మరేమిటి? అందుకొరకు సీరియస్‌గా ఇటువంటి విషయాలు జనందృష్టికితీసుకువచ్చి మొత్తం స్టేటుని తీసుకుపోయి ఆందోళన చేయించాలి. మీరు స్టేటుమెంటులు చేస్తే ఇది పరిష్కారం కాదు. గుజరాత్‌లో సర్దార్ సరోవర్ అనే దానికి ఒకటిన్నర లక్షల అడవి మునిగినా ఒకటిన్నర లక్షల ట్రయిబల్సు నిరాశ్రయులు అవుతున్నాకూడా అక్కడ క్లియరెన్సు ఇచ్చినారు. మన వాటికి తెలుగు గంగకి మిగతా వాటికి ఎందుకు అడ్డము పెడుతున్నారు. వీటిని ప్రజలదృష్టికి తీసుకువెళ్ళి సీరియస్‌గా పోరాడవలసిన అవసరం ఉందని నేను పదే పదే చెబుతున్నాను. ఇది కేవలం మేమే స్టేటుమెంటు ఇస్తాము. ఇది తెలుగుదేశం పార్టీ సమస్యే అంటే కాదు. ఇది అందరి సమస్య. రాష్ట్రి ప్రజల సమస్య. ప్రజల యొక్క జీవన సమస్య.

ఇక్కడ నేను పశ్చిమ బెంగాల్ ఉదాహరణ చెబుతాను. హాల్దియా కెమికల్సు ప్రాజెక్టు విషయంలో వాళ్ల మొత్తం జనాన్ని సిద్ధము చేసుకున్నారు. వివక్షచూపడం జరుగుతోంది అని ఆందోళనచేసి ప్రజల దృష్టికి మొత్తం భారతదేశం దృష్టికి తీసుకు వచ్చారు. దానిలో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అందరు కలిసిచేశారు. అలాగే జనాన్ని కూడతీసుకునికెళ్లి మీరుకూడా పోరాటం చేయవలసిన అవసరం ఉంది. అందరు కలిసి పోదాము అని చెప్పి బాగారెడ్డిగారుకూడా అంటున్నారు. వారియొక్క సహకారం కూడా తీసుకోండి. మొత్తం జనాన్ని కూడదీసుకుని అన్నిపార్టీలయొక్క సహాయాన్ని కూడా తీసుకుని వెళ్లడానికి ప్రయత్నం చేయండి. అప్పుడు ఎందుకు రావోకూడా మనం చూద్దాము అని నేను చెబుతూ ఉన్నాను.

ఇప్పుడు గౌరవనీయులైన బాగారెడ్డిగారు చెబుతున్న దానిమీద వారికి కొన్ని మధ్యాహ్నం గం.12-40 విషయాలలో యిబ్బందికరం అనిపించినా నేను చెప్పక తప్పదు. ఈ కాంగ్రెసువారు కొన్ని ప్రాజెక్టులకు కావాలని ఆటంకం కలిగిస్తున్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఈ ప్రాజెక్టు లన్నింటిని ఎట్లాగు పూర్తి చేయాలనేది ఆలోచన చేయాలి కాని ఒకరు ఒక విధంగాను మరొకరు మరొక విధంగానూ కాంగ్రెసు వారే చెబుతున్నారు. ఉదాహరణకు సింగూరు ప్రాజెక్టు నిర్మిస్తే హైదరాబాదుకు నీరు రాదు. అది ఒక మాన్యుమెంటుగానే మిగులుతుంది అంటున్నారు. రెండవవైపు సింగూరు ప్రాజెక్టులోని నీరు మెదక్ జిల్లాకు యివ్వాలని మీరే అడుగుతున్నారు.

శ్రీ ఎం.బాగారెడ్డి: నేను చెప్పేదికాని మరొకరు చెప్పేది కాని లెక్కలోకిరాదు. గవర్నమెంటు రిపోర్టు ఏమిటో అది శాశ్వతమైనది. సింగూరు ప్రాజెక్టులో 30 టి.యం.సి. నీరు ఉంటే దాని ఎస్టిమేటు ప్రకారంగా 4 టి.యం.సి.లు హైదరాబాదుకు యివ్వాలని రెండు టి.యం.సి.లు ఇరిగేషనుకు ఇస్తామని 8.5 టి.యం.సి.లు నిజాంసాగర్ ఆయకట్టకు, గన్‌పూర్ ఆయకట్టు కొరకు 5 టి.యం.సి. యీ విధంగా ఎస్టిమేటు వేయడం జరిగింది. నేను చెప్పేది ఏమిటంటే కర్నాటక వారికి ఫ్లో ఆపకపోతే మన పరిస్థితి యీ తీరుగా ఉండదని చెబుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఆ విషయము అట్లాగు ఉంచండి. ఇప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో దానికి ప్రధానమంత్రిగారే మూడు రాష్ట్రముల ముఖ్యమంత్రుల సమక్షంలో చెక్కును మనకు యిచ్చారు. దివాకరరెడ్డిగారు ఏమి చెప్పారంటే యీ రోజు ముఖ్యమంత్రిగారు తెలుగుగంగ ప్రాజెక్టు పేరు పెట్టారు గాని అసలు ఆ ప్రాజెక్టు మాది అన్నారు. ఇది మనందరిదీను. సంతోషమే. కాని దీనికి మరల ఆటంకాలు పెడుతున్నది ఎవరు? కాంగ్రెసు పక్షంవారే కర్నాటకలో గొడవ లేవదీసారు. దానిని దేవాగౌడ్‌గారు వ్యతిరేకించారు. తరువాత సమస్య తగాదాకు దిగింది. అందువల్ల యీ తెలుగుగంగ విషయంలో తగాదాలు రావడానికి యీ కాంగ్రెసువారే అని చెబుతున్నాను. అట్లాగే తమిళనాడువారు మనకు డబ్బు యివ్వకుండా చేసినది యీ కాంగ్రెసువారే. రాయలసీమకు అన్యాయం జరుగుతుందని, అసలు బావిలో నీరు ఉండదని ప్రకటనలు ఇచ్చి తగాదా తేలేదా?

శ్రీ ఎం. బాగారెడ్డి: ఇది పార్టీ సమస్య కాదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: దివాకరరెడ్డిగారు మాట్లాడినప్పుడు ఎన్నో విషయాలు లేవనెత్తారు. అయినా మేము దానికి అభ్యంతరం చెప్పలేదు. ఇపుడు రాఘవరెడ్డిగారు మాట్లాడితే ఎందుకు అభ్యంతరం చెబుతున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి: ఇక శ్రీశైలం ఎడమ కాలవ పని విషయంలో దానికి సొరంగం కావాలన్నారు. మరొక ప్రక్క లిఫ్టు ఇరిగేషన్ కావాలంటున్నారు. ప్రభుత్వం అయితే లిఫ్టు ఇరిగేషన్‌కు నిర్ణయించింది. కాని యిపుడు సొరంగంద్వారా నీరు యివ్వాలని కాంగ్రెసువారు అంటున్నారు. ఆ విధంగా అడ్డంపెట్టే కార్యక్రమం జరుగుతున్నది

మొత్తం కార్యక్రమం చూస్తే రాష్ట్రి సంక్షేమాన్న దృష్టిలో పెట్టుకొని కాంగ్రెసు పార్టీ తరపున యీ ప్రాజెక్టులకు క్లియరెన్స్ తేవడానికి ఏమి పాత్ర వహించింది? ఇక రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా యీ కేటాయింపులు చేసి తరువాత ఖర్చుపెట్టేటప్పుడు తగ్గిస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 100 కోట్ల రూపాయలు కేటాయించి రు. 9 కోట్లు ఖర్చు పెట్టారు. దానికి ఏమనాలి? అది అపహాస్యం చేసినట్లుకాదా? కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులకు యీ ప్రభుత్వ పైఖరి అట్లాగ ఉంది. ఇక తెలుగుగంగకు 90 కోట్ల రూపాయలు కేటాయింపు చేసి 50 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ శ్రీరాంసాగర్ కాలువలకు దుర్భిక్ష ప్రాంతాలకు నీరు అందించే దానికి 64 కోట్లు కేటాయించి 34 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇక జూరాల ప్రాజెక్టుకు 26 కోట్లు కేటాయించి 18 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అందువల్ల యీ ప్రాజెక్టులమీద ఖర్చు తగ్గించారని చెప్పదలచుకున్నాను. ఈ విధంగా చేస్తే కేటాయింపులకు ఏమి విలువ ఉంటుంది. ప్రభుత్వం చెప్పే మాటలకు ఏమి విలువ ఉంటుంది. ఇక కాంగ్రెసు వారు కూడా వారు విరుద్ధమైన ప్రకటనలు చేయడం తప్ప కేంద్ర ప్రభుత్వం వారిని క్లియరెన్స్ యివ్వవలసిందిగా ఎందుకు అడగరు. మేము పదే పదే చెబుతున్నాము. మన ప్రాజెక్టుల క్లియరెన్స్ కావాలి. అందుకోసం ప్రజలను సమీకరించాలి. అని వస్తే మనకు లాభం ఉటుంది.

శ్రీ జె. పి. దివాకరరెడ్డి : నాదగ్గర ఎన్ని ప్రాజెక్టులకు అనుమతి యిచ్చినదీ లిస్టు ఉంది. ఏదైనా అందరం కలసి చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : మేము ప్రతి సమావేశములో చెప్పేది ఏమిటంటే అందరమూ కలపి రిప్రజేంటేషన్ చేసి వీటికి క్లియరెన్సు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసుకురావాలని చెబుతున్నాము. మేము ఏమి చెప్పినా ఒకే మాట చెబుతున్నాము. కాని దివాకరరెడ్డిగారు మాత్రం ఒకసారి రాయలసీమకు అభివృద్ధి జరగాలని ఒకసారి తెలగాణాకు అభివృద్ధి జరగాలని అంటున్నారు. దివాకరరెడ్డిగారికి ఏది కావాలని వారు అనుకుంటున్నారో అదే నేను చెబితే బాగుంటుందని అనుకుంటాను.

శ్రీ పి. నర్సిరెడ్డి (ముక్తల్) ; ఇపుడు దివాకరరెడ్డిగారు సెంట్రలు గవర్నమెంటు వారుయీ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వంతో సహకరించిదంలేదనేది ఒప్పుకుంటున్నారా? లేదా?

మధ్యాహ్నం
గం.12-50

చైర్మెన్ : నేను నర్సిరెడ్డిగారిని కూడా అనుమతించలేదు. శ్రీ పాదారావుగారూ, దివాకరరెడ్డిగారు మాట్లాడినప్పుడు ఈ హౌజ్ కామ్‌గా వుంది. రాఘవరెడ్డిగారు మాట్లాడు తోంటే ఎందుకు ప్రతిసారీ ఇంటరప్ట్ చేస్తున్నారు?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి : రాఘవరెడ్డిగారు ఇటువైపునుంచి కాకుండా అటువైపు నుంచి (అధికార పక్షంనుంచి) మాట్లాడితే మాకు అభ్యంతరంలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : మేము ఎప్పుడుకూడా అటువైపు పోవాలనే ఆతృతతో లేము. ప్రజలు పంపిననాడు మేము అటుపోతాం. మేము అటుపోయిననాడు మీకు అసలు ఏమి ఏమి ఆశలేకుండానే పోతాం. అటు పోవడానికి మీ రెకమండేషన్ అవసరం లేదు. మీ రికమండేషన్‌తో పోతే అటు ముందరపడం. అందువల్ల జనం పంపిననాడు మీరు వద్దన్నా ఆగం, ఆవేళ మీకు ఏమాత్రం అవకాశం వుండదు. అందువల్ల మీరు తేపతేపకూ అట్లా అనవలసిన పనిలేదు. మేము ఎక్కడ వుండాలో అక్కడే వున్నాం.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి : అక్కడ వుండి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : మీకు ప్రొద్దునలేస్తే అక్కడికి పోవాలనే ఆలోచన ఉంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : ఈ వేళ ప్రొద్దటినించి అనుకోకుండా ఇంటరప్షన్ జరుగుతున్నది. సాధారణంగా వాతావరణం మారితే కొంతమంది ఆరోగ్యాలు చెడిపోతుంటాయి. దేశ రాజకీయ వాతావరణం మారిపోయింది కాబట్టి ఆరోగ్యాలు ఏమైనా చెడిపోయాయేమో అర్థం కావడంలేదు.

( నవ్వులు )

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : (కాంగ్రెస్-ఐ సభ్యులను ఉద్దేశించి) ఇటునుంచి అటు పోవడం మీకు అంగీ మార్చుకొన్నంత సులభం. అందులో చేరిపోగలరు, మళ్ళీ వచ్చి ఇందులో చేరిపోగలరు. మేం చూస్తూనే ఉన్నాంకదా, మీకు అది క్రొత్తకాదు.

( అంతరాయము )

శ్రీ పి. వెంకటపతి : కొన్ని బంగారపు పదాలు భాష రూపకంగా కాకుండా భావం రూపంలో వ్యక్తమవుతుంటాయి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : మీరు అటుపోవడానికి, ఇటు రావడానికి పెద్ద తేడా ఏమీ వుండదు. మాకు అట్లాంటి అలవాటు లేదు. తేపతేపకూ షర్ట్స్ మార్చుకొనే అలవాటు మాకులేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ఏమైనా ఫ్లడ్స్ వచ్చినప్పుడు ఏర్పడుతుందేమో అలాంటిది.

( నవ్వులు )

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : వరదలవల్ల ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల పంటలు నష్టపోతున్నాం. పోయిన సంవత్సరం, అంతకుముందు సంవత్సరం రూ. వేయి కోట్లకు పైగా నష్టపోయాం. అందువల్ల ఈ వరదల బారినుంచి బయటపడాలంటే తప్పనిసరిగా గోదావరిపై ప్రాజెక్టులు కట్టుకోడం అవసరం. ఇక ఇప్పుడు వున్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణాన్ని పూర్తిచేయాలి. అట్లాగే ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా వరంగల్, నల్గగొండ జిల్లాలలోని చాలా భాగాలు, కరీంనగర్ జిల్లాలోని కొంత భాగంలో సేద్యం చేసుకోగలుగుతాం. కాబట్టి ఆ ప్రాంతాలకు నీరు ఇచ్చి కరువునుంచి కాపాడగలం. అట్లాగే మంచినీటి కొరతను కూడా తీర్చగలుగుతాము. అందువల్ల ఈ పనులు పూర్తిచేయాలి. ఇరిగేషన్ పనులకోసం పబ్లిక్ లోన్ తీసుకోవడంలో తప్పు లేదు. ఎందుకంటే ఇప్పటికే రు. 200, 300 కోట్లదాకా తీసుకున్నారు. రాష్ట్రం అప్పులలో ఉందని చెప్పవలసిన అవసరం లేదు. ఈ అప్పు అనేది భవిష్యత్ సంపదకు పెట్టుబడిగా వుంటుంది. కాబట్టి భవిష్యత్తులో అప్పు తీర్చడానికి ఇబ్బంది వుండదు. కాబట్టి విద్యుచ్ఛక్తికి ఏ విధంగా ప్రజలనుంచి అప్పులు తీసుకుంటున్నారో అదేవిధంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రజలనుంచి అప్పులుతీసుకొని ఉపయోగించుకోవలసిన అవసరం వుంది. సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు తీసుకోవచ్చు.

ఇక రెండవపైపున ఇప్పుడు వున్న స్కీమ్స్‌ను కూడా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టులు కట్టినప్పుడు ఆ ప్రాజెక్టుకు ఏ ఊరి పేరు పెడుతున్నామో ఆ ఊరికి మాత్రం నీరు పారడంలేదు. అలాంటి పరిస్థితిలో ఉన్నాం. అందువల్ల అలాంటి గ్రామాలకు నీరు పారాలంటే సప్లిమెంటరీ స్కీమ్సును చేపట్టడం తప్ప గత్యంతరంలేదు. క్యూసెక్కుకు 60 ఎకరాలు అని మీలెక్క ప్రకారం కాలువలు

తీశామంటారు. కాని ఆ లెక్కన కాలువల ద్వారా నీరు పోవడంలేదు. కాలువ చివరి భూములకు నీరు పోవడం లేదు కాబట్టి సప్లిమెంటరీ స్కీమ్సును చేపట్టాలి. సప్లిమెంటరీ స్కీమ్సను చేపట్టి ప్రతి నీటి చుక్కనుకూడా వాడుకోవలసిన అవసరం ఉంది. పంటల విధానాన్ని నదీజలాల వినియోగంతోపాటు, భుగర్భ జలాలను కూడా సక్రమంగా వినియోగించుకొని ఎక్కువ ప్రాంతాలకు నీటిని అందించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని, నీరు వృథాపోకుండా చూడాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మీరు ప్రాజెక్టులకు కేటాయించే కేటాయింపులు ఎలా ఉన్నాయంటే దానికో కోటి, దీనికో అరకోటి, ఇంకోదానికి పావుకోటి. చల్లకుండలో పాశం వండి శతకోటి లింగాలకు తర్పణం పెట్టినట్లుగా ఉంది. ఇలా డబ్బులు కేటాయిస్తే ప్రాజెక్టులు ఎన్నాళ్లకూ పూర్తి కావు. అందువల్ల ప్రాజెక్టులకు త్వరత్వరగా పూర్తి చేయడానికి డబ్బు ప్రధానమైన సమస్య. అందుకొరకు ఒక సూచన చేశాను.

ఇక మీరు పొదుపు గురించి చేబుతున్నారు. కొంతడబ్బు మిగల్చడానికి ప్రయత్నిస్తున్నారు. కొన్నిచోట్ల గుమ్మడికాయలే పోతున్నాయి. కొన్నిచోట్ల ఆవగింజ కాడ ఆజ పట్టుకొన్నట్లు ఉంది. దానిని మార్చవలసిన అవసరం ఉంది. మా దగ్గర 18 లిఫ్ట్ ఇరిగేషన్‌లు మీరు స్వాధీనం చేసుకొన్నారు. వాటికి డబ్బు ఇవ్వరు, బడ్జెట్ కేటాయింపులో అవి చూపించలేదు. వాటి పరిస్థితి ఏమిటి? బ్యాంకులనుంచి అప్పులు తెచ్చుకున్న రైతులకు బ్యాంకువారు నోటీసులు ఇస్తున్నారు. అక్కడి ప్రాజెక్టు ఒప్పదంలో భాగంగా నల్లగొండ జిల్లాలోని ఫలానా మైలు వరకు లక్ష ఎకరాలకు ఎడమ కాలువక్రింద లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తామని ఒప్పదంలో వ్రాశారు. ఈ వేళ వరకు అంతా కలిపి 50 వేల ఎకరాలకుకూడా ఇవ్వలేదు. 36 వేల ఎకరాలకు పారవలసిన నీరు ఈవేళ 18 వేల ఎకరాలకు కూడా పారలేని పరిస్థితి ఉంది.

రెండవ వైపున అసలు వీరికి డబ్బు ఏమి బడ్జెటులో చూపించలేదు. డబ్బు యిస్తారా? జీవో పాస్ చేశారు. సంతకాలు పెట్టారు. డబ్బు కేటాయించకుండా ఎలా యిస్తారు? మైనర్ యిరిగేషన్ విషయంలో, ఎక్కడయితే నీరు వృథా పోతున్నదో, అక్కడల్లా లిఫ్ట్ యిరిగేషన్ పథకాలు, చిన్నచిన్నవి, అలాగే మైనర్ యిరిగేషన్ పథకాలకు మెయిన్‌టెనెన్స్ కోసం కేటాయిస్తున్న డబ్బు వృథా అవుతున్నది. చెరువులు కుంటలమీద కంట్రాక్టర్లు గట్టు త్రవ్వి క్రిందికి వేస్తున్నారే తప్ప, క్రొత్తగట్టు వేస్తున్న

మ॥
గం. 1–00

సందర్భాలు చాలా తక్కువ. జరిగే పనులమీద సరియగు నిఘా చాలా అవసరం. అంతే రాకుండా క్రొత్తపథకాలను చేపట్టవలసిన అవసరం ఎంతయినా వుందని మనవి చేస్తున్నాను.

దానితోబాటు విద్యుత్ విషయానికి వచ్చినప్పుడు. ఈ విషయంలో ఒకటి రెండు మాటలు చెప్పి ముగిస్తాను. విద్యుచ్ఛక్తి శాఖమంత్రిగారు రూ. 184 కోట్ల నుండి రూ. 215 కోట్లకు బడ్జెట్ పెంచినట్లుగా చెబుతున్నారు. ఈయొక్క పవర్ జనరేషన్ విషయంలో తప్పు చేసినట్లుగా ముఖ్యమంత్రిగారే అంగీకరించారు, మేము పొరబాటు చేశాము. రాష్ట్రాన్ని కేవలం హైడల్ విద్యుత్తు పైన ఆధారపడే విధంగా చేయడం వల్ల అనుకోని ప్రకృతి విపత్తులు రావడంవల్ల మన రాష్ట్రం విద్యుదుత్పాదన రంగంలో నష్టపోయింది అని వారే ఒప్పుకున్నారు. ఇందువల్ల రాష్ట్రం ఎన్నో విధాలుగా నష్ట పోయింది. మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ పరిశ్రమలు మూతపడి కార్మికులకు పనిలేకుండా పోయింది. పరిశ్రమలు మూలపడడంవల్ల రాష్ట్రమే మూలపడింది. మొత్తం మీద చెడు పరిస్థితి వచ్చింది. కనుక వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని యిప్పటికైనా విద్యుచ్ఛక్తి రంగంలో బడ్జెట్ కేటాయింపు ఎక్కువ చేయాలి, ఈ రంగంమీద కేటా యించిన డబ్బు రొటేషన్ పద్ధతిలో కన్‌జూమర్ నుండి తిరిగి రాబట్టుకుంటాము. కనుక విద్యుచ్ఛక్తి మీద కేంద్రీకరించవలసిన అవసరం వుంది. హైడల్ విద్యుత్‌కు ప్రత్యా మ్నాయంగా థర్మల్ పవర్ స్టేషన్స్‌ను నిర్మించవలసిన అవసరం వుంది. వారు చెబు తున్న పంపిణీ వ్యవస్థ ఏదయితే వుందో, అది లోప భూయిష్టంగా వుంది. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్స్‌ను ఎక్కువగా నిర్మించిన మాట నిజమే. గడచిన మూడు. నాలుగు సంవ త్సరాలుగా ఎక్కువగా ఈ సబ్‌స్టేషన్స్‌ను నిర్మించడం జరిగింది. కాని అవి సరి పోతాయని చెప్పలేము. గత కొద్ది నెలలుగావున్న కరెంట్ కట్ కాలంలో కొన్ని యిబ్బందులు ఏర్పడినాయి. ఏదైనా ఒక సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే. రైతు లకు ప్రత్యామ్నాయంగా ట్రాన్స్‌ఫార్మర్లను యివ్వడానికి ఏర్పాట్లులేవు. బోర్డువారు తీసిన జీవోలో, వున్నప్పటికి, అక్కడి పరిస్థితి వేరుగా వుంది. అదేవిధంగా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, రైతులకు వారం, పది రోజులదాకా వెలుగులేని పరిస్థితి వుంది. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లను కంట్రాక్టర్లకు యివ్వడంవల్ల వాళ్ల ట్రాన్స్‌ఫార్మర్‌ను మిషనుమీద పెట్టగానే కాలిపోతున్నది. ఒక్క సంవత్సర కాలంలోనే నాలుగు నుండి పదిసార్లదాకా కాలిపోయిన సందర్భాలు వున్నాయి.

అటువంటిచోట్లకూడా అదే కాంట్రాక్టర్‌కి కాంట్రాక్టుకు యిస్తున్నారు. వీటన్నింటినీ అరికట్టి రైతాంగానికి వారు నష్టపోకుండా చూడవలసిన అవసరం వుంది. థర్మల్ పవర్‌నుకూడా రాష్ట్రానికి సరిపడా ఉత్పత్తి చేయవలసి వున్నది. మొన్నకురిసిన భారీవర్షాల మూలంగా హైడల్‌పవర్ వచ్చింది. కరెంట్ ఉత్పత్తికి సరిపడ నీరువస్తే ఆత్మసంతృప్తి చెందే విధానంలో ప్రభుత్వం వుండరాదు. ఈ సూచనను పాటిస్తే తప్ప మరొకవిధంగా ఈ రంగంలో మనరాష్ట్రం ముందుకుపోలేదు. 10 సంవత్సరాల్లో ఈప్రాజెక్టు లన్నింటిని పూర్తిచేస్తేనే మోక్షం ఉంటుంది. లేనిచో ఆ తరువాత పెరిగే దారిద్ర్యాన్ని తప్పించలేమని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుకుంటూ విరమిస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య. అధ్యక్షా. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాభివృద్ధిమీద ఆధారపడి వుంది. వ్యవసాయాభివృద్ధి మన రాష్ట్ర ప్రవృత్తి. వ్యవసాయాభివృద్ధి జరగాలంటే ప్రధానంగా యిరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగాలకు ప్రాధాన్యత లభించాలి. లేకుంటే రాష్ట్రాభివృద్ధి అసలేలేదని చెప్పవలసిన అవసరం వుంది. ఈ రాష్ట్రానికి పంచ ప్రాణాలు, యిరిగేషన్, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, వ్యవసాయం, అటవీ సంపద. ఈనాటి సబ్జెక్టు యిరిగేషన్ పవర్ గురించి మాట్లాడే ముందు ఒక విషయం చెబుతాను.

ఈ రాష్ట్రం బాగుపడాలన్నా, ఈ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి జరగాలన్నా, కేంద్రం, రాష్ట్రానికి మధ్య మీమాంసలు జరుగకుండా ప్రాజెక్టులకు క్లియరెన్సులు రావాలి. యిరిగేషన్‌ను అటంకపరచడం కేంద్రానికి కాని. రాష్ట్రానికికాని మంచిదికాదు. ఒకవేళ యిదే జరిగితే మన ప్రజలు ఆ ప్రభుత్వాల తీరును మన్నించరు. వారు అభివృద్ధిని కాంక్షించేవారు కనుక, ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు కనుక వీటిని మన్నించరని మరొకసారి మనవి చేస్తున్నాను. రాఘవరెడ్డిగారు చెప్పారు, కేంద్రం ప్రాజెక్టుల విషయంలో కొన్ని ఆటంకాలు కలిగిస్తున్నట్లు, అది వాస్తవమే. ఇచ్చంపల్లి ప్రాజెక్టు, శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు. తెలుగుగంగ ప్రాజెక్టుల విషయంలో. యితరత్రా కూడా అనేక అటంకాలను కేంద్ర కలిగిస్తున్నది. కారణాలు ఏమిటి? వాటి చేయకపోగా అడ్డంకులను కలిగించడం జరుగుతోంది. ప్రాజెక్టు ఏరియాలో అడవివుంటే ఆ అడవిని యిస్తున్నందుకుగాను, తిరిగి అంతమేర స్థలంలో అడవిని పెంచాలనే పద్ధతి, 500 ఎకరాల మిగులు భూమివుంటే, దానిని యివ్వాలనే పద్ధతి. ఆవిధమైన ఆంక్షలవల్ల పనులు

జరుగకపోగా, తిరిగి ఆటంకం ఏర్పడే పరిస్థితి కలుగుతున్నది. ఈ రకమైన ఆటంకాల వల్లనే శ్రీరాంసాగర్ వరద కాల్వ, తెలుగు గంగ మొదలైన పథకాల అమలుకు ఆటంకాలు కలుగుతున్నాయి.

కేంద్రంలోను. రాష్ట్రంలోను ఏ ప్రభుత్వం వున్నప్పటికి. ఇవి చాలా చిన్న విషయాలు కనుక, కేంద్రం అనవసరంగా జోక్యం కలిగించుకోకూడదు. కేంద్రం యొక్క అనవసర జోక్యంవల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతున్నది, అందువల్ల ఈయొక్క మంచి పనులకు అవకాశం కలిగించే పద్ధతిలో తగిన అనుమతులు, ప్రోత్సాహం యిచ్చి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే విధంగా కేంద్రం వుండాలి. నేను మొత్తం పరిశీలించిన తరువాత ఒక నిర్ణయానికివచ్చి ఈ విషయం చెబుతున్నాను. మన రాష్ట్రంలోని ప్రాజెక్టులను కూడా పూర్తిచేసుకోలేకుండావున్న విధానాన్ని మన ప్రభుత్వం అంగీకరిస్తూ వుంది. 29 ప్రాజెక్టుల విషయంలో గత సంవత్సరం రూ. 478 కోట్లు కేటాయించగా అందులో రూ. 215 కోట్లు ఖర్చు చేయగలిగాము. ఇది రాష్ట్రప్రభుత్వంయొక్క వైఫల్యం అవుతుందా, కాదా అనే విషయం ఆలోచించాలి. మూడుఅడుగులు ముందుకు వేస్తే నాలుగు అడుగులు వెనక్కి వేసే విధానంవల్ల జరిగే అభివృద్ధి ఏమి వుండదు. తీసుకున్న నిర్ణయం సక్రమంగా అమలు చేసి. పెట్టవలసిన ఖర్చు సక్రమంగా పెట్టలేని పరిస్థితులలో మన ప్రాజెక్టులను మూసి వేసుకుంటున్నాము. వెనక్కి పోతున్నాము. రాష్ట్రం వెనక్కి పోతుంది,

కనుక యిటువంటి ఖర్చుల విషయంలో నిర్ణయానుసారం ఖర్చుచేసే పద్ధతిలో ప్రభుత్వం వుండి, కేంద్రంనుండి అనుమతి విషయంలో కృషిచేయాలి. కావాలంటే మీకు కావలసిన అనుకూల వాతావరణం కలిగించడంలో మేము సహాయం చేస్తాము. ఇది చాలా కీలక సమస్య, పార్టీల ప్రమేయం లేకుండా రాష్ట్రాభివృద్ధికి, అభ్యున్నతికి అందరూ తోడ్పడాలి. 107 చిన్న ప్రాజెక్టులు వున్నాయి. ఈ ప్రాజెక్టులయొక్క పూర్తి డిటెయిల్స్ చెప్పనవసరం లేదనుకుంటాను. గత సంవత్సరపు కేటాయింపు 19.37 శాతం కాగా. ఈ సంవత్సరం, 21.95 శాతం మాత్రమే కేటాయించారు. కేటాయింపులు ఇంత తక్కువగా వుండటమే కాకుండా. ఖర్చు చేసేటప్పుడు పూర్తిగా ఖర్చు చేయకపోతే ఎలా? 301 కోట్ల రూపాయలను రెండు పద్దులకు కలిపి కేటాయింపు కోసం ఆమోదం తీసుకోబోతున్నాము. ఈనాడు మన పరిస్థితి ఏమిటి? 7 వ ప్రణాళికలో

రూ. 1635 కోట్లు కేటాయిస్తున్నాము. రూ. 1635 కోట్ల నుండి కేంద్రప్రభుత్వ ప్రణాళికలద్వారా ప్రతి సంవత్సరం, ధరల పెరుగుదల, స్థిరీకరణ, ఇతర పద్ధతుల ప్రకారం చూస్తే, ఇది రూ. 2,000 కోట్లకు పోతుంది. మనం ఇప్పటివరకు పెట్టిన ఖర్చు, రేపు చేయబోయే ఖర్చులను గురించి చూస్తే 1986 - 87 లో రూ. 204 కోట్లు,1987-88 లో రూ. 223కోట్లు ఖర్చుచేయగా 1989-90 నాటికి రూ. 294కోట్లు అంచనా వేసుకున్నాము.

మనం ఖర్చు పెట్టినది రు. 1200 కోట్లు మాత్రమే కాగలదు. పోతే రు. 200 కోట్ల నుంచి రు. 1200 కోట్లు ఖర్చు పెట్టామంటే రు 800 కోట్లు మనం మన ప్రణాళిక నుంచి ఖర్చు పెట్టగలిగిన శక్తిని కోల్పోయాము. రు. 800 కోట్లతో అభివృద్ధి అయ్యే సంపద ఎంత ఉంటుంది అని దాని సమస్యను పూర్తిగా పరిశీలిస్తే మనం మన రాష్ట్రానికి, ప్రజలకు మన అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నాము, అన్యాయం జరుగుతోంది. దీనిని గమనములోకి తీసుకుని దీనికి ఇమ్మడిముమ్మడిగా ఖర్చు పెట్టే యంత్రాంగాన్ని సృష్టించుకొని చేయవలసిన అవసరం చాలా ఉంది. ఒకవేళ మనం మొత్తం అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటే, నీటి మీద ఉన్న హక్కుగాని మన ఖర్చును గాని కూడా లెక్కలోకి తీసుకుంటే రు. 4000 కోట్ల పైచిలుకు ఖర్చు ప్రభుత్వం యొక్క అంచనలో ఉంది. రు. 4000 కోట్ల ఖర్చు అంటే ఇప్పుడు నేను చెప్పనక్కరలేదు. దీని మీద ధరల పెరుగుదల చూసుకుంటే రు. 5000 కోట్లు, రు. 6000 కోట్లుతో పూర్తి చేసుకోవాలంటే మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తిచేయిలేకపోతే ఇక పూర్తిచేయలేము. ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఆంధ్ర రాష్ట్రం అభ్యున్నతి సాధించింది అన్నది అతిశయోక్తి అవుతుంది. అతిశయోక్తి కాకుండా ఖర్చు పెట్టడానికి సంవత్సరానికి రు. 1500 కోట్లు ఖర్చుపెట్టగలిగినటువంటి మిషనరీని, యంత్రాగాన్ని మనముసృష్టించుకొని అనుకున్న మేరకుఖర్చుపెట్టే ప్రయత్నం సాగిస్తే తప్ప మన రాష్ట్రాభివృద్ధి ఏమాత్రము కుదుటపడదు, ముందుకు సాగదు. ఇది సాగకపోతే మన రాష్ట్రం పూర్తిగా అథోగతి పాలవుతుందని ఈ సందర్భముగా గట్టిగా నొక్కి చెప్పదలచుకొన్నాను. దీని కొరకు మరి ఇప్పడుపెట్టిన ఖర్చు రు. 300 కోట్లు వల్ల ప్రయోజనం ఎంత ఉంటుందో ఇందులో వేతనాలు ఇందులోనే వాహనాలు, ఇందులోనే కంట్రాక్టర్స్ లాభాలు అంటే భూమి మీద పడేదిఏ రు. 100 కోట్లో. చాలా తక్కువలో తక్కువ రు. 100 కోట్లు భూమి మీద పడి ఉపయోగపడే తీరుగా ఉంటుంది. అందుకొరకు ఇది ఒకవేళ మనము అనుకున్నటువంటి మేరకు ఖర్చు

పెడితే, నూటికి నూరుపాళ్లు ఖర్చుపెడితే 4శాతం రాష్ట్రాభివృద్ధికి తోడ్పడి 4శాతం నిరుద్యోగ సమస్య నిర్మూలన చేసి దేశాభ్యున్నతికి తోడ్పడే అవకాశం చాలా ఉంది. ఇటువంటి దానిపైన కేంద్రీకరించడం లేదా అంటే కేంద్రీకరిస్తున్నాము. ఆలోచన బాగానే ఉంది. ఆ ఆలోచనను ముందుకు పెట్టాలి అంటే కృతనిశ్చయముతో పనిచేయ డానికి చాలామంది మినిష్టర్స్ కాని ప్రభుత్వం కాని చెప్పే వాగ్ధాటి అలాగే ఉంది. కాని ఆచరణలో రు. 300 కోట్లకు రు. 100 కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి అవుతోందని అనుకుంటే అది సాధ్యం కాదు. రు. 100 కోట్ల ఖర్చుతో సాధ్యం కాదు. దీనిని కాస్త ఏదో విధంగా నెట్టి ముందుకు పోవడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. ఖచ్చితముగా అభివృద్ధిలోకి తీసుకువెళ్లే మార్గాన్ని అన్వేషించాలని అందుకుగాను అనేక చోట్ల అనేక పద్ధతులలో మనము కాస్ట్ పర్ ఏకర్ ఎంత అవుతుంది అని ఏదో పెట్టుబడి దారులు లెక్కలు కట్టినట్లు కట్టడం కాదు. క్రింది నీటిని పైకి తీసుకుపోదాము. ముందుకు తీసుకుపోదాము. కష్టపడే రైతాంగాన్ని ఎలా కాపాడుదాము. దేశాభ్యున్నతికి ఏ విధంగా తోడ్పడుదాము అనే పద్ధతిలో ఆలోచన ప్రజాసామ్య ప్రభుత్వాలకు ఉండాలి. ఉదాహరణకు మా కరీంనగర్ జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీరు క్రిందకు వెళ్లి పోతుంది. ఎన్నో టి.ఎమ్.సీల నీరు వృధాగా సముద్రంలోకి పోతుంది అనేదానికి లెక్క లేదు. ఆ శ్రీరాంసాగర్‌కు వరద వచ్చిన సందర్భములో ఆ వరద నీటిని ఉపయోగించు కోడానికి తగిన కార్యక్రమం తీసుకోడానికి తగిన కార్యక్రమం తీసుకోమని మంత్రులకు ఎన్నో మెమరాండములు ఇచ్చాము, చెప్పాము. ఒప్పుకున్నారు. సహృదయముతో ఉన్నారు. కాని ఇటువంటి పని చేయడానికి మనసు ఉన్నా మనువు లేనట్లుగా దీనికి అనేక తార్కాణాలు కనపడుతూ ఉన్నాయి. ఆ శ్రీరంసాగర్ వరద నిటిని ఉపయోగించు కోడానికి లిఫ్టు ద్వారా అవకాశం ఉంది. దీని వల్ల కరీంనగర్ జిల్లాలో 20 మండలాలు, వరంగల్లు జిల్లా, నల్లగొండ జిల్లాలలో కూడా చాలావరకు ఉపయోగించుకొనే అవకాశం ఉంది. ఇటువంటి చక్కటి కార్యక్రమం ఒకటి మా దృష్టికి వచ్చింది.

నేను ఈ సందర్భముగా ఒక విషయం మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. మొన్ననే నేను హర్యానాలోని రోహతక్, మురాద్‌నగర్ జిల్లాలకు వెళ్లినపుడు చూశాను. అక్కడ జవహార్‌లాల్ ఎత్తిపోతల పథకం అనేటటువంటిది ఒకటి ప్రవేశ పెట్టారు. దానివల్ల 7 లక్షల ఎకరాలకు నీరు పారుతుంది. దానివల్ల మెట్ట ప్రాంతాలయి

నటువంటి రెండు మూడు జిల్లాలకు యమునా నదిని కలిపి వేశారు. ఆ రెండు మూడు జిల్లాలలో కరువు కాటకాలు శాశ్వతంగా అదృశ్యమైపోయాయి. ఈనాడు అక్కడ ప్రజలు ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపట్టిందని కొనియాడుతున్నారు. అటువంటిది ఈ ప్రాంతాములో రు. 12.50 కోట్ల ఖర్చుతో ఎల్.ఎమ్.డి లో లిఫ్ట్ పెడితే దాదాపు 8 మండలాలలో 50 వేల ఎకరాలకు నీరు పారి శాశ్వతంగా కరువు నిర్మూలనమై పోతుంది. పశువులకు, మనుష్యులకు మంచినీరు, పశుగ్రాసము ఏర్పడి, కరువు కాటకాలు దూరమై పోతాయని తెలిసి ఉండి కూడా ఆమూలాగ్రంగా పరిశీలించి కూడా ఎత్తిపోతల పథకం అనేటప్పటికి ఈ ప్రభుత్వం వారికి తేళ్ళు, పాములు, జెర్రిలు ప్రాకినట్లుగా ఉంది. వారు ఈ ఆలోచనను దూరం చేసుకోవాలి. దీనికి లెక్కచెప్పారు. రు 29 వేలు ఖర్చుపెట్టలేము. అది ఎన్నటికి పూడుతుంది అంటే ఇటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉండవలసింది కాదు. మెట్ట ప్రాంతాల ప్రజలను ఎలా కాపాడాలి. నీరు ఎలా ఇద్దాము ఎలా వారిని ఉద్ధరిద్దాము అనేటటువంటి ఆలోచన కావాలి కాని రు. 29 వేలు ఉంది ఎకరా కాస్ట్ అనేటటువంటి ఆలోచన పెట్టుబడిదారులకు, పైసకు పైస వడ్డీ తీసుకొనే సంపాదనపరులు ఆలోచించ వలసింది కాని ప్రజా ప్రభుత్వాలు ఆలోచించవలసింది కాదు. ప్రజా ప్రభుత్వాలు ఆలోచించ వలసింది కాదు. అక్కడ నాలుగేళ్ల నుండి కరువు ఉంది. మంచినీరు దొరకడం లేదు. 50 వేల ఎకరాలలో పంటలు పండే దానికి రు. 12.50 కోట్లు ఖర్చు పెట్టమంటే ఇలా దాట వేస్తున్నారు. దీనివల్ల ప్రజలు అధోగతిపాలు అవుతున్నారు. ఏదో వర్షం పడింది, కుంటలు, చెరువులు నిండాయి అంటేకాదు. ఆ ప్రాంతములో కరువు లేకుండా చేయాలి. అప్పుడు సస్యశ్యామలం అనే దానికి ఒక నిర్ధారణ ఉంటుంది. కరువు పోవాలంటే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేయాలి. పోలవరం పూర్తిచేయాలి. శ్రీరాంసాగర్ వరద నీటిని ఆపాలి. అదే విధంగా ఇటు జూరాల, భీమా ఇటువంటి పధకాలు, శ్రీశైలం ఎడమ కాలువ ఇవన్నీ చేపట్టి పల్లపు నీటిని మెట్టకు ఎక్కించి ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన నాడే దేశాభ్యున్నతి సరిగ్గా అమలు జరుగుతుందని ఈ సందర్భముగా మీకు గుర్తు చేస్తున్నాము. ఒకొక్క ప్రాజెక్టు మీద ఎంత ఖర్చవు తుందనేటటువంటి లెక్కలు మీకు తెలియనివి కావు. శ్రీరాంసాగర్ ఎత్తిపోతల పథకాలను వరద కాలువను, ఇచ్చంపల్లి ప్రాజెక్టును, తెలుగుగంగ నిర్మాణమును, జూరాల, భీమా పోలవరం, శ్రీశైలం ఎడమ కాలువను చేపటాలి. నాగార్జున సాగర్ క్రింద చౌటూరు కాలువ గురించి ఇప్పుడే రాఘవరెడ్డిగారు చెప్పారు. దానికి ఎన్నో అంకెలు పెట్టడం, పని

సాగించకుండా చేయడం, మెట్ట ప్రాంతాలను సశ్యశ్యామలంగా చేయగలిగిన విషయాన్ని దృష్టిలోకి తీసుకోకుండా కేంద్రందీనికి అడ్డుపడుతుంది. రాష్ట్రం ఏమి చేయాలని చెప్పడం సమజసం కాదు. మంచి పని కొరకు జనాన్ని చైతన్యవంతం చేసి కేంద్రముపై ధ్వజం ఎత్తడానికి ఒక మంచి కార్యక్రమం సాధించడానికి నాయకత్వం ఉంటే 6 కోట్ల ప్రజలు మీకు అనుకూలంగా ఉంటారు. అ భాద్యతను విస్మరించకుండా ఈ కార్యక్రమాలు తప్పనిసరిగా సాధించాలని మనవి చేస్తున్నాను.

ఈ విద్యుశ్ఛక్తి కేటాయింపులు చూస్తే ఈనాటి పరిస్థితి గురించి ఒక మాట చెప్పాలి. ప్రాణవాయువు లాంటిది ఈ విద్యుచ్ఛక్తి. దీనిని ఎలా చూస్తున్నాము అంటే ప్రాణం ఉక్కిరిబిక్కిరి అయిపోతుంది. మొన్నటివరకు చూశాము. రైతాంగము ఎంతో బాధపడింది. వ్యవసాయపు పంటలు దెబ్బతిన్నాయి. పూర్తిగా అయోమయ పరిస్థితి రాష్ట్రములో రావడం అనేది జరిగింది.

అటువంటి దాని కొరకు మనం ఏం చేసాము? గతంలో నేను ఆ ప్రభుత్వాన్ని
మధ్యాహ్నం పొగడడం అని కాదు. దాని పరిస్థితి చూస్తే 25 శాతం పైన డబ్బు కేటాయించింది.
గం.1–20 కనెక్షన్స్ విషయంలోగానీ. డబ్బు కేటాయించే విషయంలోగానీ 15 శాతం మాత్రం కేటాయించింది. ఈ కేటాయింపులతో మనం అనుకొన్న ప్లాన్స్ పూర్తి అవుతాయా ? నాకు తెలిసిన దాని ప్రకారం చూస్తే వరంగల్ 220 కె. వి. లైన్ సబ్‌స్టేషన్‌కు శంకు స్థాపన చేసిన దానికి మనం ఇంకా ప్రారంభదశలోనే ఉన్నాము కాని ఎలాంటి పనీ మొదలు పెట్టలేదు. 132 కె. వి లైన్ హుజూరాబాద్‌లో దానికి ఏమాత్రం చేయడం లేదు. కరీంనగర్‌జిల్లా గ్రిడ్‌లో లేదని కరెంట్ చాలా తక్కువగా ఉంది. మన దగ్గర ఉత్పత్తయ్యే కరెంటు ఇతర రాష్ట్రాలకు పోతోంది. ఇక్కడ మనకు వాడుకునే పరిస్థితి లేకుండా పోతుంది. ఈ రాష్ట్రానికి కావలసిన విద్యుశ్ఛక్తిని వాడుకోవడానికి ఏర్పాట్లు చేయాలి. మనం 7 వ ప్రణాళికలో రు. 1502 కోట్లు కేటాయించుకొన్నాము. ఈ ధరల పెరుగుదలను బట్టి చూస్తే అనుకొన్న గమ్యం ఎలాచేరగలము? ఈ 4సంవత్సరాల ఖర్చు చూపినట్లయితే రు. 960 కోట్లు ఖర్చు చేసుకొనే అవకాశం లేదు. 1985 – 86 లో రు. 161 కోట్లు పెట్టాము 1986 – 87 లో రు. 186 కోట్లు పెట్టాము. 1987–88 లో రు. 184 కోట్లు పెట్టాము. 1988 – 89 లో రు. 215 కోట్లు పెట్టుకొన్నా రానున్న రోజులలో ఖర్చు చేయగలము అనుకొన్నా రు, 960 కోట్లు ఖర్చు ఏట్లా చేయగలము.

ఈ రు. 1502 కోట్లలో రు. 960 కోట్లు ఖర్చుపెట్టడం అంటే 60 శాతం ఖర్చుపెట్టు కొన్నట్లు. 60 శాతం ఖర్చుఅంటే పెరిగిన ధరల ప్రకారం లెక్కచూస్తే 45 శాతం ఉంటుంది. ఒకవేళ నూటికి నూరు శాతం ఖర్చుపెట్టుకోగలిగినా, ఇప్పుడున్న విద్యుచ్ఛక్తిని 10 శాతం పెంచుకొని ఉపయోగించుకుంటే, ఒక లక్షమందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. దేశ సంపదకూడా ఇప్పుడున్న దానికంటే ఇనుమడిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మనం అందించే కార్యక్రమాలమీద, మన సంపదమీద దేశాభివృద్ధి అధారపడి ఉంటుందని మనవి చేస్తున్నాను.

విజయవాడ దర్మల్‌స్టేషన్‌కు 7వ ప్రణాళికలో రు. 269 కోట్లు కేటాయించుకొని ఈ 4 సంవత్సరాలలో రు. 234 కోట్లు మాత్రం ఖర్చు పెట్టుకొన్నాము. 1989 లో రు. 150 కోట్లు ఖర్చు చేస్తాము అనుకొన్నప్పటికీ ఈనాడు పెరుగుతున్న ధరలకు సరిపోయే అవకాశం లేదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద రు. 44 కోట్లు 7 వ ప్రణాళికలో కేటాయించుకొన్నాము. ఈసంవత్సరం రు. 14 కోట్లు కలిపితే రు. 24 కోట్లు ఖర్చు అవుతుంది. ఇంకా రు. 20 కోట్లు ఉంటుంది. ఉన్నప్పటికీకూడా ఈ సంవత్సరం కేటాయించిన రు. 14 కోట్లలోకూడా ముద్దనూరుకు శంకుస్థాపన చేసాము. కానీ డబ్బులు లేవు. ముద్దనూరు ప్రాజెక్టు చేపట్టకపోతే ఎలా? మనం అనుకొన్న దానిని ఎట్లా సాధించుకోగలుగుతాము? ముద్దనూరు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు రు. ఒక కోటి, రు. 50, 60 లక్షలు ఈ ప్రాజెక్టులకు కేటాయిస్తే అభివృద్ధి ఎలా సాధించగలము. కొంచెం, కొంచెం ఎలక్ట్రిసై చేసుకొంటూ తృప్తిపడి. అధిక ప్రాముఖ్యత సాధిస్తారని అనుకుంటే సాధ్యమయ్యే పనికాదు. మాచ్‌ఖండ్. తుంగభద్రా. బలిమెల, శ్రీశైలం, ఏది చూసినా లెక్కలు చెప్పలేము గానీ చాలా కొంచెం కొంచెం రు. కోటి, 50 లక్షలు, 5 వేలు. 4 వేలు ఇలా ఖర్చుచేసి ఒక్కొక్కటికి ఎంగిలిమెతుకులు విదిల్చినట్లు అన్నిటిమీదపెడుతున్నారు. ఏదో చేస్తున్నామని చేసి తృప్తిపడి ప్రజలను మభ్యపెట్టడం సాధ్యంకాదు. ఇలా ప్రజలను మభ్యపెట్టడంవల్ల దేశాభివృద్ధి ఏమాత్రం ముందుకుపోదు. శాశ్వతంగా కరువు నివారించాలంటే రాష్ట్రాన్ని బాగుచేయాలంటే మనవిధానాన్ని మార్చుకొని, ఎక్కువ డబ్బులు కేటాయించి, వాటిని సమంగా అమలుచేసేలా చూడవలసిన అవసరం ఉంది.

ఈమధ్య ఒకవార్త వినిపిస్తున్నది. సింగరేణీ వట్టివాగుక్రింద ఉన్న ప్రాజెక్టును మానివేస్తున్నారని అన్నారు. సింగరేణీ ఒపెన్‌వెల్‌కు దగ్గరగా వస్తున్నది కాబట్టి దీనిని

మానివేయాలని అంటున్నారు. ఒకవేళ మానివేస్తే దానికి ప్రత్యామ్నాయంగా ఏమి కార్యక్రమం చేస్తారు? మానకపోతే మానడం లేదని, ఆ కార్యక్రమం కొనసాగుతుందని ఖచ్చితంగా ఇక్కడ హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. గోదావరి బ్యారేజ్, పోలవరం ప్రాజెక్టు, కృష్ణాడెల్టా, పెన్నానది వీటిమీదకూడా ఒకమాటచెప్పాలి. నాగార్జునసాగర్ మీద ఈరోజు 5.60 శాతం ఖర్చుపెడుతున్నారు. ఐతే దానికి ఉన్నపరిధిలో దానిని బాగు చేయవలసిన అవసరం ఇంతపెద్ద ఎత్తున ఉంటే 5.60 శాతం ఎక్కువ పెట్టినంతమాత్రాన సాధించలేము. నామ మాత్రపు కేటాయింపులు ఎందుకు? రు. 1500 కోట్లు ఖర్చు పెట్ట గలిగి మూడు సంవత్సరాల లోపల ఈ ప్రాజెక్టు అన్నీ పూర్తిచేసుకొనే అవకాశం ఉంటే తప్ప నామ మాత్రం శంకుస్థాపన చేస్తున్నాము, దానితో అన్నీ అయిపోతాయి అన్న విషయాన్ని వదలి, అ జాడ్యాన్ని తొలగించుకుంటే బాగుంటుంది. దేశాభివృద్ధి విద్యుచ్ఛక్తిపైన, ప్రాజెక్టులపైన ఆధారపడి ఉందని. దీక్షతో మమకారంతో కృషి చేయవలసి ఉంటుంది. ఇంకా అవసరం అనుకొంటే, అన్నిపక్షాల వారం వెళ్ళి కేంద్రంతో సంప్రదించి, వారి అనుమతికానీ, డబ్బు విషయంగానీ అడిగి, కేంద్రం సహాయం చేయక పోతే పోరాడి సాధించి అభివృద్ధి సాధించాలని మునుముందుకు సాగిపోవాలని కోరు తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ఇప్పుడే 1–30 గంటలవుతోంది. మరలా సాయంత్రం బిల్స్ తీసుకొంటున్నారు. రేపు మాట్లాడమంటే రేపు మాట్లాడతాము,

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— బిల్స్ ఉన్నాయి. సాయంత్రం మీటింగు ఉంది. ఏదో ఒకటి తేల్చి చెప్పండి.

చైర్మన్:— బిల్స్ తరువాత టైం ఉంటే డిస్కషన్ తీసుకొంటాము సాయంత్రం టైం లేకపోతే రేపు తీసుకొందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— బిల్స్ తరువాత టైం ఉంటే అని చెప్పకండి. డిమాండ్స్ రేపు ఉదయం తీసుకోండి.

శ్రీ కె. బాపిరాజు:— సాయంత్రం కంటిన్యూ చేయండి డిమాండ్స్.

చైర్మెన్:— డిమాండ్స్ విల్ కంటిన్యూ టుమారో.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- బిల్స్‌లో కొన్ని సెలక్టు కమిటీకి వెళ్ళవలసిన పని కనపడుతోంది. కనుక ముందు డిమాండ్స్ కానివ్వండి.

శ్రీ పి. నర్సిరెడ్డి:- బిల్స్ విషయం ఎందుకు? డిమాండ్స్ ఉన్నాయి కదా? వాటిని పూర్తిచేయండి.

చైర్మన్:- బిజినెస్ అడ్వయిజరీ కమిటి డెసిషన్ ప్రకారం పోతున్నాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- డిమాండ్స్ తరువాతే బిల్స్ నడుస్తాయి. లేకపోతే పోస్టుపోన్ అవుతాయి. బిల్స్‌కోసం టైం ఎక్స్‌టెండ్ చేసుకోవచ్చు.

శ్రీ పి. నర్సిరెడ్డి:- బి. ఏ. సి లో డిమాండ్స్ పూర్తి చేయాలనికూడా ఉంది. డిమాండ్సు ప్రక్కకుపెట్టి బిల్స్ తీసుకొవాలనేది బి.ఏ. సి. డెసిషన్‌కాదు. మేము ఎప్పుడూ డెసిషన్ తీసుకోలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- మేజెర్ ఇరిగేషన్. పవర్ సెక్టార్ గురించి మాట్లాడడం మానుకొని. బిల్స్ ఇంట్రడ్యూస్ చేసుకోవాలనే ఆలోచన తమకు రావడం దురదృష్టకరం.

CHAIRMAN:- It is only according to the decision taken by the Business Advisery Committee.

మ॥

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:- మొదట డిమాండ్స్ పూర్తి చేద్దాము. సమయం ఏమాత్రం మిగిలినా. బిల్స్ తీసుకొంటాము. 1-30

శ్రీ పి. నర్సిరెడ్డి:- మీరు డిమాండ్స్ గిలిటెన్ కాకుండా చూడాలి, డిమాండ్స్‌కు పూర్తి అవకాశం ఇవ్వండి. బి. ఏ. సి.లో డిమాండ్స్ ప్రక్కకు పెట్టి బిల్స్ చేయాలనే నిర్ణయం తీసుకోలేదు. టైంఉంటే బిల్స్, లేకపోతేలేదు.

శ్రీ డి. కె. సమరసంహారెడ్డి:- మాట్లాడేవాళ్ల చాలామంది ఉన్నారు కనుక అందరికీ అవకాశం ఇవ్వండి.

CHAIRMAN:- The demands must be completed please,
Now, Iam adjouning the House to meet again at 4-00 p.m., to-day.

(The House then adjourned at 1-31 p.m. Till 4-00 p.m..)

సభ తిరిగి సాయంత్రము 4-00 గం॥ లకు సమావేశమైనది,

( ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## స భా కా ర్య క్ర మ ము

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాక) :- బజార్‌ఘాట్‌లో మూడంతస్తుల బిల్డింగ్ కార్పొరేషన్ వాళ్లు డిమాలిష్ చేయడం లేదు. అక్కడవున్న హరిజన పూర్ ఫ్యామిలీలు చాలా బెంగతో కూర్చున్నారు. మూడవ తారీఖునాడు కంప్లెయింట్ ఇచ్చినాకూడా కార్పొరేషన్ వాళ్లు ఏమి పట్టించుకోవడం లేదు. మూడంతస్థుల బిల్డింగ్‌లు వున్నాయి. వాటి ప్రక్కనే హరిజన ఫ్యామిలీలు పూరి గుడిసెలు వేసుకొని వుంటున్నారు. వారు రోడ్ల మీద వచ్చి వున్నారు. వారికి ఎలాంటి ప్రాణాపాయము కలుగకుండా కాపాడాలని తమ ద్వారా కోరుతున్నాను. వారు ఇచ్చిన పిటిషను తమరికి అందజేస్తున్నాను.

( పిటిషను ఉప సభాపతిగారికి అందజేశారు )

## ప్రభుత్వ బిల్లు :

1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం) (రెండవ సవరణ) బిల్లు ( 1988 సం. పు 16 నెం. ఎల్. ఎ. బిల్లు)

**Sri P. Mahendranath: (Deputising the Chief Minister) : Sir, I beg to move :**

**'That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Second Amendment) Bill, 1988 be taken into consideration.'**

**Mr. Deputy Speaker : Motion moved.**

ప్రభుత్వ బిల్లు:
1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం)
(రెండవ సవరణ) బిల్లు (1988 సం॥పు
16 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ డి. చిన్న మల్లయ్య :- డిమాండ్‌ను కంటిన్యూ చేయాలనుకొన్నాము గదా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- డిమాండ్ కాదండి.

శ్రీ డి. చిన్నమల్లయ్య :- డిమాండ్ అయిపోయిన తరువాత బిల్స్ తీసుకుందా మనుకొన్నాము గదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఈ రోజు సాయంకాలం బిల్స్ తీసుకొందామనుకొన్నాము.

శ్రీ మహమ్మద్ జానీ :- మధ్యలో బిల్స్ తీసుకోవడం సాంప్రదాయం కాదు.

శ్రీ కె. వి. నారాయణరావు :- బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఇవాళ బిల్స్ తీసుకోడానికి అందరు అంగీకరించారు. వారందరికి కాపీలు యిచ్చారు. టేబుల్ మీద కూడా పెట్టడం జరిగింది. అది సాంప్రదాయం కాకపోతే ఎలా అండీ.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- ఈ బిల్లు మీద చర్చ అవసరం లేదా? మాట్లాడడానికి అవకాశం యివ్వండి. చీఫ్ విఫ్‌గారే ఏదయినా నిర్ణయం తీసుకోవాలా? ఇష్టం వచ్చినట్లు పాస్ చేసుకొంటూ పోతారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- బిల్లు మీద చర్చ అవసరం లేకుండా ఏలా ఉంటుంది. మీరు పేర్లు యివ్వండి. చర్చ ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఈ రోజు ఏ విదంగా నాలుగు బిల్లులు తీసుకొంటామని చెప్పారు? నాకు అర్థం కావడంలేదు. ఒక వేళ బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నాలుగు బిల్లులు ఒకటే రోజు తీసుకుంటామని నిర్ణయమై వుంటే నేను ఏమి చెప్పలేను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- నాలుగు బిల్లులు ఒకటే రోజు తీసుకుంటామని చెప్పలేదు. ఇప్పుడు చెప్పింది ఈ అసెంబ్లీ ఆఖరు వరకు 40 బిల్లులు వున్నాయనే విషయం చెప్పినారు.

ప్రభుత్వ బిల్లు:
1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం) (రెండవ సవరణ) బిల్లు (1988 సం॥పు 16 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ పి. మహేంద్రనాధ్ :— బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చేయబడ్డ తీర్మానమేనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— డిమాండ్స్ మీద డిస్కషన్ రేపు కంటిన్యూ చేస్తాము.

శ్రీ మహమ్మద్ జానీ :— నాలుగు, నాలుగు బిల్స్ తీసుకువచ్చే పద్ధతి సాంప్రదాయం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయం అంటున్నారు. ఈ రోజు ప్రొద్దున నర్సిరెడ్డిగారు, విద్యాసాగరరావుగారు, ఇప్పుడు ఇక్కడున్న రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు వీరందరు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నాలుగు బిల్స్ తీసుకోవాలని మేము ఏమి చెప్పలేదని అంటున్నారు. ఈ సారి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏజెండాలో ఏమేమి తీసుకుబోతున్నారో ముందుగా మాకు కూడా చెప్పాలి. వాళ్ల కమిటీ మెంబర్స్‌కు ఇచ్చి ఆ తరువాత సంతకాలు అన్నీ తీసుకొంటూ మమ్మలను ఎందుకుతప్పులు పడతారు? మాకు చెప్పలేదు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నాలుగు బిల్స్ తీసుకొంటామని అనలేదా?

సా॥ 4–10 శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇందులో చాలా క్లియర్‌గా ఉంది. అజెండాలో ఏమేమి తీసుకోవాలో ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— ఒక చిన్న సబ్మిషన్ సర్. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ డెసిషన్ అన్నారు. తీసుకుంటాము అంటే మేము ఏమీ చెప్పలేము. రోజుకు 4 బిల్లులు తీసుకొందామని అనుకొన్నారా?

శ్రీ కె. వి. నారాయణరావు:— బి. ఏ. సి. 29 వ తేదినాడు ఈ 4 బిల్లులు ఖచ్చితంగా తీసుకోవడానికి డెసిషన్ తీసుకొంది. మరుసటి రోజు టేబిల్‌మీదకూడా పెట్టారు.

వాణిజ్య పన్నులశాఖమంత్రి: (శ్రీ కె. కళా వెంకట్రావు):— ఈ నాలుగు బిల్లుల్లో ల్యాండ్ గ్రాబింగ్ యాక్టులో జడ్జీలను మార్చేది ఒక్క చిన్న లైను మాత్రం ఉంది

ప్రభుత్వ బిల్లు:
1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం)
(రెండవ సవరణ) బిల్లు (1988 సం॥పు
16 నెం. ఎల్. ఎ. బిల్లు)

కాబట్టి అది ఒక బిల్లు క్రింద తీసుకోవలసిన అవసరం లేదు. దీనిలో చాలా ఎమెండు మెంట్సు, సెక్షన్స్ లేవు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:_ మంత్రిగారు అనుకొన్నంత సులభమయినదికాదు, బిల్స్ పాస్ చేసుకోవడం. మెజారిటీ ఉంది పాస్‌చేసుకొంటాయంటే అది వేరు. ఆర్డినెన్సు ఇస్యూ చేసుకొన్నారు, దానిలో ఎలాంటి తొంపరా లేకున్నా, ఎలాంటి తొందర లేనప్పుడు, బి. ఏ. సి లో లీడర్స్ అంతా ఒప్పుకొన్నారన్నారు. కాదనడం లేదు. లీడర్స్ డెసిషన్‌కు బైండ్డ్అయి ఉంటాము. రాఘవరెడ్డిగారు ఒకేరోజు 4 బిల్లులు తీసుకోవడానికి ఎన్నడూ ఒప్పుకోలేదు అంటున్నారు.

శ్రీ కె. వి. నారాయణరావు:_ లీడర్సు ఒప్పుకొన్న దానిని టేబిల్‌మీద మరుసటి రోజే పెట్టారు.

శ్రీ మహమ్మద్‌జానీ:_ అధ్యక్షా, రేపు ఇంకొక డిమాండు తీసుకు వస్తారు. అర్ధ రాత్రి వరకూ కూర్చొనయినా సరే ఏరోజు డిమాండ్సు ఆరోజు పూర్తి చేసుకోవాలన్నారు. రెండవరోజుకు పోస్ట్ చేయడానికి వీలులేదన్నారు. ఇవ్వాళ ఇరిగేషన్ పూర్తి కావాలి. డిస్కషన్ జరగకుండా జాప్యం చేయడం మంచిది కాదు. రేపుఇంకొకటి తీసుకొంటారు.

శ్రీ కె. వి. నారాయణరావు:_ చిన్నవిగానీ, పెద్దవిగానే మొత్తం 40 బిల్లులున్నాయి.

శ్రీ మహమ్మద్ జానీ:_ ఏ ప్రొసీజర్ మీరు ఎడాప్ట్ చేస్తున్నారు? డిమాండ్స్ గిలిటెన్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:_ గిలిటెన్ చేయాలనే ఉద్దేశం ఉంటే ఒకరోజే మూడు డిమాండ్స్ ఎందుకు పాస్ చేస్తాము?

శ్రీ మహమ్మద్ జానీ:_ ఇటువంటి డిమాండ్స్ డిస్కషన్ జరుగుతున్నప్పుడు 4, 5 బిల్స్ పెట్టడం అనే అచారం మంచిది కాదు. ఆ సంప్రదాయం మంచిది కాదు. డిమాండ్స్ మీద డిస్కషన్ అయిన తరువాత బిల్స్ తీసుకోమని ప్రభుత్వానికి అడ్వైజ్ చేయండి.

ప్రభుత్వ బిల్లులు:
1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం) (రెండవ సవరణ) బిల్లు (1988 సం॥పు 16 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ కె. వి. నారాయణరావు:— స్పీకర్ సర్. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అందరూ ఒప్పుకొన్నారు. ఆ ఒప్పుకొన్న దానిని టేబిల్‌మీద పెట్టడం జరిగింది. 30 వ తేదీన టేబిల్‌మీద ఉంచడం జరిగింది. అవి కూడా చిన్న చిన్నవే. ఆ 4 బిల్లులు అయిపోయాక డిమాండ్స్ తీసుకోవచ్చు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— బిల్స్ 4 తీసుకోవాలనుకొన్నారు.

SRI D. SRIPADA RAO:- ( Manthani ) You take the Bills. They don't mind.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— మీరు బిల్స్ స్టార్ట్ చేయబోతున్నారు. ఈవినింగ్ సిటింగ్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? మహేంద్రనాథ్‌గారు ఎన్ని బిల్స్‌అయితే అన్నే చేద్దాము అంటున్నారు. మీరేమో అన్నీ కంప్లీట్ చేయాలని అంటున్నారు. అర్థరాత్రి వరకూ కూర్చోబెడతారా? ఒక టైం ఫిక్స్ చేస్తున్నారా? ఎందుకంటే ఈరోజు హైదరాబాదు సిటీలో బోనాల జాతర ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— 7 లోపల పూర్తిచేద్దాము.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, ఇరిగేషన్, పవర్ అధికారులు వారి డిమాండ్స్ ఉన్నాయనుకొని వచ్చి వున్నారు. డిమాండ్స్ లేవు కనుక వారిని వెళ్ళిపోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఆ సంగతివారు చూసుకొంటారులెండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— అధ్యక్షా, ఈ సవరణద్వారా యాక్ట్‌లోని సెక్షన్ 7 సబ్ సెక్షన్ 3 ని అనుసరించి "జిల్లా జడ్జీలుగా పనిచేయుచున్న వారిని" అన్న పదజాలానికి బదులు, "జిల్లా జడ్జీలుగా పనిచేయుచున్న వారిని లేదా జిల్లా జడ్జీలుగా పనిచేసిన వారిని" అన్న పద జాలాన్ని, దానికి బదులు చేర్చడానికి ఈ సవరణ తీసుకురావడం జరిగింది. ఈ సవరణ అప్పుడే ఆర్డినెన్సు ద్వారా అమలులోకి వచ్చింది. ఆ ఆర్డినెన్సు స్థానంలో ఈ సవరణ ప్రవేశపెట్టడం జరిగింది. చాలా చిన్న సవరణ. ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను.

1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ( నిషేధం)
(రెండవ సవరణ) బిల్లు (1988 సంగపు
16 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈ సవరణ ఏదయితే ఆర్థిక శాఖామాత్యులవారు, ముఖ్యమంత్రి గారి తరపున ప్రవేశ పెట్టారో, వారు చెప్పినంత సింపుల్ సవరణ కాదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పని చేస్తున్నవారిని బదులు రిటైర్ అయిన వారిని తీసుకోవాలని సవరణ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— మనం అంతా చర్చ చేసి యాక్టును సభలో పాస్ చేసుకొన్నాము. ఇంతమంది సభ్యుల కలెక్టివ్ విజ్‌డమ్‌ను కాదని యాక్టును బై వే ఆఫ్ యాన్ ఆర్డినెన్సు ఎమెండ్ చేసి, ఆ ఎమెండుమెంటు ప్రకారం ఆల్‌రెడీ వర్కు చేస్తున్నారు కాబట్టి ఈ ఎమెండుమెంటును ఒప్పుకోండి అనడం అంటే...........

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వర్కు చేస్తున్నారని అనలేదు. పని చేస్తున్న వారిని అని ఉంది, దానికి బదులు పని చేసిన వారిని కూడా చేర్చాలని సవరణ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— నేను కూడా చదివాను. మంత్రిగారు చాలా చిన్న సవరణ. ఇది ఏకగ్రీవంగా ఒప్పుకోండి అన్న మాటలో నిబిడీకృతమైన పదం ఏమంటే ఇంతకు ముందు మనవి చేసాను. ఈ చట్టాన్ని ఇదే సభలో మనం అందరమూ కలసి కలక్టివ్ విజ్‌డమ్ క్రింద ఒక చర్చ చేసాము, ఎవరుంటే బాగుంటుంది అని. ఈ యొక్క సెక్షన్ 7 (3) క్రింద స్పెషల్‌కోర్టు కాన్‌స్టిట్యూషన్‌లో ఏదయితే ఉన్నదో స్పెషల్‌కోర్టు సభ్యులుగా ఎవరుంటే బాగుంటుంది అన్నప్పుడు అనాడే సభ్యులు, పెద్దవాళ్లు, ఎంతోమంది విజ్ఞులు. తెలిసిన వాళ్లు అందరూ చర్చ చేసిన తరువాత

this Section has been framed. Secti on 7 (3) reads like this : "The Chairman shall be a person who is or has been a judge of the High Court". That means, a sitting judge of the High Court or a person who has functioned already as a judge of the High Court. "........or a District judge ....," that means a sitting Judge of the District Court....

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అది ఇది వరకే సవరించబడినది.

శ్రీ డి.కె సమరసింహారెడ్డి :— దీనికి కూడా ఒక సవరణ తెచ్చారు. తెచ్చిన దానికి మళ్లీ ఈ సవరణ చేస్తున్నాము. సిట్టింగ్ హైకోర్టు జడ్జీ గానీ, ఫార్మర్ హైకోర్టు జడ్జీ గానీ అవసరం లేదు. ఓన్లీ సిటింగ్ డిస్ట్రిక్ట్ జడ్జీ ఉంటే సరిపోతుందనే విధంగా ఆర్డినెన్సు ద్వారా సవరణ తెచ్చారు.

Now, vide clause 2 of this bill, they would like to substitute " who are or have been District judges " for the words " who are District judges " in Section 7 (3) of the Act. This is a two-fold amendment. One is the amendment of Section 7 (3) and the other is amendment of the Schedule.

సా॥
గం 4-20 (a) under the heading " The Statement of objects and Reasons to the Andhra Pradish Land Grabbing (prohibition) Amendment Bill 1987 " for the words, " serving or retired judge of a High court, District judge " the words serving or retired judge of a High Court serving or retired District judges " shall be substituted.

అధ్యక్షా, నేను తమ ద్వారా మనవి చేసేది ఏమంటే

a retired judge cannot be treated on par with a sitting judge of a High Court or on par with the retired judge of the Supreme court.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే జడ్జి గారు చైర్మెన్‌గా వుంటారు. అంతే కాకుండా నలుగురు సభ్యులు వుంటారు. ఇద్దరు జ్యూడిషియల్ మెంబర్స్, ఇద్దరు రెవిన్యూ మెంబర్స్. ఇప్పుడున్న ప్రకారం జిల్లా జడ్జి అయిన వారు మాత్రమే వుండడానికి వీలు వుంది. రిటైర్ అయినవారు వుండడానికి వీలు లేని పరిస్థితి వుంది. దానిని వారించడానినికే ఈ సవరణ తీసుకురావడం జరిగింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, హైకోర్టు జడ్జి అలాగే వుంటారని చెబుతున్నారు. ఆయన అధ్యక్షులుగా వుంటారు. సర్వీస్‌లో వున్న జడ్జికి బదులు రిటైర్ జడ్జిని పెడతాము అనడంలో.........

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, వారికి లేదని లేదు. సర్వింగ్ జడ్జి, లేక యిది వరకు సర్వీస్ చేసిన వారిని కూడా వేయవచ్చు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, చాలా జిల్లా కోర్టులలో డిస్ట్రిక్ట్ జడ్జెస్ మాత్రమే కాకుండా అడిషనల్ డిస్ట్రిక్ జడ్జెస్ కూడా వున్న విషయం అందరికి తెలుసు. అక్కడ కూర్చున్న న్యాయశాఖ మంత్రికి కూడా తెలుసు. డిస్ట్రిక్ జడ్జ్, అడిషినల్ డిస్ట్రిక్ జడ్జెస్‌కు చాలా జిల్లాలలో పని లేని మాట వాస్తవం అటువంటి పరిస్థితులలో వున్న వారి సర్వీసెస్‌ను యుటిలైజ్ చేసుకొని స్టేట్ ఎక్స్‌చెకర్‌కు భారం కాకుండా చూడ

వలసిందిగా కోరుతున్నాను. రిటైర్డ్‌జడ్జెస్‌ను రీఎంప్లాయ్ చేసి వారికి ఈ విధంగా అవకాశం కల్పిస్తామనే పద్ధతి అవలంబించడం మంచిది కాదు. ఈ యొక్క ఎమెండ్‌మెంట్ అవసరం లేకుండా

within the available Act itself sitting District Judge or Additional District Judge services can be utilised.

కాబట్టి యిది అనవసరమైన ఎమెండ్‌మెంట్ అని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ఆర్థికమంత్రి, న్యాయశాఖ మంత్రి, యిద్దరూ కూర్చొని ఆలోచించండి. అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జెస్ వున్నారు.

you may make him person-designate. you can consider this purpose.

ఆ విధంగా కన్సిడర్ చేస్తే బాగుండేది. దీని వల్ల స్టేట్ ఎక్స్‌చెకర్‌కు ఫైనాన్షియల్ బర్డెన్ కూడా వుండదు. అడిషనల్‌గా మీరు రిటైర్డ్ పీపుల్‌ను తెచ్చిపెట్టాలంటే ఫైనాన్షియల్ యింప్లికేషన్సు వస్తాయి. చాలినంత మంది జిల్లా జడ్జీలు, అడిషనల్ డిస్ట్రిక్ జడ్జెస్ వున్నప్పుడు, వారి సర్వీసెస్‌ను యుటిలైజ్ చేసుకోవచ్చును. రిటైర్ జడ్జెస్‌ను తీసుకుంటే,

You should have submitted what are the financial implications over appointment of such Judges. Under Rule 93 of the Act the financial Memorandum also should have been submitted. I have an objection on that score in this Bill. He will have to be paid a salary.

మీరు చూడండి అధ్యక్షా. సిట్టింగ్ జడ్జెస్ యొక్క సర్వీసెస్‌ను యుటిలైజ్ చేస్తే ప్రభుత్వానికి ఖర్చు వుండదు. రిటైర్డ్ జడ్జెస్ స్పెషల్ కోర్టులలో పని చేయాలంటే వారికి శాలరీ పే చేయాలి.

That has got its own financial implications i.e. Financial Memorandum under the rules. That has not been submittsed in it

కాబట్టి అధ్యక్షా, మంత్రిగారు ఈ విషయాన్ని గురించి జాగ్రత్తగా ఆలోచించి ఫైనాన్షియల్ మెమోరాండం సబ్‌మిట్ చేయవలసిన అవసరం లేదని ఏ విధంగా చెబుతారు? స్పెసిఫై చేయండి.

Will the retired people advance your cause? Sitting Judges are available in each districts.

ఒక్కొక్క జిల్లాలో నలుగురు అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జెస్ వున్నారు. వారి సర్వీసెస్‌ను యుటిలైజ్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాధ్ : అధ్యక్షా, రిటైర్ అయిన వారిని గాని, జడ్జీలుగా పని చేస్తున్న వారిని గాని తీసుకోవచ్చుననేది సవరణ.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, బిల్లు మీద ఏ సభ్యుడు మాట్లాడినా వెంటనే మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. అపోజిషన్ తరపున అందరూ మాట్లాడిన తరువాత సమాధానం యిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- అందరూ మాట్లాడిన తరువాతనే సమాధానం వస్తుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ఈబిల్లు విషయంలో, రిటైర్డ్ జడ్జిని పెడితే ఫైనాన్షియల్ యింప్లికేషన్ వుంటుందనేది వాస్తవం. అది చూపించ లేదనేదికూడా వాస్తవం. మరో విషయం, ఈయొక్క సర్వీస్‌లో వున్న జడ్జి కంటే రిటైర్డ్ జడ్జి మెరుగని ప్రభుత్వం ఎందుకు భావించిందో అర్థం కావడం లేదు. ఒక్కొక్క జిల్లాలో, ముగ్గురు, నలుగురు అడిషనల్ జడ్జెస్ వున్నారు. కనుక గొడవ అవసరం లేదు. రిటైర్డ్ జడ్జెస్ కావాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? మంత్రిగారు వివరించాలి. డిస్ట్రిక్ట్ జడ్జి కాకపోతే, అడిషనల్ జడ్జి అని పెట్టుకుంటే సరిపోయేది.

శ్రీ పి. మహేంద్రనాధ్: ఇప్పటి వరకు ఈ విషయం చర్చించబడింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: ఎప్పుడు చర్చించబడింది?

శ్రీ పి. మహేంద్రనాధ్ :- అధ్యక్షా, ఈ విషయం యింత వరకు సవరణ సందర్భంగా చర్చించాము. హైకోర్టు యొక్క రిటైర్డ్ జడ్జిని వేయవచ్చు. రెవిన్యూ మెంబర్స్‌ను రిటైర్డ్ వారిని వేయవచ్చు. జ్యూడిషియల్ మెంబర్స్‌ను రిటైర్డ్ వారిని వేయడానికి వీలు లేదు కనుక, ఈ సవరణను తీసురావలసి వచ్చింది రిటైర్డ్ జడ్జెస్‌ను వేసే విషయం ఏదయితే వుందో, అది యిది వరకే చర్చించబడి అంగీకరించబడింది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- అంగీకరించిన విషయానికి చర్చలు ఎందుకు?

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, ఇందులో ప్రొసీజర్‌కు సంబంధించిన ఒక ఫండమెంటల్ క్వశ్చన్ వుంది. రిటైర్డ్ జడ్జిని అపాయింట్ చేసినప్పుడు ఆయనకు

కావలసిన శాలరీ, టి. ఎ. డి. ఎ., ఇవన్నీ, అయనకు కావలసిన సౌకర్యాలు యివ్వవలసి వుంటుంది అందువల్ల ప్రభుత్వ ఎక్స్‌చెకర్ మీద అదనపు బర్డెన్ పడుతుంది. ఏ బిల్లు అయినా తెచ్చినప్పుడు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ అందులో వున్నట్లయితే, ఆ బిల్లులో ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ ఒకటి యిన్‌క్లూడ్ చేసి, ఎన్‌క్లోజ్ చేసి పంపించడం అనే సాంప్రదాయం మనం అసంబ్లీ పెట్టుకున్నప్పటి నుండి వుంది. ఇంత ఖర్చు ప్రభుత్వం మీద అదనంగా పడుతుందని తెలుపవలసి వుంటుంది. ఆ విధంగా లేకుండా, ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా,

Rule 93 is very clear. It requires the House should be informed by way of an Financial Memorandum on the Bill about the recurring and non-recurring expenditure involved in the case of a Judge. A Bill or amendment proposing to take into service of a retired District Judge involves financial implications on the State Exchequer. How much it involves the State Exchequer? Under Rule93 it is mandatory to put forward a Financial Memorandum. This has not been done in this amendment, It is a legal objection. Kindly consider it.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, ఏదయినా ఒక చట్టం చేసిన తరువాత, ఆ చట్టాన్ని అమలు జరుపుతూ వుంటే, అందులో సమస్యలు ఎదురవుతే, వాటిని పరిష్కరించుకోవడానికి చట్టాలను సవరించుకోకూడదని కాదు. 1982 లో పాసయిన చట్టం యిది. అప్పటి నుండి యిప్పటివరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులను విచారించడానికి ఎన్ని ట్రిబ్యునల్స్ పెట్టారు? ఆ ట్రిబ్యునల్స్‌లో ఎంతమంది జడ్జిస్‌ను వేశారు? ఎన్ని కేసులు పరిష్కారం అయినాయి? అదంతా ఏమి లేకుండా, దేనికోసమండి ఈ సవరణ? చట్టాలను అమలు జరుపుతూ వుంటే, సిట్టింగ్ జడ్జెస్ చాలడం లేదు, భారం పెరిగి పోయింది కనుక, ల్యాండ్ గ్రాబింగ్ కేస్‌లు లక్షలాది పెరిగి పోయాయి కనుక వాటిని పరిష్కరించడానికి, తాత్కాలిక పద్ధతిగా మేము రిటైర్డ్ జడ్జెస్‌ను కూడ పెడుతున్నాము అని మీరు మమ్మల్ని కన్విన్స్ చేయగలిగితే అందులో అంగీకరించడానికి మాకు అభ్యంతరం లేదు. అది లేకుండా, మీరు ఈ విధంగా సవరణ తేవడం అనేది సరి అయిన ఆలోచ కాదు. రెండవది, తప్పకుండా దీని వెనుకాల ఏవయినా ప్రయోజనాలు వుంటాయని అనుమానించడానికి సంపూర్ణమైన ఆస్కారం వుంది.

సా॥
గం.4-30 సిటింగు జడ్జి అనేటప్పటికి సహజంగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌యొక్క ఆమోదంతోనో వారి సూచన ప్రకారముతోనో తీసుకోవలసివస్తుంది. అది కాకుండా రిటైర్డు జడ్జీలు అంటే మీ ఇష్టం వచ్చిన వారిని మీరు పెట్టుకొనడానికి అవకాశం ఉంటుంది. ఏమైనా కాని కేసుల విషయంలో పక్షపాతం జరుగుతుంది. అన్యాయం జరుగుతుంది అనుకొనడానికి ప్రతి పూర్తి ఆధారాలు ఉన్నాయి. మీరు పని చేయకుండా, సాధకబాధకాలు ఏమిటో చూడకుండా, ఎన్ని కేసులు ఉన్నాయి. ఎంత పని భారం ఉందో చూడకుండా ఇటువంటి సవరణ తీసుకొని రావడం అక్రమం. గౌరవ సభ్యులు శ్రీ నమరసింహారెడ్డిగారు ఎత్తి చూపించినట్లుగా ఏదో ఒక కొత్తపనిని చేపట్టినప్పుడు దానికి కొద్దోగొప్పో ఖర్చు ఉంటుంది. ఆ ఖర్చు ఎంతో చూపించవలసిన అవసరం ఉంది దానికి పైనాన్షియల్ మెమోరాండం తప్పకుండా ఉంటుంది. ఇదివరకు ఆ సభసాంప్రదాయం ఉంది. అది టెక్నికల్ కారణం అయినప్పటికి పైనాన్షియల్ మెమోరాండం లేకపోతె ఆ రోజున ప్రవేశపెట్టిన వాటిని వాపస్ తీసుకొని నెక్స్టు డే పైనాన్షియల్ మెమొరాండంతో కలిసి పెట్టిన ఉదంతాలు ఉన్నాయి. ఈ రెండు కారణాలవల్ల ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య :- అధ్యక్షా, వాస్తవంగా ఈ బిల్లును ఇంప్లిమెంటుచేసేప్పుడు ఏమైనా అవాంతరాలు ఏర్పడితే, ఇంప్లిమెంటేషనులో ఏమైనా వైఫల్యాలువస్తే దానికోసం సవరించుకోవాలని భావన వస్తే సవరించుకోవచ్చు. అటువంటప్పుడు సవరించుకోవడంలో అర్థం ఉంటుంది. ముందు ఒకటి జారీ చేయడం, దాని వెనకాల ఇంకొకటి జారీ చేయడం, దానికి దీనికి పొంతన లేకుండా పోయే విధంగా చేయడం జరుగుతున్నది. ఇప్పుడు ఈ సవరణ తీసుకొనిరావడం అవసరం. ఇది ఖర్చుతో కూడిన పని. ప్రస్తుతం ఉన్నటువంటి జడ్జిలు సక్రమంగా పని చేయలేకపోతే ఇది తీసుకొని వస్తున్నారని కాదు. మొన్న పెట్టి ఈ వేళ దానిని మార్చడం బాగుండలేదు. కొన్ని కేసులు తమకు అనుకూలంగా చేసుకొనడానికి ఆస్కారం ఉండేవిధంగా, తమ వారిని నియమించుకొవడానికి చేస్తున్నది కాని ప్రజలకు అసౌకర్యం ఏర్పడితే తీసుకొని వస్తున్నది కాదు. అందువల్ల ఈ బిల్లును వాపస్ తీసుకొనడం ధర్మం, న్యాయం అని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- అధ్యక్షా, భూ దురాక్రమణకు సంబంధించిన దానిలో తీసుకొని వచ్చిన బిల్లుకు మా పార్టీ వ్యతిరేకం కాదు. కాని ఇప్పుడు సిటింగు జడ్జీలకు బదులు రిటైర్ అయిన జడ్జీలను తీసుకొని వస్తున్నామనే సవరణ తీసుకొని వస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. ఇంతకుముందు జరిగిన సెషనులో ఈ బిల్లును మనం పాస్ చేసు

కోవడం జరిగింది. స్పెషల్ కోర్టు అని మనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది దానిలో, అవి ఎలాగ పని చేస్తున్నాయో మనకు చెప్పలేదు. వీటికి అయ్యే ఫైనాన్షియల్ కమిటి మెంటు గురించి తెలియజేయలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పని చేస్తామని రిటైర్డ్ జడ్జీలు ఏమైనా హామీ ఇచ్చారా? ఎందుకు ఇలాగ ఆలోచిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబించడం లేదని అంటే సరి పోతుందా? ఇప్పుడు ఈ అమెండుమెంటు తీసుకొని రావడంలో ప్రభుత్వానికి దురుద్దేశం ఉన్నట్లు కనిపిస్తున్నది. భూబకాసురుల భరతం పడతామని ప్రభుత్వం ఒకప్రక్కన చెబుతున్నది. కాని మీరు ఈ సవరణ తీసుకొనిరావడంతో దానిని ఎలగ నమ్మగలము? భూఅక్రమణదారులను పట్టుకోలేక పోయారు. కేసులు పెట్టలేక పోయారు, అది చర్చకు రాకుండా పోయింది. మేము మొత్తుకొంటూ ఉంటే గత 3 1/2 సంవత్సరాలనుంచి ఒక్క కేసు కూడ తేటతెల్లంగా చెప్పలేకపోతున్నారు. ఇప్పుడు జిల్లాలలో స్పెషల్ జడ్జిలు ఉన్నారు, అడిషనల్ జడ్జీలు ఉన్నారు, సబ్ జడ్జీలు ఉన్నారు. అందువల్ల సర్వీ సులో ఉన్నవారిని పెట్టుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అందువల్ల ఇప్పుడు పెట్టినటువంటి అమెండుమెంటును మంత్రిగారు వాపస్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :— అధ్యక్షా, స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో ఎక్స్‌పీరియన్సుడు పర్సన్సును వేయడానికి దీనిని తీసుకొని వచ్చామని చెప్పారు. రిటైర్ అయినవారికి ఎక్స్‌పీరియన్సు ఉన్నట్లా? సిటింగు జడ్జీలకు ఎక్స్‌పీరియన్సు ఉండదన్న మాట. రిటైర్ అయినవారు అని పెట్టడంవల్ల ప్రభుత్వంయొక్క ఉద్దేశాన్ని శంకింపవల సిన అవసరం ఉంది. సర్వింగు డిస్ట్రిక్టు జడ్జెస్ అని పెట్టి బిల్లు పాస్ చేసుకుంటే బాగుం టుంది. దానికి అభ్యంతరం ఏమీ లేదు. ఎక్స్‌పీరియన్సుడు పర్సన్సు అని రిటైర్ అయి నవారిని ఏక్కడో మన వాళ్లను వేసుకొనడానికి వీలుంటుందనే ఉద్దేశంతో తీసుకొని వస్తున్నటువంటి సవరణ ఇది. అందువల్ల రిటైర్డ్ డిస్ట్రిక్టు జడ్జెస్ అనే పదం తీసివేస్తే దానికి అభ్యంతరం ఏమీ లేదు. అందువల్ల ఈ బిల్లును వాపస్ తీసుకోవాలని కోరు తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, పెద్దలు చెప్పినట్లు 1982 లో పాస్ అయిన ఈ బిల్లును ఒక్కసారి కూడా ఇంప్లిమెంటు చేయడం జరగలేదు. ఒక్క లాండు గ్రాబ ర్‌ను కూడా ప్రాసిక్యూట్ చేయలేదు. ఒక్క ఎకరం భూమి కూడా స్వాధీనం చేసుకో లేదు. ఇప్పుడు దానికి మళ్లీ అమెండుమెంటు తీసుకొని వచ్చారు. "సర్వీసులో ఉన్న లేదా పదవి విరమణ చేసిన ఉన్నత న్యాయస్థానకు న్యాయాధీశుడు. జిల్లాన్యాయాధీశులు" అను పదములకు బదులుగా "సర్వీసులో ఉన్న లేదా పదవీవిరమణ చేసిన ఉన్నతన్యాయస్థానపు

న్యాయాధీశుడు. సర్వీసులో ఉన్న లేదా పదవి విరమణ చేసిన జిల్లా న్యాయాధీశులు" అను పదములను ఉంచవలెను అని అన్నారు. అంటే ఈ సవరణద్వారా ప్రభుత్వానికి స్వంత మనుసులు లేక రాచబంధువులు ఉంటే వారికి ఈ ఉద్యోగం ఇవ్వడానికి వీలుపడు తుందనే అనుమానం వుంది. అందుకే ఈ అమెండుమెంటు తీసుకొని రావడం జరుగు తున్నది తప్ప భూఆక్రమణ చేసిన వారిని పట్టుకొనడానికి మాత్రం కాదని మనవిచేస్తు న్నాను. కనుక ఈ బిల్లును విత్ డ్రా చేసుకోండి. ఈ అమెండుమెంటుద్వారా దురా క్రమణ కాబడిన లక్షలాది ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిగా చెలామణి చేసెట్లు లేదని అందరికి తెలుస్తున్నది. అందువల్ల మీ ఉద్దేశంలో దురుద్దేశం ఉంది. మీ స్వంత మనుషులను ఇందులో నియమించుకొనడానికి, రాచబంధు వులను నియమించుకొనడానికి తప్ప ఇంకొకటి కాదని మనవిచేస్తూ ఈ సవరణను విత్ డ్రా చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్ నగర్) :— అధ్యక్షా, ఇప్పుడు అమెండు మెంటు ఏదైతే ఉందో దానిని సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఇంతకముందు మాట్లాడిన అపోజిషను మెంబర్సు అందరూ రిటైర్డు జడ్జిలను పెట్టడంలో ప్రభుత్వానికి ఏదో దురు ద్దేశంఉందని అన్నారు. రిటైర్డు జడ్జి అయినంతమాత్రన ఒకవ్యక్తియొక్క క్యారక్టరును శంకింపవలసిన అవసరం లేదని అనుకొంటున్నాను. పనిచేసే వాడు పనికి వస్తాడు కాని రిటైర్ అయితే ఆయన పెద్దవాడు. సరిగాపని చేయడు అనుకోవడంలో భావ్యంకాదు. హైకోర్టులో కొత్త బెంచెస్ కావాలని అనుకొంటున్నాము, జిల్లా స్థాయిలో అడిషనల్ కోర్టులు 2, 3 పెట్టినా సరిపోవడం లేదు. ఎన్నో కేసులు ఉండడంవల్ల ఆ డిస్ట్రిక్టు జడ్జిలు కొత్త కేసులు చేయడానికి సమయం సరిపోవడం లేదు. ఏ ఉద్దేశంతో బిల్లు తెచ్చిన తొందరగా ప్రజలకు న్యాయం జరగాలనే మన కోరిక. ఎన్నో సంవత్సరములనుంచి కేసులు పెట్టుకుంటూపోతే బిల్లు ఉద్దేశం నెరవేరదు.

రిటైరు అయినా, పదవిలో ఉన్నా ఎవరికైనా యివ్వవచ్చునని మాట ఉంది. దాని విషయంలో శంకింపవలసిన పని లేదు. ప్రభుత్వము తీసుకుని వస్తున్నటువంటి ఎమెండు మెంటు వలన మంచే జరుగుతుంది. సమయానికి ఎవరు ఉంటారో వారిని తీసుకోవచ్చును ఈ బిల్లును అందరూ సమర్థించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, గవర్నమెంటు భూములను ఆక్రమించే వారి గురించి యిదివరలో చట్టాలు తీసుకొని వచ్చారు యిదివరలో లాండు ఎంక్రోచ్ మెంటు

వక్తు కూడా ఉన్నది. అవసరమైన సవరణలతో ఎనాక్ట్‌మెంట్‌కు పవర్సు యిచ్చినారు. లాండు గ్రాబర్సు ఒక పవర్‌ఫుల్ సర్కిల్‌గా ఫార్మ్ అయినారు. మీరు ఈ సవరణ కావాలని తీసుకుని వచ్చారు. మంచిదే.

The enactment must not only be fair but it must appear to be fair.

The motives of the Government are obviously doubtful and the very object stated by the Government itself shows that there is any amount of doubt thrown on account of this amendment.

I will bring to the notice of the Hon'ble Minister through you sir that in the aims and objects it is stated that in order to have a wider choice and in order to secure services-what are the wider choices? It means, it is according to the wishes of the Government- a person who is amenable to the Government. who will act according to the wishes of the Government-that appears to be the object and aim of the Government.

It has been categorically stated-it gives that meaning and it throws any amount of doubt on the integrity and honesty of the Government in bringing this Bill.

The other thing which has been driven by Mr. Sripada Rao also is that experienced people-it looks as though the sitting judges are not experienced and the existing judges are not competent to deal with these matters. It is an absurd thing Sir. In all fairness, the Government should withdraw it and should not exhibit its evil and selfish motives by bringing this Amendment.

Further, as has been correctly argued by Sri Samarasimha Reddy, the absence of financial statement is a stumbling block to this Bill. Therefore, technically as well as morally the Government is bound to withdraw this Bill.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, అసెంబ్లిలో మంత్రిగారు మన ముందు ఆంధ్ర ప్రదేశ్ ఆభూక్రమణ నిషేధం (సవరణ) చట్టము తీసుకొని వచ్చారు. కాని దీని కన్నా పూర్వమే చట్టము పాసు అయినది. మరల యిప్పుడు ఎమెండుమెంటు తీసుకుని వస్తున్నారు. కాని దీనికి ఫైనాన్షియల్ మెమోరాండం యివ్వడం లేదు. కాబట్టి ఈ సవరణ చట్ట విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం కూడా. అది లేకుండా బిల్లు పాసు అయినా

కూడా రూల్సు పాసు అయినా కూడా చెల్లనేరవు. ఫైనాన్షియల్ మెమోరాండం ఉండవలసిందే. ఎంత ఖర్చు పెడుతున్నారో తెలియపరచాలి. బడ్జెట్‌లో దీనికి కేటాయించవలసి ఉంటుంది. రాజ్యాంగ విరుద్ధముగా ఉన్నది కాబట్టి దీని పరిణామాలు వేరే విధంగా వస్తాయనే విషయాన్ని గుర్తించుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ భూములు 99 సంవత్సరాలకు కౌలుకు యిచ్చారు. గత ప్రభుత్వము వీరికి కౌలుకు యిచ్చినది. ఈ భూములలో వారు అధునాతనమైన భవనాలు కట్టిపేసారు. ఎవరు కౌలుకు యిచ్చారు? అప్పుడు ఆ ప్రభుత్వము యిచ్చినది. ఈ ప్రభుత్వము వచ్చినది కనుక వారిని భూ ఆక్రమణ చట్టము క్రిందకు తీసుకొని వచ్చి వారి దగ్గర నష్టపరిహారం వసూలు చేసే ప్రయత్నం చేస్తారా? మీరు తెస్తున్నటువంటి సవరణలో భూమి విలువ రాబట్టేందుకు ఈ చట్టంలో ప్రొవిజను లేదు. పట్టణాలలో భూఆక్రమణదారులు ప్రభుత్వ భూములు యిప్పటికే ఆక్రమణ చేసి ఉన్నారు. పేర్లు చెప్పమంటే ఒకగంట పడుతుంది. పోయిన అసెంబ్లి సమావేశములో నేను ఈ విషయము చెప్పాను. హైదరాబాదు సిటిలోను, యితర పట్టణాలలోను ఆధునికమైన భవనాలు ప్రభుత్వ భూములలో కట్టారు. మీరు తిరిగి భూములు ఎట్లాగు తీసుకోలేరు, అట్లాగే భవనాలు తీసుకోలేరు. మంత్రిగారు ప్రొద్దునే చెప్పారు. మునిసిపల్ భూములు, ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నవి, వివరాలు కావాలంటే భోగట్టా సేకరిస్తున్నామని అన్నారు. గత 36 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చారు. మీరు భోగట్టా సేకరణ చేయాలన్నా యింకొక పది సంవత్సరాలు పడుతుంది. అప్పటి దాకా ఉంటుందో లేదో ఈ ప్రభుత్వము. ప్రభుత్వ భూములు వివరాలు సేకరించే యంత్రాంగం లేదు. ప్రయివేటు భూములను జమీందార్లు, జాగిరుదార్లు చాలా కాలంగా ఆక్రమించుకుని ఉన్నారు. పిరాయజ్ ప్యాలెస్ నిజాం నవాబు ఆక్రమణలో 1000 యకరాల భూమి ఉంది. మీరు తెచ్చినటువంటి ఎమెండుమెంటు చాలా ప్రమాదకరమైనది. పేదవారు, బలహీన వర్గాల వారు గుడిసెలు వేసుకున్నారు. అధికారులు వారిని ప్రభుత్వ భూములనే పేరుతో ఈ సవరణ క్రింద వారిని చెదరగొట్టే ప్రయత్నం చేస్తారు. పేదవారి, బలహీన వర్గాల వారి గుడిసెలు పీకము అని మంత్రిగారు ఈ సభకు హామీ యివ్వాలి. దీనిని నేను స్టడి చేయలేదు ముందు డిమాండ్లు మీద మాట్లాడాలి అని అన్నారు. డిమాండ్సు తరువాత తీసుకుంటామని చెప్పి తొందర పడి ఈ సవరణను ముందు తీసుకున్నారు. ఫైనాన్షియల్ మెమొరాండం లేని కారణంగా ఎట్టి పరిస్థితులలోను ఈ చట్టము చెల్లదని మనవి చేస్తున్నాను.

చట్టం చేసినప్పటికీ, న్యాయస్థానంలో కొట్టివేయబడుతుంది. మీ తొందరపాటు సా॥ చర్యల వల్ల ఎన్నో కొట్టి వేయబడ్డాయి. అదే విధంగా దీనికి జరుగుతుంది. కాబట్టి గం.4-50 మంత్రిగారు దయచేసి పునరాలోచన చేసి ఈ బిల్లును విరమించుకోవాలని కోరుతూ, ముగిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లులో ముఖ్యంగా "జిల్లా న్యాయాధీశులై వుండవలెను" అనే పదానికి బదులుగా "జిల్లా న్యాయాధీశులుగా వున్న లేదా ఉండియుండిన వారై వుండవలెను" అనే పదం చేర్చబడింది, సర్వీసులో వున్న వారే కాకుండా రిటైర్ అయిన వారికి కూడా వుంచడానికి వీలు కల్పించాలనే వుద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టినట్లు కనబడుతుంది. ఈ బిల్లును మనం పాస్ చేశాము. పాస్ చేసి, మొదలు పెట్టకముందే ఈ సవరణ యొక్క అవసరం ఎందుకు వచ్చింది? ఈ సవరణకు గల కారణాలు ఏమిటి? అని చెప్పవలసిన అవసరం ఉంది. అవేమి చెప్పకుండానే, మరలా ఈ సవరణను పెట్టి దీన్ని ఒప్పుకోండంటూ అసెంబ్లిని కోరడం సమంజసం అయింది కాదు. దీనిలో ఏవయినా ఫైనాన్సెస్ యిన్‌వాల్వ్ అయివుంటే, గతంలో అనుకున్న దానికన్నా ఎక్కువ డబ్బులు ఖర్చయేది వుంటే, బిల్లులో తప్పకుండా ఫైనాన్షియల్ మెమోరాండం చూపించాలి. మన దగ్గర చట్టాలు చేసిన తరువాత వాటిని అమలు జరపకముందే, ఈ విధంగా ఎమెండ్‌మెంట్స్ చేయడం అనేది ఎందుకు జరుగుతున్నది? రెండు, మూడు పర్యాయాలుగా ఈ విధంగా జరుగుతూ వున్నది. దీనికి కారణం ఏమిటో మంత్రిగారు చెప్పవలసి వున్నది. వాస్తవం చెప్పాలంటే దీనివల్ల కలిగిన యిబ్బంది ఏమి మాకు కనబడడం లేదు. మార్పు చేయవలసిన అవసరం కూడా ప్రస్తుతం ఏమి కనబడడం లేదు. కాబట్టి దీన్ని ప్రభుత్వంవారు విరమించుకుంటే మంచిది. చీటికి మాటికి, అర్థం లేకుండా చట్టాలు చేయడం, తిరిగి ఎమెండ్‌మెంట్స్ తీసుకురావడం అనేదానికి అర్థం లేదు. మేము పాస్ చేసినట్లయితే, దానికి సక్రమంగా మా కర్తవ్యం నిర్వహించిన వారం కాకుండా పోతాము. కాబట్టి ప్రభుత్వం ఇటువంటి బిల్లును మా ముందు పెట్టకూడదు. పెట్టిన దాన్ని విరమించుకుంటే బాగుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రధానంగా రిటైర్డ్ జడ్జిని వేసే విషయంలో అభ్యంతరం చెప్పారు. ఫైనాన్షియల్ మెమోరాండం కావాలని అన్నారు. ఈ విషయం ఇంచుమించు అందరి ఉపన్యాసంలో ప్రతిబింబించింది. ఫైనాన్షియల్ మెమోరాండం అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, స్పెషల్ కోర్టు నిర్మాణానికి అవసరమైన హైకోర్టు జడ్జిని నియమించే విషయం కానివ్వండి, స్పెషల్ కోర్టు నిర్మాణానికి అవసరమైన యిద్దరు రెవిన్యూ మెంబర్స్‌ను నియమించే విషయంలో

కానివ్వండి, యింతకుముందే వారు సర్వీస్‌లో వున్నా రిటైర్డ్ అయిన వారిని అయినా నియమించ వచ్చునని వుంది. ఒక్క జ్యుడిషియల్ మెంబర్స్ విషయంలోనే జిల్లా జడ్జెస్ అనే పదం వాడబడింది. సర్వీస్‌లో వున్న వారినే కాకుండా, రిటైర్డ్ అయిన వారిని కూడా వేసుకోవచ్చుననేది సవరణ. కాని యిందులో నిర్బంధం ఏమి లేదు. "ఆర్" అని పెట్టాము. సర్వీస్‌లో వున్న వారిని లేక రిటైర్ అయినవారిని నియమించే అవకాశం కల్పించడమనేది సవరణ. కారణాలు చెప్పవలసిందిగా నర్సిరెడ్డి గారు అడిగారు. కారణం ఏమంటే రిటైర్డ్ జడ్జి కొంత అనుభవం కలిగి వుంటాడు. అవసరమైతే వారిని కూడా ఉపయోగించుకునే అవకాశం కావాలని మాత్రమే కోరడం జరిగింది. అంతే కాని, సర్వీస్‌లో వున్నవారిని వేయకూడదని కాదు. ఇంత పట్టువలతో గౌరవసభ్యులు వెనక్కి తీసుకోమనడం న్యాయం కాదు. కనుక అందరూ ఆమోదించండని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, పని చేస్తున్న జడ్జికి అనుభవం వుండదని మంత్రిగారి అభిప్రాయమా? రిటైర్డ్ జడ్జికే అనుభవం వుంటుందనా?

శ్రీ పి. మహేంద్రనాధ్ :— రిటైర్ అయిన వ్యక్తి సర్వీస్ కాలమంతా పని చేసి వుంటాడు కనుక ఎక్కువ అనుభవం వుంటుందని ఆశ. అందువల్ల సర్వీస్ వున్న వ్యక్తికి అనుభవం వుండదని కాదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, అమలు జరుపుతూ వుంటే, ఫలానా యిబ్బంది వచ్చింది, కనుక ఎమెండ్‌మెంట్ పెడుతున్నామంటే, కొంత అర్థం వుంటుంది. అదీ లేదు, యిదీ లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అమలు చేయడం కోసం మనం స్పెషల్ కోర్టును స్థాపించుకుంటున్నాము.

శ్రీ యన్ రాఘవరెడ్డి :— వున్న జిల్లా జడ్జీలకే పని లేకుండా వుంటే, రిటైర్డ్ జడ్జీలను వేసుకోవడం ఎందుకు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఒక అవకాశం తీసుకుంటున్నాము, అంతే.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మీరు అమలు చేస్తూ వుంటే, వున్న జడ్జీల వల్ల యిబ్బంది ఫలానారకంగా వచ్చింది, దాన్నితొలగించడం కోసం, దీన్ని తెచ్చామంటే మేము అంగీకరిస్తాము. మీరు రిటైర్డ్ జడ్జీలను వేస్తామంటూ, ఫైనాన్షియల్ మెమోరాండం అక్కరలేదు అని అంటున్నారు. అది అట్లా చెప్పారు. రిటైర్డ్ జడ్జికి ఎక్కువ అనుభవం వుంటుంది కనుక యిప్పుడు వున్న జడ్జి అక్కరలేదు అనంటారా?

1988, ఆంధ్రప్రదేశ్ భూదురాక్రమణ (నిషేధం)
(రెండవ సవరణ) బిల్లు (1988 సం॥పు
16 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా. గౌరవ ప్రతిపక్ష నాయకులకు ఒక మనవి. హైకోర్టు సిట్టింగ్ జడ్జిని వేసే విషయంలో ప్రభుత్వం వారు హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌తో సంప్రదించగా, "మీరు ఎవరినయినా రిటైర్ అయిన వారిని వేసుకోండి" అని వారిచ్చిన సలహా మేరకు ప్రభుత్వం ఆలోచించ వలసి వచ్చింది. లేకంటే చేయవలసి వచ్చింది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా. జిల్లాకు ఒక జడ్జి, కావలసినంత మంది సబ్ జడ్జెస్ వున్నారు. లేరనడం యిదెక్కడి అన్యాయం?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, హైకోర్టు జడ్జిని ఛైర్మెన్‌గా వేసే విషయంలో హైకోర్టు వారిని సంప్రదించగా వారిచ్చిన సలహా యిది. సిట్టింగ్ జడ్జెస్‌ను యివ్వడం సాధ్యంకాదు, రిటైర్ అయిన వారిని వేసుకోండని వారన్నారు. అంతే కాని వేరే వుద్దేశం కాదు.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, ఎన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశారండి? ఎందుకు హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని అడిగారు? ఎన్ని కేసుల సందర్భంలో తమ దగ్గర సిట్టింగ్ జడ్జెస్ లేనందున, రిటైర్ అయిన వారిని వేసుకోండని అన్నారు.

న్యాయశాఖామంత్రి (శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్) —: అధ్యక్షా, యిప్పుడు, యిక్కడ ప్రభుత్వపరంగా నాలుగు, ఐదు అభ్యంతరాలను లేవనెత్తారు. ఈ ట్రిబ్యునల్‌లో ఎన్ని కేసెస్ పెండింగ్‌లో వున్నాయనేది ప్రశ్న. 4-8-1988 నాడు నోటిఫికేషను యిచ్చాము. దీని వయస్సు 4 రోజులు మాత్రమే దానిలో దగ్గర దగ్గర 3 వేల కేసెస్. పెడింగ్‌లో రిఫర్ అయినాయి. డిస్ట్రిక్ లెవల్‌లో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం లేదు. జిల్లా జడ్జికి అధికారాలు యిస్తున్నాము. హైదరాబాద్ లెవెల్‌లో వుండే ట్రిబ్యునల్‌లో వేరే జడ్జిని తీసుకున్నాము. జిల్లాలో వేరే కోర్టు పెట్టడం లేదు. ఉన్నకోర్టుకే అధికారాలు యిస్తున్నాము. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ విషయం రాఘవరెడ్డిగారు లేవనెత్తారు. యాక్ట్ పాస్ అయినప్పుడే ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ తీసుకున్నాము. పని చేస్తున్న జిల్లా జడ్జిని తీసుకున్నా, రిటైర్డ్ జడ్జిని తీసుకున్నా ఖర్చు ఒకటే అవుతుంది. ఎలాంటి తేడా వుండదని మనవి చేస్తున్నాను. ఇంత వరకు ఎంత ల్యాండ్ వచ్చిందని కొందరు ప్రశ్నించారు. పూర్తిగా రాలేదు. యిప్పుడే ప్రారంభించింది. ఈ కేసెస్ అన్నీ చేయడానికి కలెక్టర్, హైదరాబాదు కాని, కలెక్టర్, రంగారెడ్డి, కలెక్టర్, వరంగల్, కలెక్టర్, కృష్ణా, కలెక్టర్, గుంటూరు, కలెక్టర్, విశాఖపట్నం, మరియు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్, హైదరాబాదు జిల్లా, సెక్రటరీ, ఎ. పి. వక్ఫ్ బోర్డు, కమీషనర్, యంపిహెచ్, వీరంతా 3,000 కేసెస్ వున్నాయని నివేదించడం జరిగింది. వీటిని సమగ్రంగా విచారణ చేసిన తరువాత భూమి ఎంత మిగులుతుంది అనేది తెలుతుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి

ట్రిబ్యునల్స్ ఎందుకు అంటూ కొందరు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ ట్రిబ్యునల్స్ ఎందుకు ఏర్పాటు చేశామంటే

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఎందుకు అని మేము అనలేదు.

సా॥ గం.5-00 శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ :— ఎంతోమంది గుడిసె వాసులు ఉన్నారు గుడిసెలు వేసుకొని వారిని ఏమి చేస్తారు అని విఠల్‌రెడ్డిగారు అడిగారు. వారు దురాక్రమణ చేయకుండా గుడిసెలు వేసుకుంటే ఏమి అభ్యంతరం లేదు. దురాక్రమణ చేసికనుక గుడిసెలు వేసుకుంటే చట్టరీత్యా తప్పకుండా వారి మీద చర్య తీసుకుందాము అని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షను )

ఆక్రమణ అంటే చట్టబద్ధముగా ప్రభుత్వము వారి దగ్గర పట్టాలు తీసుకొని వారు గుడిసె వేసుకుంటే అది దురాక్రమణ కాదు. చట్టానికి వ్యతిరేకంగా, ఎవరైతే పట్టాదారులకు ప్రోద్బలం చేసిగాని లేదా బలవంతంగా గాని గుడిసె వేసుకుంటే అది చట్ట విరుద్ధం.

శ్రీ కె బాపిరాజు :— ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లుగా పట్టాతీసుకుని ఆక్రమణ చేస్తే దానిమీద డిస్కషన్ ఎందుకు? ఏమైనా అర్థము ఉందా? చెప్పినదంట్లో ఆక్రమణ అంటే పి.డబ్లు.డి. భూమిని, పోరంబోకుని ఆక్రమించుకుంటే అది ఆక్రమణ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— పట్టా తీసుకున్న తరువాత భూమి పోతే అది ఆక్రమణ ఎట్లా అవుతుంది? పట్టా తీసుకోకుండా భూమికి పోతే అది ఆక్రమణ అవుతుంది. 20 ఏళ్ల నుంచి గుడిసె వేసుకుంటే అక్కడ ఉన్నటువంటి వారిని అందరిని ఆక్రమణ అంటారా? వారికి పట్టాలు ఇవ్వాలి కదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రెవిన్యూ డిపార్టుమెంటులో, భూమి లేని పేదవాడు ఎక్కడైనా ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకుంటే వాటిని క్రమబద్ధం చేయమని ఇదివరకే ఆర్డర్సు ఇవ్వబడ్డాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు మీరు ఆ ఆర్డర్సు అమలు జరుపుతారా, లేదా? మీరు ఇద్దరు చెప్పిన దాంట్లో తేడా వచ్చింది. జిల్లాకు వర్తింప చేయము కేవలము హైదరాబాదు ట్రిబ్యునల్‌కే అని న్యాయశాఖ మంత్రిగారు చెప్పారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— పేదవారిని తొలిగిస్తామా అన్నదానికి చెప్పాను.

శ్రీ టి. చెంచురెడ్డి :— (శ్రీకాళహస్తి) కదిరి పట్టణంలో మూడు వేల మంది పేదలు ప్రభుత్వ భూములలో, టౌను లోపల, హార్టు ఆఫ్ ది టౌన్‌లో పక్కా బిల్డింగు

కట్టుకుని ఉన్నారు. 30 సంవత్సరాలుగా ఉన్నారు. మున్సిపాలిటి వారు కూడా పన్ను కలెక్టు చేస్తున్నారు. ఎవరికీ అభ్యంతరం లేదు. ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ప్రజలకు అభ్యంతరం లేదు. మున్సిపాలిటీకి అభ్యంతరం లేదు. పట్టాలు ఇవ్వాలని కూడా సర్వే చేసినారు. ఆ స్టేజిలో ప్రభుత్వం ఎబేఎస్సులో పెట్టి ఉన్నారు. ఇట్లాంటివి అన్నీ లీగలైజు చేస్తారా? రెగ్యులరైజు చేస్తారా? మంత్రివర్యులు ఇప్పుడు కమిట్ అయినారు. దాని ప్రకారం, మున్సిపాలిటీ కూడా ఒప్పుకుంది కాబట్టి, రెవిన్యూ డిపార్టుమెంటు కూడా సర్వే చేసి వారికి పట్టాలు ఇవ్వబోతుండగా ఎబేయన్సులో పెట్టడం జరిగింది కాబట్టి అటువంటి వాటిని రెగ్యులరైజు చేస్తారా. మంత్రిగారు వెంటనే ఉత్తర్వులు ఇస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దీనికి రెవెన్యూ బోర్డు స్టాండింగు ఆర్డర్సు ఉన్నాయి. వారు అప్లయి చేస్తే సంబంధించిన అథారిటీస్ చేయవలసిన అవసరం ఉన్నది. వాళ్లు చెయ్యము అంటే ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ టి. చెంచురెడ్డి :— ప్రభుత్వానికి ఇదివరకే చెప్పినాము ముఖ్యమంత్రిగారికి చెప్పినాము. చీఫ్ సెక్రటరీగారికి చెప్పినాము. రెవెన్యూ మినిష్టరుగారికి అందరికి చెప్పినాము. కాని దీనిమీద ఇంత వరకు చర్య లేదు. మొన్న ఎలక్షన్సులో చీఫ్ మినిష్టరుగారు కూడ అక్కడకు వచ్చి కమిట్ అయినారు తప్పక పట్టాలు అర్జంటుగా ఇస్తామని చెప్పి వారు కూడా కమిట్ అయినారు. ఆ పరిస్థితిలో తప్పక పట్టాలు జరూరుగా మంజూరు చేయాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే మనవి చేశాను. ముఖ్యమంత్రిగారు కూడా వాగ్దానము చేశారని వారు చెబుతున్నారు. వారి వాగ్దానం అమలు కాకపోవడం ఆశ్చర్యం. మేము కనుక్కుంటాము. మీరు దయచేసి ఒక లెటరు వ్రాయండి. దానిమీద ఏక్షను తీసుకుంటాము.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :— మీరు ఒక లెటరు వ్రాయండి.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— కదిరి మున్సిపాలిటీ ఏరియాలో 30 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకుని ఉన్నారు. వారికి అది తప్ప ఏ ప్రాపర్టీ లేదు. సెంటు భూమి కూడా లేదు. కదిరి మున్సిపాలిటీ రిజల్యూషన్ కూడా పాస్ చేసింది. కలెక్టరుగారి దగ్గరకు వచ్చింది. కలెక్టరు దగ్గరనుంచి బహుశః ఇక్కడికి కూడా వచ్చిందట. వారికి వెంటనే పట్టాలు ఇప్పిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను మనవి చేసాను. తమరు ఒక లెటరు వ్రాయండి. మేము చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, న్యాయశాఖ మంత్రి ఏమో వేరే విధంగా చెప్పారు. ఫైనాన్సు మినిష్టరుగారు వేరే విధంగా చెబుతున్నారు. ఇద్దరు చెబుతున్నదానికి ఒకదానికి ఒకటి పొంతన లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు చెప్పిన దానికి నేను చెప్పినదానికి ఏమీ తేడా లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— మంత్రిగారు కొంచెము సృజనాత్మక దృష్టితో ఆలోచించాలి.

(ఇంటరప్షను.)

అధికంగా పొలాలు ఉండి అటువంటి వారు ఆక్రమిస్తే అది దురాక్రమగాని, రాజ్యాంగ పరంగా ఇళ్లు లేని వారికి ఇళ్లు కల్పించాలి కదా. వారికి హక్కు ఉన్నది. మీరు ఇవ్వకున్న వారికి ఆక్రమించే హక్కు ఉన్నది. రాజ్యాంగ రీత్యా వారు అర్హులు. వారిని మీరు బేదఖలు చేసే అవకాశం లేదు. రెండవది. 99 సంవత్సరాల లీజు ఇచ్చారు,

(ఇంటరప్షను)

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ఈ సవరణ ద్వారా ఏ పేద వారిని ఎవిక్టు చేయించే సమస్య లేదు. ఇదివరకే చెప్పాను. నిరుపేదలు అయి ఉంటే ఏదైనా ప్రభుత్వ భూములలో ఇల్లు వేసుకున్న వారిని క్రమబద్ధము చేయాలని ఆర్డర్సు ఉన్నాయి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మీరు ఎంత మంది అయినా ఏమైనా చెప్పండి మేము చేసేది మేము చేసుకుంటాము అంటే ఏమీ లేదు గాని మంత్రిగారు జవాబు చెబుతూ ఇది నాలుగు రోజులు పసిపాప అన్నారు. 82 వ సంవత్సరంలో చేసినాము 6 వ సంవత్సరం ఇది. ఇప్పుడు మీరు ఎందుకు ఒక ఆర్డినెన్సు తీయవలసిన అవసరం వచ్చింది? ఇంత అర్జంటుగా ఒక ఆర్డినెన్సును ఎందుకు చేయవలసి వచ్చింది అని అడుగుతూ ఉన్నాను.

ఈ రోజు స్పెషల్ కోర్టులు కాన్స్టిట్యూట్ చేసినపుడు ఒరిజినల్ సెక్షను 7 (3)లో ఏమన్నారంటే

Judge of the High Court who is or has been a judge to be the Chairman and of the other four members, two shall be persons who are District Judges

అని ఉంది. అంతే కాకుండా

The Chairman shall be a person who is or has been a Judge of a High Court. That means a sitting Judge and the other who persons shall be a person who has held or holds a post not below the rank of a District Collector........

ఇపుడు స్పెషల్ కోర్టు యీ మెంబర్సు విషయంలో కానిస్టిట్యూట్ చేసినపుడు నేను మనవి చేసేది ఏమిటంటే యింతవరకూ యీ స్పెషల్ కోర్టులలో ఒక కేసు కూడా డిస్పోజల్ కాలేదు. దానికి కారణం యీ స్పెషల్ కోర్టులు కానిస్టిట్యూట్ కాలేదు. ఇపుడు ఒక ఆర్డినెన్సులో తెచ్చిపెట్టి 4 రోజుల లోపల మరల యీ విధంగా ఎమెండు మెంటు అంటూ తెచ్చి దానిని వాలిడ్ చేసుకోవడానికి తెచ్చినటువంటి పరిస్థితి ఉంది. అందువలన యిక్కడ శంకింపవలసిన అవసరం ఉందా లేదా? ప్రతి జిల్లాలో కూడా డిస్ట్రిక్టు జడ్జిలు, అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జిలు ఉన్నారు. కొన్ని కొన్ని జిల్లాలలో 3, 4 గురు జడ్జస్ ఉన్నారు. అందువల్ల మీరు స్పెషల్ కోర్టులు కానిస్టిట్యూట్ చేసేటపుడు

Why do you want to have people of your choice on the pretext of retired Judges? That is what the amendment connotes and is meant for. Would you like a retired District Judge as a Member with special powers? Why not have the services of a sitting judge? What is the difficulty in that ?

శ్రీ హెచ్. బి. నర్సిగౌడ్ :- ఇపుడు నోటిఫికేషన్ చేసి 4 రోజులు అయినది. దీనిని వారు ఏ విధంగానూ తప్పుగా తీసుకోకూడదు. ఈ ట్రిబ్యునల్‌ను కానిస్టిట్యూట్ చేయడానికి హైకోర్టువారిని జడ్జిలకోసం అడిగాము. వారి దగ్గర జడ్జిలు లేరని అన్నారు. తరువాత ఆర్డినెన్సు తీసుకొవచ్చి రిటైర్డ్ జడ్జిలను వేద్దామని అనుకున్నపుడు యీ లోపల హైకోర్టువారు జడ్జిలని పంపారు. తరువాత కేసులు ఏమీ డిస్పోజ్ కాలేదని సభ్యులు అన్నారు. 3,000 కేసులు యీ ట్రిబ్యునల్స్‌కు రిఫర్ అయిన వాటిని డిస్పోజ్ చేయ డానికి దేశంలోని ఎక్కడాలేనటువంటి యీ స్పెషల్ ట్రిబ్యునల్స్‌ను ఆంధ్రరాష్ట్రములో ఏర్పాటు చేసి యీ లాండ్ గ్రాబింగ్ బిల్లు తెచ్చి కార్యక్రమాలు చేస్తున్న విషయం నమరసింహారెడ్డిగారు మరచిపోకూడదు. తరువాత జిల్లాలలో వేరే ట్రిబ్యునల్స్‌ను కాని స్టిట్యూట్ చేయ్యము. జిల్లాలో ఉండే డిస్ట్రిక్టు జడ్జికే ఆ అధికారాలు యిస్తున్నాము.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. బాగారెడ్డి :- లా మినిష్టరుగారు ఓరల్‌గా చెప్పేది ఒకటి. ఎమెండు మెంటులో ఉన్నది ఒకటి. ఎపుడైనా బిల్లును ప్రవేశపెట్టినపుడు మంత్రులు ఫైనాన్షియల్ స్టేటుమెంటు ఒకటి యిస్తారు. ఈ విధంగా ఫైనాన్షియల్ స్టేటుమెంటు లేకపోతే నేను

మంత్రిగా ఉన్నపుడు బిల్లును విత్‌డ్రా చేసుకునే అవసరం వచ్చింది. ఇపుడు సీనియర్ మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌గారు కూడా కాంగ్రెసులో మంత్రిగా ఉన్నప్పుడుకూడా అట్లాగ జరిగి ఉండవచ్చును. ఇపుడు మంత్రిగారు సిటింగు జడ్జికి. రిటైర్డ్ జడ్జికి డిఫ్‌రెన్సు ఏమీ లేదంటున్నారు. కాని రిటైర్డ్ జడ్జికి అయితే అదనంగా అతనికి జీతం యివ్వాలి. అది ప్రభుత్వం ఎక్స్‌చెకర్‌మీద పడుతుంది. ఇట్లా అదనపు భారం ఎక్స్‌చెకర్ మీద పడి నపుడు యిక్కడ బిల్లు ప్రవేశపెట్టినపుడు యీ సభలో లాంగ్ టెర్మ్‌డిషన్స్ ఏమిటంటే మంత్రిగారుపై ఫైనాన్షియల్ స్టేటుమెంటు సభలో పెట్టే బాధ్యత వుంది. ఫైనాన్షియల్ స్టేటుమెంటు లేకుండా ఎట్లాగు చేస్తారు? ఆ విధమైన బ్లాక్ డాట్ ఎందుకు తెచ్చుకుంటారు? ఇపుడు మంత్రిగారు రిటైర్ అయిన జడ్జిలను వేయను అంటున్నారు. ఆ మాట ఏమెండు మెంటులోని చూపిస్తే సరిపోతుంది. ఒకవేళ రిటైర్ అయినవారిని వేస్తే మటుకు అదనంగా డబ్బు అవుతుంది కాబట్టి ఫైనాన్షియల్ స్టేటుమెంటు లేకుండా బిల్లు పాస్ చేసుకోకూడదు. ఇటువంటి నిబంధనను. ప్రొసీజరును తొలగించే మార్గం చూపించకూడదు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— ఇది ఆర్డినెన్సు ద్వారా త్వరగా తెచ్చి, బిల్లును పాస్ చేసుకుని విషయంలో లాండు గ్రాబింగ్ కేసులు డిస్‌పోజ్ చేస్తే మంచిదే. కాని ఒకసారి ఏమెండుమెంటు చేస్తున్నాపుడు జాగ్రత్తగా చేసుకుంటే మంచిది. ఇపుడు సెక్షను 7 (3) లో

"The Chairman shall be a person who is or has been a Judge of the High Court and of the other four members, two shall be persons who are or have been District Judge and the other two members shall be persons who hold or have held a post not below the rank of a District Collector.

ఒకసారి ప్రొవిజన్ చూపిస్తున్నారు. మంత్రిగారు అన్నదానిలో ఎన్నో తేడాలు ఉన్నాయి. చట్టం తెచ్చి దానిని ఏమెండుమెండు చేస్తున్నారు. మంత్రిగారు స్పష్టంగా చెబుతున్నారు. జిల్లాలలో డిస్ట్రిక్టు జడ్జీలు ఎవరు అయితే ఉంటున్నారో వారే జడ్జిలుగా ఉంటారన్నారు. ఇపుడు సిటిలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకోవడానికి యీ ఎమెండు మెంటు తెచ్చి ఆ విధంగా ఫ్లడ్‌గేట్సు ఓపెన్ చేయడం అవుతుంది. కదా? తరువాత ఇందులో మీ ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఉంది.

We bave to search and take the interview. Why do you want to take all these troubles when you are in a hurry in disposing off the cases pending with you?

శ్రీ హెచ్. బి. నర్సిగౌడ్ :— బాగారెడ్డిగారు. విద్యాసాగరరావుగారూ మాట్లాడుతూ ఒక సందేహం వెలిబుచ్చారు. కాని హైదరాబాదులోని ఒక ట్రిబ్యునల్

ఉంది. ఆ ట్రిబ్యునల్‌కు గాను ఒక ఏమెండుమెంటు యిచ్చాము. దానిప్రకారం సిటింగు జడ్జి ఆర్ రిటైర్డ్ జడ్జి అని తీసుకున్నాము కాని జిల్లాలలో అంతటాకాదు.

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :— ఇందులో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఉందా లేదా మంత్రిగారు చెప్పండి.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— మంత్రిగారు చెబుతున్నది మిస్‌లీడింగా ఉన్నది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇందురో మిస్‌లీడింగు ఏమీ లేదు. ఈ స్పెషల్ కోర్టు అనేది హైకోర్టు జడ్జి అనే ఉద్దేశ్యంతో కూడినది. ఇందులో నలుగురు సభ్యులతో కూడిన ట్రిబ్యునల్‌లో ఇద్దరు జుడీషియల్ మెంబర్స్ ఉంటారు. ఈ స్పెషల్ కోర్టు నిర్మాణానికి యీ సవరణ కాని దీనిలో జిల్లాకు ఏమీ సంబంధంలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— దానిని యీ ఏమెండుమెంటులో చెప్పవద్దా? ప్రభుత్వానికి అయితే సెక్రటరీలు యితర ఆఫీసర్లు ఉండి మంత్రిగారికి చెబుతారు. మాకు ఎవరూ సెక్రటరీలు ఉండరు. అటువంటపుడు మాకు ఎట్లాగు తెలుస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ ఎమెండ్‌మెంట్ బిల్లు "ఉద్దేశములు, కారణములు"లో "1982 లోని 7 వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) లోని నిబంధనలలో ప్రస్తుతము ప్రత్యేక న్యాయస్థానపు న్యాయక సభ్యులుగా సర్వీసులో వున్న జిల్లా న్యాయాధీశులను మాత్రమే నియమించవలెనను నిబంధన కలదు. విస్తృత పరిధిలో ఎంపిక చేసుకొనే అవకాశము కల్పించి, అనుభవజ్ఞులు సేవలను కూడా వినియోగించుకొనేందుకు వీలుగా, ప్రత్యేక న్యాయస్థానపు న్యాయిక సభ్యులుగా పదవి విరమణచేసిన జిల్లా న్యాయాధీశులను కూడ నియమించవచ్చునను నిబంధన చేయుచూ పైచట్టమును సవరించవలెనని నిర్ణయించడం జరిగింది" అన్నారు. దీని ప్రకారం హైకోర్టు జడ్జి అనుకోవాలా? జిల్లా జడ్జి అనుకోవాలా? సా॥ గం.5-20

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ : జిల్లా లెవెల్లో కాదు. రాష్ట్ర పరిధిలో ఉండే స్పెషల్ కోర్టుకు మాత్రమే ఇది.

( అంతరాయము )

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి : మీరు మేము చెప్పింది వినిపించుకొనే పరిస్థితిలో లేరు. ట్రెజరీ బెంచెస్‌లో వున్న మిత్రులు వినిపించుకోవడంలేదు. మీ పని మీరు చేసుకొంటూపోతే మేము బయటపడాలనా చెప్పండి.

శ్రీ కె. బాపిరాజు : ఇద్దరి మంత్రులకు కూడా సరిగా అవగాహన లేదేమోనని నా అనుమానం. ఎందుకంటే ఒక మంత్రిగారు లేస్తే మరొక మంత్రిగారు కూర్చో మంటున్నారు. ఇద్దరూ కన్ఫ్యూజ్ అవుతున్నాను. ఈ బిల్లును రేపు పాస్‌చేస్తే బాగుంటుంది.

శ్రీ హెచ్. సి. నర్సెగౌడ్ : కన్ఫ్యూజన్ ఏమీలేదు. దీనిలో క్లియర్‌గా ఉంది.

శ్రీ కె. బాపిరాజు : క్లియర్‌గా ఎక్కడుంది. మీరు చెప్పడానికి లేస్తుంటే మరొక మంత్రి మీ చొక్కా లాగుతున్నారు. హర్రీ ఏమీలేదు. ఒకరోజు ఆగితే కొంప అంటుకుపోదు.

Sri M. Omkar: Sir, in this amendment. under Clause 7 and sub-section (i) it is said "By notification, constitute as many special courts as may be necessary".

అంటే రాష్ట్ర లెవెల్లో ఒకటే అనే మాట కాదు.

The Government may for the purpose of providing speedy enquiry into any alleged Act of land grabbing and trial of cases in respect of ownership and title or unlawful possession of the land grabbed, by notification. constitute as many special Courts as may be necessary for such area or areas, as may be specified in the notification".

అందువల్ల రాష్ట్ర లెవెల్లో ఒకటే కోర్టు అని అనడానికి అవకాశం లేదు. ఇకపోతే సబ్-సెక్షన్ (2) లో ఇలా ఉంది.

'A Special Court consists of Chairman and not more than two other Members to be appointed by the Government'.

ఇక సబ్‌సెక్షన్ (3) లోకి వచ్చేసరికి—

'The Chairman shall be a person who is or has been a Judge of the High Court of District Judge'-

అన్న దగ్గర మీరు మారుస్తున్నారు. అలా మారుస్తున్నప్పుడు. స్పెషల్ కోర్టు అన్నప్పుడు

'Special Court not for Hyderabad city or one at State level. but as many as required'

అందువల్ల దేని ఆధారంగా ఒక కోర్టుకోసం ఈ ఎమెండ్‌మెంట్‌ను తెచ్చామని మీరు చెప్పగలుగుతున్నారో, అలా అని మమ్మల్ని నమ్మమంటారో చెప్పండి.

Shri B. H, Narse Goud: Sir, this is only meant for Special Courts.

Shri M. Omkar : Under what Section Sir?

Shri H. B. Narse Goud : Sir, it is under sub-section (iii) instead of serving Judges, we kept Retired Judges. That is the only amendment.

శ్రీ ఎం. ఓంకార్ : సబ్‌సెక్షన్ యొక్క ఉద్దేశాలు ఏమిటి?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ : హైదరాబాదు సిటిలో స్పెషల్ కోర్టు అనేది వుంటుందని ఓంకార్‌గారు అనుకొంటున్నారు. అందులో ఏలాంటి అనుమానంలేదు. అయితే హైదరాబాదులో ఒక బెంచిచేసే వర్క్ ఎక్కువ వుంటే రెండో బెంచ్ కూడా వేసుకో వచ్చు. అంతేతప్ప వేరేది లేదు.

శ్రీ యం. ఓంకార్ : "తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ గడ్డికోసం" అన్నట్టు చెపితే బాగుండదు. సెక్షన్ (7) లో యాజ్‌మెనీ స్పెషల్ కోర్ట్ యాజ్ మె బీ నెససరీ అని అన్నారు. ఒన్ కోర్ట్ అనలేదు. స్పెషల్ కోర్టు ఎట్లా వుండాలనేది వివరించేటప్పుడు చైర్మెన్, జుడిషియల్ మెంబర్స్ గురించి వివరించినప్పుడు—

it will be applicable to all Special Courts'.

అది ఒకటి, రెండు కోర్టులకే వర్తించేది కాదు. అందువల్ల మీరు చెప్పేది స్పష్టంగా వుండాలి. మనసులో ఒకటి పెట్టుకొని మమ్మల్ని మిస్‌లీడ్ చేయకండి.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ : మిస్‌లీడింగ్ ఏమీలేదు.

శ్రీ యం. ఓంకార్ : ఒక్క హైదరాబాదులోని పెడుతున్నాం. డిస్ట్రిక్ట్‌లలో పెట్టడంలేదని చెప్పడానికి ఆధారం ఏమిటి ? ఏ ఆధారంతో చెపుతున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఇది జుడిషియల్ మెంబర్స్‌కు సంబంధించింది, స్పెషల్ కోర్టు నిర్మాణానికి సంబంధించింది, కాని హైదరాబాదు, సికిందరాబాదు అన్న ప్రశ్నలేదు.

శ్రీ యం. ఓంకార్ : మీరు సెక్షన్ (7), దానికి సంబంధించిన సబ్–సెక్షన్స్ అన్ని చదవండి

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : అడ్వొకేట్-జనరల్‌ను పిలిపించండి.

శ్రీ యం. ఓంకార్ : అడ్వొకేట్ జనరల్‌ను పిలిపించడం పర్వతం దగ్గరకు పోయి పళ్లు పికగ్గొట్టుకొనడానికా?

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ : సెక్షన్ (7) లోని సబ్ సెక్షన్ (3) కి ఎమెండ్ మెంట్ అడుగుతున్నాం. రిటైర్ జడ్జి వుండాలా, సిటింగ్ జడ్జి వుండాలా అనేదాని గురించి ఎమెండ్ మెంట్ అడుగుతున్నాం, దానిగురించి ఇంత రాద్ధాంతం ఎందుకు ?

శ్రీ యం. ఓంకార్ : రిటైర్డ్ జడ్జికూడా అవసరమా లేదా అనేది ఒక భాగం, అవసరమని వారు అంటున్నారు. అవసరంలేదని మేము అంటున్నాము. అది ఒక విషయం. ఇక రిటైర్డ్ జడ్జి కేవలం హైదరాబాదులోనే ఉంటారు, మిగిలిన జిల్లా లెవల్లో ఉండరు అని ఏ ఆధారంమీద చెపుతున్నారని అడుగుతున్నాను.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ : ఓంకార్‌గారు చూస్తున్న పాత పుస్తకం. అది 1982 లో ఎమెండ్ అయింది. కొత్త పుస్తకాన్ని వారికి పంపుతున్నాను. క్లియర్‌గా అర్థమవుతుంది.

(శ్రీ ఎం. ఓంకార్‌గారికి పుస్తకం అందజేశారు)

Shri M Omkar :- Sir, in this, under Section 7 for Sub-section (iii) the following shall be constituted to the sub-section :- 'The Chairman shall be a person who is or has been Judge of High Court and all the other four Members who shall be persons who are District Judges hereinafter referred as Judicial Members and the other two Members shall be persons who held or have held the post not below the rank of a District Collector hereinafter referred to as Revenue Member; provided for the appointment of a person who was a Judge of High Court; as a Chairman of the Special Court shall be made in consultation with the Chief justice of the High Court concerned: provided further that where a sitting Judge of a High Court is to be appointed as Chairman, such appointment shall be made after nomination by the Chief Justice of the High Court concerned with the concurrence of the Chief Justice of india.'

Mr. Deputy Speaker :- The Question is :

'That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Second Amendment) Bill, 1988 be taken into consideration'.

(pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :- Now I will put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4. Clause I, Enacting Formula and Long Title.

The question is .

"1988, జూన్ 30 వ తేదీన గవర్నరు జారీచేసిన 1988,
ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు
(క్రమబద్ధీకరణ) ఆర్డినెన్సు (1988 వ సం.పు.11 నెం.
ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు)ను ఈసభ నిరాకరిస్తున్నది."

'Clauses 2 to 4, Clause I, Enacting Formula and Long Title do stand part of the Bill.'

(pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause I. Enacting Formula and Long a Title were added to the Bill.

Shri P. Mahendranath :- Sir I beg to move that the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Secand Amendment) Bill, 1988 be passed.

Mr. Deputy Speaker :- Motion Moved.

The Question is :

'That the Andhra Pradesh Land Grabbing (Prohibition) (Second Amendment) Bill, 1988 be passed',

(Shri D. K. Samarasimha Reddy, Shri M. Omkar and others pressed for Division)

The House divided thus :-

yes : 47 : Noes : 29 Abst : nil

The Motion was adopted and

The Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

"1988, జూన్ 30 వ తేదీన గవర్నరు జారీచేసిన 1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) ఆర్డినెన్సు (1988 సం.పు 11 నెం. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు)ను ఈ సభ నిరాకరిస్తున్నది"

శ్రీ యన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, "1988 జూన్ 30 వ తేదిన గవర్నరు జారీ చేసిన 1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) ఆర్డినెన్సు (1988 సం.పు 11 నెం. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు)ను ఈసభ నిరాకరిస్తున్నది" అని నేను ప్రతిపాదిస్తున్నాను.

Mr. Deputy Speaker : Motion moved.

# ప్రభుత్వ బిల్లు

## 1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు (1988 సం.పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

విద్యాశాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) : అధ్యక్షా, "1988 ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకోవలసిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను.

Mr. Deputy Speaker : Motion moved. Now, the discussion on the consideration of the Bill.

శ్రీ పి. ఇంద్రారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు అనేక విద్యా సంస్థలకు, పాఠశాల స్థాయిలో, అదే విధంగా కళాశాల స్థాయిలో ప్రభుత్వరంగ యాజమాన్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలలకు కాకుండా, కళాశాలలకు కాకుండా, ప్రైవేటు యాజమాన్యంలో విద్యా వ్యాప్తి జరగాలని, విద్యా వ్యాప్తికోసం ఎవరయినా సమాజంలో ముందుకు వచ్చినట్లయితే వారిని ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా వారికి రాష్ట్ర ప్రభుత్వం సహాయక గ్రాంటులను అందించాలని ఒక విధాన నిర్ణయాన్ని ప్రభుతవ పరంగా తీసుకోవడం జరిగింది. 1977 వ సంవత్సరంలో తీసిన జీవో నం. 725 ప్రకారం 1977 ఏప్రిల్ 1 వ తేదీ నాటికి పని చేస్తూవున్న అన్ని పాఠశాలలు, కళాశాలలు సహాయక గ్రాంట్‌ను పొందడానికి అనుమతి యివ్వడం జరిగింది. ఆ జీవో ప్రకారంగా కొన్ని పాఠశాలలకు, కళాశాలకు ఆర్థిక సహాయక గ్రాంటులను మంజూరు చేయడం జరిగింది. అంతే కాకుండా, 1977 వ సంవత్సరంలో రూపకల్పన చేసిన ఆర్థిక సహాయక గ్రాంటులను సమీకరించి మరింత క్రమబద్ధీకరణ చేయడానికి 1988 వ సంవత్సరంలో తీసిన జీవో నం. 424 ప్రకారంగా 5 సంవత్సరాలు పూర్తిచేసినటువంటి బాలికల కళాశాలలకు, 5 సంవత్సరములు పూర్తి చేసిన బాలుర కళాశాలలు ప్రాచ్య కళాశాలలు, బోధనా కళాశాలలు, వ్యాయామ కళాశాలలకు సహాయక గ్రాంటులను అందించాలనే ఉద్దేశంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుమారుగా ఒక రాష్ట్రంలో పాఠశాల స్థాయిలో రూ. 55 కోట్ల ఆర్థిక సహాయక గ్రాంటు, ప్రైవేటు యాజమాన్యంలోని వారికి అందించడం జరుగుతుంది. కళాశాల స్థాయిలో రూ. 34 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సహాయక గ్రాంట్ రూపంలో ప్రైవేటు యాజమాన్యంలో నిర్వహించబడుతున్న కళాశాలకు అందిస్తుంది. క్రమేణా రాష్ట్ర ప్రభుత్వం జీవోల ద్వారా కొన్ని అంశలను విధించినప్పటికి, క్రమేణా ప్రైవేటు యాజమాన్యంవారి దరఖాస్తులను పరిశీలించి, ఆర్థిక సహాయం చేయడంకోసం విధించిన అంశలను పూర్తి చేయకుండా,

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల
సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు
(1988 సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

కనీసం ఎటువంటి విద్యా ప్రమాణాలు లేకుండా, పాఠశాలల పరిస్థితులను మెరుగు పరచడంకోసం చర్యలను తీసుకోకుండా, దీన్ని ప్రైవేటు యాజమాన్యంలోని వారు ఒక హక్కుగా కోరుకున్నప్పుడు, ప్రభుత్వం పరిశీలనాత్మకంగా నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకోసం, రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణచేసి, కార్యక్రమాన్ని సమన్వయం చేసింది. అందరూ దీన్ని హక్కుగా భావించడం మంచింది కాదు అని భావించి, అంశాలకు లోబడి మాత్రమే ప్రైవేటు యాజమాన్యం వారు గ్రాంటులను కోరాలని విధించడం జరిగింది. ఈ పరిధిలోకి రానివారు కోరడం మంచిది కాదని అనేక సందర్భాల్లో తెలియజేయడం జరిగింది. కొందరు ప్రైవేటు యాజమాన్యంలోని వారు న్యాయస్థానాలకు వెళ్లడం, రాష్ట్రప్రభుత్వానికి డైరెక్షన్స్ యివ్వడం, దానివల్ల కోట్లకొలది రూపాయల రాష్ట్ర ప్రభుత్వం డబ్బు వృధా కావడం జరిగింది. జీవో నం. 726, జీవో నం. 424 సమీకరించి, ఆర్డినెన్స్ ద్వారా జూన్ నెలలో పెట్టి గవర్నర్ ఆమోదం పొందడం జరిగింది. అసెంబ్లీ సమావేశంలో బిల్లుగా దీన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ యొక్క 424 జీవో ప్రకారం, ఈయొక్క గ్రాంటును హక్కుగా భావించకూడదు అనే భావంతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో ఒక కమిటీని నియమించింది. ఉన్నత స్థాయి కమిటి రిపోర్టు ఆధారంగా యిచ్చినటువంటి గ్రాంటు పొందిన విద్యా సంస్థలు, ప్రైవేటు కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వం విధించిన అంశాలను పూర్తిచేసినవిగా వుంటాయి. అనేక ప్రైవేటు విద్యా సంస్థలు, కళాశాలలు ఈయొక్క గ్రాంటులను దుర్వినియోగం చేసిన సందర్భాలను కూడా అసెంబ్లీ సమావేశంలో చర్చించారు.

వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఉన్నత స్థాయిలో ఒక కమిటీని నేటి సా॥ గం. 5-40
1977 కి ముందు ఉన్న గ్రాంట్స్ కాని 1985 వ సంవత్సరములో ఇచ్చినటువంటి జి. వో. 424 ప్రకారం పొందిన గ్రాంట్స్‌కి సంబంధించిన కళాశాలలు, పాఠశాలలు అన్నిటిని క్రమబద్ధీకరణ లేని వాటిని డిటెయిల్డ్‌గా చర్చించి, సమీక్షించి కొత్తగా ఒక రూపకల్పన చేయాలని, ఈ వ్యవస్థను క్రమబద్ధీకరణ చేయాలని చెప్పి దీనికోసం ఒక కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటి చైర్మన్‌గా ప్రొఫెసర్ రాజుగారు, ఇదివరకు నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఉండి ఇప్పుడు కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కి చైర్మన్‌గా ఉన్నారు. ప్రొఫెసర్ నవనీతరావుగారు, వైస్‌ఛాన్సలర్ మెంబర్‌గాను, శ్రీ కమలనాథన్, ఐ.ఏ.ఎస్., సెక్రటరీ సర్వీసెస్ మెంబర్‌గాను, ఫైనాన్స్ డిపార్టుమెంట్ నుండి డిప్యూటీ సెక్రటరీ ఒకరు మెంబర్‌గాను, డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మెంబర్స్‌గాను కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా సహాయక గ్రాంటులు పొందుతున్న విద్యా

సంస్థలను సమీక్షించి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇస్తుంది. కొత్తగా సహాయక గ్రాంట్స్ కోరే విద్యా సంస్థలు ఈ కమిటి సిఫార్సుల మేరకు వారికి నూతనంగా సహాయక గ్రాంట్స్ అందించే కార్యక్రమాలకోసం జి వో 220 ప్రకారం ఈ కమిటిని నియమించడం జరిగింది. ఆ కమిటీ సమర్పించిన రిపోర్ట్, సజీషన్స్, సిఫార్సుల మేరకు భవిష్యత్తులో ఏదయినా విద్యా సంస్థ - పాఠశాల కాని, కళాశాల కాని ఆర్థిక గ్రాంటు పొందే దానికి ఈ బిల్లులో పొందుపరచడం జరిగిందని గౌరవసభ్యులు అందరికి తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : ఇందులో మంత్రిగారు స్పష్టంగా చెప్పారు.

Sir, I would like to now from the Hon'ble Minister as to what are the recommendations of the Committee which was constituted in pursuance of G.O.Rt. No. 220/Education.

వారు రిపోర్టు ఇవ్వాలని అంటున్నారు. ఇందులో ఎయిమ్స్ వ్రాసినపుడు దానికి అనుగుణంగా ఉన్న రికమండేషన్స్‌కి

Within the uorms of those recommendations only, the grant-in-aid would be given

అని మంత్రిగారు అంటున్నారు, రిపోర్టు ఒకవేళ ఉంటే సభ ముందు పెట్టండి. లేక పోతే మీ కండిషన్స్ ఏమిటి? గ్రాంట్ ఇన్ ఎయిడ్ గురించి వారి ఎంక్వయిరి ఏమిటి? ఆ వివరాలు లేకుండా

when you take the entire Report as the basis for this amendment, you do not say anything about the G.O. Rt. No. 220 about the aims and objects........

ఈ జి. వో ఆర్. టి నెం. 220 ప్రకారం కమిటి కానిస్టిట్యూట్ చేశారు. ఆ కమిటి రికమెండ్ చేసే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వాలని వారు స్పష్టంగా చెపుతున్నాదు. ఆ కమిటిని కానిస్టిట్యూట్ చేసి అప్పుడే రెండు సంవత్సరాలు అయింది. ఆ కమిటి రిపోర్టు సభ ముందు పెడతారా? అసలు ఈ బిల్లు తీసుకురావడానికి కారణభూతం

On the basis of that G.O. only

ఆ జి.వో గురించి స్పష్టముగా లేకుండా ఆ రికమండేషన్స్ ప్రభుత్వానికి ఇచ్చే ముందే బిల్లు తీసుకురావడంలో అంతర్యం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. కేవలం డబ్బు ఇవ్వాలని చెప్పి దానిని అనడానికి చట్టం చేయడం సమంజసం కాదు. ఈ జి. వో ఆర్. సి. నెం. 220 గురించి స్పష్టముగా చెప్పండి.

when that is only the basis for this amendment.

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు (1988 సంగపు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— జి. వో ఆర్. టి నెం. 220 రెండు సంవత్సరాల క్రితం తీసుకురాలేదు. అది కేవలం 24-2-1988న తీసురావడం జరిగింది. మరి ఈ కమిటిని తీసుకురావడలో ఉద్దేశం ఏమిటంటే..........

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- 24-2-1986 న అని ఇందులో ఉంది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అది కాదు.

Shri Ch. Vidyasagar Rao :- Sir, I am reading from their own material that...... existing as on Ist March 1985 shall not be entitled to receive any Grant-in-aid unless the Committee Constituted through G.O. Rt. No. 220/Education/dated 24-2-1986 recommends for the Grant-in-aid.......'

మీ నార్మ్స్ ఏమిటి, కథ ఏమిటి? ఏమీ లేకుండా బిల్లు మూవ్ చేస్తే ఎట్లాగ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- గౌరవసభ్యులు ఒకసారి వినాలి కొన్ని షరతులు, కొన్ని అంశలు విధించబడినాయని చెప్పడం జరిగింది. ఆ షరతుల ప్రకారం ఏదైనా విద్యా సంస్థ - పాఠశాల స్థాయిలో కాని, కళాశాల స్థాయిలో కాని భవన సముదాయముం కాని, స్థల సేకరణ కాని 5 సంవత్సరాలు, 4 సంవత్సరాలు, 3 సంవత్సరాలులో చేసుకోవాలని ఇవన్నీ ఉన్నాయని చెప్పడం జరిగింది.

Shri Ch. Vidyasagar Rao :- Sir, until the Committee recommends, the Grant-in-aid wall not be given and what is the Committee and what are the norms fixed for this Committee and what are the recommendations given by this Committee ?

అవి అన్నీ కావాలి కదా! మీరు అర్థం చేసుకోండి.

Ouly for just a comment's sake we are not talling

శ్రీ ఎన్ రామనరెడ్డి :- ఆ కమిటీ పరిశీలించే అంశాలు - స్థలం ఉందా, ఎకామొడేషన్ ఉందా, అసలు అధ్యాతకులు సక్రమంగా ఉన్నారా ఇవన్నీ చూసిన తరువాత గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వమని రికమెండ్ చేస్తే ఆ గ్రాంట్ ఇన్ ఎయిడ్ నేరుగా అధ్యాపకులకు చెక్కు రూపములో పంపాలి. ఈ నిబంధనలు అన్నీ ఉంటే అవన్నీ ఏదో జరుగుతున్నాయి అంటే అసలు మంత్రిగారు వివరణ ఇవ్వాలి. ఆ కమిటీ ఇవన్నీ చూచుకోవాలి అంటే సాధ్యం కాదు. దానికి సరయిన స్థలం లేకుండా, ఎకామొడేషన్ లేకుండా, సరయినటువంటి బోధన సిబ్బంది లేకుండా, సరయినటువంటి పరికరాలు లేకుండా దానికి గుర్తింపు ఎలా ఇచ్చారు? మీరు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఏ విధంగా ఇచ్చారు. 1977కి పూర్వం కాని, తరువాత కాని అదనపు క్లాసులు ఓపెన్ చేసినట్లయితే

రద్దు చేస్తాము అని బిల్లులో పెట్టారు. మీరు చెప్పేది అమ్మ పెట్టా పెట్టదు. అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా ఉంది. ఆల్ ఇండియా అక్షరాస్యత ఏవరేజ్ 36 ఉంటే మనము 29 లో ఉన్నాము. ఇంక అక్షరాస్యత ఎలా పెరుగుతుందో చెప్పమని కోరుతున్నాను. దానిని ఇట్లా చేసి అట్లా చేసి ఆ కమిటీ పరిశీలించకుండా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎలా ఇచ్చినట్లు. ఇచ్చినప్పుడు దుర్వినియోగం జరుగుతుంటే కఠినమైన చర్యలు తీసుకోవడం కాకుండా కావలసిన పని అంతా ప్రక్కకు పెట్టి దీనిని ఎందుకు పెడుతున్నారో దయచేసి చెప్పండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పేజి నెం. 7 లో జి. వో ఆర్. సి నెం. 220 24 ఫిబ్రవరి 1986 అని ఉంది. అది ప్రింటింగ్ మిస్టేక్. దయచేసి దానిని గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. 1986 కాదు అది 1988. దీనికి సంబంధించి కమిటీని నియమించడం జరిగింది. గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పారు. 1977 ముందు. లేదా 1985లో ఇచ్చిన జి. వో 424 జి. వో ప్రకారంగా విద్యా సంస్థలకు గ్రాంట్స్ తగ్గించడం, రద్దు చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కాకపోతే నూతనంగా ఈ రోజు విద్యా సంస్థలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కావాలి. మాకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం కావాలని కోరుతున్న సందర్భంగా వీటిని అన్నిటిని సమన్వయం చేయడం కోసం ఒక అకడమిక్ బాడి దీనికి సంబంధించిన విషయాలను చర్చించడం కోసం ఒక కమిటీ క్రింద నియమించడం జరిగింది. వారు అంతా స్క్రూటినైజ్ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ సబ్మిట్ చేస్తారు. దాని అధారంగా ప్రభుత్వం భవిష్యత్తులో పాఠశాలలు, కళాశాలలు అడిగేటటువంటి గ్రాంట్ కి సంబంధించి సభకు తెలియజేయడం జరిగింది. అనేక సందర్భాలలో ఈ రోజు విద్యా సంస్థలు — ప్రైవేటు విద్యా సంస్థలు ఎలా వ్యవహరిస్తున్నాయో చెప్పారు. ఉదాహరణకు 12 మంది అధ్యాపకులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ప్రభుత్వం అందిస్తూ వుంటే కేవలం 5, 6 మంది అధ్యాపకులను నియమించి యాజమాన్యాలు వారి జేబులు నింపుకునే పరిస్థితి ఉందని చెప్పడం జరిగింది. వీటిని అన్నిటిని స్ట్రీమ్‌లైన్ చేయాలని ఉద్దేశముతో కమిటీని కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. అధ్యాపకులను తీసివేయాలని కాని, గ్రాంట్స్ తగ్గించాలని కాని, విద్యా సంస్థలను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకురాలేదని మనవి చేస్తున్నాను.

1988; ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల
సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు
(1988 సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

Shri M. Omkar ;-Sir, in page 6, pare 2 and 3, it is said : 'though the grant-in-aid has been extended in a phased manner, subject to the fulfilment of the conditions prescribed therein, some institutions which have not satisfied the prescribed conditions have claimed grant-in-aid as a matter of right and approached Courts resulting in the payment of huge amounts to those institutions.'

అన్నారు. ఇక్కడ నాకు అర్థం కానిది ఏమిటంటే మీరు గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద రిజెక్ట్ చేశారు?

as a matter of right

కండిషన్స్ పూర్తి కాకుండా ఎలా పోతారు? వారు తీర్పు ఎలా ఇచ్చారు? అంటే మీ గవర్నమెంట్ వకీలు వారితో మిలాఖత్ అయ్యాడు. దాని గురించి క్రిందనే ఉంది.

'In order to overcome the aforesaid difficulties. Government have decided to adopt the following measures with regard to the payment of grant-in-aid to the private educational institutions.'

అంటే వారు కోర్టుకి వెళ్లారు ఏజ్ ఎ మేటర్ అఫ్ రైట్. వెళ్లి డిక్రీలు తీసుకుంటున్నారు. గవర్నమెంట్‌కి వ్యతిరేకముగా, కాబట్టి ఈ బిల్లు తెస్తున్నాము అన్నారు. జి. వో 220 క్రింద వేసిన రికమెండ్ చేయాలని చెపుతున్నారు. కాని, నాకు అర్థం కానిది వారు కోర్టుకు ఎలా వెళ్లగలుగుతున్నారు.

As a matter of right........

మీ గవర్నమెంట్ ప్లీడర్ ఎటు పోయాడు? ఆ కోర్టులు ఎలా తీర్పులు ఇచ్చాయి? ఎన్ని కేసులలో ఇట్లా జరిగింది. ఎంత ఎమౌంట్ పడుతుంది అనే వివరాలు చెప్పండి.

ఈ మధ్య కాలంలో కరెక్టుగా చెప్పలేను కాని 22, 23 విద్యాసంస్థలు న్యాయస్థానాలకు సా॥ వెళ్ళడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు వచ్చాయి. వెంటనే ఏ మాత్రం గం. 5-50 జాప్యం లేకుండా వనరులు విడుదల చేయాలని అన్నారు.

(ఇంటరప్షన్)

Shri D. K, Samarasimha Reddy :- Sir, may I say the course and I think it may suit to the Education Minister also. I am not going into the merits of the Bill.

24 ఫిబ్రవరి 86 కు 88 అన్నారు.

Alright, we will take it as he said, as typographical error or printers devil etc., Sir, one thing is clear. that when there is a Committee constituted, by the Government. it has to submit its recommendations to the Government. When the matter is pending before the Committee to look into the matter ane then to submit the recommendations to the Government, why shonld we forestall it and why should we take up the discussion on this Bill? Let the Committee enquire into it. Let the Committee submit its reco mmendations. Then we will consider this Bill and there is no hurry for this Bill Even if you are, agreeable to send it to the Select Committee, without any discussion, to-day. let it go to the Selection Committee. In the mean while let the Recommendation also come. Let the Select Committee look into the whole lot of things and let the Select Committee come to a conclusion about it and discuss about this. That is my submission Sir. I am not going into the merits of the case.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు :— మా పార్టీ పరంగా.... ఈ బిల్లు మెరిట్స్ లోకి పోవడం లేదు. ఈ బిల్లులో మాట్లాడవలసిన అంశం అనేది లేదు. కేవలం కోర్టు ద్వారా డబ్బు కట్టాలని ఫోర్సు చేస్తున్నారు. దానిని ఆపడానికి గాను

Only to get away with this difficulty, this Bill is brought.

విద్యాశాఖ మంత్రిగారు అన్నట్లు విద్య వ్యాపారంగా ఉండటానికి వీలు లేదు. దానిని అన్ని రంగాలలోను ఎదుర్కొనడానికి అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. కాకపోతే తెచ్చిన చట్టానికంటే ఎక్కువ అధికారాలు జి. వో 220 ద్వారా ఏర్పాటు చేసిన కమిటీకి ఉన్నాయి. దాని ఆధారంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వవచ్చునని మంత్రిగారి సమాధానం. ఈ చట్టం చేసిన తరువాత ఆ కమిటీ అన్నిటికీ రికమెండ్ చేస్తే,

What are you going to do? What is the sanctity of the Act?

మీరు చెప్పండి. ఆ కమిటీ మొత్తం కాలేజిలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వమంది అనుకోండి ఏమి చేస్తారు? కనుక

Please kindly wait for some more days,

కోర్టులలో డబ్బు కట్టాలి అంటే ఎన్నో సందర్భాలలో డిలే చేస్తున్నాము. తక్షణమే విద్యాసంస్థలను కానీ, విద్యాశాఖను కానీ ఎటాచ్ చేయమని హైకోర్టు ఆదేశాలిచ్చిందా? అట్లా ఇవ్వదు. కనుక కమిటి రిపోర్టు వచ్చే వరకు వెయిట్ చేయండి. రిపోర్టు వచ్చిందా? విచారణ చేస్తున్నారా? చెప్పమనండి. ఎంత డబ్బు కోర్టు ద్వారా డిమాండ్ చేస్తున్నారు? ఒక వేళ అంత అర్జెంట్ అనుకుంటే వెంటనే సెలెక్ట్ కమిటీకి పంపండి. రెండు, మూడు రోజులలో లేదా ఈ సమావేశాలు అయ్యేలోగా రిపోర్టు తెప్పించుకుని బిల్లు పాస్

చేయవచ్చును. తప్పుడు చట్టం తెచ్చి, అభాసుపాలు కాకుండా చేయండి. చట్టాన్ని కంటే ఆ కమిటీకి ఎక్కువ అధికారాలు అంటే, తప్పుడు చట్టం పాస్ చేశారని శాసన సభకు అపవాదు రాకుండా, అభియోగం లేకుండా ఉండాలని చెబుతున్నాను.

Dr. Md, Vizarat Rasool Khan :- (Asifnagar) Sir, There is a suggestion The Government has issued three G.Os., No. 424, 344 and 220. As the aim of these, after the issue of these G.Os., they said that they were in receipt of a number of complaints. And that because of those complaints, they introduced this Bill. The Compalints were, that with that G.O., the institutions which were already taking Grant-in-aid, were not satisfied. Sir, it was the mistake of the Government officers only. With that. they constituted a Committee by G O. Rt. No, 220 io 1988. We wanted to know as to whether the Committee Constituted through this G.O. could examine the details of those institutions who complained and if so, what are the Reports they have received by this Committee? Sir, the Reports of that Committee are suppose to come before the Table of the august House in the first instance, We should know as to what irregularities were detected by this Committee through this G.O. and those should also come before this august House. Then only we can discuss it. Government had said that they were in receipt of a number of complaints from the Institutions who were not fulfilling the grant-in-aid conditions, stating that they were not getting this benefit. Sir, who is responsible for this? That is the responsibility of the officers or who had complained. That has to come forward now. When the Committee has been constituted to go into the details of those irregularities, the Committee had to submit a Report in the august House and then only we can discuss about this matter.

శ్రీ ఎ. ధర్మరావు, నేరుగా మంత్రిగారు ఈ బిల్లుని సెలెక్ట్ కమిటీకి పంపితే అభ్యంతరం లేదు. లేకపోతే ప్రిలిమినరీ అబ్జెక్షన్స్ మీదేనే బిల్లును చర్చించాలి.

Sir, Clause 3 and 7 of the Bill, have already been suspended by the High Court. The suspension is very much in force now. This is a clear contempt of the Court and Judiciary. Sir, the entire Bill is contempt of the Judiciary.

23 కేసులలో హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. అప్పెలేట్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టుకు వెళ్ళారు. అక్కడా పరాభవం అయింది. హైకోర్టు ఆదేశాలనే సుప్రీంకోర్టు కన్‌ఫర్మ్ చేసింది. అయినా, డబ్బు చెల్లించకపోతే కంటెప్ట్ ఆఫ్ కోర్టు క్రింద ప్రభు

ప్రభుత్వాన్ని బుక్ చేశారు. శిక్ష పడే స్థితిలోకి వెళ్లారు. అటువంటిది. ఎవాయిడ్ చేసేందుకు ఎక్స్‌ట్రార్డినరీ పవర్స్ ఉపయోగించి ఆర్డినెన్సు తెచ్చారు.

It requires a through and detailed discussion Sir.

ఈ బిల్లు విద్యకు గొడ్డలి పెట్టుగా, విద్యాసంస్థలను, జ్యుడిషియరీని ఛాలెంజ్ చేస్తుంది. ప్రెలిమినరీ అబ్జెక్షన్స్ మీద ఈ బిల్లు నిలువడానికి వీలు లేదు. మంత్రిగారు సెలెక్ట్ కమటీకి పంపితే మంచిది. దీనిపై చర్చ అవసరం.

శ్రీ ఎం. బి. చౌహాన్ :- (దేవరకొండ) ఈ బిల్లును ముందు ఆర్డినెన్సు రూపంలో తెచ్చి, మా ముందు పెట్టారు. 1988 ఫిబ్రవరి 24 న జి. వో 220లో కమిటీ ఏ షరతులు పెట్టిందో, వాటిని ఈ సభ ముందు పెట్టాలి. ఇంకా సమావేశాలు 25 రోజుల వరకు జరగవచ్చు. అవసరమైతే మూక నాలుగు రోజులు కూడా ఉండవచ్చు. కనుక చాలా సమయం ఉన్నందున ఆ కమిటీ ఏ షరతుల ప్రకారం, ఏ ఏ పాఠశాలలకు అర్హత ఉందనేది నిర్ణయించింది. వేటిని త్రోసివుచ్చింది అనే వివరాలు సభలో పెట్టండి. ఇంకా 25 రోజుల సమయం ఉంది కనుక హడావుడి ఎందుకు? అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు" ఇంకొకటి. మహానాడు సభలకు ఈ ప్రయివేటు మేనేజ్‌మెంటు నిధులు, చందాలు ఇవ్వనందున, అటువంటి వాటిని హరాస్ చేయడానికి గాను వాటికి అర్హత లేదని కొట్టేశారని, ఏవయితే వెళ్ళి ముట్టచెప్పాయో, వాటికి మాత్రం రూల్ ప్రకారం ఉన్నాయని ఇచ్చారని అంటున్నారు. వాస్తవమా? ఇది విద్యావిధానానికి గొడ్డలిపెట్టు. తొందరపడే అవసరం లేదు. సమయం తగినంత ఉంది కనుక ఆ కమిటీ షరతులు టేబుల్ మీద పెట్టండి. ఆ తర్వాత బిల్లు పెట్టండి. అప్పుడు ఆమోదిస్తాము.

సా॥ గం॥6-00 శ్రీ బి. వెంకటేశ్వరరావు ( మధిర ) :- అధ్యక్షా, విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు కా కూడదనే మొట్టమొదట నుండి మా పార్టీ భావిస్తున్నది. నేను న్యాయశాస్త్ర నిపుణుడిని కాను. కాని నాకు వున్న పరిజ్ఞానంతో కొన్ని ప్రశ్నలను అడగదలచు కున్నాను. పూర్వం వున్న ఆర్డినెన్సులోని సెక్షన్స్ 3, 7 లను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దానిని సవరిస్తూ ఇది తీసుకువన్నాము. హైకోర్టును బార్ చేసే అధికారం మన శాసనసభకు వున్నదా లేదా? రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో ఈ సెక్షన్‌ను చేర్చకుండా కోర్టును బార్‌చేసే అధికారం శాసనసభకు లేదని నా అభిప్రాయం. ఎడ్వకేట్ జనరల్‌గారిని పిలిపించి వారి అభిప్రాయం తెలుసుకోవాలి. అలా చేయకుండా ఇంత హడావుడిగా ఈ బిల్లును పాస్ చేసి నవ్వులపాలు కావద్దు. భారత రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో ఈ సెక్షన్‌ను చేరిస్తే తప్ప హైకోర్టును బార్ చేసే హక్కు శాసనసభకు లేదు. ఈ బిల్లును ఇంత హడావుడిగా పాస్ చేయడం మంచిది కాదని, దీనిపై మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

Sri D. K. Samarasimha Reddy :- The vary same Ordinance has been the subject matter of judicial scrutiny. The matter is before the Court. Clauses 3 and 7 are suspended by the Court. When that matter is before the Court, this House should have been informed Clauses 3 and 7 are suspended by the Court.It is nothing but abuse of Legislative powers. Everything should be brought on paper. Let the Minister accept for sending this. as it is, to a Select Committee. Let us await for the judical scrutiny. As Mr. Venkateswara Rao said, without including it in the Ninth Schedule, how on you validate it ? How can you take the jurisdiction of the Court?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఈ బిల్లులో పొందుపరచిన 3, 7 అంశాలను హైకోర్టు కొట్టివేయలేదు. సస్పెండ్ చేసింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- నో.

Sri P. Indra Reddy :- I am ready to face the legal complication, on behalf of the Government.

(Interruption)

Sri D. K. Samarasimha Reddy :- We are not prepared to take.

Sri Ch. Vidyasagar Rao :- It is not his case.

(Interruption)

శ్రీ పి. ఇంద్రారెడ్డి : రాష్ట్ర హైకోర్టుకు హౌస్‌ను డైరెక్టుచేస్తూ ఈ బిల్లును చర్చించకూడదు. అని ప్రివెన్ చేయటానికి అధికారంలేదు. ఈ బిల్లును హౌస్ చర్చించవచ్చు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: చట్టం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి వున్న అధికారాన్ని మేము క్వశ్చన్ చేయడంలేదు.

It is the question of propriety, it is the question of deconcy and it is the question of maintaining our own integrity here. Much can be said on the commensense. Should not the Members know what the state of affairs when you have passed the Ordinance and when the matter is pending before the Court. Wby was that been suppressed? I charge the Minister that he is not fair to be House. He is suppressing the truth. He is not coming before the House with full facts. He is guilty and misleading the House. Hon'ble Speaker must come to our rescue, The Speaker must take action against him, You have to maintain the dignity of the House.

శ్రీ పి. ఇంద్రారెడ్డి : హౌస్‌ను తప్పుత్రోవ పట్టించవలసిన అవసరం ప్రభుత్వానికిలేదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : నేను రెస్పాన్సిబిలిటి తీసుకుంటాను. అని మంత్రిగారు చెప్పారు. వారొక్కరే తీసుకోవలసిన అవసరం లేదు. మనమందరం తీసుకుందాము. హౌస్ బిల్‌ను పాస్‌చేస్తే అది అందరి బాధ్యతా అవుతుంది. సస్పెండ్ అన్నప్పుడు పూర్తి జడ్జిమెంటు వచ్చేంతవరకూ అది జడ్జిమెంటు క్రిందనే లెక్క. ఆ ఆర్డర్స్ ఇంప్లిమెంట్ కాబడతాయి. కనుక హైకోర్టు చెప్పినదానికి భిన్నంగా చట్టం చేయవలసిన అవసరం ఏమీలేదు. చట్టాన్ని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరంలేదు. విద్యను వ్యాపారంగా చూడటానికి ఎవరూ సిద్ధంగాలేదు. చేయవచ్చునా లేదా అనేది ఎడ్వకేట్ జనరల్ సలహా తీసుకోండి. సెలక్ట్ కమిటీని వేయండి. ఏమీ ఆలోచించకుండా హేస్టీ స్టెప్స్ తీసుకుంటే తరువాత ఉపహాళనకు గురిఅవుతాము. ఇనిషియల్ స్టేజిలోనే ప్యాక్ట్స్‌ను సప్రెస్‌చేస్తే బాగుండదు కనుక దీనిని సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, ఇప్పుడు మూడు ప్రధాన అంశాలు వున్నాయి. ఒకటి, హైకోర్టు, సుప్రీం కోర్టుల తీర్పు దృష్ట్యా మనం ఈ చట్టానికి సవరణ తీసుకురావచ్చునా? కోర్టు పరిధినుండి రక్షించటానికి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చకుండా అవిధంగా చేయవచ్చునా? తొమ్మిదవ షెడ్యూల్‌లో వుండటం ఒక స్టాటస్. తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చకపోయినా కోర్టు తెలిపిన లోపాలను సవరించటానికి మన శాసనసభకు అధికారం వుంది. జడ్జిమెంటులో వారు చెప్పింది.

'........Unless the Legislature remove the defects pointedout by the High Court and the Supreme Court, any action taken by it, does not have any affect........'

వారు చెప్పిన లోపాలను సవరించుకోలేదు, సవరించుకోనంతకాలం ఆర్డినెన్స్ చేసినా, మరొకటి చేసినా బాగుండదు అన్నారు. మనం ఈ సవరణ చట్టాన్ని పరిశీలనకు తీసుకోవచ్చునా లేదా అంటే తప్పకుండా తీసుకునే అధికారం వుంది. ఆ అధికారాన్ని క్వశ్చన్ చేయవలసిన అవసరం లేదని నేను అభిప్రాయపడుతున్నాను. అసలు వారు కోర్టుకు ఎందుకు వెళ్ళారు? మీరు విచక్షణ చూపారు, పక్షపాతం చూపారు, మీరు తీసుకున్న నిర్ణయాలవల్ల ఒకరికి ఒకవిధమైన సదుపాయాలూ, మరికొందరికి మరొకవిధమైన సదుపాయాలూ ఇచ్చారు కాబట్టి వారు కోర్టుకు వెళ్ళారు. ప్రైవేటు మేనేజ్‌మెంట్స్‌పై

కక్షసాధింపు చర్య తమ నడతలో వుంది కాబట్టే దీనికి ఈగతి పట్టింది. కోర్టు తీర్పు ప్రకారం మీపై డబ్బు భారం పడుతున్నది. దానిని వాయిదా వేసుకోటానికి లీగల్ పద్ధతులు ఏవైనా వున్నాయేమో ఆలోచించండి.

ఆ డబ్బును వారు వాయిదా వేసుకోడానికి ఇంకా లీగల్ పద్ధతులు ఏమయినా వుంటే చూడాలి కాని ఈ బిల్లును మాత్రం సమగ్రంగా వేయడానికి కాస్తా మమ్ములను కూడా మీతోపాటు కక్ష సాధింపు చర్యలకు వుపయోగించుకొందామని ఆలోచించవద్దు. ఇంతకన్నా అన్యాయం, పక్షపాతం ఇంకొకటి వుండదు. వారి గ్రూప్ రాజకీయాలు, ముఠా రాజకీయాలు, స్వార్థపరమైన ఇతర రాజకీయాలకు దీనిని బలివేసి మమ్ములను పావులుగా చేయకుండా దానిని సెలెక్ట్ కమిటీకి పంపించాలి. సా॥ గం॥6-10

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : శాసన సభ్యులెవరికి చట్టం చేయడానికి హక్కులేదని మంత్రిగారు అంటున్నారు. మేమెవ్వరము మాట్లాడడంలేదు. కాని అదే సందర్భంలో కోర్టుచేసిన విషయాలను తెలుసుకోవలసిన బాధ్యత శాసనసభకు వున్నది. అవి ఏవీ మంత్రిగారు చెప్పకుండా బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ఫలానా, ఫలానా సెక్షన్‌లను హైకోర్ట్ ఈ కారణాలవలన కొట్టివేసింది. దానిని తిరిగి ఈ రకంగా రిప్లేస్ చేయమని కోరింది. దానిని దృష్టిలో పెట్టుకొని చూస్తున్నామని ఇక్కడ చెప్పకుండా ఏసందర్భంలో ఇవి వచ్చినవనేది ఏమీ చెప్పకుండా అన్ని డార్క్‌లో వుంచి తొందరగా ఆదరబాదరగా బిల్లు పాస్‌చేసే పద్ధతినిమాత్రం మేము వ్యతిరేకిస్తున్నాము. అందుకని మీరు పెట్టిన బిల్లు చూస్తే దీనికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇచ్చివున్నారు గనుక అసలు ఈ పద్ధతితో అంతా గందరగోళం వుంది కాబట్టి దానిని తొలగించడానికి మేము నోటీస్ యిచ్చాము. ఈ ప్రభుత్వం వచ్చిన గత సంవత్సరం, రెండు సంవత్సరాల లోపల ఈవిద్య మీద ఎన్ని ప్రయోగాలు జరిగినాయో వారికి తెలుసు. వారు ఒక కమీషనరేట్‌ను వేసారు. అది గాలికి పోయింది. ఆ తరువాత మరల ఒకటి వేశారు. అది కూడా పోయింది. ఇదంతా తేవడం, చెడపడం, వ్రాయడం అనే పద్ధతి వుండడంకన్నా సమగ్రంగా వుండేటట్లు చట్టం వేయాలి. వారికి ఎవరో ఒక అధికారి ఇచ్చిన తప్పుడు సలహాను యథాతథంగా తెచ్చి మాఅందరి నెత్తిన రుద్దడం సక్రమమైన పద్ధతి కాదు. ఈవిధంగా శాసనసభకు ప్రభుత్వానికి వుండే గౌరవాన్ని తగ్గించే పనిమాత్రం చేయవద్దని మాత్రం కోరుతున్నాను. వారికి ఏమి తొందరలేదు. సెలెక్టు కమిటికి పంపండి. అవసరం అయితే అడ్వకేట్ జనరల్‌ను కూడా పిలిపించుకుందాము. ఆ వివరాలన్ని చర్చించిన తరువాత బిల్లును పాస్ చేసుకొందాము.

Ms. Marjorie M. Godfrey :- (Nominated) Sir, Since thers is a High Level Committee constituted vide G.O. Rt. No. 220, we the Members of this House, should know what the Committee is going to discuss and what decisions they are going to take. Unless the Committee gives the report, since there is so much of contreversy ever the Bill, I request the Minister to wait some more time or till they get satisfactory reply from the Committee or from the Court, so that the Bill can be passed with full consent of the House.

శ్రీ ఎం. బాగారెడ్డి :- మనకు ఇంతకు ముందు కౌన్సిల్ వుండేది. ఏదయినా బిల్ ఇక్కడకు వస్తే ఇక్కడ పాస్ చేసిన తరువాత కౌన్సిల్‌కు పోయేది. ఏమయినా లోపాలు వుంటే సవరించి మరల హౌజ్‌కు పంపబడేది. కానీ ఈ రోజు మనకు కౌన్సిలు లేదు. మన బాధ్యతలు ఎక్కువగా పెరిగిపోయాయి. గతంలో హరీ, బరీలో ఎన్నో బిల్స్ మనం పాస్ చేయడంవల్ల హైకోర్టు చాలా బిల్లులను కొట్టివేయడం జరుగుతున్నది. అది సభా గౌరవానికి ఏవిధంగా కూడ మంచిది కాదు. మరి బిల్లులో రెండు సెక్షన్‌లను ఇంతవరకు హైకోర్టు కొట్టివేయడం జరిగింది. సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ చేసినప్పుడు మనం పునరాలోచించేందుకు ఈ బిల్లు అమెండ్‌చేసి తెచ్చినప్పుడు దానిని మరల హైకోర్టుకు ఛాలెంజ్ చేస్తే సస్పెండ్ కాకుండా చూడాలంటే న్యాయంగా దీనిని సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేసి క్షుణ్ణంగా పరిశీలించి పాస్ చేయడం మన సభయొక్క హుందాతనానికి మంచిగా వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :- ఈ బిల్లు మంచి ముహూర్తం చూసి ప్రవేశ పెట్టినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే మనం ఇప్పుడు ఏదేని బిల్లు శాసన సభలో ప్రవేశ పెట్టినప్పుడు దాని వుద్దేశ్యం ప్రజలకు సహాయం చేయడం, లేకపోతే ప్రజలకు వుపయోగకరంగా వుండేది ఆలోచించి పెట్టడం ఒక పరిపాటి. సాధారణమైన విషయం. ఇప్పుడు ఈ బిల్లును చూస్తే న్యాయస్థానం ఇచ్చిన తీర్పును నివారించేందకు, దానిని ప్రక్కకు పెట్టడం కోసం, అమలులోకి రాకుండా వుండాలనే వుద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకు వస్తున్నట్లు కనిపిస్తున్నది. అసలు ఈ బిల్లును ప్రవేశపెట్టేముందు కోర్టు తీర్పు గురించి కానీ, కోర్టు సస్పెండ్ చేసిన విషయం కాని ఏ ఒక్క విషయం ఈ శాసన సభకు చెప్పలేదు. చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది. వాస్తవంగా చూస్తే ఒక విధంగా తప్పుదారి పట్టినట్లు క్లియర్‌గా కనపడుతూ వుంది. ఇది మంచి సాంప్రదాయము కాదు. ఏది ఏమయినప్పటిగి ఈ బిల్లును గురించి సమగ్రంగా అందరు ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. పరిశీలించవలసిన అవసరం కూడా వుంది.

తప్పుచేసి మరల కోర్టు ముందుకు వెళ్లి ఈ శాసనసభ తప్పు చేసిందనే మాట రాకుండా వుండాలంటే సమగ్రంగా ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి రెఫర్ చేసినట్లయితే బాగుంటుంది. కావాలంటే నాలుగు రోజులుకానీ, అయిదు రోజులు కానీ టైమ్ తీసుకొని సెలక్ట్ కమిటీకి పంపించాలి. అలా చేస్తేనే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, న్యాయస్థానాల ముందు ప్రయివేట్ కళాశాల యాజమాన్యుల కేసులు వున్నాయి. హైకోర్టులో సెక్షను 3 మరియు సెక్షన్ 7ను సస్పెండ్ చేసినారు. ఇంకా తీర్పు రాలేదు. న్యాయస్థానంలో తీర్పు వచ్చిన తరువాత దానికి అనుగుణంగా పరిశీలన చేసి దానివి ఎలా ఆపవలసి వస్తుంది, ఏ విధంగా తీసుకు పోవలసి వస్తుందనేది పరిశీలన చేసి ఒక సమగ్రమైన బిల్లును తీసుకువస్తే బాగుంటుంది. తొందరపడి బిల్లు తీసుకువచ్చిన న్యాయస్థానం ఒక వేళ వేరే విధంగా తీర్పు ఇచ్చినట్ల యితే ఈ బిల్లు పూర్తిగా నిరుపయోగం అవుతుంది. కాబట్టి నేను కోరేది ఏమిటంటే ఈ నాడు అందరి నిపుణుల అభిప్రాయాలు సేకరించి, చర్చించి, దీనిని సెలక్టు కమిటీకి పంపవలసిన అవసరం ఎంతయినా వున్నది. కాని న్యాయస్థానంలో ప్రభుత్వానికి వ్యతి రేకంగా తీర్పు రాబోతున్నదనే భయంతో ప్రభుత్వము వుంది. న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తరువాత దాని మీద ఒక సమగ్రమైన చట్టం తీసుకువస్తే బాగుంటుంది. అందుకని సెలక్టు కమిటీకి పంపితే పరిశీలిస్తారు. అభిప్రాయం ఇస్తారు. దీనిని సృజనాత్మక దృష్టితో పరిశీలన చేయవలసిన అవసరం వున్నది. కాబట్టి దీనిని వెంటనే విరమించుకోవాలని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఈ బిల్లులో పొందుపరచిన ప్రధాన అంశాలు మూడు ఏడు సెక్షన్స్‌కు సంబంధించినవి. హైకోర్టు ఇంటిరీమ్ ఆర్డరు ద్వారా సస్పెండ్ చేయడం జరిగింది. దీనిని స్ట్రైక్‌డౌన్ చేయలేదు; పూర్తిగా కొట్టివేయడం లేదనేది మనవి చేసు కొంటున్నాను. అదే గాకుండా ఎన్ని విద్యాసంస్థల వారు ప్రభుత్వం విధించిన ఆంక్షలు పూర్తిచేయకుండా కోర్టుల నుంచి డైరక్షన్స్ తెచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వం మీద ఎన్ని లక్షల రూపాయల ఆర్థిక భారం వేశారని విద్యాసాగరరావుగారు అడిగారు. 230 విద్యా సంస్థలలో 17 పాఠశాలలు, 5 కళాశాలలు సుమారుగా 68 లక్షల రూపాయలు ఈ రెండు మూడు నెలల నుంచీ యివ్వడం జరిగింది. వున్నత విద్యా ప్రమాణాలను మనం పెంపొందించాలి. విద్యా సంస్థలకు ఇచ్చిన గ్రాంటులు ప్రతి నయాపైసాకు ప్రభుత్వం బాధ్యత వహించవలసి వుంటుంది. ఇష్టానుసారంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం ఆసరాగా తీసుకొని కోర్టుకు వెళ్లే పరిస్థితి వుండకూడదు. దీని కోసం ఈ బిల్లులో

సంబంధించిన క్రమబద్ధీకరణ చేయాలి. ఆర్థిక స్థాయిని ఇచ్చే దాని మీద ఎఫెక్టివ్‌గా స్ట్రీమ్‌లైన్ చేయాలి. ప్రతి నయాపైసా ఖర్చు చేసి చూపవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది కాబట్టి ఈ రోజు ఈ బిల్లును క్రమబద్ధీకరణ రూపంలో ప్రవేశ పెట్టడం జరిగింది. నాకు తెలిసినంతవరకు నెల రోజుల క్రితమే హైకోర్టుకు సంబంధించిన వారు ఇంటెరీమ్ ఆర్డరు ద్వారా తాత్కాలికంగా సస్పెండ్ చేయడం జరిగింది. ఇది పత్రికలలో వచ్చిన విషయం అందరికి తెలిసిన విషయమే.

సా॥ గం॥6-20 సెలక్టు కమిటీకి పంపిచాలన్నారు. అది అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఎఫెక్టివ్‌గా నడవడానికి తీసుకువస్తున్న బిల్లు ఇది. బిల్డింగ్స్ లేకుండా, స్థలాలు లేకుండా, క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండా వున్నవాటికి సంబంధించే ఇది తీసుకు రావడం జరుగుతున్నది రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను పాటించకుండా వుంటే ప్రభుత్వం వాటి విషయంలో ఏమి చేయాలి? మహానాడుకు ప్రైవేటు యాజమాన్యం వారు డబ్బు ఇవ్వలేదని ఈ బిల్లును తీసుకువస్తున్నారని చౌహానుగారు తెలిపారు. వారు అటువంటి ఆరోపణలు చేయడం మంచిది కాదు. మహానాడుకు, ఈ బిల్లుకు సంబంధము లేదు. చిత్తశుద్ధితో, ఆర్థికవనరులను క్రమబద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు ఇది తీసుకువస్తున్నది. టరమ్స్ అండ్ కండిషన్స్ పూర్తిచేసిన వాటిని ప్రోత్సహిస్తూ పాఠశాల, ఉన్నత విద్యను పెంపొందించాలనే ఉద్దేశ్యంతోనే ఈబిల్లును తీసుకురావడం జరిగింది. 2780 పాఠశాలలకు, 300 కళాశాలలకు ఇచ్చాము. ప్రైవేటు యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యా సంస్థలలో లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నది. దానిని అరికట్టటానికి, గ్రాంట్ ఇన్ ఎయిడ్ స్కీముమ స్ట్రీమ్ లైన్ చేయడానికి ఈ బిల్లును తీసుకువస్తున్నాము. ప్రజల డబ్బు దుర్వినియోగం కాకుండా చూడటానికి ఈ బిల్లును తీసుకువస్తున్నాము కనుక దీనిని పాస్ చేయవలసిందనీ, ఇందులో ప్రమాదకరమైన అంశాలు ఏవీ లేవని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి : గౌరవనీయులైన మంత్రిగారి చిత్తశుద్ధిని మేము శంకించడంలేదు. కాని ఈ శాసనసభలో ఏమీ జరిగినా హుందాగా, పెర్‌ఫెక్టుగా జరగాలనే ఉద్దేశ్యంతోనే మేము అందరం సలహాలు ఇవ్వడం జరుగుతుంది. మంత్రిగారే స్వయంగా ఈ ఎమెండిమెంట్‌ను డ్రాఫ్టు చేయలేదు. మేము మంత్రులుగా వున్నప్పుడు కూడా మేమే స్వయంగా డ్రాఫ్ట్ చేసేవారం కాము. సంబంధితశాఖ, లీగల్ డిపార్టుమెంటులలోని అధికారులు డ్రాఫ్ట్ చేస్తారు. ఈ బిల్లులో వున్న లోపాలను సవరించుకోటానికి సెలెక్టు కమిటీకి పంపితే బాగుంటుంది. ఈ సమావేశాలు సెప్టెంబరువరకూ జరిగే అవకాశం వుంది కనుక ఇప్పుడే దీనిని పాస్ చేయవలసిన అవసరంలేదు. కనుక సభ్యుల

సందేహాలు తీరటానికి, విపులంగా లోపాలను అక్కడే సరిచేసుకోడానికి వీలుగా ఈ బిల్లును సెలెక్టు కమిటికి పంపటానికి మంత్రిగారుఅం గీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, మేము కోరేది బిల్లు సమగ్రంగా వుండాలని, కోర్టు తప్పు అని చెప్పిన తరువాత కూడా మంత్రిగారు ఎందుకు ఇంత ఆదరాబాదరాగా పాస్ చేసుకోవాలనుక్కుంటున్నారో మాకు అర్థం కావడంలేదు. సెలెక్టు కమిటీకి పంపటానికి ఎందుకు వారు అంగీకరించడంలేదో, ఎందుకు సెలెక్టు కమిటిని భూతంగా చూస్తున్నారో మాకు అర్థం కావడంలేదు. ఈ సంస్థలకు ప్రజాస్వామ్య బద్ధంగా నడపవలసి వుంది. మాకున్న సందేహాలను తీర్చవలసిన బాధ్యత మంత్రిగారిపైన వుంది కనుక దీనిని సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్అలి (సుజాతనగర్) : అధ్యక్షా, ఈ బిల్లులో వున్న లకూనాస్ గురించి చెప్పడం జరిగింది, గవర్నమెంట్ ఇంత రిజిడ్‌గా వుండవలసిన అవసరం కూడాలేదు. న్యాయస్థానాలతో పోటీ పడవలసిన, అంతకు దిగజారవలసిన అవసరం కూడా లేదు. ఇప్పుడు చేయకపోతే కొంపలు మునిగిపోయే పరిస్థితి కూడా లేదు, మనం చెల్లించవలసిన అప్పులలో ఇది ఒక అప్పు అవుతుంది. మంత్రిగారు తొందరపడి న్యాయస్థానాలకు పోటీపడట మంచిది కాదు. మీకు మెజారిటీ వుందని ఇప్పుడే పాస్ చేయాలని అనుకోకండి. నిరంకుశ పద్ధతికి తావు ఇవ్వకండి. మేము చెప్పేది సానుభూతిలో ఆలోచించండి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోండి. కనుక దీనిని క్షుణ్ణంగా పరిశీలించడానికి మనలో మేధావులు వున్నారు. వారు పరిశీలించటానికి అవకాశం కల్పించండి. అందుకు దీనిని సెలెక్టు కమిటీకి పంపే విషయం మంత్రిగారు సానుభూతిలో పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, విద్యా విధానములో ఉన్నతమైన సాంప్రదాయాలను నెలకొల్పాలని, వాటి విలువలను కాపాడలని మంత్రిగారు చెప్పారు. సా॥ వాటితో ఏకీభవిస్తున్నాము. ఇందులో ముఖ్యమైనటువంటి విషయం - గ్రాంటు యిన్‌గం. 6-3( ఏడ్ వల్ల కొన్ని సంస్థలు ప్రభుత్వాన్ని మోసం చేసి కొన్ని లక్షల రూపాయలు కాజేయాలని చూస్తున్నవి గాబట్టి ప్రభుత్వంపైన భారము పడకుండా వుండడానికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. కేవలం తాత్కాలిక ఉపశమనం కలుగాలనుకున్నప్పుడు ఆర్డినెన్సును తీసుకువస్తాము. వారు ఆ విధంగా తెచ్చారు. మిగతా ఎగ్రీడ్ పార్టీ వారు, వారికి తాత్కాలిక ఉపశమనం కావాలనుకొని హైకోర్టులో రిట్ పైలు చేసి దాని ద్వారా సస్పెండు చేయించారు. తాత్కాలిక ఉపశమనం పొందారు. కాని శాసనసభలో టు ఆఫ్ హెల్డ్ ది డిగ్నిటి ఆఫ్ ది హౌస్ మనము శాశ్వతంగా ఒక చట్టాన్ని తయారు

చేసుకుంటున్నప్పుడు తాత్కాలిక ఉపశమనం కొరకు కాదు. గాబట్టి బాగా ఆలోచించి చేయాలి గాని శాసనార్థాలు వచ్చేట్లు చేయకూడదు. అటువంటి పరిస్థితులలో బేసిక్‌గా గ్రాంటు యిన్ ఏడ్ గురించి పోవాలనుకున్నప్పుడు ప్రభుత్వం 220 జి. ఓ ప్రకారము ఏదైతే కమిటీని వేసిందో అది గ్రాంటు యిన్ ఏడ్ గురించి పోవాలసి వుంది. ఇది చాల పెద్ద సమస్య. హైకోర్టు రెండు ఆర్డర్సును సస్పెండు చేసినప్పుడు మంత్రిగారు ప్రిస్టేజకు పోయి ఇటువంటి తప్పుడు చట్టాన్ని పాసు చేసుకోవడం చాలా పొరపాటు అయిన విషయమని మనవి చేస్తున్నాను. అందుకని మంత్రిగారు దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లుకు నేను మాత్రము వ్యతిరేకము కాదు. ఈ బిల్లును మంజూరు చేయవలసిందే. విద్యా సంస్థలు బాగుపడాలి, విద్యాభివృద్ధి చెందాలంటే బిల్లు పాసు కావలసిందే అందుకు వేరే వుద్దేశము లేదు. కాని తొందరపాటు మాత్రము మంచిది కాదు. మనము ఏదైనా ఒక మంచి పని చేసేప్పుడు తొందరపడి పొరపాటు చేస్తే, ఆ చేసేటటువంటి మంచి పని ఎవరికి దక్కకుండా పోతే యీ శాసన సభ చేసినదాని వల్ల లాభం ఏమీ లేదు. ఆ పొరపాటు చేయవద్దని మనవి చేస్తున్నాను. అందుకని దీనికి సమగ్రమైనటువంటి పరిశీలన ఎంతైనా అవసరము. కొంప మునిగి పోయేది ఏమీ లేదు. నాలుగు రోజుల తరువాత బిల్లును పాసు చేసుకుంటే పోయేది ఏమీ లేదు. నెల రోజులు దీనిని ముందుకు నెట్టుమని అడగడం లేదు. నాలుగు రోజుల కొరకైనా దీనిని సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేసి అందులో పరిశీలించే అధికారులు వుంటారు, న్యాయం తెలిసిన వారు వుంటారు, మనమందరము వుంటాము - తరువాత పాసు చేసుకోవచ్చు. పెద్ద యిబ్బంది ఏమీలేదు. ఎందుకు తొందరపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ రోజు పాసు కావడములో, నాలుగు రోజుల తరువాత పాసు కావడములో తేడా ఏముంటుంది? చేసే పని ఆలోచించి చేస్తే బాగుంటుంది. ఆ విధంగా సక్రమమైనటువంటి నిర్ణయము తీసుకుంటే బాగుంటుందనే వుద్దేశముతో నాలుగు రోజుల గడవు యిచ్చి సెలెక్టు కమిటీకి రెఫర్ చేయాలని తమద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

Dr. Mohd. Vizarat Rasool Khan :- Sir, if this Bill is passed the educational institutions which are getting grants-in-aid upto to-day, are not eligible from to-morrow. Because it is very clearly said', that private educational institutions other than a College established after the 1st April, 1977 and existing on the 1st September, 1985 and the private Colleges established after the 1st April. 1977 and existing on the 1st March, 1985 shall not be entitled to receive any grant-in-aid unless the committee constituted in G.O. Rt.

No. 220, Education (SSE) Department dated the 24th February, 1986 recommends for the grant-in-aid.' Unless the Committee gives its report or makes some recommendations about the institutions whether they have fullfilled the conditions or not........

శ్రీ పి. ఇంద్రారెడ్డి : అధ్యక్షా, స్పష్టంగా తేదీలతోపాటు తెలియజేయడం జరిగింది. 720 జి. ఓ. ప్రకారము ఏప్రిల్ 1977 — 80 మధ్యన పొందివున్న అన్ని విద్యా సంస్థలకు పైన కూడ గ్రాంటు అనలేదు. అదే విధంగా 424 జి. ఓ. ప్రకారము ఒకసారి గ్రాంటు కొరకు అడ్మిట అయిన యినిస్టిట్యూట్‌ను రద్దు చేయడం జరుగదు అని చెప్పడం జరిగింది. 1985 సెప్టెంబరు ఒకటి తరువాత పెట్టిన కొత్త విద్యా సంస్థలు దరఖాస్తులు పెట్టుకుంటే సహాయ గ్రాంటు కొరకు పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని చెప్పాను. దీనిని సెలెక్టు కమిటీకి పంపించవలసిన అవసరంలేదు. ఇది కనస్ట్రక్టివ్‌గా ఆలోచించి చేసిన బిల్లు. ప్రజల డబ్బు వృధా కాకుండా వుండాలనే వుద్దేశముతో ప్రవేశపెట్టినటువంటి బిల్లు. అనవసరంగా ఎడ్యుకేషనల్ యినిస్టిట్యూషన్స్ మినిమం కండిషన్సు, కనీస బాధ్యతలు పాటించకుండా కోర్టులకు పెళ్లి స్టేలు తెచ్చుకోవడం జరుగుతున్నది— నేను చెప్పాను యిప్పటివరకు 68 లక్షలు వరకు అని— కోర్టులకు వెళ్ళి స్టేలు తెచ్చుకున్న విద్యా సంస్థల గురించి యీ సభలో వెడితే మీరందరు నాతో ఏకీభవిస్తారు. దీనిని ఆమోద ముద్ర వేస్తారు. దయచేసి అర్థం చేసుకోండి. మీకు యింకేమైన అనుమానాలు వుంటే మరోసారి క్లియరు చేస్తాను.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు : మంత్రిగారికి పదేపదే స్పష్టంగా చెప్పడం జరిగింది. హైకోర్టు డెసిషనువల్ల ప్రభుత్వ డబ్బు పోయే ప్రమాదం వుందని చెప్పి ఎవరైతే మంత్రిగారికి సలహా యిచ్చి యీ బిల్లును రూపొందించారో, ఆ సలహాదారును కొన్ని రోజులు డబ్బు పోకుండా చూచే ప్రయత్నం చేయమనండి. అంతేగాని యిటువంటి తప్పులు తడకలతో బిల్లును ప్రవేశపెట్టడం మంచిదికాదు. రసూలుఖాన్‌గారు చెప్పినట్లుగా — కమిటి వుంది. అది ఎంక్వయిరీ చేయవలసివుంది. గ్రాంటు యిన్‌ఎయిడ్ పొందవలసిన యినిస్టిట్యూషన్స్ ఎన్ని వున్నవి. ఎంత డబ్బు ఏమిటి అనే యింప్లికేషన్సు విషయములో స్పష్టం కావలసివుంది. ఈ ప్రీమచ్యూర్ స్టేజిలో చట్టం చేయాలని తొందరపడడం మంచిది కాదు. మేను అన్ని పార్టీల వారము ఎన్నిసార్లు చెప్పినా వారు వినడంలేదు. కాబట్టి దానికి వ్యతిరేకంగా మా పార్టీ తరఫున మేము వాకౌటు చేస్తున్నాము.

(బి. జె. పి. సభ్యులంతా వాకౌటు చేశారు)

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు (1988వ సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— అధ్యక్షా, సెలక్టు కమిటీనివేసి దీనిలోని తప్పుఒప్పు
సా॥ 6 40 లను పరిశీలించేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. దానిని వారు అర్థం చేసుకోకుండా మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అని పట్టుకొని కూర్చొని ఉంటే వారిష్టే పాస్ చేసుకోమనండి. మేము బాధ్యులం కాదలచుకోలేదు. దాని మంచిచెడ్డలకు మీరే బాధ్యత వహించండి. సెలెక్టు కమిటీవేసి 4 రోజులలో సమగ్రంగా ఆలోచిద్దాము, దాని చట్ట పరిస్థితిని పరిశీలిద్దాము. దానికి కావలసిన సలహాలు తీసుకుందాము. అధికారులు, మేము, మీరు అందరూ కూర్చొని ఆలోచించడానికి సెలక్టు కమిటీలో అవకాశం ఉంటుందని చెబితే వీలులేదు ఇప్పుడు మేము పెట్టాము. ఇప్పుడు పాస్ కావలసిందేనని మంత్రిగారు చెబుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— నేను చెప్పాను. ఇందులో సెలెక్టు కమిటీకి పంపించవలసిన తీవ్రమైన అంశాలు ఏమీ లేవు. బిల్లులో ప్రమాదమైన అంశాలు లేవు. క్రమబద్ధీకరణ చేయడంకోసం ప్రవేశ పెట్టిన అంశం ఇది. ఏవిద్యా సంస్థ అయినాసరే రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు పొందిన విద్యాసంస్థ గ్రాంటు పొందకుండా పోదు. కొత్త విద్యా సంస్థలు ఏర్పైతే పెట్టుకున్నాయో వాటి గురించి కమిటీ గర్భించి గవర్నమెంటుకు సిఫారసు చేస్తుందని మనవిచేస్తున్నాను. ఇందులో సెలక్టు కమిటీకి పంపించవలసిన ప్రమాదకరమైన అంశాలు ఏమి ఉన్నాయో చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు సెలక్టు కమిటీకి ఎంత చెప్పినా వినకపోవడంవల్ల దానికి మా నిరసన తెలియజేస్తూ మా పార్టీ తరుపున మేము వాకవుట్ చేస్తున్నాము.

(సి. పి. ఎమ్ సభ్యులంతా వాకౌట్ చేశారు)

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, మేము ఏమేరకు చెప్పాలో చెప్పాము. అందులో కనీస కోరిక — 4 రోజులైనా సెలెక్టు కమిటీకి పంపించాలని చెప్పాము. ఈనాడు గవర్నమెంటు ఆర్థిక మాంద్యాన్ని ఎదర్కొంటున్నది. ఎక్కడ చూసినా డబ్బులు కొరత అనేది కనిపిస్తున్నది. ఇందులో కోటి రూపాయలు చెల్లించవలసి ఉంటుందని చెప్పిన మాటలు వినిపించుకోకుండా హేస్టీ నిర్ణయానికి వస్తున్నారు మేము ఏమి చెప్పినా వినేట్లు లేరు. కనుక దానికి నిరసనగా తెలుపుతూ మా పార్టీ సభ్యులు వాకవుట్ చేస్తున్నాము.

(సి. పి. ఐ సభ్యులంతా వాకౌట్ చేశారు)

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల
సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు
(1988 సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ పి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, నేను ఒక మంచి స్నేహితుడిగా, తెలుగు దేశం పార్టీ మిత్రుడిగా మనవిచేసాను. ఈ అమెండుమెంటుకు మేము సంపూర్ణంగా మద్దతు ఇస్తాము. ఈ బిల్లు కావాలని కోరివారిలో నేను ఒకడిని అందులో వేరే భేదాభిప్రాయం లేదు. ఒక మంచి పని చేసేటప్పుడు సమగ్రంగా ఆలోచించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆ బిల్లును పాస్ చేయవలసిన అవసరం ఉంది. ఆ అవకాశం కల్పించవలసిన బాధ్యత మీపైన కూడా వుంది. రూలింగు పార్టీవారి క్షేమం కోరి ఇటువంటి పద్ధతి అవలంబింపవలసిన అవసరం వారికి కూడా ఉంది. వారు దానిని గమనించడం లేదు. ఇప్పటికైన పోయింది ఏమీ లేదు. 4 రోజుల తరువాత ఈ బిల్లు పాస్ అయితే ఏమి మునిగిపోతుంది. ఎంతోమంది సభ్యులు కోరుతున్నారు కదా? మినిష్టరుగారంటే మాకు చాలా గౌరవం. ఆయన చాలా కష్టపడతారు. పని చేయాలనే కోరికగలవారు, దానిలో మాకు భేదాభిప్రాయం లేదు. కాని తొందరపడ వద్దు. మిత్రులం మేము చెప్పినా వినక పోతే ఇంకెప్పుడు వింటారు? అందువల్ల సెలెక్టు కమిటీకి రిఫర్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— సెలక్టు కమిటీకి రిఫర్ చేయవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :— మంత్రిగారు సెలెక్టు కమిటీకి రెఫర్ చేయుటకు అంగీకరించకపోవడంవల్ల దానిని నిరసన తెలియజేస్తూ మా పార్టీ సభ్యులం వాకవుట్ చేస్తున్నాము.

(జనతా సభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, అక్రమంగా ప్రభుత్వం డబ్బును ఆర్జించే సంస్థలను అదుపు చేసే విషయంలో ప్రభుత్వానికి మేము పూర్తి మద్దతునిస్తున్నాము. అదే విషయంలో మీరు చేస్తున్నటువంటి ఈ చట్టం వెనకాల చాలా అనుమానాలకు ఆస్కారం ఉంది. ఇదివరకు కొన్ని అవకతవకలు, కక్ష సాధింపు చర్యలు జరిగాయి. భవిష్యత్తులో ఇటువంటివాటికి అవకాశం లేకుండా న్యాయంగా ఉండుటకు వీలుగా ఆలోచించడానికి అవకాశం ఇవ్వండి. సెలెక్టు కమిటీకి పంపించండి అన్నాము. మీరు దానిని ఆమోదించడం లేదు. ఈవిధంగా ముఠా రాజకీయలతో, కక్ష ధోరణిలో మేము భాగస్వాములు కాదలచుకోలేదు. ఇది విద్యా విధానానికి వ్యతిరేకమైన బిల్లు కనుక నేను వాకవుట్ చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. ఓంకార్‌గారు వాకవుట్ చేశారు)

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు (1988 సంఖ్య 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ జి. నరసయ్య (ఎల్లందు) :- గౌరవసభ్యులు ఎంతమంది చెప్పినా మంత్రి గారు వినకుండా తొందరపడి మొండివైఖరి అవలంబిస్తున్నందుకు నిరసనగా నేను వాక పుట్ చేస్తున్నాను.

(శ్రీ జి. నరసయ్యగారు వాకవుట్ చేశారు)

శ్రీ ఎ. ధర్మరావు :- అధ్యక్షా, రిస్కు ఉన్నా ఫేస్ చేయడానికి సిద్ధంగా ఉన్నా నని మంత్రిగారు చెప్పడం బాగుండలేదు. వారిపట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. దీనిలో ఉన్న రిస్కులో ఆయన ఇన్‌వాల్వు కావడం మంచిది కాదు. ఆయనతోబాటు ఈ సభ అంతా కూడా ఇన్‌వాల్వు అవుతుంది. క్లాజ్ 3 మరియు 7 – ఈ రెండూ ప్రధాన మైన క్లాజులు. ఈ రెండింటిని సస్పెండుచేస్తే మొత్తం ఈ బిల్లు సస్పెండు అయినట్లే.

The entire Bill is under consideration of the Court now for adjudication of its validity or otherwise. It has to be decided by the Court. The matter is under subjudice. It is very much under consideration of the Court. That is another thing.

గత ప్రభుత్వం అనుసరించిన పాలసీకి ఈ గవర్నమెంటు ఎఫరం చేస్తూ డిక్లేర్ చేసిన గ్రాంట్సు ఇన్ ఎయిడ్‌కు సంబంధించిన ప్రభుత్వము ప్రకటించిన పాలసీకి పూర్తి విరుద్ధంగా దీనిలో ఉంది. ఈ గవర్నమెంటు ఇస్యూ చేసిన 3 జి. ఓలను గురించి గత అసెంబ్లీ సెషనులో ఎడ్యుకేషను మినిష్టరుగారు, ఫైనాన్సు మినిష్టరుగారు, ముఖ్యమంత్రి గారు ఎస్యూరెన్సు ఇచ్చారు. గ్రాంట్సు ఇన్ ఎయిడ్ పాలసీని మేము మార్చడం లేదు. అవి మేము ఫాలో అవుతాము. ఇంప్లిమెంటు చేస్తామని చెప్పారు ఇప్పుడు ఆ ఎస్యూరెన్సుకు పూర్తి విరుద్ధంగా ఈ బిల్లు ఉంది.

మూడు జి. ఓ లు ప్రభుత్వము ఇస్యూ చేసినది. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు సంస్థలను ఎడ్మిట్ చేస్తూ 85 లో రెండు జి.ఓ. లు, 1986 లో ఒక జి. ఓ ప్రభుత్వము ఇస్యూ చేసినది. వాటిని యిప్పుడు నల్లిఫై చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల జడ్జిమెంటులను కాలరాయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

Sir, this Bill is an affront against the Judiciary. Sir, it is going to have a confrontation with the Judiciary.

యిది ఏమి మంచిదికాదు. లేదా దీని మీద వివరంగా ఆలచించడానికి సెలక్టు కమిటీని నియమించి దానికి పంపించడానికి అవకాశం ఉంది. కన్‌ఫ్రంటేషను కోరవద్దని మనవి చేస్తున్నాను.

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల
సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు
(1988 సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

శ్రీ డి. కె సమరసింహారెడ్డి:- అధ్యక్షా, బిల్లుమీద చర్చలోకి పోకుండా ఎట్లాగు? అవాస్తవిక పరిస్థితులున్నాయి. ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నది యీ చట్టం అని చెబుతూ ఉంటే – యిది ఎట్లాగు ఉనంటే – సా॥ 6-50గం॥

"తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు
తిరిగి కుందేటి కొమ్మును సాధింపవచ్చు

ఎవరిదో మనస్సు రంజింపలేము - ఆ మనిషి ఎవరో అని చెప్పడం బాగుండదు.

Let the wisdom dawn upon them Sir, let the wiser counsel prevail atleast now.

యిప్పటికి మంచిది కాదు.

They are gailty of suppressing the facts before this august House. They have mislead the House. They have not brought the correct facts before the House. They want to prempt the orders of the Court. This is nothing but abuse of the Legislative process. Sir, let them not make all these innocent Members who do not know most of the things, to be a party to the Illegal Enactment. They are innocent themselves and let them not become the party to the illegal enactment. Sir, let the wiser counsel prevail atleast

శ్రీ మహ్మద్ జానీ :- అధ్యక్షా, బిల్లును ఇంట్రడ్యూస్ చేయడం చాలా దురుద్దేశముగా ఉందని మనవి చేస్తున్నాను. ప్రయివేటు విద్యా సంస్థలలో ఏవైతే మైనారిటీ విద్యాలయాలు ఉన్నాయో వాటి సంగతి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. సహాయక గ్రాంటుకు సంబంధించి వారికి రాకుండ చూడాలనే దురాలోచనతో 220 జి.వో ఇస్యూ చేసి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. యిచ్చినటువంటి బిల్లులో పేజి నెంబరు 12 లో చాలా క్లియరుగా ఉంది. 1977 ఏప్రిలు 1వ తేది తరువాత స్థాపించబడి, 1985 సెప్టెంబరు 1వ తేదిన పనిచేయుచూ ఉన్న కళాశాల కానట్టి ఏ ప్రయివేటు విద్యా సంస్థ గాని, 1977 ఏప్రిలు 1వ తేది తరువాత స్థాపించబడి, 1985 మార్చి 1వ తేదిన పని చేయుచూ ఉన్న ఏ ప్రయివేటు కళాశాల గాని, దానికి సహాయక గ్రాంటు ఒసగవచ్చునని 1988 ఫిబ్రవరి 24వ తేదీ గల విద్యా (ఎస్. ఎస్. ఈ. ) శాఖ ఆర్. టి. నెం. 220 జి ఓ. ద్వారా ఏర్పాటైన కమిటీ, సిఫారసు చేసినవే తప్ప – ఎట్టి సహాయక గ్రాంటును పొందుటకు హక్కు కలిగి వుండదు. యిది ఎంత ప్రమాదకరమో తెలుసుకోండి. మీరు ఇస్యూ చేసిన జి. ఓ 220 ద్వారా ఏర్పాటు చేసిన కమిటీ యిచ్చే రిపోర్టు వచ్చేదాకా

వేచి ఉండకుండ మీరు ఈ బిల్లును తీసుకొని రావడం సాంప్రదాయ విరుద్ధం. మీరు ఈ సభను ప్రక్కదారిని పెట్టే ఉద్దేశ్యంతో ఉంది. అప్రజాస్వామిక పద్ధతుల ద్వారా ప్రయత్నించకండి. సెలక్టు కమిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ఒప్పుకోవలసిన అవసరం ఉందని యీ సందర్భములో గుర్తుచేస్తున్నాను. మీరు బ్యూరోక్రసీని సభ మీద రాష్ట్ర ప్రజల మీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను చెప్పవలసి ఉంటుంది.

శ్రీ యం. బాగారెడ్డి :— మిత్రపక్షాలు అంత కోరినా కూడా ప్రభుత్వం కారణం లేకుండానే తిరస్కరిస్తుంది. ఇది అంత ముఖ్యమైన విషయం అయితే ప్రభుత్వము వారికి కనువిప్పు చేసేందుకు అవకాశం ఉండె. ఆ అవకాశాన్ని కూడా ప్రభుత్వము కోల్పోయింది. మిత్రపక్షాలు వాకౌట్ చేసినప్పుడు మేము ఏమైనా రిక్వెస్ట్ చేస్తే ఒప్పుకుంటుందేమోనని ఆశ పడ్డాము. కాని యిప్పుడు ప్రభుత్వము ఒప్పుకుంటుందని నమ్మకము లేదు. జుడిషియరీని, ఈ బిల్లు తీసుకొని వచ్చి, అంటర్‌మైన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లు సెలక్టు కమిటీకి రిఫరు చేయడానికి ఒప్పుకోకపోవడం అనేది చాలా విచారకరమైన దురదృష్టకరమైన విషయం మనవి చేస్తున్నాను. మా పార్టీ కూడా ఏజ్ ఏ ప్రొటెస్ట్ వాకౌట్ చేస్తున్నది.

( కాంగ్రెస్-(ఐ) సభ్యులంతా వాకౌట్ చేశారు)

Mr. Marjoriem Godfrey :- Sir, whether the Opposition walks out or stay in the Government would do what they like but I wanted to say just, that this is going to cause a lot of repurcussion particularly for the private institutions. So, I would really request the Government and the Hon'ble Minister for Education to reconsider ihis Bill and put it off for a few days. Heavens are not going to fall tf the Bill is put off for a few days and if a little more thought is given to this Bill. I would really request our Hon'ble Minister for Education to take a little more interest, beeause it is a problem of 'Educating'. We are not educating our own people but we are educating the whole State. So, under these conditions, when we are educating everybody, let the Hon'ble Minister reconsider and give a good decision to the Bill. Thank you,

Dr. Mo. D. Vizarat Rasool Khan:- Sir, in the interest of my community and in the interest of minority Educational institutions I have made certain amendments but it is unfortunate to say that whatever all Opposition has said, the Government has not given any thoaght over it I request the Hon'ble Minister for Education to consider this aspect - because this is a crucial thing. If this is aespsd

to day; to-morrow or day after to-morrow the minority educational institutions would go to the Court of Law and this Bill be struet down by the Court of Law, again. So, keeping inview the recent judgements, i.e., very recently given by Mr Justice Anjaneyulu about these rules, they had to be framed within three weeks or within six weeks. Inspite of the fact that the Government has not made any rules about the minority educational institutions; and with this type of things by not giving the grant-in-aid. I request the Hon'ble Minister to consider these aspects and postpone it and keep it for the next Session and send it to the Select Committee. Sir. I am also staging walk out for this,

(Then Dr. Md. Vizarat Rasool Khan, staged a walk out)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:— ప్రయివేటు విద్యా సంస్థలలో సహాయక గ్రాంటు చెల్లింపు విషయంలో రెగ్యులేట్ చేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లును, విద్యాశాఖమంత్రి గారు చాలా కాలానికి ప్రవేశపెట్టినందును ప్రత్యేకంగా విద్యాశాఖమంత్రిగారిని హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ. కొన్ని విషయాలు మీద్వారా తెలియజేయ దలచాను. సా॥ 7-00గం॥

రాష్ట్రములో ప్రయివేటు విద్యాసంస్థలు కళాశాలలయితేనేమి, పాఠశాలలయితేమి, అవి విపరీతంగా ప్రభుత్వమునుండి గ్రాంటును పొంది, సక్రమంగా నిధులను ఖర్చు చేయకుండా, వాటిని జేబులలో నింపుకొని ధనార్జన చేసుకొంటున్నాయి. విద్యా సంస్థలు సక్రమంగా నడపడం లేదనేది అందరికి తెలుసు. ప్రయివేటు విద్యా సంస్థలన్నింటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రిలీజు చేసేముందు, ఒక కమిటీద్వారా రాపిడ్‌గా ఇన్‌స్పెక్షన్ జరగాలి. జిల్లా స్థాయిలోకూడా, డి. ఇ. ఒ. అయితేనేమి, క్రింది స్థాయిలో సరియైన అకామొడేషన్, సరియైన ఉపాధ్యాయులు లేకపోయినాసరే. వారు రెకమెండ్‌చేసి హైదరాబాదుకు పర్మిషన్ కొరకు పంపడం, ఇక్కడ పర్మిషన్ యివ్వడం జరుగుచున్నది. అటువంటివి జరగకుండా విద్యాశాఖమంత్రిగారుకానీ శెక్రిటరిగానీ అప్పుడప్పుడు తనిఖీచేస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. అక్కడ ప్రయివేటు విద్యాసంస్థలలో కొంత కమిటీవాళ్లు డి. ఇ. ఓ.స్‌ను మానేజ్‌చేసుకొని, తప్పుడు రిపోర్టు ఇక్కడకు పంపడం దానికి ఇక్కడ పర్మిషన్ మంజూరు చేయడంద్వారా గ్రాంటిన్‌ఎయిడ్ పొందుతున్నారు. అటువంటి లూప్‌హోల్స్‌కు తావులేకుండా ఇపుడు పట్టిష్టంగా, ఎవరయినా తప్పుచేస్తే క్రమశిక్షణా

చర్యలు తీసుకొనేటట్లు. గ్రాంటిస్ ఎయిడ్ రద్దుచేసి, ఇంతకుముందు యిచ్చిన. గ్రాంటును రాబట్టడానికి ఈ చట్టములో పొందుపరుస్తూ, తద్వారా చర్యలు తీసుకోడానికి వీలుంది. చర్యలు తీసుకోకపోతే కొన్నికోట్లు రాష్ట్రప్రభుత్వానికి వృధా అవుతుంది. అటువంటి పరిస్థితిని రెగ్యులేట్ చేయడం చాలా అవసరం. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఈ చిన్న బిల్లుకు 4 రోజులు టైం కావాలని కోరడం చాలా విచారించతగ్గ విషయం, సమస్యలుంటే మార్పులు చేయాలని వుంటే ఈ సభలోనే మాట్లాడి బిల్లును పాస్‌చేసి వుంటే బాగుండేది, బాధ్యతగల గౌరవ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్‌చేయడం విచారించతగ్గ విషయం. ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈనాడు సభా సమక్షంలో 1988, ప్రయివేటు విద్యా సంస్థలకు అందిస్తున్న గ్రాంటును క్రమబద్ధీకరణచేయడం కొరకు ఉద్దేశించి ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాలా నిర్మాణాత్మకంగా ఉద్దేశించి ప్రవేశపెట్టబడింది. ఈదేశంలో ఒకే ఒక రాష్ట్ర ప్రభుత్వము అది ఈ రాష్ట్రము సూమారు 100 కోట్ల రూపాయలు ప్రయివేటు యాజమాన్యంలోని పాఠశాలలకు, కళాశాలలకు ఆర్థిక సహాయం అందిస్తున్నప్పుడు. ప్రజల డబ్బు కోట్లాది రూపాయలు ఇస్తున్నప్పుడు, దానికి క్రమబద్ధీకరణ వుండాలి. ఎకౌంటబిలిటీ వుండాలి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు కొందరు గౌరవసభ్యులు ఈబిల్లులోవున్న అంశాలను చూచి, ఏదో ప్రయివేటు యాజమానులకు యిబ్బంది పెట్టడం కోసము. విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులను యిబ్బంది పెట్టాలనే దురుద్దేశముతో బిల్లును తీసుకొని వచ్చారని వక్రీకరించారు. అది వాస్తవం కాదు. జి. ఒ. 725, జి. ఒ. 404 ప్రకారం ఇంతవరకు ఏ ఆర్థిక సహాయాన్ని విద్యాసంస్థలు పొందుతున్నాయో, ఆ విద్యా సంస్థలన్నీ కొనసాగుతాయి. ఒక నయాపైసాకూడా ఏవిద్యా సంస్థకుగాని ఇవ్వకపోవడమనేది జరగదు. కాకపోతే ప్రయివేటు సంస్థలలో డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయో? అధ్యాపకులు యివ్వవలసిన డబ్బులు యివ్వకుండా, జేబులను నింపుకొంటున్నారా, అవి జరుగుతూ వున్నట్లయితే ప్రభుత్వము చూస్తూ వూరకోదు. ప్రజల డబ్బును వృధా చేయనీయదు. ఊరకవుండే ప్రసక్తేలేదు. ఇది రాష్ట్రప్రజలకు తెలియజేయాలని మనవి చేస్తున్నాను. అధ్యాపకుల సంక్షేమం కోసము ఈ ప్రభుత్వము కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నది.

అలాంటప్పుడు ప్రజలకు జవాబు చెప్పవలసిన నైతిక బాధ్యతగా ప్రభుత్వము ఈబిల్లును ఎంతో నిర్మాణాత్మక దృష్టితో ప్రయివేటు విద్యాసంస్థలు క్రమశిక్షణతో నడిచేటట్లు క్రమబద్ధీకరణ చేయుటకు తీసుకొని వచ్చినందున, దీన్ని ఆమోదించవలసిందిగా కోరు తున్నాను.

Mr. Deputy Speaker .- Now the Shorting Resolutions the question is :

'That this House disapproves the Andhra Pradesh Private Educational Institutions Grant-in-Aid (Regulation) Ordinance. 1988 (Andhra Pradesh Ordinance No, 11 of 1988) promulgated by the Governor on 30th Jnne, 1988 '

(Pause)

The motion was negatived and the resolution was lost.

Mr, Deputy Speaker :- Now the question is :

'That the Andhra Pradesh Private Educational Institutions Grant-in-Aid (Regulation) Bill, 1988 be taken into consideration'.

(pause)

The Motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker :- I shall now put the clauses to vote. There are no amendments. Now the question is ;

'That clause 2 to 8, clause 1. Enacting Formula, Long Title and Preamble do stand part of the Bill.'

(pause)

The motion was adopted and clause 2 to 8, clause 1, Enacting Formula, Long Title and Premule were added to the Bill.

Sri P. Indra Reddy :- Sir, I beg to move :

'That the Andhra Pradesh Private Educational Institutions Grant-in-aid (Regulation) Bill, 1988 be passed'.

Mr. Deputy Speaker .- Motion moved.

1988, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల
సహాయక గ్రాంటు (క్రమబద్ధీకరణ) బిల్లు
(1988 సం॥పు 15 నెం. ఎల్. ఎ. బిల్లు)

Mr. Deputy Speaker :- Now the question is

'That the Andhra Pradesh Private Educational Institutions Grant-in-Aid (Regulation) Bill, 1981 be passed..

(pause).

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker :- Now the House stands adjoured till 8-30 A. M. tomorrow,

(The House then adjourned at 7-07 A. M. to meet again at 8-30 A.M. on Tuesday, the 9th August, 1988)